
26-07Pg1exHMNWJQEBPR:Layout 1 1/1/02 5:52 AM Page 1

సాహితీ
నీలి వాగ్దేశ్వరం పై పోరాటం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

మణిపూర్‌లో ఇంటర్నెట్ పాక్షిక పునరుద్ధరణ
20యేళ్లలో తొలిసారి సింగపూర్‌లో మహిళకు ఉరి! 5లో

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
26-7-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 176, పేజీలు : 10+6 వెల : 6.50




## చంద్రుని కక్ష్యకు చేరువగా.. దూసుకుపోతున్న చంద్రయాన్-3

**శ్రీహరికోట (తడ), జులై 25 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ఉపగ్రహం చంద్రుని కక్ష్యకు మరింత చేరువైంది. మంగళవారం మధ్యాహ్నం భూకేంద్రాల నుంచి జరిపిన ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ విజయవంతమైంది. చంద్రయాన్-3ని భూ బదిలీ కక్ష్యకు దూరంగా, చంద్రుని కక్ష్యకు దగ్గరగా చేర్చడానికి చేపట్టిన 5వ ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ ఇది. బెంగళూరులోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి మంగళవారం మధ్యాహ్నం 2.19 గంటల నుంచి 2.41 గంటల దాకా అంటే 22 నిమిషాల పాటు ఈ ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ ≫2



## రాష్ట్రానికి భారీ వర్ష సూచన
### వాయుగుండంగా మారే దిశలో ఉపరితల ఆవర్తనం

**విజయవాడ,జులై 25ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో బంగాళా ఖాతంలో ఉపరితల ఆవర్తనం. ప్రభావంతో రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ఉపరితల ఆవర్తనం బుధవారం నాటికి వాయుగుండంగా మారే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో భారీ వానలు కురుస్తాయని విజయవాడ(అమరావతి) వాతావరణం కేంద్రం అధికారిణి స్టేల్లా తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల రీత్యా రాష్ట్ర వ్యాప్తంగా మరో అయిదు రోజుల పాటు భారీ వర్షాలు కురవను ≫2

## 'అన్నదాత సుఖీభవ'తో ప్రతి రైతుకు రూ.20వేలు

● గతంలోని అన్ని పథకాలు పునరుద్ధరిస్తాం ● రాష్ట్రంలో గంజాయి తప్ప మరేసాగు సాగడంలేదు ● మీడియాతో చంద్రబాబు



**అమరావతి, జులై 25, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయరంగం ఎంత సంక్షోభంలో కూరుకుపోతుందో చెప్పటానికి వైఎస్సార్సీ నాలుగేళ్లపాలన నిదర్శనమని, రైతన్న వెంటిలేటర్‌పై ఉంటే సిఎంలో స్పందన లేదని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.. మంగళవారం మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. ఖరీఫ్ ప్రారంభమైనా రాష్ట్రంలో ఇప్పటికీ వర్షాభావ పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు 27శాతం తక్కువ వర్షపాతం నమోదైందన్నారు.. నెల్లూరులో మరీతక్కువగా 42శాతం, చిత్తూరులో 36, కడప 48, అనంతపురం 26, కర్నూలు 28, తూర్పు గోదావరి, 42, పశ్చిమగోదావరిలో 40శాతం లోటు వర్షపాతం నమోదైందన్నారు. జూన్ 1 నాటికే వర్షాలు పడిఉంటే ఇప్పటికే చాలా వరకు సాగు ప్రారంభం కావాలి కానీ, పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్నారు. రైతుల పరిస్థితి, వ్యవసాయ స్థితితులపై ఇంతవరకు సమీక్ష చేసింది లేదన్నారు. ప్రత్యామ్నాయ పంటల గురించి ఆలోచించటం లేదన్నారు.,. ఎటువంటి ప్రణాళికులను ప్రభుత్వం తయారుచేయలేదని అన్నారు. నాలుగేళ్లలో సాగును చంపేసి, రైతులను ఈ సిఎం ముంచేశారన్నారు.. రైతులపై ప్రేమ, బాధ్యత, వ్యవసాయంపై అవగాహన లేదన్నారు. రైతన్న నేడు వెంటిలేటర్‌పై ఉన్నాడని, ఇది చాలా భయంకరమైన పరిస్థితి అని అన్నారు. నాలుగేళ్లలో 3 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. నాలుగేళ్లలో రైతులక అప్పులు తప్ప ఈ ప్రభుత్వం ఒరగబెట్టింది శూన్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో గంజాయి సాగు తప్ప, ఏ సాగు అయినా బాగుందా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ పంటవేసే రైతు అయినా బాగున్నాడా? అని ప్రశ్నించారు. పల్నాడు, గుంటూరు జిల్లాలు అనగానే మిర్చి, గోదావరి జిల్లాలు పేరు చెప్పగానే ధాన్యం రైతులు, అనంతపురం జిల్లాలో వేరుశనగ, కర్నూలు జిల్లాలో పత్తిరైతు, ఉత్తరాంధ్రలో ≫2



## రైతులకు చేయూత

### ఉద్యాన పంటల అధిక ఉత్పత్తికి ప్రణాళిక

### ఆరు ఆహార శుద్ధి కేంద్రాలను వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం జగన్

### ఐదు యూనిట్లకు శంకుస్థాపన

**విజయవాడ,జులై25,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయంరంగంలో ఉద్యాన పంటల అధిక ఉత్పత్తికి ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులకు అదనపు విలువ చేకూర్చడం ద్వారా వాటికి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపింది. ఇందు కోసం గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆహారశుద్ధి పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నామన్నారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి మంగళవారం ఉదయం తన వ్యక్తిగత కార్యాలయం నుంచి రాష్ట్రంలో రూ.1,719 కోట్లు తలపెట్టిన 11 ఆహారశుద్ధి ప్రాజెక్టులను ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇందులో ఆరు యూనిట్లుకు ప్రారంభోత్సవం చేసారు. అయిదు యూనిట్లకు శంకుస్థాపన చేసారు. ఆపరేషన్ గ్రీన్స్ కింద ఒక్కొక్కటి రూ.5.5 కోట్లుతో అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం తుమ్మగుంట పల్లి, చిత్తూరు జిల్లా గంగవరం మండలం పత్తికొండ, బైరెడ్డిపల్లి మండలం చప్పిడిపల్లి, సోమల మండలం కామిరెడ్డివారి పల్లెలో నాలుగు టామాటా విలువ ఆధారిత యూనిట్లు ఏర్పాటు చేసారు. ఒక్కో యూనిట్ సామర్ధ్యం ఏడాదికి 3,600 టన్నులు, ఒక్కో యూనిట్‌లో 15 మంది చొప్పున నాలుగు యూనిట్లు ద్వారా 60మందికి ఉపాధి లభిస్తుంది. 2,414 మంది ≫2

ఉత్పత్తుల అభివృద్ధిలో నాబార్డు పాత్ర కీలకం: గవర్నర్ 2లో

### ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ

## సస్పెన్షన్

**విజయవాడ,జులై 25, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు,రాష్ట్ర పన్నుల చీఫ్ కమీషనర్ కార్యాలయంలో సూపరింటెండ్‌గా పని చేస్తున్న కెఆర్ సూర్యనారాయణపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటువేసింది. ఆ మేరకు ప్రభుత్వం ప్రొసిడింగ్స్ జారీ చేసింది. క్రమశిక్షణ చర్యలు పూర్తయ్యేంత వరకు ఆయనపై సస్పెన్షన్ ఉత్తర్వులు కొనసాగుతాయని పేర్కొంటూ రాష్ట్ర పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ గిరిజా శంకర్ ప్రొసీడింగ్స్‌ను జారీ చేసారు.

2019 నుంచి 2021 మధ్య కేఆర్ సత్యనారాయణతో పాటు సహా ఉద్యోగులు మెహర్‌కుమార్, సంధ్య, వెంకట చలపతి, సత్యనారాయణలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా వ్యవహరించారని ప్రభుత్వం అభియోగం మోపింది. ఎపి జిఇఎ ఎపి కమర్షియల్ ట్యాకెస్ సంఘాల అధ్యక్షుడిగా ఉన్న సూర్యనారాయణ వ్యాపారుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసారని ప్రభుత్వం అభియోగాల్లో తెలిపింది. వీటిపై విజయవాడ సిటీ పోలీసులు కుడా కేసు నమోదు చేసారని, అయితే ఆయన ఇప్పటికి విచారణకు సహకరించకుండా పరారీలో ఉన్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ప్రభుత్వ ఉద్యో ≫2





Contact us at
1800-200-[6392]
1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE
VIZAG: NEXA DASAPALLA HILLS (VARUN MOTORS PH: 04067263434), NEXA VIP ROAD (JAYABHERI AUTOMOTIVES PH: 04067263428).
Scan to book
Creative visualization. Accessories and features shown may not be part of standard equipment. Black glass on the vehicle is due to lighting effect. Trademarks used belong to respective Trademark Owners.
For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual.

26-07Pg2exHMNWJQE:Layout 1 1/1/02 5:53 AM Page 1





భారీ వర్షాల కారణంగా నోయిడాలో నీటమునిగిన వందలాది కార్లు

# రాష్ట్రానికి భారీ వర్ష సూచన

≫న్యూ... భారత వాతావరణ శాఖ అంచనాలను అనుసరించి పశ్చిమ మధ్యన అనుకుని వున్న వాయువ్య బంగాళా ఖాతం మీదుగా ఉత్తరాంధ్ర -దక్షిణ ఒడిశా మీదుగా అల్పపీడనం కొనసాగుతుంది. దీని ప్రభావంతో రాగల 24 గంటల్లో అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పాడే అవకాశం ఉంది. ఆ దృష్ట్యా ప్రజలు, సముద్ర, నది తీరవాసులు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, అనంతపురం, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలోని పలు చోట్ల మాత్రం కుంభవృష్టి కురిసింది. విజయవాడ నగరంలోను, పరిసర పట్టణాలు, గ్రామాల్లోను పూర్తిగా ముసురు వాతావరణం నెలకొని ఉంటుంది. గుంటూరు జిల్లాల్లోని వివిధ ప్రాంతాలను వాన ముంచెత్తింది. నగరంలోని రోడ్లు జలమయమయ్యాయి, వాగులు పొంగిపొర్లాయి. కొన్ని చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కృష్ణానదికి ఉపనదులు, వాగులు, వంకలు, ఏర్లు నుంచి వరద నీరు వచ్చి చేరడం పరవళ్ళు తొక్కుతుంది.

# అస్మదీయులకు ఒకరూలు.. తస్మదీయులకు మరో రూలా?

## కేంద్రాన్ని తప్పుపట్టిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జులై 25:** కొన్ని రాష్ట్రాల్లో చట్టాలను అమలుచేసేందుకు చర్యలు తీసుకోవడంలో కేంద్రం విఫలమైందంటూ సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. నాగాలాండ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల కల్పించే విషయంలో వైఫల్యాన్ని ప్రశ్నిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మీ సొంత పార్టీ పాలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలపై మీరు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? మీకు అనుకూలంగా లేని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. మీ ప్రభుత్వాలు ఉన్న దగ్గర మాత్రం ఎలాంటి చర్యలు ఉండటం లేదు అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలంటూ నాగాలాండ్ రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే ఆదేశాల విషయంలో ఉదాసీనంగా వ్యవహరించడంపై దాఖలైన ధిక్కార పిటిషన్‌ను విచారిస్తూ రిజర్వేషన్ అనేది రాజ్యాంగపరమైన హక్కు. మహిళల రిజర్వేషన్ కూడా అందులో భాగమే. వాటిని అమలు చేయకుండా ఎలా ఉంటారు? అని కేంద్రాన్ని ప్రశ్నించింది. మహిళల విద్య, ఆర్థిక స్థితిగతులు, సామాజిక స్థాయి పరంగా నాగాలాండ్ మెరుగైన స్థితిలో ఉంది. ఇలాంటి రాష్ట్రంలో మహిళలకు రిజర్వేషన్‌లు అమలు చేయకపోవడాన్ని మేం అంగీకరించలేకపోతున్నాం అని పేర్కొంది. ఈ విచారణ సందర్భంగా బిజెపిపాలితరాష్ట్రమైన మణిపూర్‌లో నెలకొన్న ఉద్రిక్తతల గురించి కూడా ప్రస్తావించింది.

# రైతులకు చేయూత

≫రైతులకు లబ్ది కలుగుతుంది. విజయనగరంలో రూ.4కోట్లతో నిర్మించిన ఆరోగ్య మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సీఎం జగన్ ప్రారంభించారు. ఏటా 7,600ల టన్నుల ప్రాసెసింగ్ సామర్థ్యంతో ఏర్పాటు చేసిన ఈ యూనిట్ ద్వారా రాగిపిండి, మిల్లెట్ చిక్కీలు, బిస్కెట్లు, సేమ్యా తయారు చేస్తారు. 20మందికి ఉపాధి లభిస్తుంది. ఈ యూనిట్ నిర్వహణ కోసం 1000మంది రైతులతో ఏర్పడిన ఆరోగ్య మహిళా రైతు ఉత్పత్తిదారుల్లో సభ్యులు అందరు మహిళే ఉంటారు. ఇక్కడ పనిచేసేది కూడా వారే. కర్నూలు జిల్లాలో ఉల్లి విలువ ఆధారిత ఉత్పత్తుల కోసం ఒక్కో యూనిట్ రూ.లక్ష వ్యయంతో రూ.కోటితో 100 సోలార్ డీహైడ్రేషన్ యూనిట్లు ఏర్పాటు చేసారు. ఒక్కో యూనిట్ ఆరు టన్నుల చొప్పున ఏటా మొత్తం ఆరు వేల టన్నుల ఉల్లిని ప్రాసెస్ చేసే సామర్థ్యం ఈ యూనిట్లకు ఉంది. వీటిని సిఎం జగన్ ప్రారంభించారు. రూ.1,692 కోట్లతో ఏర్పాటు చేస్తున్న పదు ఆహారశుద్ది పరిశ్రమలకు సిఎం జగన్ భూమి పూజ చేసారు. వీటిలో చాక్లెట్ల కంపెనీ, వేరుశనగ ప్రాసెసింగ్ యూనిట్, మూడు టమాటా ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయి. వీటి ద్వారా 745 మంది లభించనుంది. 36,588 మంది రైతులకు లబ్ది చేకూరుతుంది. వీటిలో ప్రధానమైనది మాండలీజ్ చాక్లెట్ కంపెనీ యూనిట్, బిస్కెట్లు, చాక్లెట్లు తయారీ కంపెనీ నిర్మిస్తోంది. ఏటా 2.20లక్షల టన్నుల కోకో ప్రాసెసింగ్ సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమ ద్వారా 500 మందికి ఉపాధి లభిస్తుంది. 18వేల మంది రైతులకు లబ్ది కలుగుతుంది. సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం చిగిచెర్ల గ్రామం వద్ద 11 ఎకరాల్లో రూ.75 కోట్లతో వేరుశనగ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నారు. ఏటా 55,620 టన్నుల వేరుశనగను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో ఏర్పాటవుతున్న ఈ యూనిట్ ద్వారా 200మందికి ఉపాధి లభిస్తుంది. 15వేల మంది రైతులకు లబ్ది కలుగుతుంది. ఆపరేషన్ గ్రీన్స్ స్కీమ్‌లో భాగంగా ఒక్కొక్కటి రూ.5.5 కోట్ల అంచనాతో అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గం, కుందుర్పి, సత్యసాయి జిల్లాలో చెన్నే కొత్తపల్లిలో టమాటా ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కొక్క యూనిట్ సామర్థ్యం ఏటా 3600 టన్నులు, వీటి ద్వారా 45 మందికి ఉపాధి లభిస్తుంది. ప్రతి ఏటా 3.14లక్షల టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ యూనిట్ల ద్వారా 925 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కలుగుతుందన్నారు. 40,307 మంది రైతులకు మేలు జరుగనుందన్నారు. వీటితో పాటు రైతు భరోసా కేంద్రాలు అనుబంధంగా నిర్మించిన 421 కలెక్షన్ సెంటర్లు, 43 కోల్డ్‌రూమ్స్‌ను రైతులకు అంకితం చేసినట్లు ముఖ్యమంత్రి జగన్ తెలిపారు. ఉల్లి విలువ ఆధారిత ఉత్పత్తుల పరిశ్రమలు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం అవసరమైన ముడి సరుకును రైతుల నుంచి సేకరించే సందర్భంలో రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధరకు మించి రైతులకు చేయూతని ప్రభుత్వం నిబంధన విధించింది. రైతులకు ఏ విధంగా నైనా ప్రయోజనం కల్పించేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేసారు. ప్రభుత్వం రైతుల ఉత్పత్తులను దళారుల పాలు కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాకు ఒక ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తామనే వాగ్దానాన్ని అమలు చేస్తునే మరింతగా ప్రయోజనాన్ని వారికి కలిగిస్తున్నట్లు తెలిపారు. రైతులకు సాగు, సస్యరక్షణ చర్యలతో పాటు, ఆధునిక వ్యవసాయ విజ్ఞానానికి సంబంధించి ఇక్కడ శిక్షణ ఇస్తారన్నారు. ఇంటి గ్రేటెడ్ కోల్డ్ సెంటరు నెంబరు 155251 ద్వారా రైతులకు సమాచారం అందించనున్నారు. రైతు భరోసా కేంద్రాలలోను గోదాములు నిర్మించాలని స్పష్టం చేసారు. ఆర్‌బికేల్లో నిర్మించే గోదాములు, సార్టింగ్, గ్రేడింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వలన రూ.350కోట్ల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేసి, సిఎం జగన్ తెలిపారు. రైతులు ఉత్పత్తులను నిల్వచేసుకునేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చుకైనా వెనుకంజ వేయదని స్పష్టం చేసారు. వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి. వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది. మార్కెటింగ్ ,సహకార శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఉద్యానశాఖ కమిషనర్ ఎస్ఎస్ శ్రీధర్, ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటి సిఇఒ ఎల్.శ్రీధర్‌రెడ్డి, ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# చంద్రయాన్-3

≫చేపట్టారు. చంద్రయాన్-3 ఉపగ్రహంలోని ఇంధనాన్ని మండించి దాని కక్ష్యను పెంచారు. ప్రస్తుతం భూమికి 236 కిలోమీటర్ల దగ్గర దూరం, 1,27,609 కిలోమీటర్ల ఎక్కువదూరంలో ఈ ఉపగ్రహాన్ని చేర్చి చంద్రుని కక్ష్య సమీపంలోకి తెచ్చారు. ఈ ఎ1న 6వ సారి ఈ ఆపరేషన్ చేపట్టి చంద్రుని కక్ష్యకు చంద్రయాన్-3ని చేర్చే అవకాశం ఉంది. కాగా, ఈ నెల 14న చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ద్వారా అంతరిక్షం లోని నిర్ణీత కక్ష్యకు చేర్చారు.



జ్యోతి ప్రజ్వలనతో నాబార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

# ఉత్పత్తుల అభివృద్ధిలో నాబార్డు పాత్ర కీలకం: గవర్నర్

**విజయవాడ,జులై 25,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ, వ్యాపార, వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్దిలో నాబార్డు ప్రధాన పాత్ర పోషించిందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. రాష్ట్ర ప్రాజెక్టుల అభివృద్ధికి కూడా నాబార్డు ఎంతో తోడ్పడిందని కొనియాడారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు నాబార్డు అందిస్తున్న సహకారం అభినందనీమన్నారు. గ్రామీణ ప్రగతికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న కార్యచరణ పథకాలల్లో నాబార్డు భాగస్వామ్యమవుతుందన్నారు. మంగళవారం విజయవాడ గ్రీన్‌ట్రీలో నాబార్డు ఆవిర్భావ దినోత్సవంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సభను ఆయన జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. నాబార్డు ప్రగతి సమాచారం, భవిష్యత్తు ప్రణాళిక బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ 1982 జులై12వ తేదిన నాబార్డు ఆవిర్భవించిందన్నారు. ఈ రోజు ఈ సంస్థ 42వ ఆవిర్భావ ఉత్సవాలు జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. నాలుగు దశాబాద్‌లో నాబార్డు రూ.8.01లక్షల కోట్ల టర్నోవర్‌కు చేరిందని తెలిపారు, రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్యర్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా నాబార్డు వాళ్ళు ఎంతో ఉపయోగకరమైన పనులు చేస్తున్నారని అబ్దుల్ నజీర్ ప్రశంసించారు. రూ.47,695 కోట్లుతో ఇన్‌స్ట్రాస్టక్చర్ ప్రాజెక్టులకు నాబార్డు రీజినల్ అధికారులు ఎపిలో ఆమోదం తెలిపారన్నారు. అందుకు అభినందనలు తెలుపుతున్నానన్నారు, పిఎసిఎస్ అభివృద్ధిలోను నాబార్డు పాత్ర ఎంతో ప్రముఖమైందన్నారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలోను నాబార్డు ప్రధాన పాత్ర పోషించిందన్నారు. గ్రామీణ ప్రజల జీవనాధారమైన వ్యవసాయ సంబంధిత అభివృద్ధికి కుడా ఎంతో కృషి చేసిందని తెలియజేసారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి నాబార్డు తన సహకారం కొనసాగించాలని కోరుకుంటున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో నాబార్డు అధికారులు గవర్నర్‌ను పొందూరు ఖద్దరుతో చేసిన కండువా కప్పి సత్కరించారు. నాబార్డు సిజిఎం ఎంఆర్ గోపాల్ మాట్లాడుతూ నాబార్డ్ చాలా అవకాశాలు రైతులకు, మహిళలకు ఉపయోగపడే విధంగా పనిచేసిందన్నారు. వ్యవ సాయ, గ్రామీణ స్థాయిలో రూ.1600 కోట్లు పెట్టుబడి ప్రభుత్వంతో కలిసి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసామన్నారు. సివిల్ సప్లైస్ కార్పోరేషన్‌తో కలిసి రూ.3000 కోట్లు మూలధర పెట్టుబడి పెట్టామన్నారు. ఆదివాసీ ప్రాజెక్టుల్లో 30వేల ఎకరాల్లో అభివృద్ధికి పెట్టుబడి పెట్టామన్నారు.

ఆదివాసీ, గ్రామీణ ఉత్పత్తుల అమ్మకాలకు మాల్స్‌లో స్టాల్స్ ఏర్పాటు చేసామన్నారు. సహజ వనరుల ఎక్కువగా ఉన్న ఎపిలో ప్రత్యేక కార్యాలయాలు తమకున్నాయన్నారు.

# సస్పెన్షన్

≫గిగా ఉంటూ విచారణకు సహకరించక పోవడంతో ప్రజా ప్రయోజనాల రీత్యా ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రభుత్వం వివరించింది. సస్పెన్షన్ కాలంలో ముందస్తు కాలంలో విజయవాడను వీడి వెళ్లొందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# ననియాల అటవీ ప్రాంతంలో 'చిరుత' మృతి

## వేటగాళ్ల విద్యుత్ తీగల ఉచ్చు కారణమా?

## డిఎఫ్ఒ చైతన్యకుమార్‌రెడ్డి సమక్షంలో పంచనామా.. కేసు నమోదు!



అటవీ ప్రాంతంలో పడి ఉన్న చిరుతపులి మృతదేహం

**కుప్పం(రామకుప్పం), జులై 25 ప్రభాతవార్త :** కౌండిన్య రాయల్ ఫారెస్ట్ పరిధిలోని రామకుప్పం మండలం ననియాల అటవీ ప్రాంతం కర్ణాలపట్టు సమీపంలో ఓ చిరుతపులి అనుమానాస్పద రీతిలో మృతి చెందిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. గొర్రెలు మేపేందుకు అటవీ ప్రాంతంలో వెళ్లిన గొర్రెల కాపరులు చిరుతపులి మృతదేహంను గుర్తించి కుప్పం అటవీ అధికారులకు సమాచారం అందించారు. ఈసంఘటనకు సంబంధించి అటవీ అధికారులు తెలిపిన మేరకు వివరాలిలా.. కర్ణాలపట్టు అటవీ ప్రాంతంలో ఓ చిరుతపులి మృతి చెంది ఉన్నట్లు స్థానికులు సమాచారం అందించారన్నారు. హుటాహుటిన డిఎఫ్ఒ చైతన్యకుమార్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎఫ్ఆర్వో వై చంద్రశేఖర్‌రెడ్డి, కుప్పం డిఆర్వో కృష్ణ ప్రసాద్ తదితరులు సంఘటనా స్థలికి చేరుకున్నారు. కాగా మృతి చెందిన చిరుతపులి ఉన్న అటవీ ప్రాంతంలో దుర్వాసన భారీగా వచ్చిందని చిరుతపులి మృతి చెంది సుమారు ఐదు రోజుల పాటు అయి ఉంటుందని అటవీ అధికారులు తెలిపారు. కాగా వేటగాళ్లు వన్యప్రాణులను వేటాడేందుకు అమర్చిన విద్యుత్ తీగల ఉచ్చుకు తగిలే చిరుతపులి మృతి చెందినట్లు అటవీ అధికారులు ప్రాథమిక విచారణలో తేల్చారని సమాచారం. డిఎఫ్ఒ చైతన్యకుమార్‌రెడ్డి సమక్షంలో చిరుతపులికి అటవీ ప్రాంతంలోనే పంచనామా నిర్వహించారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

# ప్రతి రైతుకు రూ.20వేలు

≫జీడిమామిడి, వీరిలో ఒక్కరైనా బాగున్నారా? అని ప్రశ్నించారు. ఏ ఒక్కరైతు అయిన ఈ ప్రభుత్వంలోనేను బాగున్నానని, బాగుపడ్డానని చెప్పే పరిస్థితిలో ఉన్నాడా? అని అన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా, కోస్తాను అక్వాహబ్‌గా మార్చాలని పనిచేశానని అన్నారు.. వాణిజ్య పంటల సాగువిస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఆహారపు అలవాట్లు మార్పునకు తగినట్టు పంటల మార్పిడిని ప్రోత్సహించామన్నారు.. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో, ఈ దుర్మార్గపు పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగవుతున్నది గంజాయి పంట మాత్రమే అన్నారు.. మరే ఇతర పంటల సాగుని ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు.. నాలుగేళ్లలో 4 వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే రాష్ట్రానిది రెండోస్థానం అన్నారు. రైతుల ఆతహత్యల్లో దేశంలో మూడోస్థానం అన్నారు. ఇవన్నీ ప్రమాద ఘంటికలే అన్నారు. రాబోయే రోజుల్లో ఏమవుతుందోనన్న భయం లెక్కల్లో చూపకుండా మోసం చేయటం, తప్పుడు లెక్కల్లో ఇతను సిద్ధహస్తుడు అని అన్నారు. వాస్తవంగా చనిపోయిన రైతు కుటుంబాలకు సాయం చేస్తే రూ.210 కోట్ల వరకు ఇవ్వాలని, కేవలం 672 మంది చనిపోయినట్టు చూపించి, రూ.47 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. రాష్ట్రంలో 93శాతం రైతాంగం అప్పులపాలైందన్నారు. సగటున ప్రతి రైతుపై రూ.2,45,554 అప్పు ఉందన్నారు. దేశంలో చూస్తే రూ.74వేలు ఉందన్నారు. దేశం కంటే రాష్ట్రం 4 రెట్ల ఎక్కువ అప్పులు రైతులపై వేసిందన్నారు. ఈ అప్పులు తప్ప రైతులకు ఒరగబెట్టింది శూన్యం అన్నారు. దీనికంతటికీ కారణం ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలే కారణమన్నారు. అధికార వ్యామోహం, దోపిడీ రాష్ట్రానికి శాపంగా మారిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగితే ఈ ప్రాంతంలో భూముల విలువ పెరుగతుందని, సాగునీరు అందుబాటులో ఉంటే విస్తీర్ణంతోపాటు, భూమి విలువ పెరుగుతుందన్నారు.. అలాగే పరిశ్రమలు, రోడ్లు వస్తే విలువ పెరుగుతుందన్నారు.. దానివల్ల వ్యవసాయంలో నష్టపోయినా భూమిని అమ్ముకుని రైతులు ఒడ్డెక్కేవారన్నారు.. ఒకపుడు ఇక్కడ రైతాంగం ఒక ఎకరా అమ్మి హైదరాబాద్‌లో4,5 ఎకరాలు కొనేవారని, ఇపుడు హైదరాబాద్‌లో ఒక ఎకరం అమ్మితే ఇక్కడ వంద ఎకరాలు కొనే పరిస్థితి ఉన్నారు. ఎవరు దీనికి కారణం? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు, అధికార వ్యామోహం, దోపిడీ రాష్ట్రానికి శాపంగా మారిందన్నారు.. ధాన్యం రైతులుగిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయాడని, రూ.1530 ఇవ్వాల్సి ఉంటే, రూ.1000 కూడ ఇచ్చింది లేదన్నారు.. ఆర్‌బికెలు దోపిడీ కేంద్రాలుగా మారాయని అన్నారు. వ్యవస్థల్ని పూర్తిగా రివర్స్ గేర్‌లో నడిపించి, వాటిని చంపేశారని అన్నారు. దీని ప్రభావం రైతులపై పడిందన్నారు. కరోనా సమయంలో దేశంలో ఎవరూ బయటకు రావలేదని, కానీ రైతులు పంటలు పండించి, దేశానికి అన్నం పెట్టారని అన్నారు. అలాంటి రైతులకు పంట పండించటానికి, పంట ఉత్పత్తులు అమ్ముకోవటానికి అన్నింటిలోనూ కష్టాలే అన్నారు.

**రైతుల చొవర, త్యాగాన్ని బూడిదలో పోసిన పన్నీరుగా చేశారు**

అమరావతి ప్రజారాజధాని,, ఈమాట మేం చెప్పటం కాదు.. ప్రపంచంలోని అన్నిదేవాలయాలు, మసీదులు, చర్చిల్లోని పవిత్రమైన నీటిని, మట్టితో పూజలుచేసి సత్సంకల్పంతో నిర్మాణాలు తలపెట్టామని, నిన్న సిఎం పేదలకు ఇళ్లపట్టాలిస్తూ, పెద్ద దానకర్ణుడిగా మాట్లాడారని, రైతుని రైతుగా గౌరవించకుండా కులం, మతం, ప్రాంతం అంటగట్టి సిగ్గుఎగ్గులేకుండా ఏది పడితే అది మాట్లాడతారా? అని ప్రశ్నించారు. సుప్రీం కోర్టు చెప్పింది.. హైకోర్టు ఇచ్చేసిందని చెబుతున్నారని, రైతులు ముందుకొచ్చి చూపిన చొరవను, వారి త్యాగాన్ని బూడిదలోపోసిన పన్నీరు చేశారన్నారు. రాజధాని ఏదంటే తెల్లముఖం వేసే పరిస్థితి కల్పించారని అన్నారు.

## వారం - వర్జ్యం

26-7-2023 బుధవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి

అష్టమి ఉ.10-07; స్వాతి రా.08-46

వర్జ్యం రా.02-27 ల 04-04

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన సమాచారం తెలుస్తుంది.

**మిథునం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి. చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. సహనంతో ప్రవర్తించండి.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. శ్రమ అధికం.

**తుల:** ఆదాయానికి తగిన ఖర్చులు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది.

**ధనస్సు:** ముఖ్యమైన పనులు పూర్తి. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** అకారణంగా ఆందోళన చెందుతారు. ఆరోగ్య సలహాలు పాటించండి.

**కుంభం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**మీనం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ప్రముఖులను సందర్శిస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:25/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 279218
2nd Prize Rs.7000/- 57459
3rd Prize Rs.3500/-
16359 36869 43788 47308 61523
62834 65106 67391 69189 78056
4th Prize Rs.200/-
0349 1412 4478 4523 4777 6727 7058
7070 7662 8706
5th Prize Rs.100/-
0899 1030 2453 2603 2932 4193 4648
6764 8428 9515
6th Prize Rs.50/-
0001 1414 2582 3956 5893 7614 9179
0054 1442 2765 4092 6098 7846 9245
0067 1575 2797 4104 6162 7986 9680
0076 1627 2819 4172 6183 8005 9700
0083 1843 2963 4394 6202 8011 9724
0184 1889 3013 4656 6412 8074 9792
0452 1947 3183 4658 6618 8263 9804
0667 1970 3196 4725 6933 8357 9921
0771 2135 3269 4752 7207 8372 9941
0851 2291 3338 5002 7264 8516 9971
0918 2350 3470 5165 7302 8553
1120 2403 3478 5177 7329 8563
1166 2433 3550 5265 7425 8953
1211 2496 3572 5472 7434 9009
1240 2516 3831 5785 7541 9038

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 395956
2nd Prize Rs.7000/- 90809
3rd Prize Rs.3500/-
03265 06476 08291 40646 46864
53164 54008 58720 61027 85393
4th Prize Rs.200/-
1517 4428 5381 6010 7400 7631 7824
8089 8710 9089
5th Prize Rs.100/-
0096 1033 1620 3102 3484 3497 4087
4501 5205 9021
6th Prize Rs.50/-
0040 1549 2474 3726 5184 6807 8685
0092 1592 2505 3760 5279 6825 8829
0168 1602 2557 3799 5319 6846 8854
0237 1665 2705 3865 5533 7520 8943
0361 1723 2718 3869 5756 7550 8958
0604 1885 2720 3962 5801 7559 9169
0608 1891 2889 4229 5840 7807 9231
0630 1981 3002 4374 5847 7825 9589
0825 2005 3089 4412 5916 7853 9629
1066 2229 3464 4460 6260 7863 9842
1176 2278 3487 4512 6343 8247
1219 2286 3592 4541 6551 8338
1300 2364 3607 4575 6616 8450
1311 2447 3629 4809 6653 8526
1547 2466 3654 5157 6691 8585

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:25/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 645239
2nd Prize Rs.7000/- 95623
3rd Prize Rs.3500/-
15936 37401 45106 53860 62945
68506 69949 72699 91145 99449
4th Prize Rs.200/-
1151 3380 5216 5657 6163 6794 8108
8166 8178 9545
5th Prize Rs.100/-
1360 2063 2383 3099 4393 4719 4758
6657 7517 9896
6th Prize Rs.50/-
0006 1695 3915 4819 6069 7728 9245
0093 1833 3933 4918 6137 7864 9259
0333 1878 3960 5062 6145 8206 9295
0361 2034 4018 5175 6323 8258 9326
0398 2439 4068 5288 6341 8397 9334
0442 3033 4075 5378 6604 8492 9497
0696 3142 4181 5460 6773 8493 9608
0794 3197 4221 5487 6823 8532 9755
0893 3278 4242 5534 7177 8553 9928
0906 3377 4294 5541 7366 8600 9948
0988 3448 4450 5610 7419 8672
0999 3487 4504 5687 7538 8694
1061 3516 4544 5825 7617 8783
1083 3751 4564 5826 7669 8964
1554 3913 4742 5928 7704 9048

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 847763
2nd Prize Rs.7000/- 66722
3rd Prize Rs.3500/-
09842 17349 22869 38651 42107
57267 57427 77499 81291 91917
4th Prize Rs.200/-
0462 0521 0577 1524 2718 3518 4615
5932 5957 7244
5th Prize Rs.100/-
0673 1628 4741 5141 5232 5365 6163
6816 6836 7970
6th Prize Rs.50/-
0088 1577 3210 4483 6073 7817 8945
0187 1732 3213 4671 6409 7977 8973
0311 1822 3365 4918 6527 8060 9153
0402 1869 3572 4956 6537 8072 9220
0429 1960 3600 4963 6597 8128 9349
0589 1991 3641 5028 6620 8132 9363
0604 2022 3683 5166 6989 8172 9430
0860 2279 3874 5174 7262 8234 9520
1021 2281 3954 5195 7399 8388 9595
1079 2595 3998 5599 7457 8393 9645
1133 2655 4009 5631 7549 8412
1311 2676 4128 5656 7643 8419
1469 2801 4298 5792 7722 8861
1498 3029 4410 5793 7777 8899
1560 3035 4418 5884 7807 8938

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:25/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 223945
2nd Prize Rs.7000/- 91381
3rd Prize Rs.3500/-
14850 29815 30822 36876 41012
59995 66892 72434 83607 89941
4th Prize Rs.200/-
2303 2470 2508 3545 3701 4604 6903
7494 8610 9034
5th Prize Rs.100/-
0047 1926 2636 3796 3835 4275 4802
5342 9293 9313
6th Prize Rs.50/-
0124 1139 2446 4064 5748 7514 9459
0208 1365 2486 4316 5857 7743 9548
0219 1435 2526 4380 5914 7830 9624
0262 1571 2615 4451 5973 7915 9687
0282 1741 2961 4503 6049 8073 9715
0384 1807 2967 4554 6127 8129 9785
0475 1887 3110 4890 6200 8132 9832
0590 1939 3162 4923 6439 8148 9855
0733 1952 3177 4941 6463 8478 9868
0748 2067 3268 5022 6559 8555 9947
0922 2112 3332 5044 6594 8594
1046 2124 3363 5102 6699 9170
1047 2134 3567 5295 6804 9180
1087 2217 3635 5445 6854 9300
1125 2257 3645 5661 7350 9371

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 358697
2nd Prize Rs.7000/- 56966
3rd Prize Rs.3500/-
06023 21729 24611 26454 50341
53658 59997 61159 78732 86596
4th Prize Rs.200/-
0594 0889 1532 2612 3281 4955 6617
7416 7812 9814
5th Prize Rs.100/-
1037 3414 3612 4536 5247 6723 7546
8154 9628 9916
6th Prize Rs.50/-
0061 1233 2919 4708 6228 8190 9293
0138 1376 3164 4798 6473 8267 9389
0405 1447 3295 5173 6737 8342 9401
0480 1578 3380 5204 6738 8381 9498
0568 1631 3513 5218 6956 8392 9572
0579 1643 3709 5279 7031 8404 9605
0608 1708 3719 5309 7184 8416 9689
0713 1718 3856 5583 7358 8760 9882
0747 1950 4096 5728 7426 8829 9924
0770 2128 4153 5729 7819 8877 9926
0875 2481 4164 5900 7823 9040
0952 2568 4299 5921 7934 9067
0983 2690 4522 5932 7973 9089
1110 2829 4531 6091 8048 9201
1181 2871 4681 6200 8120 9279

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:25/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 942315
2nd Prize Rs.7000/- 93624
3rd Prize Rs.3500/-
02476 07108 07675 17638 52943
58877 69189 86281 89950 92837
4th Prize Rs.200/-
1089 3522 3839 4417 4499 4982 6952
7085 8316 8326
5th Prize Rs.100/-
2297 2351 2644 3871 5057 6388 7831
8124 8130 8974
6th Prize Rs.50/-
0075 1264 2754 4210 5716 6877 8357
0167 1387 2773 4218 5801 7160 8676
0228 1461 2897 4289 5926 7275 8891
0329 1511 2955 4435 5937 7296 9060
0367 1565 3050 4681 6035 7346 9110
0426 1587 3058 4745 6232 7511 9116
0437 1604 3164 4904 6248 7572 9127
0624 1679 3169 4974 6349 7722 9138
0646 1712 3400 4991 6438 7785 9350
0763 1828 3465 5014 6674 8003 9884
0797 1864 3478 5130 6681 8037
1148 2089 3490 5183 6745 8063
1181 2304 3580 5198 6793 8211
1227 2485 3980 5374 6856 8273
1231 2725 4023 5437 6857 8344

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 499756
2nd Prize Rs.7000/- 67465
3rd Prize Rs.3500/-
09820 34487 35494 37121 66681
66714 76779 90745 95922 98451
4th Prize Rs.200/-
0132 0508 2863 2988 3893 4478 5098
6555 8547 8840
5th Prize Rs.100/-
0146 2692 3263 4228 5040 5165 6805
8780 9111 9278
6th Prize Rs.50/-
0076 1445 2544 3877 5701 7551 8877
0200 1460 2576 4035 5798 7655 9143
0250 1786 2745 4057 5907 7748 9318
0290 1950 3002 4138 5958 7864 9459
0429 1977 3022 4170 6008 7983 9500
0437 2014 3244 4201 6013 8028 9565
0442 2021 3256 4253 6423 8286 9650
0701 2067 3378 4466 6545 8320 9750
0889 2074 3405 4849 6669 8368 9821
0917 2080 3460 5001 6718 8608 9887
1107 2191 3464 5037 6787 8649
1124 2240 3471 5084 6932 8650
1164 2375 3690 5358 7257 8653
1251 2397 3795 5429 7283 8767
1281 2535 3836 5460 7330 8859

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:25/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 833805
2nd Prize Rs.7000/- 25217
3rd Prize Rs.3500/-
00685 08460 35402 49118 49817
53090 55033 59997 92739 99131
4th Prize Rs.200/-
2115 3000 3133 3534 4271 5531 7001
7779 8223 9578
5th Prize Rs.100/-
0259 2431 3173 4834 5038 5351 6415
7825 8000 8073
6th Prize Rs.50/-
0003 2701 3668 5080 7204 8008 9355
0063 2786 3709 5164 7230 8064 9373
0211 2879 3837 5269 7272 8085 9416
0328 2880 3867 5472 7354 8098 9621
0876 2997 3873 5503 7385 8194 9695
0926 3058 4029 5525 7514 8314 9697
1009 3151 4105 5852 7515 8694 9700
1372 3192 4313 6035 7523 8717 9720
1424 3219 4374 6258 7621 8881 9945
1788 3258 4411 6325 7735 9022 9979
1899 3297 4474 6451 7842 9044
2023 3323 4480 6824 7896 9145
2478 3359 4577 7033 7973 9161
2645 3567 4849 7072 7978 9217
2660 3582 4953 7190 8006 9321

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 243575
2nd Prize Rs.7000/- 36733
3rd Prize Rs.3500/-
05226 13560 15486 30318 34395
56490 60026 86181 91183 95753
4th Prize Rs.200/-
0332 1026 1361 2599 4868 5479 7787
8095 8212 8949
5th Prize Rs.100/-
1136 1166 2691 2705 6062 6562 7422
7997 8315 8439
6th Prize Rs.50/-
0214 1482 3486 4743 6429 7907 9064
0228 1774 3514 4917 6431 7977 9118
0415 1849 3620 5062 6476 8164 9175
0660 1857 3655 5246 6515 8470 9391
0741 1862 3767 5277 6778 8722 9421
0973 2244 4125 5386 7040 8777 9541
1104 2341 4217 5487 7161 8784 9739
1179 2516 4433 5497 7181 8796 9877
1198 2625 4480 5525 7188 8810 9882
1223 2641 4539 5669 7254 8850 9969
1326 2653 4591 5677 7380 8913
1341 2811 4634 5988 7580 8935
1370 2896 4655 6087 7791 8976
1379 3081 4685 6122 7825 8986
1400 3284 4738 6258 7846 9032

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:25/07/23

SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 169928
2nd Prize Rs.7000/- 58923
3rd Prize Rs.3500/-
14598 25435 36720 47508 58405
69485 71218 71978 82637 93224
4th Prize Rs.200/-
0665 0993 1226 1884 2706 3327 4016
4648 4745 7503
5th Prize Rs.100/-
0834 1244 3319 3644 5605 7392 8430
8642 9465 9674
6th Prize Rs.50/-
0004 1314 2902 3776 5227 6748 9214
0148 1435 2915 3797 5266 7016 9250
0196 1462 2942 3820 5370 7085 9303
0203 1660 3098 3848 5487 7225 9440
0213 1877 3154 4034 5500 7353 9464
0220 1997 3233 4145 5696 7622 9700
0523 2079 3235 4225 5816 7759 9702
0750 2119 3242 4247 5857 7908 9703
0782 2124 3274 4268 6017 8100 9728
0815 2207 3368 4280 6021 8149 9916
0982 2353 3451 4282 6058 8152
1052 2484 3467 4522 6196 8242
1113 2532 3645 4623 6356 8260
1265 2671 3715 4638 6477 8444
1299 2809 3737 5026 6735 8658

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 135138
2nd Prize Rs.7000/- 68895
3rd Prize Rs.3500/-
13651 24446 35641 46252 57895
68387 79535 81251 81836 92628
4th Prize Rs.200/-
0746 1418 3354 4170 4872 5227 5811
7452 7843 9343
5th Prize Rs.100/-
1662 1780 2495 3641 3953 4461 5234
5451 7436 8779
6th Prize Rs.50/-
0115 1869 3084 4686 6493 7490 9404
0338 1944 3240 4860 6547 7603 9474
0430 2238 3268 5189 6649 7685 9491
0723 2291 3345 5308 6652 7817 9516
0814 2408 3406 5435 6758 7981 9618
0931 2441 3704 5445 6970 8123 9806
0974 2557 3828 5449 7141 8189 9864
1049 2631 3843 5488 7283 8222 9881
1154 2757 4163 5610 7287 8478 9960
1186 2846 4224 5859 7361 8602 9997
1249 2883 4246 5861 7367 8624
1387 3015 4468 5970 7369 8876
1434 3056 4475 6006 7370 8978
1641 3073 4631 6038 7416 8987
1644 3080 4648 6204 7420 9035

26-07Pg3exHMNWJQE:Layout 1 1/1/02 5:56 AM Page 1



# అధిక ప్రాధాన్య సమస్యల పరిష్కారానికే నియోజకవర్గస్థాయి సమావేశాలు

## ఇన్‌చార్జి మంత్రి అమర్‌నాథ్

### సాలూరు నియోజకవర్గ సమీక్ష సమావేశం



మంగళవారం పార్వతీపురంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గుడివాడ

**విజయనగరం,పార్వతీపురం మన్యం, జులై25, ప్రభాతవార్త:** అధిక ప్రాధాన్యత ఆంశాలు పరిష్కారంలో అధికారులు శ్రద్దవహించాలని నియోజక వర్గ స్థాయి సమావేశాలతో అధిక సమస్యలకు పరిష్కారం జరుగుతుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడించారు. నియోజకవర్గ స్థాయి సమీక్షసమావేశం పార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌స్థాయి సమావేశంకు ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర,జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ నియోజకవరస్థాయి సమావేశాలు జరిపంది సత్వర పరిష్కారం చూపేందేకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈకార్యక్రమాన్ని రూపొందించారని అన్నారు. 3 నెలలలోపు రాష్ట్రంలో అనేక సమస్యలు పరిష్కారంకావాలని అన్నారు. ముఖ్యమంత్రి స్థాయి, ప్రభుత్వస్థాయిలో ఉన్న ఆంశాలను అన్ని ఆంశాలు ఉన్నతస్థాయిలో పరిస్కారం దొరుకుతుందని అన్నారు. మన్యంకు జాతీయ స్థాయి ఆవార్డు రావడంపై మంత్రి హర్షం వ్యక్తం చేసారు. అది కార్లులను అభినందించారు.సాలూరులో1.5 ఎకరాలలో స్థలంలో ట్రక్‌బే ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికలకు తనకు అందజేయాలని అన్నారు. ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర మాట్లాడుతూ సమస్యలుపై అధికార్లు వెంటనే స్పందించాలని అన్నారు.అత్యంత ప్రాధాన్యత ఉన్నపనులపైప్రత్యేక శ్రద్దవహించాలని అన్నారు. అధికార్లు శ్రద్ద లేక పోవడంపై పెద్దగెడ్డపనులు ఇంకాపూర్తి కాలేదని అన్నారు.అభివృద్ధి సంక్షేమంపై ప్రజా ప్రతినిధులను సంప్రదించవసి ఉందని అన్నారు.

24 అంగన్వవాడీ భవనాలు ఇంకా అంశపూర్తిగా ఉన్నాయని అన్నారు.వాటిని వెంటనే పూర్తిచేయాలని అన్నారు.సాలూరు-మక్కువ రహదారి 55కోట్లుతో మంజూరి అయిందని అన్నారు. జిల్లా కలెక్టర్ వాటి పనులు పరిశీలించాలని అన్నారు. ఆర్అండ్‌బి అధికార్లు ప్రత్యేక శ్రద్దతీసుకోవాలని అన్నారు.పెద్దగెడ్డ, చెరుకు పల్లిగెడ్డ పనులు ఆక్వాడేక్ట్ పనులు చేపట్టాలని అన్నారు. సురాపాడుపై ప్రతిపాధనలు సమర్పించాలని అన్నారు. పాఠశాలలో ప్రహరీగోడలు గేట్లు సిసికెమారాలు, సెక్యూరీటీ గార్డులు ఉండాలని అన్నారు.వీటిపై అధికార్లు దృష్టిసారించాని అన్నారు.జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ శాఖల వారిగా వచ్చే ప్రతిపాధనలుపై వాటిపై పనులపై స్పష్టత ఉండాలని అన్నారు. ప్రాధాన్యతా భవనాలు పూర్తిచేయాలని అన్నారు. దలవలసవద్ద పెద్దగెడ్డపై డైవర్షన్‌లో ముంపుకు గురిఅవుతున్న భూములకు ప్రత్యామ్నాయ భూమి ఇవ్వడానికి భూములు గుర్తించామని అన్నారు.ప్రహరీగోడలు,గేట్లులేని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల వివరాలు సమర్పించాలని ఆయన ఆదేశించాలని అన్నారు.

విద్యుత్ కార్యనిర్వహణ ఇంజనీరు గుమ్మడం గృహకాలనీ పరిశీలించి విద్యుత్ కల్పించుట చర్యలు చేపట్టాలని ఆయన అదేశించారు.చిలక మెండుంగి, బంద మెండంగి తాడిపుట్టి,దోయవర్ మీదుగా మక్కువ మండలం సిరివర వరకు13కోట్లుతో రహదారి, సాలూరు నుంచి పారన్నవలస రహదారిలో వేగావతిపై అసంపూర్తి ఉన్న శివరాంపురం బ్రిడ్జిని5.95కోట్లుతో నిర్మించుటకు ఆంచనాలు తయారు చేయడం జరిగిందని అన్నారు.అభివృద్ధి పనులు వేగవంతం చేసి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆనే సమస్యలుపై చర్చి పరిస్కార మార్గం చూచించారు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు, పాముల పుష్ప శ్రీవాణీ తదితరులు . జేసి గొవిందరావు, పిఓసి విష్ణచరన్ జిల్లా రెవిన్యూ అధికారి జె వెంకటరావు, ఆర్‌డిఓ మేమలత,తదితర అధికార్లు పాల్గొన్నారు.



## దేవుని బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులు పుష్కరిణి మరమ్మతులు

**తిరుమల,జులై 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో దేవదేవుని ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న పవిత్రపుష్కరిణి మరమ్మతులు, శుద్ధి పనులు చేపట్టేందుకు నెలరోజులపాటు పుష్కరిణిని తిరుమల తిరుపతి దేవస్థానం మూసివేయనుంది. సాధారణంగా ప్రతి ఏడాది ఏడుకొండల స్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులు పాటు పుష్కరిణి మూసివేసి నీటిని పూర్తిగా తొలగిస్తారు. పుష్కరిణిలోపల ఉన్న పైపులైన్ల మరమ్మతులు, పుష్కరిణి సివిల్ పనులు చేపడతారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి. అంతకంటే ముందే పుష్కరిణి మరమ్మతులు, శుద్ధి చేసే పనులు చేపట్టేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్ విభాగం అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో ఆగస్టు 1వతేదీ నుండి 31వతేదీ వరకునెలరోజుల పాటుపూర్తిగా స్వామివారి పుష్కరిణి మూసివేస్తారు. నెలరోజులు పుష్కరిణి హారతి ఉండదు. భక్తులను కూడా అనుమతించరు. భక్తులకు స్నానాలకోసం వరాహస్వామి ఆలయం సమీపంలోనే స్నానఘట్టాలు,నీటికొళాయిలు ఏర్పాటు జరుగుతుంది. కొన్నివేల పుణ్యతీర్థాలు కలిసే గోవిందుని పుష్కరిణిలో సాదారణంగా నీరు నిల్వవుండే అవకాశం లేదు. పుష్కరిణిలో నీటిని ప్రతిరోజూ నిరంతరాయంగా శుద్ధిచేసి తిరిగి వినియోగించేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులో ఉంది. నిరంతరాయంగా కొంత శాతం నీటిని శుద్ధిచేసి తిరిగి వినియోగిస్తారు. నెలరోజులు పుష్కరిణిలో నీటిని తొలగించి చిన్నచిన్న మరమ్మతులను పూర్తిచేస్తారు. పుష్కరిణి మరమ్మతుల్లో భాగంగా మొదటి పదిరోజులు నీటిని తొలగిస్తారు. ఆ తరువాత పదిరోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే చేపడతారు. చివరి పదిరోజులు పుష్కరిణిలో నీటిని నింపిపూర్తిగా సిద్ధం చేస్తారు.

## అధికారం కోసమే చంద్రబాబు, లోకేష్ ఆరాటం: మంత్రి అంబటి

**విజయవాడ, జులై25,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్ష నేత చంద్రబాబు,ఆయన కుమారుడు లోకేష్‌లు అధికారం కోసం ఆతృతపడుతున్నారని ఏపీ జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. నారా లోకేష్ యువగళం ఒక ఫ్లాప్ యాత్ర అన్నారు.ఈ యాత్ర నుంచి సీఎం జగన్‌కు ఆయన భయం పరిచయం చేస్తానంటూ బీరాలు పలుకుతున్నాడన్నారు.విజయవాడలో ఆయన నందమూరి లక్ష్మీపార్వతి రచించిన 'అల్లుడు సద్దులు" పుస్తకావిష్కరణకు మంగళవారం ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ అసలు జగన్ గర్జిస్తే లోకేష్ చిన్న పిల్లాడు చేష్టలు చేసారన్నారు.టిడిపికి పట్టిన శని లోకేష్ అన్నారు.ఆయన పేరు మీద టిడిపి గంగలో కలిసిపోతుందన్నారు.చంద్రబాబు తోడల్లుడు వెంకటేశ్వరరావు కుడా ఒక పుస్తకం రాసారన్నారు.చంద్రబాబు అధికార దాహంతో ఆతృతపడుతున్నారన్నారు. లక్ష్మీపార్వతి భుజం మీద నుంచి తుపాకి పెట్టి చంద్రబాబు ఎన్టీఆర్‌ను కాల్చేసారని ఆయన తోడల్లుడు వెంకటేశ్వరరావు రాసారన్నారు.చంద్రబాబు పూర్తి నిజస్వరూపం లక్ష్మీపార్వతికి ఇంకా తెలియదేమో అనుకుంటానన్నారు.చంద్రబాబు బావ మరిదికి ఆయన నిజస్వరూపం తెలుసు అన్నారు. బంధుత్వాలను,డబ్బును వాడుకుని రాజకీయాల్లోకి వచ్చినవ్యక్తి చంద్రబాబు అన్నారు.రోజుకు రూ.రెండు కోట్లు సంపాదించే పవన్ ట్యాక్స్ కడుతున్నాడో లేదో? అనే అనుమానం వ్యక్తం చేసారు.త్వరలో పవన్‌పై కుడా పుస్తకం రాయాల్సి వస్తుందేమోనన్నారు.పవన్‌కి కుడా ఒక పుస్తకం పంపించాలని లక్ష్మీపార్వతిని ఆయన కోరారు.

## 'ఆడుదాం,ఆంధ్రా' అక్టోబర్ 2 నుంచి ఆరంభం

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహార్‌రెడ్డి



**విజయవాడ,జులై25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అక్టోబర్ 2 నుంచి వినూత్న కార్యక్రమం నిర్వహిస్తుంది."ఆడుదాం,ఆంధ్రా" పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సుమారు మూడు లక్షల మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహార్‌రెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ మ్యాచ్ నిర్వహణకు సంబంధించి అన్ని స్థాయిలో ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఆడుదాం ఆంధ్రలో క్రికెట్,బా ్యడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడల్లో సుమారు 3 లక్షలు మ్యాచ్‌లను నిర్వహించనున్నట్లు చెప్పారు. వీటికి ఆధారంగా 3 కే మారధాన్ రన్, యోగా, టెన్నికాయిట్ ఈవెంట్లు కూడా నిర్వహిస్తామని వివరించారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ,ఖోఖో క్రీడల్లో నియోజకవర్గ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు వరుసగా రూ.35వేలు, రూ.15వేలు,రూ.5వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందించడం జరుగుతుం దని తెలిపారు.జిల్లా స్థాయిలో పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి వరుసగా రూ.60వేల, రూ.30వేలు, రూ.10వేలు అందించనున్నారు. రాష్ట్ర స్దాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విజేతలకు రూ.5లక్షలు, రూ.3లక్షలు, రూ.2 లక్షలను ఇవ్వనున్నారు.మన రాష్ట్రానికి చెందిన ఆడుదాం ఆంధ్రకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన వివిధ రంగాలకు చెందిన క్రీడాకారులు అంబటి రాయుడు,కరణం మల్లేశ్వరి, పివి సింధు,డి.హారిక, శ్రీకాంత్,వి.జ్యోతి సురేఖలను వంటి వారిని బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రకటించి. భాగస్వాములను చేయనున్నట్లు తెలిపారు.

## టిడిపి మాజీ మహిళా ఎంఎల్‌లపై కేసు నమోదు

**విజయవాడ (నందిగామ), జులై25,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు, మాజీ ఎంఎల్ఎ వంగలపూడి అనిత,మాజీ నందిగామ నియోజకవర్గ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యలపై స్థానిక టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది, స్థానిక చందమామపేటలో నివాసముంటున్న ఒక పాత్రికేయుని ఇంటిపై వారు తమ అనుచరులతో కలిసి దాడి చేసారనే అభియోగంపై ఈ కేసు నమోదైంది.సామాజిక మాధ్యమాల్లో వంగలపూడి అనితను ఉద్దేశించి వచ్చిన కథనంపై ఆమె తీవ్ర నిరసన వ్యక్తం చేసారు.ఈ కథనం ప్రచురణకు బాధ్యుడంటూ స్థానికంగా నివాసముంటున్న పాత్రికేయుని ఇంటికి వచ్చారు. ఆమెతో పాటుగా మాజీ శాసనసభ్యురాలు సౌమ్యలు మరికొంత మంది అక్కడ ధర్నాచేసారు.ఈ సందర్భంగా వారు ఇంట్లోకి వచ్చి వార్తా కథనాన్ని చూపిస్తూ అనుచితంగా వ్యవహారించారన్నది పాత్రికేయుని కుటుంబసభ్యుల ఆరోపణ.ఆ మేరకు వారిచ్చిన ఫిర్యాదును అనుసరించి కేసు నమోదు చేసినట్లు నందిగామ టౌన్ సిఐ హనీష్ తెలిపారు.

## రామాయపట్నం పోర్టు అభివృద్ధికి చర్యలు

### కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ నిర్మాణం లాభదాయకం: కేంద్రమంత్రి నిత్యానంద్ రాయ్

**విజయవాడ.జులై25,ప్రభాతవార్తప్రతినిధి:** రామాయపట్నం పోర్టును అభివృద్ధి చేయాలన్న ఆ రాష్ట్ర ప్రభుత్వ సూచనకు అనుగుణంగా కేంద్రం తగిన చర్యలు తీసుకుంటుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్ తెలిపారు.కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ కేంద్ర ప్రభుత్వపరంగా నిర్మించడానికి సాంకేతికంగా, ఆర్థికంగా లాభదాయకం కాదని భావిస్తున్నట్లు తెలిపారు .స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అంశంపై ఉక్కుశాఖ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసిందని తెలిపారు.విభజన చట్టంలోని వివిధ అంశాలపై ఏపీకి చెందిన పార్లమెంటు సభ్యుడు కేశినేని శ్రీనివాస్(నాని),కింజరపు రామ్మోహన్ నాయుడు లోక్‌సభలో అడిగిన వివిధ ప్రశ్నలకు నిత్యానంద్‌రాయ్ లిఖిత పూర్వకంగా బదులు ఇచ్చారు. విభజన సమస్యలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. ఈ విషయంలో తాము మధ్యవర్తి మాత్రమే వహిస్తామన్నారు.మౌలిక వసతుల ప్రాజెక్టులు, ఉన్నత విద్యాసంస్థలు, దీర్ఘకాలిక ప్రాజెక్టులని స్పష్టం చేసారు. ఎపిలో రూ.106 కోట్లతో సౌత్‌కోస్ట్ రైల్వేజోన్(విశాఖజోన్) కార్యాలయం నిర్మిస్తామని తెలిపారు.ఇందుకోసం 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.10 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు.సమీప పోర్టుల నుంచి తీవ్ర పోటీ ఉన్నందు వల్ల దుగరాజపట్నం పోర్టు ఏర్పాటు ప్రతిపాదన ఆచరణ సాధ్యం కాలేదన్నారు. రామయపట్నం పోర్టును నాన్- మేజరు పోర్టుగా ఇప్పటికే నోటిఫై చేసారన్నారు. మైనర్‌పోర్టును డి-నోటిఫై చేయాలని ఎపి ప్రభుత్వాని తెలిపినట్లు మంత్రి నిత్యాందరాయ్ వెల్లడించారు. రామయపట్నం పోర్టు వద్దంటే మేజర్‌పోర్టుకు మరో ప్రదేశం గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించామన్నారు.

విశ్వవిద్యాలయాలు,పోలవరం రాజధానికి రూ.21,154 కోట్లు ఇచ్చామని కేంద్రం స్పష్టం చేసింది.ఐఐటికి రూ.1,022 కోట్లుల,ఐసర్ రూ.1,184 కోట్లు విడుదల చేసామని నివేదికలో పెర్కొంది. ఎయిమ్స్‌కు రూ.1,319 కోట్లు,గిరిజన వర్సిటీకి రూ.24 కోట్లు,వ్యవసాయ వర్సిటికి రూ.135 కోట్లు, రాజధాని నిర్మాణానికి రూ.2,500 కోట్లు, పోలవరానికి రూ.14,969 కోట్లు విడుదల చేసామన్నారు.



## వెంకన్న దర్శనంలో నటి రమ్యకృష్ణ

**తిరుమల,జులై 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని మంగళవారం ఉదయం సినీనటి రమ్యకృష్ణ, కుమారుడు రిత్విక్‌తో కలసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్న రమ్యకృష్ణ ఆనందనిలయంలో మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు.

రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు కుమారుడుతో కలసి వచ్చిన రమ్యకృష్ణతో భక్తులు, అభిమానులు సెల్ఫీలు తీసుకునేందుకు ఆసక్తిచూపారు. అయితే రమ్యకృష్ణ కుమారుడు చేయిపట్టుకుని మీడియాతో కూడా మాట్లాడకుండా వెళ్లిపోయారు.

## కోడికత్తి కేసులో సిఎం జగన్ పిటిషన్‌ను తోసిపుచ్చిన ఎన్ఐఎ కోర్టు

**విజయవాడ,జులై 25,ప్రభాతవార్తప్రతినిధి:** కోడికత్తి కేసులో కుట్ర కోణంపై మరింత లోతుగా దర్యాప్తు చేయాలని సిఎం జగన్ తరపున న్యాయవాది వేసిన పిటిషన్ విజయవాడ ఎన్ఐఎ కోర్టు కొట్టివేసింది.వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ జగన్ వేసిన పిటిషన్‌పై వచ్చే నెల 1న విచారణ జరుపుతామని కోర్టు తెలిపింది. నిందితుడు శ్రీనివాస్ నాలుగేళ్లుగా జైలులోనే ఉన్నారని, బెయిల్ ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ పైనా ఆగస్టు 1 విచారణ చేపడతామని ధర్మాసనం తెలిపింది. ప్రస్తుతం నిందితుడు శ్రీనివాస్ రాజమహేంద్రవరం జైలులో ఉన్నారని విజయవాడ ఎన్ఐఎ కోర్టులో రెగ్యులర్ విచారణకు హాజరు కావడం ఇబ్బందిగా మారిందని అతని తరపు న్యాయివాది ధర్మాసనం దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై న్యాయమూర్తి జైలు సూపరింటెండెంట్ వివరణ కోరారు. రాజమహేంద్రవరం జైలు రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఎన్ఐఎ కేసులో రిమాండ్‌లో ఉన్న ఖైదీకి జైలు నుంచి విచారణ సాధ్యంకాదని కోర్టు దృష్టికి తీసుకుని తెచ్చారు.కోర్టు ఈ కేసు విచారణను వాయిదా వేసింది.

## దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ భద్రతా అధికారిగా రమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, జులై 25 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోనల్ ప్రిన్సిపల్‌చీఫ్ సేఫ్టీ ఆఫీసర్‌గా కె.వెంకటరమణారెడ్డిని నియమిస్తూ రైల్వే బోర్డు సోమవారం ఆదేశాలు జారీచేసింది. గతంలో గుంతకల్లు డిఆర్‌ఎంగా పని చేసిన ఆయనను గత వారంలో రైల్వే బోర్డు జాతీయ స్థాయిలో దేశ వ్యాప్తంగా భారీగా రైల్వే డిఆర్‌ఎంలను నియమించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో గుంతకల్లు డిఆర్‌ఎంగా మనీష్ అగర్వాల్‌ను నియమించగా, వెంకటరమణరెడ్డిను దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్‌గా నియమించారు.

## చెంగల్వరాయునికి షోడశాభిషేకాలు

### భక్తులతో కిటకిటలాడిన ఆలయం



**శ్రీకాళహస్తి..జులై 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చేభక్తులు కూడా ఆధ్యాత్మిక చింతనలో తన్మయత్వం పొందుతున్నారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యంస్వామి ఆలయంకుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమార స్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖస్వామి' ఆలయంలో స్వామికి షోడశాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది,గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులుప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**షణ్ముఖ స్వామి ఆలయానికి పొటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్ర మణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు.

## గుంతకల్లు-మద్దికెర డబ్లింగ్ మార్గం తనిఖీలు నిర్వహించిన భద్రతా కమిషనర్

### మల్లప్ప గేట్ నూతన రైల్వే స్టేషన్ ప్రారంభం



**గుంతకల్లు రైల్వే, జులై 25 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో గుంతకల్లు-మద్దికెరల మధ్య కొత్తగా నిర్మించిన డబ్లింగ్, విద్యుదీకరణ రైలు మార్గాలను, కేంద్ర పౌర విమానయాన శాఖకు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ రంజన్ సక్సెనా, డిఆర్ఎం మనీష్ అగర్వాల్, జోన్‌కు చెందిన చీఫ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్లకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు మంగళవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అదే విధంగా రైళ్ల నిర్వహణకు, సమయపాలనకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా ఈ మార్గంలోని మల్లప్పగేట్ హాల్టింగ్ స్టేషన్, క్రాసింగ్ స్టేషన్‌గా ఆధునీకరించి అప్‌గ్రేడ్ చేసి మార్చారు. గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో అంతర్భాగమైన డోన్-గుంతకల్లు-డోన్‌ల మధ్య, గుంతకల్లు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో అంతర్భాగమైన డోన్-గుంతకల్లు- డోన్‌ల మధ్య గుంతకల్లు-మల్లప్పగేట్-మద్దికెరల మధ్య 11.7కిలోమీటర్ల డబ్లింగ్, విద్యుదీకరణ పనులను ఆయా విభాగాలు యుద్ధ ప్రాతిపాదికన పనులను చేపట్టి నిర్ణీత కాల వ్యవధిలో పలు పూర్తి చేశాయి. నాలుగున్నర దశాబ్దాల క్రితం 1979 విజయదశమి రోజున నంచర్ల గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు నాటి డివిజనల్ సూపరింటెండెంట్ ఎ.రాధాక్రిష్ణ మల్లప్పగేట్ నూతన హాల్టింగ్ స్టేషన్‌ను ప్రారంభించారు.

నాటి నుంచి నేటి వరకు కేవలం హాల్టింగ్ స్టేషన్‌కే పరిమితమైన ఈ స్టేషన్‌కు, డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టుతో మల్లప్పగేట్ హాల్టింగ్ స్టేషన్‌కు దశ తిరిగింది. ఈ స్టేషన్‌లో తాజాగా అప్ అండ్ డౌన్ రైలు మార్గాలతోపాటు, క్రాసింగ్‌నిమిత్తం అదనంగా ఏర్పాటు చేసిన మరో రెండు లూప్ లైన్‌లను వారు ఈ సందర్భంగా ప్రారంభించారు. గుంతకల్లు-మల్లప్పగేట్‌ల మధ్య 4.5 కిలోమీటర్లలో నూతనంగా నిర్మించిన ద్వియాంశిక (బైడైరెక్షన్) రైలు మార్గాన్ని భద్రతా కమిషన్ విస్తృతంగా తనిఖీలు నిర్వహించింది. కాగా మల్లప్ప గేట్-మద్దికెరల మధ్య మిగిలిన 7.2ల మధ్య డబ్లింగ్ విద్యుదీకరణ పనులను పూర్తి చేశ్వారు. ప్రత్యేక వాహనాల్లో మొటర్ ట్రాలీ, లైట్‌రన్, స్పీడ్‌రన్‌లను వేగ నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు.

ఈ తనిఖీల్లో ప్రిన్సిపాల్ సిఎస్‌ఓ జి.కె.ద్వివేది, పిడి.మిశ్రా, నీరజ్ అగర్వాల్, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు సాయిప్రసాద్, మిటల్, పద్మావతి, సిహెచ్ఎస్ రెడ్డి, గోపాల్‌తోపాటు వరున్‌బాబు, సంజీవ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, వీరయ్య, గంగరాజు, మనోజ్, చంద్రశేఖర్, పిఆర్‌ఓ మురళీధర్, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు సీనియర్ సబార్డినేట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపార్వతి 'అల్లుడు సుద్దులు' ఆవిష్కరణ



'అల్లుడు సుద్దులు' ఆవిష్కరిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ,జులై25,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం అధినేత చంద్రబాబుపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తూ తెలుగు,సంస్కృత అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి రచించిన " అల్లుడు సుద్దులు'పుస్తకాన్ని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు ఆవిష్కరించారు.సత్యనారాయణ పురంలోని ఓ సమావేశ ప్రాంగణంలో ఈ పుస్తకావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీపార్వతి మాట్లాడుతూ తాను రచించిన "అల్లుడు సుద్దులు" వ్యంగ్య రచన అన్నారు. సాహిత్యంలో సెటైరికల్ రచనలు ఆనవాయితీ అన్నారు.శ్రీ రమణ పుస్తకాలు రాజకీయ వ్యంగ్య రచనలు బాగుంటాయని తెలిపారు.ఇక,తనకు,తన అల్లుడు చంద్రబాబుకి మధ్య పిల్లి, ఎలుక పోరాటంలా కొనసాగుతోందన్నారు. తనకు అల్లుడికి మధ్య 26 సంవత్సరాలుగా ఈ పోరాటం సాగుతునే ఉందన్నారు.

లోకేష్‌కు అనుభవం,అర్హత లేకుండా మంత్రి పదవిని ఇచ్చారన్నారు.ఇవన్ని కలిసి సెటైరికల్‌గా ఈ పుస్తకాన్ని రాసినట్లు తెలిపారు. తండ్రి,కొడుకులు చంద్రబాబు, లోకేష్‌తో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్ పండిస్తున్న హాస్యాన్ని చిత్తూరు మాండలికంతో మిళితం చేసి ఒక ప్రయత్నంగా ఈ రచనను చేసానన్నారు. వైకాంగ్రెస్ పార్టీ ఒక క్రమ శిక్షణ కలిగిన పార్టీ అన్నారు. నాయకులంతా స్దిత ప్రజ్ఞులుగా అభివర్ణించారు.మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ నందమూరి లక్ష్మీపార్వతి భాషా సంపద కలిగిన వ్యక్తి అన్నారు. చంద్రబాబు, లోకేష్‌లపై ఒక బాధితురాలిగా ఆమెకు మంచి అవగాహన ఉంద న్నారు.అల్లుడు సుద్దులు మంచి రచనగా నిలుస్తోందన్నారు.మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఏపీఎస్ఎఫ్ఎల్ చైర్మన్ గౌతంరెడ్డిడ్డ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.

వార్త

విధిని, వాస్తవాన్ని మరచి
దారి తప్పితే అధోగతి తప్పదు.

-ట్రయాన్ ఎడ్వర్డ్

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న నకిలీలు!

జనారోగ్యం జాతిమహాభాగ్యమనే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నా మని, దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులుఎంతగా చెప్పున్నా, ఎన్నిలక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామ సీమల్లో ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని చెప్పొచ్చు. ముఖ్యంగా వర్షాకాలం ఆరంభమైన తర్వాత కొత్తనీరు, పాతనీరు కలయికతో వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో లక్షలాది మంది రకరకాల వ్యాధులబారిన పడుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా అందరికి వైద్యం అనేది కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఇన్నేళ్ల తర్వాత కూడా భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే చెబుతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ, మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చులో అరవై, డెబ్బైశాతం పైగా మందుల కొనుగోళ్లకే వ్యయం చేస్తున్నారు. అయితే ఈ మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా ఉండడంతో జనారోగ్యాన్ని పతనం అంచునకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా నమోదైన మందులకు రెట్టింపుస్థాయిలో అనధికారికంగా రకరకాల మందులు చెలామణి అవుతున్నాయి. నకిలీ, నాణ్యతలేని మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి. భారతదేశంలో నకిలీ మందుల వ్యాపారం విలువ దాదాపు ఇరవైవేల కోట్ల రూపాయలకుపైగా ఉండవచ్చునని అంచనా. దేశంలోని నకిలీ మందులు యేటా ఇరవైశాతంపైగా ఉంటుందని 'అసోచామ్' ఏనాడో వెల్లడించింది. ప్రజారోగ్యాన్ని తూట్లుపొడుస్తున్న ఈ నకిలీ మందులు మార్కెట్లో ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అంతగా తనిఖీలు లేకపోవడంతో ఇష్టానుసారంగా నకిలీ మందుల వ్యాపారం జరుగుతున్నది. మార్కెట్ ఐటమ్స్ అంటే బాహాటంగానే అమ్ముకుంటున్నారు. ముప్పై నుంచి యాభైశాతం వరకు కూడా డిస్కౌంట్లు ఇస్తూ పెద్దపెద్ద బోర్డులు పెట్టి అమాయకులను దగాచేస్తున్న సంఘటనలు దేశవ్యాప్తంగా తరుచుగా జరుగుతున్నాయి. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీ ఇన్నీకావు. నకిలీ, నాసిరకం మందులతో ప్రాణాలు పోయిన సంఘటనలు కోకొల్లలు. గతంలో ఒకసారి ముంబాయిలోని ఒక ఆస్పత్రిలో మానిటాల్ అనే మెదడువాపు వ్యాధికి వాడేమందులో కల్తీ జరగడంతో ఏకంగా పద్నాలుగు మంది మరణించారు. మరెందరో అస్వస్తతకు గురయ్యారు. దాంతో దేశంలో పెద్దఎత్తున ఆందోళనలు, నిరసనలు, వ్యక్తమయ్యాయి.పరిస్థితిని గ్రహించిన ఆనాటి పెద్దలు జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య, ఔషధ విభాగాల్లోని లొసుగులను వైఫల్యాలను, అవినీతిని, ఎత్తిచూపుతూ జస్టిస్ లెంటిన్ తన నివేదికలో సమగ్రంగా వివరించారు. ఆ నివేదికలో కమిషన్ చేసిన ప్రతిపాదనలను, సిఫార్సులను ప్రభుత్వం అంతగా పట్టించుకోలేదనే చెప్పొచ్చు.నకిలీ మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలను అటుంచి జబ్బుతగ్గకపోతే వైద్యుడివైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక మళ్లీ వైద్యుడు పరీక్షలమీద పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగిపై ప్రయోగాలుచేస్తున్నారు. దానివల్ల ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నారు. అసలు వైద్యఆరోగ్యం విషయంలో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక, ముందుచూపు లేకపోవడం వల్లనేఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మొన్న కరోనా విజృంభించిన తరుణంలో భారత్‌లో ఆరోగ్యవ్యవస్థ ఎంత అస్తవ్యస్థంగా, బలహీనంగా ఉందో బయటపడింది. మందులు, డాక్టర్లు అటుంచి కనీసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా లేదనే విషయం వెలుగుచూసింది. రోగులకు వెంటిలేటర్లు,ఉన్న వెంటిలేటర్లకుయాభై, అరవై రెట్లు అధికంగా కావాలని వైద్యవర్గాలే అంచనా వేశాయి. చివరకు ప్రాణవాయువు అందించలేకపోవడంతో ప్రాణాలు పోగొట్టుకుంటున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు.ఇక గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగాచెలామణి అవుతూ తోచిన మందులు ఇచ్చేవారుకూడా తక్కువ సంఖ్యలో లేరు. కనీసం మందులపేర్లు కూడా రాయలేని వారు కూడా ఈ డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్న చిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హతలేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఇక వ్యాధి నిర్ధారణ పరీక్షా కేంద్రాల వ్యవహారం ఇక మిథ్యగా తయారైంది. ఎలాంటి అనుమతులు పొందకుండా పరీక్షా కేంద్రాలు దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో నడుస్తున్నాయి. వీటిని క్రమబద్ధీకరణ చేసేందుకు నిర్దిష్టమైనచట్టం రూపకల్పనకు చేస్తున్న ప్రయత్నాలు దశాబ్దాల తరబడి పెండింగ్ గ్లో పెట్టారు. వ్యాధిని సకాలంలో గుర్తించకపోతే జబ్బు ముదిరి ప్రాణాలను బలితీసుకుంటున్నాయనే విషయం అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్‌లో అకాల మరణాలకు చాలావరకు సాంక్రమితేతర వ్యాధులే కారణమవు తున్నాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదికలో వెల్లడించింది. ఈవిషయం దక్షిణాసియాలోనే ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు నివే దిక వెల్లడించింది.ప్రస్తుతం సీజన్ మారిన తర్వాత వచ్చిన వ్యాధులు, డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలు ప్రజారోగ్యంపై దాడిచేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే కొన్నిచోట్ల వీటిబారినపడి ఆస్పత్రిపాలైనవారు ఎందరో ఉన్నారు. పాలకులు గత అనుభవాలతోనైనా పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి.


# విపక్షాల ప్రధాని అభ్యర్థి ఎవరు?

***దేశంలో ఉన్న 28రాష్ట్రాలలో బిజెపి ఉత్తరప్రదేశ్,గుజరాత్‌లతోపాటుఈశాన్య రాష్ట్రాలలో మాత్రమే బలంగా ఉంది. మిగతా అన్ని రాష్ట్రాలలో ఇండియా కూటమి ఎన్డీయే కూటమితో బలంగానే పోటీ పడగలు గుతుంది. 2004 నుండివరుసగా రెండుసార్లు అధికారంలో ఉన్న యూపిఏ 2014 నుండి వరుసగా రెండుసార్లు అధికారంలో ఉన్న ఎన్డీయేలు మరి రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వం మారే సంప్రదాయం మారి మరొక సారి ఎన్డీయే అధికారంలోకి వస్తుందా లేక సర్కారు మారుతుందా అనేది ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే.***



డాక్టర్ తిరునాహరి శేషు

మరొక పది నెలల్లో 18వ లోక్‌సభకు ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికలలో గెలుపుకోసం దేశంలోని రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకి పదును పెడుతున్నట్లుగా కనిపిస్తుంది.2024 లోక్‌సభ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా అటు కాంగ్రెస్‌పార్టీ ఇటు భారతీయ జనతాపార్టీలు తమతో కలిసి వచ్చే భాగస్వామ్య పక్షాలతో సమావేశాలు నిర్వహిస్తున్నాయి. మూడోసారి భారతీయ జనతా పార్టీని కేంద్రంలో అధికారంలోకి రాకుండా అడ్డుకునే వ్యూహంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ తన భాగస్వామ్య పక్షాలతోపాటు దేశంలో బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలతో కూటమి ఏర్పాటు చేసింది. మరొకవైపు హ్యాట్రిక్ విజయంపై కన్నువేసిన బిజెపి కూడా తన ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో ఎన్నికలను ఎదుర్కోవడానికి వ్యూహాలను రూపొందించుకుంటుంది. 2024లోక్‌సభ ఎన్నికలలో ఒంటరిగా భారతీయ జనతాపార్టీని ఓడించలేమని భావిస్తున్న కాంగ్రెస్, బిజెపి వ్యతిరేక శక్తులతో బలమైన కూటమిని ఏర్పాటు చేసి బిజెపిని ఓడించాలని ప్రయత్నిస్తుంటే బిజెపి కూడా తమతో కలిసివచ్చే భావసారూప్య పార్టీలతో ఒక బలమైన కూటమిగా ఎన్నికలను ఎదుర్కొని విజయం సాధించాలని భావిస్తున్న క్రమంలో మరొకసారి జాతీయ రాజకీయాలలో ఏ కూటమిలో ఏపార్టీ భాగస్వామ్యం అవుతుంది? ఏ కూటమి బలం ఏ కూటమి అధికారంలోకి రావడానికి అవకాశాలున్నాయనే అంశంపై జాతీయ స్థాయిలో రాజకీయ విశ్లేషణలు జరుగుతున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలలో అధికార ఎన్డీయేకి విపక్షాల ఇండియా కూటమికి మధ్య యుద్ధం జరుగబోతుందని పశ్చిమబంగా ముఖ్యమంత్రి మమత బెనర్జీ వ్యాఖ్యానించారంటే రెండు కూటముల మధ్య పోటీ ఏస్థాయిలో ఉంటుందో అర్థమవుతుంది. యూపిఏ భాగస్వామ్య పక్షాలతోపాటు బిజెపి వ్యతిరేక 26 పార్టీలతో కలిసి కొత్తగా ఏర్పాటు చేసుకున్న ఇండియా (ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇంక్లూజివ్ అలయన్స్) కూటమిలోని పార్టీలకు 17వ లోక్‌సభలో 150 మంది సభ్యులను కలిగి ఉంది. రాబోయే ఎన్నికలలో ఎన్డీయేని ఎదుర్కోటానికి ఇప్పటికే ఈ కూటమి పాట్నా, బెంగళూరులో సమావేశాలు నిర్వహించి మూడో సమావేశాన్ని ముంబైలో నిర్వహించాలని నిర్ణయించుకుంది. కూటమిలోని ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్ కర్ణాటక మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో తన లోక్‌సభ స్థానాలను పెంచుకోగలిగితే ప్రస్తుతం ఈ మూడు రాష్ట్రాలలో 82లోక్‌సభ స్థానాలుంటే కాంగ్రెస్‌కి ఉన్నవి రెండు లోక్‌సభ స్థానాలు మాత్రమే. అలాగే కూటమిలోని సమాజ్‌వాది పార్టీ ఉత్తరప్రదేశ్‌లో ఆర్‌జెడి జనతాదళ్ యునైటెడ్ బీహార్‌లో టిఎంసి, బెంగాల్‌లో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ శివసేనలు, మహారాష్ట్రలో తమ లోక్‌సభ స్థానాలను పెంచుకోగలిగితే ఇండియా కూటమి 2024లోక్‌సభ ఎన్నికలలో కేంద్రంలో అధికారానికి చేరువవుతుంది. ఈ కూటమిలో ఉన్న సోనియా గాంధీ రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, శరత్ పవర్, నితీష్‌కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్, అఖిలేష్ యాదవ్, మమతాబెనర్జీ దేశవ్యాప్తంగా ఎన్నికలను ప్రభావితం చేయగలిగిన వారే కాబట్టి కూటమికి వీరందరూ అదనపు బలంగా మారే అవకాశం లేకపోలేదు. అయితే ఈ కూటమిలోనే భిన్న ధ్రువాలైన కొన్ని పార్టీలు చివరివరకు కూటమితో కలిసి నడుస్తాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కూటమి మనుగడపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఇండియా కూటమికి సమాధానంగా అధికార ఎన్డీయే కూటమి కూడా 38 పార్టీలతో ఢిల్లీ సమావేశంలో తన బలప్రదర్శన చేసిందనే చెప్పాలి. 2019 లోక్‌సభ ఎన్నికలలో 33 లోక్‌సభ స్థానాలు గెలిచిన తరువాత బిజెపి తన వైఖరికి భిన్నంగా ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్డీయే




నుండి వివిధ కారణాలతో దూరమైన పార్టీలను ఎన్డీయేలోకి ఆహ్వానిస్తూ ఎన్డీయేకూటమిని బలోపేతం చేసే ప్రయత్నాలను మొదలు పెట్టింది. అయితే ఎన్డీయే కూటమిలోని 27 పార్టీలకు ప్రస్తుత లోక్‌సభలో ఒక్క లోక్‌సభ సభ్యుడు కూడాలేదు. ఒక్క అన్నా డిఎంకే మినహా ఎన్డీయేకూటమిలోని పార్టీలు అన్ని చిన్నవే.ఎన్డీయే కూటమిలోని సగానికిపైగా పార్టీలు ఆంధ్రప్రదేశ్ నుండి కూటమి సమావేశాలలో పాల్గొన్న జనసేన పార్టీ లాంటివే. అలాగే ఈ కూటమిలో డజన్‌కిపైగా పార్టీలు ఈశాన్య రాష్ట్రాలకు చెందినవే. శివసేన చీలిక షిండే వర్గం, ఎన్‌సిపి చీలిక అజిత్ పవార్ వర్గం, ఎల్‌జెపి చీలిక పశుపతి వర్గంలే ఈ కూటమిలో పెద్ద పార్టీలు ఎన్డీయేలోని ఒక్క బిజెపి మినహా మిగతా పార్టీల ప్రభావం నామమాత్రం అనే చెప్పాలి. రాజకీయ చరిత్రపరంగా చూస్తే ఎన్డీయే కూటమికంటే ఇండియా కూటమి బలంగా కనిపిస్తుంది. కాబట్టి ఢిల్లీలో జరిగిన ఎన్డీయే పక్షాల సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇండియా కూటమి అవినీతి వారసత్వం రాజకీయాల కూటమి అది నిలబడేదికాదనే ఘాటైన విమర్శలె చేశారు. అధికార ఎన్డీయే కూటమి నుండి నరేంద్రమోడీ ప్రధానమంత్రి అభ్యర్థిగా కనపడుతుంటే మరి ఇండియా కూటమి నుండి ప్రధాన మంత్రి అభ్యర్థి ఎవరు? మోడీని ఢీకొట్టే నేత ఎవరు? అనే ప్రశ్నలకు ఇప్పటివరకు ఇండియా కూటమి నుండి సమాధానం లేదు. 1991 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బాంబుదాడిలో రాజీవ్‌గాంధీ మరణించిన తర్వాత ప్రధాని పదవికి పివి నరసింహారావుతో శరత్ పవార్ బలంగా పోటీపడినా ప్రధానమంత్రి కాలేకపోయారు. అయితే వయోభారంతో పవార్‌లాంటి మరాఠా యోధుడు ప్రధాని పదవికి పోటీ పడకపోవచ్చు. కానీ ఇండియా కూటమిలో నితీష్ కుమార్, మమతాబెనర్జీ, స్టాలిన్ లాంటివారు ప్రధానమంత్రి కాగల అర్హత ఉన్నవారే. ఇండియా కూటమిలోని ప్రధానపక్షమైన కాంగ్రెస్ ప్రధాని పదవిపై ఆసక్తి లేదని ప్రకటించిన నేపథ్యంలో విపక్ష కూటమి నుండి మోడీకి సరితూగే నాయకుడిని ప్రధాని అభ్యర్థిగా ప్రజల ముందు నిలబెట్టాలని ఇండియా కూటమి భావిస్తుంది. ఇండియా కూటమి ప్రధానమంత్రి అభ్యర్థిగా నితీష్‌కుమార్ కంటే ముత్తువేల్ కరుణానిధి స్టాలిన్‌కి ఎక్కువ ఆమోదయోగ్యత లభిస్తుంది అనే అభిప్రాయంతో ఉంది. ఉన్నత వ్యక్తిత్వం అవినీతి మచ్చలేని నాయకుడిగా వివాదరహితుడిగా పేరున్నస్టాలిన్ ప్రధాన మంత్రి అభ్యర్థిగా ప్రచారంలోకి తేవడం ద్వారా దేశవ్యాప్తంగా మైనార్టీలను దళితులను ఇతర వెనుకబడిన తరగతులను విస్తృతంగా ఆకర్షించే అవకాశం ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ద్రవిడియన్ మోడల్ ఆఫ్ డెవలప్‌మెంట్‌ని సుపరిపాలనను దేశ వ్యాప్తం చేస్తారనే అభిప్రాయం ప్రజలలో కల్పించే అవకాశంఉంది. కాబట్టి మోడీకి ప్రత్యామ్నాయం స్టాలిన్ అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. స్టాలిన్ ప్రధాని అభ్యర్థిత్వం తెరమీదకి రాకూడదనే మోడీ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలో భాగంగానే గవర్నర్ ఎన్ ఆర్ రవి ప్రభుత్వానికి సహకరించకపోవడం, తమిళనాడు బిజెపి అధ్యక్షుడు అన్నామలై ప్రభుత్వంపై దూకుడుగా వ్యవహరించడం స్టాలిన్ కేబినెట్ సహచరులు సెందిల్ బాలాజీ పోన్ముడిలపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేత దాడులు చేయిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. స్టాలిన్ తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత స్టాలిన్ వ్యవహారశైలి పాలనాతీరు దేశ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటుంది. అలాగే సోనియాగాంధీ ఆశీస్సులతోపాటు దేశంలోని అనేక పార్టీలు వివిధ వర్గాలు స్టాలిన్ పట్ల సానుకూలతలను వ్యక్తం చేసే అవకాశం లేకపోలేదు. ముఖ్యంగా ఏ కూటమివైపు మొగ్గకుండా తటస్థంగాఉన్న బిజూజనతాదళ్ నేత ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్ రెడ్డి కూడా స్టాలిన్‌తో సత్సంబంధాలు కలిగిన వారే. వారు కూడా మోడీ కంటే స్టాలిన్ వైపు మొగ్గుచూపే అవకాశం లేకపోలేదు. జాతీయ రాజకీయాలలో ప్రభావం చూపించాలనే ప్రయత్నాలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు మద్దతు కూడా స్టాలిన్‌కే దక్కుతుంది అనటంలో సందేహం లేదు. దేశంలో ఉన్న 28రాష్ట్రాలలో బిజెపి ఉత్తరప్రదేశ్,గుజరాత్‌లతోపాటుఈశాన్య రాష్ట్రాలలో మాత్రమే బలంగా ఉంది. మిగతా అన్ని రాష్ట్రాలలో ఇండియా కూటమి ఎన్డీయే కూటమితో బలంగానే పోటీ పడగలుగుతుంది. 2004 నుండివరుసగా రెండుసార్లు అధికారంలో ఉన్న యూపిఏ 2014 నుండి వరుసగా రెండుసార్లు అధికారంలో ఉన్న ఎన్డీయేలు మరి రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వం మారే సంప్రదాయం మారి మరొక సారి ఎన్డీయే అధికారంలోకి వస్తుందా లేక సర్కారు మారుతుందా అనేది ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే. ●

> ఇద్దరితో గాని, ముగ్గురితోగాని యదార్థాన్ని గురించి ధైర్యంగా చెప్పలేనివారు బానిసల వంటివారు.



లోవెల్

> జీవితంలో ఎన్ని కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడిని పొందినప్పుడు కలుగుతుంది.



ఎస్.రాధాకృష్ణన్

# ప్రజావాక్కు



## మెరుగైన సేవలు అందించాలి

ఆర్టీసి వారు బస్సుల్లో ప్రయాణం సురక్షితం అంటూ ఘనమైన ప్రకటనలు ఇస్తుంటారు. కాని వాబూపల్లె ప్రాంతాల్లో నడిపే సింహభాగం బస్సులు శిధిలావస్థలో ఉంటాయి. వాటికి సరైన నిర్వహణ లేకపోవడం వలన దుమ్ముపట్టి ఉండడమే కాకుండా ఎప్పుడు ఆగిపోతాయో తెలిసే స్థితి తరచుగా ఎదురవుతూ ఉంటుంది. కొన్ని సందర్భాల్లో అర్ధరాత్రిళ్ల నడిరోడ్డు మీద బస్సులు ఆగిపోయిన సంఘటనలను పేపర్లలో చదివాక రాత్రిళ్ల గ్రామీణప్రాంతాల్లో ఆర్టీసిబస్సులో ప్రయాణం చేయాలంటేనే భయం వేస్తోంది. ఇక సింహ భాగం స్టాపులలో సరైన షెల్టర్లు లేకపోవడం వలన, బస్సులు సకాలంలో రాకపోవడం వలన ప్రయాణికులుఎండ,వానా, చలిలో దమ్ముకొట్టుకుంటూ నడిరోడ్డుపైన వేచి ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసి మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేయాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## హామీలు ఆచరణయోగ్యమేనా?

ఏ రాజకీయ పార్టీ అయినా హామీలు ఇచ్చేముందు దేశ ఆర్థిక పరిస్థితిని దృష్టిలోపెట్టుకొని,అన్ని కోణాల్లో ఆలోచించి ఒక నిర్ణయం తీసుకోవాలి.ఇచ్చే హామీలు ఆచరణ యోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులున్నాయా? ప్రత్యామ్నాయ మార్గాలు ఏమిటి?తదితర అంశాలను నిపుణులతో చర్చించి హామీలివ్వాలి. అంతేకాని తమ స్వార్థం కోసం ఉచిత పథకాలు ప్రకటించి దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేయ్యడం భావ్యంకాదు. చేసింది చెప్పుకోవడం సులభం.కానీ చెప్పింది చేయడం కష్టమని హామీలు గుప్పించే నాయకులు గుర్తించాలి. ఉచితాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకివస్తే, ఆతరువాత దేశ ఆర్థిక పరిస్థితి, దేశ భవిష్యత్తును కాపాడేదెవరు? ఈ విషయంపై రాజకీయ పార్టీ నేతలందరూ బాగా ఆలోచించి యువతకు ఉపాధి కల్పించడంలో శ్రద్ధ చూపాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## హింసావాదం పనికిరాదు

ఇటీవల కాలంలో మనదేశంలో హింసావాదం పెరిగిపోతుంది. దీనికి కారణం చలన చిత్రాలు యూట్యూబ్‌లు. దేశరాజధాని ఢిల్లీలో జరిగిన కొన్ని హత్యలు భయంకరంగా ఉన్నాయి. ఒక యువతిని చంపి ముక్కలు ముక్కలుగా నరికి అక్కడక్కడ వెదజల్లడం, శవాలను నరికి ఫ్రిజ్లో ఉంచడం ఇటువంటి నేరాలు చూస్తుంటే మనం ఎక్కడ ఉన్నాం. ఇండియాలోనా లేక విదేశాలలోనా? మనదేశంలో హింసావాదం మంచిదికాదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

## పెండింగ్ బిల్లులకు మోక్షమెప్పుడు?

ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన బిల్లులు తప్ప మరేరకమైన సప్లిమెంటరీ బిల్లులు, జిపిఎఫ్, టిఎస్‌జిఎల్ఐ, సరెండర్ లీవ్, మెడికల్ బిల్లులు నెలలతరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఉపాధ్యాయులు,ఉద్యోగులు వైద్యఅవసరాల కోసం,గృహ నిర్మాణంకొరకు, పిల్లలచదువుకు,వివాహాలకు, ఇతరత్రా అవసరాలకు పొదుపు చేసుకునే జిపిఎఫ్, టిఎస్‌జిఎల్ఐ నుండి లోన్లు, తీసుకోవాలనుకున్నా నెలలతరబడి జాప్యం జరిగి సరైన సమయంలో సొమ్ము అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్‌కార్డులు సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు. ఉద్యోగులు తమ చేతి నుండి లక్షల రూపాయలు నేరుగా చెల్లించి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.వారి మెడికల్ బిల్లు కూడా సంవత్సరకాలంగా చెల్లించకపోవడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రతినెల జీతాలు ఆలస్యం కావడంవల్ల ఇంటి రుణాలు, విదా్యరుణాల ఈయంఐలు కూడా కట్టడం ఆలస్యం కావడం వల్ల పెనాల్టీలు పడుతూ ఉన్నాయి. పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి.

-తంగళ్లపల్లి కుమారస్వామి, భూపాలపల్లిజిల్లా

## దీనావస్థలో యూనివర్సిటీలు

ఒకప్పుడు యూనివర్సిటీలు విద్యార్థులు, ప్రొఫెసర్స్‌లతో నిండిపోయి కళకళ లాడుతుండేవి. పరిశోధనలు చేసి గొప్ప గొప్ప మేధావులు పుట్టుకొచ్చేవారు. యూనివర్సిటీలు విద్యాబండాగారాలుగా వెలసిల్లేవి. పరిశీలనాత్మకమైన లోతైన పరిశోధనలు జరిగేవి. ఒకప్పుడు యూనివర్సిటీల్లో సీటు రావడమే గొప్ప అదృష్టంగా భావించేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి కనపడడం లేదు. విద్యార్థులు లేక యూనివర్సిటీలు వెలవెలబోతున్నాయి. ప్రొఫెసర్స్ లేక చాలా డిపార్ట్‌మెంట్స్ మూతపబడి పరిశోధనలు కుంటుపడుతున్నాయి.

-దస్తగిరి, సోగనూర్, కర్నూల్

## కోర్టు ధిక్కారం

పలువురు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కోర్టు ఆదేశాలను అమలు చేయకుండాకోర్టుధిక్కారానికి పాల్పడుతున్నారు.ఇలా అమలుచేయని సందర్భాల్లో బాధితులు మరలకోర్టుని ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ విధంగా దాఖలైన పిటిషన్‌లు ఇప్పటికేనాలుగువేలు దాటిపోయాయి.కేసుల పరిష్కారం కాదు కదా అసలు న్యాయస్థానం ఆదేశించినా కోర్టు వాయిదాలకు సంబంధిత అధికారులు హాజరు కావడంలేదు. ఈ విధంగా కోర్టులను లెక్కచేయనప్పుడు ఆన్యాయస్థానాల అవసరం ఉందా? ఇదే సామాన్యులుధిక్కరిస్తే పర్యవసానం ఈ విధంగానే ఉంటుందా?

- పి.ఆంజనేయులు, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పెరుగుతున్న హింసోన్మాదాన్ని అరికట్టలేమా?

ఐ.ప్రసాదరావు

ఈ ఆధునిక కాలంలో మానవుడు అన్ని రంగాల్లో ఎంత అభివృద్ధి చెందుతున్నాడో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న సందర్భాల్లో అదే సమయంలో మానవుడు ఎంత వికృతంగా, ఆటవికంగా ప్రవర్తిస్తూ, సమాజం భయభ్రాంతులకు గురయ్యే సంఘటనలతో కొందరు తమ పనులతో చీకటి అధ్యాయాలు రచిస్తున్నారు. గత సంవత్సరం వెలుగులోకి వచ్చిన 'శ్రద్ధావాకర్' హత్యతతో ముఖ్యంగా మన భారతదేశ జనాభా యావత్తును దిగ్భ్రాంతి చెందింది. 35 ముక్కలుగా బాడీని కోసి హత్య చేసిన ఈ ఉదంతంతో వెలుగు చూసిన ఈ నవీన నేరా సంస్కృతి 'బాడీ చోపింగ్ కిల్లింగ్స్'గా దేశంలో ఇటీవల అనేక ప్రాంతాల్లో వెలుగుచూస్తూ సభ్యసమాజం భయపడేలా, మానవునిలో రాక్షసప్రవృత్తికి పరాకాష్టగా పరిణమిస్తుంది. ఇటీవల మేనెలలో 'మణిపూర్'లో మహిళల నగ్న ఊరేగింపు, హత్య, అఘాయిత్యాలు వెలుగులోకి వచ్చిన మరుక్షణం నుంచి యావత్ దేశం దిగ్భ్రాంతి చెందుతున్న వేళ గత సంవత్సరకాలంగా భారత్‌లో జరిగిన వివిధ బాడీ చోప్పింగ్ కిల్లింగ్స్ నవీన యుగంలో మానవుని ఆకృత్యాలకు పరాకాష్ఠగా చెప్పుకోవచ్చు. తూర్పు ఢిల్లీలోని పాండవ నగర్‌లో తల్లికొడుకు కలిపి తన కుటుంబ పెద్దను 22 ముక్కలుగా నరికి చంపిన ఘటన,తదుపరి ముంబైలో లాల్‌బాగ్ ఏరియాలో సొంత తల్లినే హతమార్చిన కుమార్తె రింపుల్ జైన్ ఉదంతం, సెంట్రల్ కాశ్మీర్ బద్గాం జిల్లాలో తన ప్రేమను నిరాకరించిన సందర్భంగా ప్రియురాలిని హత్య చేసినఘటన, ఈ సంవత్సరం మార్చిలో ఛత్తీస్‌గఢ్ బిలాస్‌పూర్‌లో పవన్ సింగ్ తన భార్యను హత్యచేసిన ఉదంతాలు ప్రస్తుత సమాజంలో మానవుని హింసాప్రవృత్తికి, మానసిక రుగ్మతలకు ఉదాహరణలుగా చెప్పవచ్చు. ముఖ్యంగా దేశంలో ఇటీవల కాలంలో నేర సంఘటనలు, హింసా ప్రవృత్తి రోజురోజుకు పెరుగుతున్నది. దీనికి ముఖ్య కారణం అక్రమ సంబంధాలు, వివాహేతర సంబంధాలు, ప్రేమ వ్యవహారాలు, ఆస్తి తగాదాలు, మోజులు, వ్యామోహాలు, పేదరికం, ధనాపేక్ష, ఆధునికత పేరుతో విచ్చలవిడితనం, మితిమీరిన ఆకర్షణలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, కొన్ని టివి. సీరియల్స్, వెబ్ సీరిస్, వివిధరకాల వెబ్‌సైట్లు, ఓటిటిలు, సినిమాలు, సంఘటనలు,కుటుంబ కారణాలు, సామాజిక వివక్షతలు,మద్యం మత్తు, మందుల ప్రభావం, చెడు అలవాట్లు, స్నేహాలు ఇటువంటి పరిణామాలకు కారణమని తెలుస్తోంది. దీనికితోడు శారీరక మానసిక రుగ్మతలు కారణం అని వైద్యులు చెబుతున్నారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి కోసం తల్లిదండ్రులను వదలి పిల్లలు దూరంగా ఉండటం,వారిపై నియంత్రణలేకపోవడం కూడా పిల్లల ప్రవర్తనలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మనిషిని హత్య చేసిన అనంతరం ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు ముక్కలుముక్కలుగా నరికి పలు ప్రాంతాల్లో విసిరి వేయడం, ఎవరికి కనపడకుండా ఫ్రిజ్‌లో దాయడం, క్యారీ ప్యాకేట్లలో మూటకట్టి దూరప్రాంతాలకు తరలించడం,అనుమానం రాకుండా పూడ్చిపెట్టడం,కాల్చివేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఇటువంటి పరి స్థితుల్లో సమాజంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కుటుంబస్థాయి నుంచి వివిధ సంస్థలు, ప్రభుత్వాలు తగినచర్యలు తీసుకోవాలి. కుటుంబసభ్యులు, తల్లిదండ్రులు తమ పిల్లల పెంపకంలో శ్రద్ధవహించాలి. వారి ప్రవర్తనలు, స్నేహాలపై దృష్టిపెట్టాలి. పిల్లలకు కావాల్సిన అవసరతలు తీర్చడంతోపాటు బరువు బాధ్యతలు నేర్పాలి. నైతిక విలువలు, మానవ విలువలను నేర్పాలి. నీతి,న్యాయం,ధర్మం,ధైర్యం వంటి అనేకఅంశాలను చిన్నతనం నుంచే అవపోసన పట్టించాలి. ●

# వానాకాలం కలవరపెడుతున్న పిడుగుపాట్లు

డి.జె.మోహనరావు

రావడం కొంచెం ఆలస్యమైనా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వానలు రానే వచ్చాయి. ఆకాశం మేఘాలతో అప్పుడప్పుడు జిగేల్మని మెరుపులతో వర్షం కురుస్తూ ఉంటుంది. నింగిలో ఉన్నంత వరకూ మెరుపు చూడడానికి మనోహరంగా ఉంటుంది. అది భూమిని తాకిందా! విళయాన్ని, ప్రళయాన్ని సృష్టిస్తుంది. దాని పేరే 'పిడుగు'. భూమి మీద ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నప్పుడు నీరు ఆవిరిగా మారి ఆకాశంలో దాదాపు 25వేల అడుగుల ఎత్తువరకు మేఘాలు ఏర్పడతాయి. పై నుంచి సూర్యరశ్మి అధికంగా తాకడం వల్ల తక్కువ బరువున్న ధనావేశిత మేఘాలు పైకివెళ్లి అధికబరువుండే రుణావేశిత మేఘాలు కిందకి వస్తాయి. ఈ రెండింటి మధ్య దూరం ఎక్కువైనప్పుడు ధనావేశం కొరకు గాలి ద్వారా భూమివైపు రుణావేశ మేఘాలు వచ్చే క్రమంలో శక్తివంతమైన విద్యుద్ఘాతం ఏర్పడుతుంది. దాని పేరే పిడుగు. పిడుగు దాదాపు ముప్పైకోట్ల ఓల్టుల విద్యుత్‌ను కలిగి ఉంటుంది. ఇంటి కొరకే వాడే విద్యుత్ కేవలం 230 ఓల్టులతో పోలిస్తే ఇది ఎంత ప్రమాదకరమో చెప్పనవసరం లేదు. కొండ ప్రాంతాలలో రాత్రి, తెల్లవారుజామున, మైదానాలలో పగటిపూట, ఎండాకాలంలో సముద్రతీర ప్రాంతంలో అధిక ఉష్ణోగ్రత కారణంగా ఎక్కువగా పిడుగులు పడతాయని అమెరికాకి చెందిన నాసాతెలిపింది.సూర్యుని ఉపరితలం ఉష్ణోగ్రత పదివేల డిగ్రీల ఫారిన్ హీట్ ఉంటే మెరుపు యాభైవేల ఫారిన్ హీట్ ఉంటుంది.ఒక పిడుగు నుండి వచ్చే విద్యుత్‌తో 100వాట్స్ బల్బును మూడు నెలలకిపైగా వెలిగించవచ్చు. పిడుగులు పడేచోట అక్కడున్న మనుషులు, పశువులు మరణంతోపాటు ఆస్తినష్టం కూడా ఎక్కువగా ఉంటుంది.ఇవి ఎక్కువగా ఎత్తుగాఉండే చెట్లు, టవర్లు, నీరు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో పడతాయి. మనదేశంలో వర్షాకాలంలో 47.2 శాతం, వేసవి కాలంలో 41.5 శాతం,రుతుపవనాల అనంతరకాలంలో 7.7శాతం పడుతున్నాయి. 2020జూన్ 25న ఒక్కరోజులోనే బీహార్ రాష్ట్రంలో 83 మంది ఉరుములు, మెరుపుల తాకిడికి ప్రాణాలు కోల్పోయారు. నేషనల్ క్రైమ్‌రికార్డ్స్ విడుదల చేసిన నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా వీటివల్ల యేటా రెండువేల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. భారతీయ ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వశాఖ, వాతావరణ శాఖ సంయుక్తంగా ప్రచురించిన వార్షిక నివేదిక ప్రకారం 2020 నుండి 2021సంవత్సరాల మధ్యలో 1697 మంది చనిపోయారు. ఇందులో ఎక్కువ మరణాలు ఉత్తర భారతదేశంలోనే ఉండడం గమనార్హం.మొత్తం మరణాల రేటు సంవత్సరానికి మిలియన్‌కు 0.25 మంది అని తేలిపింది. 2022 సంవత్సరంలో పిడుగుపాటు కారణంగా దేశంలోరికార్డుస్థాయిలో 2183 మంది మరణించారు. గత 14 యేళ్లలో ఇదే అత్యధికం. మనకంటే అభివృద్ధి చెందిన పడమటి దేశాలతో పోలిస్తే పిడుగుపాటు వలన 100 రెట్లు ఎక్కువగా ప్రాణాలు పోతున్నాయి. లైట్నింగ్ రెసిలెంట్ ఇండియా క్యాంపెయిన్ 2019-2021 నివేదిక ప్రకారం పిడుగులు పడడంలో మధ్యప్రదేశ్ మొదటిస్థానంలో తరువాత రెండు,మూడు



స్థానాలలో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలున్నాయి. మొత్తం చావులలో 66శాతం పురుషులు, 34శాతం స్త్రీలున్నారు. 62శాతం పెద్దలు, 38శాతం పిల్లలు, ఇందులో గిరిజనులు 68శాతం, గిరిజనేతరులు 32శాతం కాగా, ఇంకా పట్టణ వాసులు 96 శాతం,గ్రామ ప్రజలు నాలుగుశాతంగానూ ఉన్నట్లు తెలిపింది. ఇందులో ఎక్కువగా వ్యవసాయ పనులు చేసే రైతులు, పశువుల కాపరులు,వారితో తోడుగా వెళ్లే పిల్లలు ఉంటున్నారని నివేదించింది. ఢిల్లీకి చెందిన జియో స్పేషియల్, ఇంజినీరింగ్ సోల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్ అయిన ఆర్.యం.యస్.ఐ అధ్యయనంలో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమబెంగాల్, జార్ఖండ్‌లలో ఇటీవలసంవత్సరాలలో గరిష్టంగా పిడుగులు పడ్డాయని తేలింది.గతంలో చూసుకుంటే ప్రపంచవ్యాప్తంగా ఐదు ఘోరమైన పిడుగుపాట్ల సంఘటనలు జరిగాయి.అవి 1769 సంవత్సరంలో ఇటలీలో 90వేల కిలోల గన్‌పౌడర్ నిలువ ఉన్న ప్రాంతంలో పిడుగుపడి దాదాపుమూడు వేలమంది మరణించారు. 1963 సంవత్సరంలో ఫిలడెల్ఫియాలో ఎగురుతున్న విమానంపై పిడుగు పడి 81మంది ప్రయాణికులు చనిపోయారు. 1971సంవత్సరంలో పెరూలోని లిమా నుండి పుకల్పాకు వెళ్తున్న విమానం పిడుగుపాటుకు గురై అందులో ఉన్న 91మంది ప్రాణాలు కోల్పోయారు. 1994 సంవత్సరం నవంబర్ 2వ తేదీ నాడు ఈజిప్టులో ఆర్మీరిజర్వు చెందిన ఇంధనట్యాంకులు పేలి 469మంది మరణించారు. న్యూ సౌత్ వేల్స్‌లోని ఒక పొలంలో పిడుగుపాటుకు 68 ఆవులు బలయ్యాయి. వ్యవసాయ పనులు చేసే రైతులు, ఆరుబయట పనిచేసే భవన నిర్మాణ కార్మికులు, నీటి గొట్టాలు బిగించే వారు, విద్యుత్ టవర్ల వద్ద పనిచేసేవారు,వాహనదారులు, పాదాచారులు పిడుగుపాటుకు ఎక్కువగా గురవుతున్నారు.పిడుగుపాటుకి గురైన 10మందిలో 9మంది బతికి బయటపడుతున్నావీరు జ్ఞాపకశక్తి లోపించడం, తలతిరగడం, తిమ్మిర్లు వంటి లక్షణాలతో జీవితాంతం బాధపడతారు. పిడుగు నుండి వచ్చే ఎక్కువ శబ్దంవలన చెవి నుండి మెదడుకు తీసుకువెళ్లే న్యూరాన్లు బలహీనపడి శాశ్వత చెవుడు వచ్చే ప్రమాదం ఉంది. అలాగే పిడుగు భూమి మీద పడేటప్పుడు వెలువడే అధిక వెలుతురు రేడియేషన్ కారణంగా పాక్షికంగా లేదా పూర్తిగా అంధత్వానికి లోనవుతారు. పిడుగులు ఎక్కువగా పడటానికి కారణం వాతావరణంలోని మార్పులు,భూతాపం, అటవీ నిర్మూలన, పర్యావరణ క్షీణత వంటి వాటివల్ల పడవలసిన వాటి కంటే ఎక్కువ పిడుగులు పడుతున్నాయని శాస్త్రవేత్తలు చెపుతున్నారు.మెరుపు నుండివచ్చే వేడివలన గాలిలోని నైట్రోజన్,ఆక్సిజన్‌తో కలిసినైట్రేట్‌లు,ఇతర సమ్మేళనాలను ఏర్పడతాయి. వర్షాలు కురిసినప్పుడు ఈ పోషకాలు భూమి లోపలికిచేరి మొక్కలు పెరగడానికి సహాయపడుతుంది. ఆంధ్రప్రదేశ్ విపత్తు నిర్వహణ శాఖ అమెరికాకు చెందిన ఎర్త్ నెట్‌వర్క్,ఇస్రో సహకారంతో 30 నుండి 40 నిమిషాల ముందే పిడుగు పడబోయే ప్రాంతాన్ని గుర్తించి ఆ ప్రాంతంలోఉన్న ప్రజలకు ఫోన్లకు ఎస్‌ఎమ్‌ఎస్‌లు పంపి అప్రమత్తం చేస్తున్నారు. అలాగే ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాఫికల్ మెటియోరాలజీ మొబైల్ ఫోన్ యాప్ దామినిని ప్రవేశపెట్టారు. ఇది ఫోన్ చుట్టూ కనీసం 40 కిలోమీటర్ల పరిధిలో పిడుగుల సమాచారాన్ని తెలుపుతుంది. కేంద్ర విపత్తు నిర్వహణ శాఖ పిడుగుల బారినుండి రక్షించుకోవడానికి కొన్నిసూచనలు చేసింది. ఉరుములతో కూడిన వర్షం వచ్చే అవకాశం ఉందని తెలిస్తే బయటకు వెళ్లరాదు. వర్షం వచ్చేటప్పుడు పొలాల్లో ఉండకూడదు.చెరువులు, నదులుకు దూరంగా ఉండాలి. చెట్ల కిందకు అసలు వెళ్లకూడదు. ఎత్తైన టవర్లు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలి.చెరువులు, నదులలో ఈత కొట్టకూడదు. ఇంట్లో స్విచ్‌లు ఆపివేయాలి. ●

26-07Pg5:Layout 1 1/1/02 6:00 AM Page 1



# రెండు దేశాల మధ్య నమ్మకం పోయింది

## బ్రిక్స్ సమావేశంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్



**న్యూఢిల్లీ,జులై 25:** 2020లో వాస్తవాధీన రేఖ వెంట చోటు చేసుకున్న పరిణామాల కారణంగా భారత్-చైనా మధ్య వ్యూహాత్మక, ప్రజా రాజకీయ సంబంధాలు దారుణంగా దెబ్బతిన్నాయని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య విశ్వాసం కనుమరుగైందన్నారు. దక్షిణాఫ్రికాలో జరుగుతున్న బ్రిక్స్ సమావేశంలో ఆయన చైనా అత్యున్నత దౌత్యవేత్త వాంగ్‌యీతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య ఇబ్బందికర పరిస్థితులను తొలగించేందుకు నిరంతరం చర్యలు చేపట్టాలని అజిత్ ధోవల్ పేర్కొన్నారు. చైనా పొలిటికల్ బ్యూరో సభ్యుడైన వాంగ్ యీ బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొన్నారు. ఆ దేశ విదేశాంగ మంత్రి కిన్ గాంగ్ దీనికి గైర్హాజయ్యారు. చైనా తరఫున వాంగ్ యీ, భారత్ తరఫున అజిత్ ధోవల్ సరిహద్దు సమస్యపై చర్చించేందుకు ప్రత్యేక ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారు. ఇక బ్రిక్స్ సమావేశంలో ధోవల్ మాట్లాడుతూ సైబర్ భద్రతపై సమష్టిగా కలిసి పనిచేయాలని మిత్ర దేశాలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను పునరుద్ధరణకు ప్రధాని మోడీ, షీజిన్‌పింగ్ బాలిలో జరిగిన జీ 20 సమావేశంలో అంగీకరించినట్లు చైనా విదేశాంగ శాఖ ప్రకటించిన కొద్దిసేపటికే, ధోవల్-వాంగ్ భేటీపై భారత విదేశాంగ శాఖ ప్రకటన వెలువరించింది. దీనిలో భారీ సదస్సు అంశం ప్రస్తావించకపోవడం విశేషం. మరోవైపు చైనా ప్రతినిధి వాంగ్‌యీ మాట్లాడుతూ, ఇరు దేశాలు పరస్పర వ్యూహాత్మక విశ్వాసాన్ని పెంచుకుని, సహకారంపై దృష్టిపెట్టి అడ్డంకులను దాటాలన్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను పూర్వ స్థితికి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. చైనా ఎప్పుడూ ఆధిపత్య ధోరణి ప్రదర్శించబోదని, భారత్‌తో సహ ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు. బహుళ ధ్రువ ప్రపంచాన్ని, అంతర్జాతీయ సంబంధాల్లో ప్రజాస్వామ్య ధోరణికి చైనా మద్దతు ఇచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. భారత్-చైనా సంబంధాలు కేవలం ఇరు దేశాలకే కాకుండా, ఈ ప్రాంతం మొత్తానికి చాలా కీలకమని వాంగ్‌యీ, ధోవల్ అంగీకరించారు. ఇటీవల ఇండోనేషియా రాజధాని జకార్తాలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, వాంగ్‌యీ భేటీ అయ్యారు. వీరిద్దరు సరిహద్దు సమస్యపై చర్చించిన కొన్ని రోజులకే ఈ భేటీ జరగడం విశేషం. ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదం తన కెరీర్‌లోనే అత్యంత కఠిన సమస్యగా ఇటీవల జైశంకర్ వ్యాఖ్యానించారు. ఈ వివాదం తేల నంత వరకు ఇరుదేశాల సంబంధాలు సాధారణ స్థితికి రావడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

## చైనా విదేశాంగమంత్రి కిన్‌గాంగ్ తొలగింపు,కొత్త మంత్రి వాంగ్‌యి



**బీజింగ్, జులై 25:** ఒక నెల రోజులుగా ప్రజలకు కనిపించకుండా ఉన్న చైనా విదేశాంగమంత్రి కిన్ గాంగ్‌ను మంగళవారం పదవి నుంచి తొలగించారని దేశ అధికారిక మీడియా తెలిపింది. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్త విదేశాంగమంత్రిగా వాంగ్‌యిని చైనా అత్యున్నత శాసనసభ నియమించింది. దీంతో విదేశాంగ మంత్రి పదవి నుంచి కిన్‌గాంగ్‌ను తొలగించినట్లు అధికార వార్తాసంస్థ గ్జిన్హువా తెలిపింది. చైనాకు విదేశీ వ్యవహారాల మంత్రులుగా సేవ లందించిన వారిలో పిన్నవయస్కుడు కిన్‌గాంగ్. ఆయన వయస్సు 57.ఆయన అంతకుముందు యుఎస్‌కు రాయబారిగా పని చేశారు.అయితే ఆయన గత జూన్ 25నుంచి జనంలోకి రాలేదు. ఆరోగ్య కారణాలవల్ల కిన్‌గాంగ్ విధుల్లో లేదనిమాత్రమే ఆయన మంత్రిత్వశాఖ తెలిపింది. అయితే ఈ విషయమై పూర్తి వివరాలు లభ్యంకాని దృష్ట్యా ఊహాగానాలకు తెరలేచింది. కిన్ తొలగింపునకు ఉపసంహరణ కారణాలు తెలియనప్పటికీ దేశ అధ్యక్షుడు జిజిపిన్ ఉత్తర్వులపై సంతకం చేశారు. కాగా, దేశ అధ్యక్షుడు జిన్ పింగ్‌కు కిన్ ఎంతో విశ్వాసపాత్రుడు. ఏదిఏమైనా విదేశాంగమంత్రి పదవి నుంచి కిన్‌గాంగ్‌ను తొలగింపుపై దేశ అగ్రనాయకత్వం పెదవి విప్పడంలేదు. రష్యా డిప్యూటీ విదేశాంగమంత్రి అంద్రేయి రుడెండోను కిన్‌గాంగ్ బీజింగ్‌లో సమావేశం అయిన తర్వాత గత జూన్ 25 నుంచి ఆయన కనిపించడంలేదు. దాంతో ఆయనను తొలగించారని ఊహాగానాలు చెలరేగాయి.



## మయన్మార్ నుంచి మణిపూర్‌కు..
# రెండు రోజుల్లో 700 మంది

**ఇంఫాల్, జులై 25:** తెగల మధ్య వైరం కారణంగా మణిపూర్‌లో రెండు నెలలకుపైగా ఘర్షణ వాతావరణం నెలకొంది. రాష్ట్రంలో శాంతి నెలకొల్పేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఈ క్రమంలోనే మరో కొత్త అంశం మణిపూర్ ప్రభుత్వాన్ని ఆందోళనకు గురి చేస్తోంది. సుమారు 700 మందికిపైగా మయన్మార్ వాసులు మణిపూర్‌లోకి ప్రవేశించినట్లు తెలిసింది. వీరిలో మహిళలు, చిన్నారులు ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అస్సోం రైఫిల్స్ సెక్టార్ 28 అందించిన సమాచారం ప్రకారం 718 మంది మయన్మార్ వాసులు జులై 23-24 తేదీల్లో మణిపూర్ లోని చందేల్ జిల్లాలోకి ప్రవేశించారు. వీరిలో 301 మంది పిల్లలు, 208 మహిళలు, 209 మంది పురుషులు ఉన్నారు. వీరంతా సరైన ప్రయాణ పత్రాలు లేకుండా రాష్ట్రంలోకి ప్రవేశించారని వెల్లడించింది.' సరైన ప్రయాణ పత్రాలు లేకుండా మయన్మార్ నుంచి భారత్‌లోకి ప్రవేశించిన వారిని వెనక్కి పంపేయాలని అస్సోం రైఫిల్స్‌కు సూచించాం. వీసా, అధీకృత ప్రయాణ పత్రాలు లేకుండా మయన్మార్ నుంచి ఎవరిని మణిపూర్‌లో అనుమతించవద్దని కేంద్ర హోం శాఖ నుంచి స్పష్టమైన ఆదేశాలున్నాయి. రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థి తులు నెలకొన్న నేపథ్యంలో మయన్మార్ వాసులను మణిపూర్‌లోకి అనుమ తించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అస్సోం రైఫిల్స్‌కు తెలియచేశాం' అని మణిపూర్ చీఫ్ సెక్రటరీ డా.వినీత్ జోషి తెలిపారు. మణిపూర్‌లో ఆందోళనకారులకు మయన్మార్ నుంచి ఆయుధాలు సరఫరా అవుతున్నట్లు గత నెలలో ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. గత నెలలో మయన్మార్ నుంచి మణిపూర్‌కు ఆయుధాలు సరఫరా చేస్తున్న నలుగురిని భద్రతా దళాలు అరెస్టు చేశాయి. ఈ క్రమంలో మయన్మార్ వాసులు మణిపూర్‌లోకి ప్రవేశించడంపై మణిపూర్ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది.

# ఇండియన్ ముజాహిద్దీన్, పిఎఫ్ఐలోనూ ఇండియా ఉంది



ప్రతిపక్షాలపై మోడీ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జులై 25:** విపక్షాలపై ప్రధాని నరేంద్ర మోడీ విరుచుకుపడ్డారు. మంగళవారం నిర్వహించి బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో విపక్ష పార్టీలపై ప్రధాని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించినట్లు విశ్వసనీ వర్గాలు పేర్కొన్నాయి. ఒక లక్ష్యమంటూ లేని ముందుకెళ్లే విపక్షాలను నేను ఇంత వరకుచూడలేదు. పేరులో ఇండియా ఉంటే సరిపోదు. ఈస్ట్ ఇండియా కంపె నీతోపాటు ఇండియన్ ముజాహిదీన్ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా వంటి వాటి పేర్లలో కూడా ఇండియా ఉంది అంటూ ప్రధాని మోడీ తీవ్ర విమర్శలు చేసినట్లు బిజెపినేత రవిశంకర్ ప్రసాద్ వెల్లడించారు. బెంగళూరులో గతవా రం జరిగిన విపక్షాల భేటీపై కూడా మోడీ విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. ఇండియా పేరుతో తమను తాము పొగుడుకుంటున్నారు. భారత జాతీయ కాంగ్రెస్, ఈస్ట్ ఇండియా కంపెనీ, ఇండియన్ ముజాహిదీన్. పాపు లర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ఇందులో కూడా ఇండియా ఉంది. ఇండియా అనే పేరును పెట్టుకున్నంత మాత్రాన ఏమీ ఒరిగిపోదు. దేశం పేరును ఉపయో గించి ప్రజలను తప్పుదోవ పట్టించలేరు అని ప్రధాని మాటలను ఉటంకిస్తూ రవిశంకర్ ప్రసాద్ అన్నారు. మణిపూర్ హింసాకాండపై ప్రధాని ప్రకటన చేయాలని గత మూడురోజుల నుంచి విపక్ష పార్టీలు పార్లమెంట్‌ను స్తంభింప చేయడంతో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఓటమి, నిరాశ, నిస్సహాయంతో అలసిపోయిన ప్రతిపక్షాలకు మోడీని వ్యతిరేకించటం ఒకటే ఎజెండా పెట్టుకు న్నాయని అభివర్ణించారు. ప్రతిపక్షంగా ఉండేందుకు వారు నిర్ణయిం చుకు న్నారని వారి ప్రవర్తన తెలియజేస్తోందని ప్రధాని మోడీ అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజల మద్దతుతో బిజెపి సులువుగా మళ్లీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మణిపూర్ వివాదంతో పార్లమెంట్‌లో కీలక చట్టాన్ని ప్రవేశపెట్టాలని భావించిన కేంద్రం వ్యూహానికి ఎదురుదెబ్బ తగిలింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభానికి ముందు రోజు మణిపూర్ భయానక వీడియో వెలుగులోకి వచ్చింది. దీంతో వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఉభయసభలు పెద్దగా పని లేకుండానే పదే పదే వాయిదాపడుతూనే ఉన్నాయి. ఈ వీడియో బయటకు వచ్చిన తర్వాత మణిపూర్ హింసపై మోడీ మొదటిసారి నోరు విప్పారు. దోషులను వదిలిపె ట్టమని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పిన ప్రధాని మణిపూర్ ఆడబిడ్డలకు జరిగిన దానిని ఎప్పటికీ క్షమించలేమని అన్నారు. అయితే విపక్షాలు మాత్రం మోడీ ప్రకటనపై సంతృప్తి చెందలేదు. దీనిపై ఉభయ సభల్లోనూ ప్రధాని మాట్లాడాల్సిందేనని పట్టుబట్టాయి.

## పాకిస్థానీలు ఆ 'చిప్ప'ను పక్కన పడేయాలి
### ఆర్మీచీఫ్ ఆసిం మునీర్ వ్యాఖ్య



**ఇస్లామాబాద్, జులై 25:** పాకిస్థాన్ విదేశీ రుణాలపై ఆధారపడడాన్ని మానే యాలని ఆ దేశ ఆర్మీచీఫ్ జనరల్ ఆసిం మునీర్ హితబోధ చేశారు. సొంత కాళ్లపై నిలబడడం నేర్చుకోవాలని పేర్కొన్నారు. ఆయన ఖానేవాల్ మోడల్ అగ్రికల్చర్ ఫామ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, 'పాకిస్థానీలు ఉత్సాహవంతులు, ప్రతిభావంతులు, గర్వించదగినవారు. పాక్ వాసులు కచ్చితంగా చిప్పను (బెగ్గర్స్ బౌల్) విసిరేయాలి' అని వ్యాఖ్యానించారు. అన్ని రకాల శక్తులను పాక్‌కు భగవంతుడు ఇచ్చాడని ఆసిం మునీర్ అన్నారు. తమ దేశ ప్రగతిని ప్రపంచంలో ఏ శక్తి ఆపలేదని తెలిపారు. దేశం, ప్రజల మధ్య తల్లీబిడ్డల బంధం ఉందని ఆయన వెల్లడించారు. ప్రస్తుత సంక్షోభం నుంచి బయటపడే వరకు పాక్ ఆర్మీ విశ్రమించదని మునీర్ స్పష్టం చేశారు. త్వరలోనే పాక్ ఓ వ్యవసాయ విప్లవాన్ని చూస్తుందని జోస్యం చెప్పారు. తాము దేశం మొత్తం మోడల్ ఫామ్‌లను ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇవి చిన్న రైతులకు ఆధునిక సేద్యంలో సాయం చేయడానికి ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. పాకిస్థాన్ చైనా నుంచి మరో భారీ రుణం అందుకోవడానికి సిద్ధమైన సమయంలో ఆర్మీచీఫ్ ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. ఇటీవల ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరో 600 మిలియన్ డాలర్ల రుణాన్ని పొందేందుకు ప్రయత్నాలు తీవ్రం చేశారు. ఒక్క జులై నెలలోనే పాక్ ప్రభుత్వం మొత్తం 2.44 బిలియన్ డాలర్ల మేరకు అప్పు చేసింది. వీటిల్లో చైనా నుంచి తెచ్చుకొన్న 2.07 బిలియన్ డాలర్లు కూడా ఉన్నాయి. ఇటీవల ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్ సంస్థ మూడీస్ తన నివేదికలో పాక్ కష్టాలను వెల్లడించింది. పాక్ ఎదుర్కొంటున్న ఆర్థిక నిల్వ కొరత ప్రభావం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంపైనే కాకుండా, భవిష్యత్‌లో దేశ అవసరాలను తీర్చుకునేందుకు భయంకరమైన సవాల్ విసురుతుందని అభిప్రాయపడింది. తాజా ఆర్థిక సంవత్సరంలో అసలు, వడ్డీ కలిపి పాకిస్థాన్ 25 బిలియన్ డాలర్ల మేర చెల్లించాల్సి ఉంది. కానీ తాజా పరిస్థితుల నేపథ్యంలో చెల్లింపు ప్రక్రియ వాయిదా పడింది. రానున్న రోజుల్లో పాక్‌కు ఇది మరింత భారంగా తయారవుతుందని మూడీస్ వెల్లడించింది. తాత్కాలిక ప్రయోజనాలు కాకుండా దీర్ఘకాలిక ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని పాకిస్థాన్ నడుచుకోవాలని మూడీస్ నొక్కి చెప్పింది.అయితే పాకిస్థాన్‌లో రాబోయే ఎన్నికలు ముగిసిన తర్వాతనే ఆ దిశగా స్పష్టత వచ్చే అవకాశముందని పేర్కొంది.

# మోడీజీ..మీకు సాయం కావాలంటే మమ్మల్ని పిలవండి
## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, జులై25:** విపక్ష కూటమి ఇండియాపై ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ, ఇండియన్ ముజాహిదీన్ పేర్లతో తమ కూటమిని పోల్చడంపై మండిపడ్డారు. మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను మా కూటమి నియంత్రిస్తుంది. బాధిత మహిళల, చిన్నారుల కన్నీళ్లను తుడవగలుగుతుంది. ప్రజలందరికీ ప్రేమను పంచుతుంది. మణిపూర్‌లో తిరిగి శాంతిని నెలకొల్పుతుంది. మేము భారతీయులం. ప్రధాని మోడీ మీకు ఎలాంటి సహాయం కావాలన్నా మమ్మల్ని పిలవండి అని ట్విటర్ వేదికగా తెలిపారు. పార్లమెంట్‌లో మణిపూర్ అంశంపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రతిపక్ష ఎంపిలు నిరసన చేపట్టారు. దీంతో పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నందున ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్యం లేకుండా ముందుకెళ్లే విపక్షాలను ఇంతవరకు చూడలేదని బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన వ్యాఖ్యానించారు. విపక్షాలు అధికారంలోకి రావాలనుకోవడం లేదు. ఎప్పటికీ విపక్షంలోనే ఉండాలని అవి నిర్ణయించు కున్నట్లు కనిపిస్తోంది. పేరులో ఇండియా ఉంటు సరిపోదు. వారు దేశ ప్రజలను తప్పుదోవపట్టించేందుకు ఆ పదాన్ని ఉపయోగించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ, ఇండియన్ ముజాహిదీన్ వంటి వాటి పేర్లలో కూడా ఇండియా ఉంది అంటూ విపక్షాలను ఉద్దేశించి ప్రధాని తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. మణిపూర్ అంశంపై చర్చలకు ప్రభుత్వం సిద్ధమని హోంమంత్రి అమిత్‌షా మాట్లాడతారని ప్రకటించినా విపక్ష ఎంపీలు మాత్రం నిరసన కొనసాగిస్తున్నారు.

## ఆహారం కోసం..భవనంపై నుంచి దూకిన బాలిక!

**వాషింగ్టన్, జులై 25:** ఆహారం కోసం ఎనిమిదేళ్ల బాలిక మొదటి అంతస్తు నుంచి దూకింది. తల్లిదండ్రులు ఆమెకు కొన్ని రోజులుగా ఆహారం ఇవ్వకపోవడమే ఇందుకు కారణం. అమెరికాలోని వెస్ట్ వర్జీనియాలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం, ర్యాన్ కీత్ హార్డ్‌మన్, ఎలియో ఎమ్ దంపతులు ఆర్నాల్డ్స్ బర్గ్లో నివాసముంటున్నారు. వీరికి నలుగురు పిల్లలు. తమ ఎనిమిదేళ్ల కుమార్తెకు చాలా రోజులుగా ఆహారం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించారు. బాలికను బయటకు రాకుండా ఇంట్లోనే నిర్బంధించారు. ఆకలికి తట్టుకోలేక చిన్నారి టెడ్డీబేర్ సాయంతో మొదటి అంతస్తు నుంచి కిందకు దూకింది. దగ్గర్లో ఉన్న దుకాణాల వద్దకు వెళ్లి ఆహారాన్ని అడిగింది. అందులో ఉన్న ఒక ఉద్యోగి పాప పరిస్థితిని గమనించి ఆహార పదార్థాలు అందించాడు. అనుమానంతో ఆమెను ప్రశ్నించగా, ఆమె తన తల్లిదండ్రుల గురించి వివరించింది. విషయం తెలుసుకున్న ఉద్యోగి అధికారులకు సమాచారం అందించాడు. 'నేను చాలా రోజులుగా ఆకలితో ఉన్నాను. అమ్మ, నాన్న నన్ను సరిగా చూసుకోవడం లేదు. ఇంట్లో నుంచి బయటకు రానివ్వడం లేదు. నన్ను శిక్షించేవారు. అందుకే పై నుంచి దూకాను. మూడు రోజుల క్రితం ఒక బర్గర్ మాత్రమే తిన్నాను' అని బాలిక తెలిపింది. వారి ఇంటిని అధికారులు సోదా చేశారు. ఇంట్లో ఆహారం ఉన్నా పెట్టడంలేదని తేలింది. వారి నుంచి మాదక ద్రవ్యాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.దీంతో బాలికతల్లిదండ్రులను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.



## మణిపూర్‌లో ఇంటర్నెట్ సేవలు పాక్షిక పునరుద్ధరణ

**న్యూఢిల్లీ, జులై 25:** జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో దాదాపు రెండున్నర నెలల తరువాత ఇంటర్నెట్ సేవలను పాక్షికంగా పునరుద్ధరించారు. బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ సేవలకు అనుమతించిన ప్రభుత్వం మొబైల్ ఇంటర్నెట్ సేవలపై మాత్రం నిషేధం కొనసాగించింది. అలాగే సోషల్ మీడియా వెబ్‌సైట్లను నిలిపివేశారు. వైఫై హాట్ స్పాట్లకు అనుమతి ఇవ్వలేదు. యూజర్లు విపిఎన్ సాఫ్ట్‌వేర్‌లను తొలగించాలని, కొత్త వాటిని ఇన్‌స్టాల్ చేయరాదని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. మెయితీ, కుకీ తెగల మధ్య ఘర్షణలు చోటు చేసుకోవడంతో మే 3 నుంచి మణిపూర్‌లో ఇంటర్నెట్ సేవలపై నిషేధం విధించిన సంగతి తెలిసిందే. మణిపూర్‌లో ఇద్దరు మహిళలను కొందరు వ్యక్తులు నగ్నంగా ఊరేగించిన ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఘటన పార్లమెంట్‌ను కుదిపేస్తున్నది. మణిపూర్ అంశంపై ప్రభుత్వం చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయని. కేంద్రం, రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వాల అలసత్వం వల్లే రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా తయారయ్యాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## ఎయిర్‌హోస్టెస్ గీతికా శర్మ కేసు..
# సంచలన తీర్పు వెల్లడించిన ఢిల్లీ కోర్టు



**న్యూఢిల్లీ, జులై 25:** హర్యానాలో సంచలనం సృష్టించిన ఎయిర్‌హోస్టెస్ గీతికా శర్మ ఆత్మహత్య కేసులో ఆ రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే గోపాల్ గోయల్ కందాకు భారీ ఊరట లభించింది. 11 యేళ్ల కిందటి నాటి ఈ కేసులో కందాని నిర్దోషిగా ప్రకటిస్తూ మంగళవారం తీర్పు వెల్లడించింది ఢిల్లీరౌస్ ఎవెన్యూ కోర్టు. ప్రముఖ వ్యాపారవేత్త అయినా కందాకు చెందిన ఎండిఎల్ఆర్ ఎయిర్‌లైన్స్‌లో గీతికా శర్మ ఎయిర్‌హోస్టెస్‌గా పనిచేసేది. అదే సమయంలో కందాకు చెందిన ఓ కంపెనీకి ఆమె డైరెక్టర్‌గా కూడా బాధ్య తలు చేపట్టింది. అయితే 2012 ఆగస్టు 5వ తేదీన ఢిల్లీ అశోక్ విహార్‌లోని తన ఇంట్లో ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. ఆ సమయంలో సిర్సా ఎమ్మెల్యే అయిన కందా, కాంగ్రెస్ భూపిందర్ సింగ్ హుడా నేతృత్వంలోని ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి హోదాలో ఉన్నారు. అయితే తన సూసైడ్ నోట్‌లో కందాతో పాటు ఆయన దగ్గర పని చేసే ఉద్యోగి అరుణ్ చందా తనను వేధించారంటూ గీతిక పేర్కొంది. దీంతో భారత్ నగర్ పోలీసు స్టేషన్‌లో గోపాల్‌తో పాటు అరుణ్‌పైన 'ఆత్మహత్యకు ఉసిగొల్పారనే' నేరం కింద అభియోగాలు నమోదు అయ్యాయి. అంతేకాకుండా అత్యాచారం, అసహజ శృంగారం సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే ఢిల్లీ హైకోర్టు ఆ తర్వాత ఈ రెండు సెక్షన్‌లను కొట్టేసింది. ఆ సమయంలో కేసు నేపథ్యంలో కందా తన పదవికి రాజీమానా చేసి, పోలీసులకు లొంగిపోవాల్సి వచ్చింది. అంతకుముందు అరుణ్ చందాను పోలీసులు గాలించి మరీ అరెస్టు చేశారు. అదే యేడాది ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. అయితే ఇన్నేళ్లుగడచినా అభియోగాలను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ వాళ్లు విఫలమయ్యారంటూ స్పెషల్ జడ్జి వికాస్ ధూల్ గోపాల్‌ను, అరుణ్‌ను నిర్దోషులుగా ప్రకటిస్తూ మంగళవారం సంచలన తీర్పు వెల్లడించారు.

## ప్రాణాంతక 'మెర్స్' కలకలం: అబుదాబీలో ఒక కేసు నమోదు



**జెనీవా, జులై 25:** కొవిడ్-19 మహమ్మారి నుంచి ప్రపంచ దేశాలు కోలుకుం టున్నప్పటికీ, పలుదేశాల్లో మాత్రం ఈ తరహా కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఈక్రమంలో కరోనా వైరస్ కుటుంబానికి చెందిన ప్రాణాంతక మెర్స్-కోవ్ (మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరీ సిండ్రోమ్) మళ్లీ కలకలం రేపింది. అబుదాబీలో ఓ28 యేళ్ల యువకుడిలో ఈ వైరస్ వెలుగు చూసింది. దీన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా నిర్ధారించింది. అయితే అతడు సన్నిహితంగా మెలిగిన వారిని గుర్తించి పరీక్షించగా, ఎవ్వరిలోనూ వైరస్ గుర్తించలేదని తెలిపింది. యునైటెడ్ అరబ్‌ఎమిరేట్స్‌లోని అల్‌ఐన్ నగరానికి చెందిన ఓ వ్యక్తి ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం పిసిఆర్ పరీక్షలు జరపగా మెర్స్-కోవ్‌గా నిర్ధారణ అయింది. అయితే అతడితోపాటు సన్నిహితంగా మెలిగిన 108 మందిని పరీక్షించగా, ఎవ్వరిలోనూ వైరస్‌జాడలు కనిపించలేదని ప్రపంచఆరోగ్య సంస్థ వెల్లడించింది. దీంతో ఒంటెలవంటి జంతువుల నుంచే ఇది సోకి ఉండవచ్చని అను మానించారు.అయితే ఇన్‌ఫెక్షన్ బారినపడిన ఓ వ్యక్తి ఒంటెలతో సమీపంగా మెలిగిన దాఖలాలులేవని సమాచారం.మరోవైపు ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితిపైనా డబ్ల్యూహెచ్ఒ,యుఎఇ ఆరోగ్యశాఖనుంచి ఎటువంటి ప్రకటనా రాలేదు.

# మణిపూర్‌లో మరో ఘోరం : మహిళపై బిఎస్ఎఫ్ జవాన్ లైంగిక దాడి

**ఇంఫాల్, జులై 25:** మణిపూర్ అల్లర్లలో రోజుకో అఘాయిత్యం వెలుగులోకి వస్తోంది. ఇప్పటికే ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన దేశాన్ని కుదిపేస్తుండగా తాజాగా బిఎస్ఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ ఓ మహిళపై లైంగిక దాడికి పాల్పడటం అక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది. మణిపూర్‌లోని ఓ కిరాణా దుకాణంలో మహిళపై జవాన్ లైంగిక దాడికి పాల్పడిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో బిఎస్ఎఫ్ ఉన్నతాధికారులు అతడిపై చర్యలకు ఉపక్రమించారు. జవాన్‌ను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసి అంతర్గత దర్యాప్తు ప్రారంభించినట్లు బిఎస్ఎఫ్ వర్గాలు తెలిపాయి. ఈ ఘటన జులై 20న జరిగినట్లు సమాచారం. మరోవైపు ఈ వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసిన వారిని గుర్తించేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. ఐపి అడ్రస్ ఆధారంగా ఈ వీడియోను ఎక్కడి నుంచి పోస్టు చేశారన్న దానిపై ఆరా తీస్తున్నారు. బిఎస్ఎఫ్ ఉన్నతాధికారులు నిందితుడిని తమ కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. మే 4న ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు సహ ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం నేరస్తులపై కేంద్రం సరైన చర్యలు తీసుకోకపోతే తామే రంగంలోకి దిగాల్సి వస్తుందంటూ తీవ్రంగా హెచ్చరించింది. నేరస్తుల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలే ప్రసక్తే లేదని మోడీ చెప్పారు. ఈ తరహా ఘటనపై భారీ స్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నా, బాధ్యతాయుతమైన ఉద్యోగంలో ఉన్న ఓ జవాన్ ఇలా ప్రవర్తించడం సరికాదం టూ సామా జిక మాధ్యమాల్లో విమర్శలు చెలరేగుతున్నాయి.






## బిజెపి ఎంపీలు సహా 100 మంది ప్రయాణికులను వదిలేసిన పైలట్

**రాజ్‌కోట్, జులై 25:** దిగ్గజ విమానయాన సంస్థ ఎయిరిండియా మరోసారి వార్తల్లో నిలిచింది. విమానం టేకాఫ్ చేసేందుకు పైలట్ నిరాకరించడంతో వంద మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్ విమనాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరిన విమానంలో ఈ పరిస్థితి తలెత్తింది. ఈ సమయంలో ప్రయాణికుల్లో ముగ్గురు బిజెపి ఎంపిలు కూడా ఉండడం విశేషం. ఆదివారం రాత్రి జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాత్రి 8.30 గంటల సమయంలో గుజరాత్‌లోని రాజ్‌కోట్ విమానాశ్రయం నుంచి ఎయిరిండియా విమానం ఢిల్లీకి బయలుదేరాల్సి ఉంది. అయితే విమానం టేకాఫ్ చేసేందుకు పైలట్ నిరాకరించారు. డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నిబంధనలప్రకారం, తన పనిగంటలకు మించి పనిచేయడంతో విమానాన్ని టేకాఫ్ చేసేందుకు పైలట్ ససేమిరా అన్నారు. దాంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఆ వందమంది ప్రయాణికుల్లో రాజ్‌కోట్ ఎంపి మోహన్ కుందరియా, జామ్‌నగర్ ఎంపీ పూనమ్ మాదమ్, రాజ్యసభ ఎంపీ కేసరీదేవ్ సిన్హ్‌ఝాలా కూడా ఉన్నారు.దాంతో విమానాశ్రయంలో తీవ్ర గందరగోళవాతావరణంనెలకొంది. దీనిపై విమర్శలు వ్యక్తం కావడంతో ఎయిరిండియా వివరణఇచ్చింది.ఆపరేషనల్ కారణాల వల్ల విమానం ఆలస్యమైందని తెలిపింది.

## దేశంలో కరోనా తాజా కేసులు- 21

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 21 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,332కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,61,968మంది కోలుకోగా 1449 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,080కి చేరగా,80,21,456మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,087కి చేరింది.అందులో 68,34,127 మంది కోలుకున్నారు.71,945మంది మరణించారు.

## 20యేళ్లలో తొలిసారి..మహిళను ఉరితీయనున్న సింగపూర్



**సింగపూర్, జులై 25:** మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసులో మరణ శిక్ష పడిన ఇద్దరు దోషులను సింగపూర్ ఈ వారం ఉరితీయనుంది. ఇందులో ఓ మహిళ కూడా ఉంది. కాగా సింగపూర్‌లో ఓ మహిళకు ఉరిశిక్ష అమలు చేయడం గత 20 యేళ్లలో ఇది తొలిసారి కావడం విశేషం. 50గ్రాముల హెరాయిన్‌ను అక్రమంగా రవాణా చేసిన కేసులో దోషిగా తేలిన 56యేళ్ల వ్యక్తిని ఈ బుధవారం జులై 26 చాంగీ జైలులో ఉరితీయనున్నట్లు స్థానిక హక్కుల సంస్థ ట్రాన్స్‌ఫర్మేటివ్ జస్టిస్ కలెక్టివ్ (టిజెసి) వెల్లడించింది. ఇక వచ్చే శుక్రవారం అంటే జులై 28న 45 యేళ్ల మహిళ సారిదేవి దామనికి కూడా ఉరిశిక్ష అమలు చేయనున్నట్లు ఆ సంస్థ తెలిపింది. 30 గ్రాముల హెరాయిన్‌ను అక్రమంగా రవాణా చేసిన కేసులో సారిదేవి దోషిగా తేలడంతో 2018లో ఆమెకు ఉరిశిక్ష విధించారు. ఉరిశిక్ష అమలు తేదీలపై ఇప్పటికే వారి కుటుంబాలకు నోటీసులు పంపించారని టిజెసి పేర్కొంది. ఈ ఉరిశిక్ష అమలైతే దాదాపు గత 20 యేళ్లలో సింగపూర్‌లో ఓ మహిళను ఉరితీయడం ఇదే తొలిసారి కానుంది. గతంలో డ్రగ్ ట్రాఫికింగ్ కేసులో దోషిగా తేలిన 36యేళ్ల మహిళ యెన్ మే వుయెన్‌కు 2004లో ఉరిశిక్ష అమలు చేశారని టిజెపి కార్యకర్త కోకిల అన్నామలై తెలిపారు. అయితే ఈ ఇద్దరి ఉరిశిక్ష అమలును నిలిపివే యాలని హక్కుల సంఘాలు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాయి. సింగపూర్‌లో హత్యలు, కిడ్నాప్‌ల వంటి తీవ్రమైన నేరాలకు మరణశిక్షలు విధిస్తారు. ఇక మాదకద్ర వ్యాల అక్రమ రవాణాను నిరోధించేందుకు కూడా అత్యంత కఠినచట్టాలను అమలు చేస్తున్నారు. 500గ్రాముల కంటే ఎక్కువ గంజాయి, 15 గ్రాముల కంటే ఎక్కువ హెరాయిన్‌ను అక్రమంగా రవాణా చేసిన కేసుల్లో దోషులకు మరణశిక్ష తప్పదు. కరోనామహమ్మారి నేపథ్యంలో రెండేళ్ల పాటు మరణ శిక్షల అమలును నిలిపివేసిన సింగపూర్,ఈ మధ్య మళ్లీ శిక్షల అమలు చేపట్టింది. అలా ఇప్పటివరకు 13 మందిని ఉరితీసింది. ఆ మధ్య ఇద్దరు భారత సంతతి వ్యక్తులకు కూడా మరణశిక్ష అమలు చేసిన విషయం విదితమే.




## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త బంద్

యలమంచిలి, జూలై 26, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బంద్ మంగళవారం నిర్వహించారు. అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో యలమంచిలి పట్టణంలో కేజీ నుండి పీజీ వరకు ఉన్న విద్యాసంస్థలు సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ దుర్గారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టి మైనారిటీ సంక్షేమ హాస్టల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వ టీచర్ల పోస్టు భర్తీ చేయాలని మూడు నాలుగు ఐదు తరగతులు విలీన ప్రక్రియ నిలుపుదల చేయాలని కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజులు దోపిడీ అరికట్టాలని జూనియర్ కళా శాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం యధావిధిగా కొనసాగించాలని విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని డిగ్రీ విద్యా విధానంలో ప్రవేశపడుతున్న మేజర్ మైనర్ సబ్జెక్టు విధా నాన్ని విరమించుకోవాలని ప్రభుత్వ విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర పోస్టులు భర్తీ చేయాలని జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఈ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. మండల నాయకులు శ్రీను ప్రసాద్ మణికంఠ పాల్గొన్నారు.

## ఎర్రవరం జగనన్న సురక్ష కార్యక్రమం



యలమంచిలి, జూలై 26, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 19 వార్డుల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎర్రవరం సచివాలయం కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వి.రమణ మూర్తి రాజు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల కోసం జగనన్న సురక్ష కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కార్యాలయం చుట్టూ తిరిగి అవసరం లేకుండా వాలం టీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారని ఈ వ్యవస్థ ద్వారా 90 శాతం మంది మహిళలకు ఉపాధి లభించిందని అలాంటిది వాలంటీర్ వ్యవస్థపై అవగాహన లేకుండా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విమర్శలు చేయ డం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. అనంతరం లబ్ధిదారులకు పూర్తయిన ధ్రువపత్రాలను అందజే శారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, తహశీల్దార్ రాణి అమ్మాజీ కమిషనర్ వీరయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, ఎలమంచిలి వైఎస్ ఆర్సిపి పట్టణ అధ్యక్షులు ఎర్రయ్య దొర, మల్ల కొండబాబు, 19 వార్డ కౌన్సిలర్ పిట్ట సత్తిబాబు, కో-ఆప్షన్ నెంబర్ దూది నరసింహమూర్తి వైసిపి నాయకులు త్రినాథ్, బాలిక ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విజ్ఞాన శాస్త్రంతోనే మానవ వికాసం : కృష్ణా కళాశాల అధ్యాపకురాలు రూపవాణి



పీఎం పాలెం, జూలై 26, ప్రభాతవార్త

విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి చెందడం వల్లనే మానవ వికాసం సాధ్యం అవుతుందని మనిషి జీవితంలో ఎన్నో అద్భుత ఆవిష్కరణలు చేసిన ఘనత విజ్ఞాన శాస్త్రానికే దక్కుతుందని, సాగరం నుంచి అంతరిక్షం వరకూ మనిషి పయనంలో దీని ప్రాముఖ్యత గణనీయమైనదని కృష్ణా కళాశాల అధ్యాపకురాలు రూపవాణి అన్నారు. మంగళ వారం ఉదయం కొమ్మాది నవోదయలో విజ్ఞాన జ్యోతి కార్యక్రమంలో భాగంగా ప్రసంగిస్తూ నిత్య జీవితంలో విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిం చారు. నవోదయ ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎం.వీ.ఎస్.రమాదేవి మాట్లాడుతూ విజ్ఞాన జ్యోతి కార్యక్రమం ద్వారా బాలికలకు ఇంజనీరింగ్, వైద్య విద్యల పోటీ పరీక్షలకు అవసరమైన కోచింగ్, పుస్తకాలు, ఆన్లైన్ తరగతులు వంటి సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వం కల్పిస్తుందని వీటిని ఉపయోగించుకుని బాలికలు రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నవోదయ ఉపాధ్యాయులు జి.వి.నరసయ్య, కాంతారావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా అతిథి ఉపన్యాసం చేసిన రూపవాణిని ఘనంగా సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు.

## ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వినతి



పీఎం పాలెం, జూలై 26, ప్రభాతవార్త

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ చింతాడ సతీష్ కుమార్కి మధురవాడలో వున్నటువంటి చంద్రపాలెం జెడ్.పి. హైస్కూల్ నేషనల్ లెవెల్లో పేరుపొందిన టువంటి స్కూల్ అని ఈ స్కూల్లో 4,500 మంది ఉన్నారని అయితే ఈ స్కూలు హైవేకి ఆనుకొను వుండడం కారణంగా పిల్లలు నిత్యం రోడ్డును క్రాస్ చేయవలసిన పరిస్థితి ఉందని ఈ ప్రాంతంలో ఇరువైపులా హైవేకి ఆనుకొని సుమారు 2 లక్షల 50 వేల మంది జనాభా కలిగినటు వంటి ప్రాంతమని కారు షెడ్ నుండి మారికవలస వరకు ఏ ఇంటినుండి అయిన సామాన్లు కొనుక్కోవాల న్నా పిల్లలు స్కూలుకు వెళ్ళాలన్నా, కాలేజీ విద్యార్థులు కాలేజీకి వెళ్ళాలన్నా అలాగే ఏ పనిమీదైన వృద్ధులు వెళ్ళాలన్నా ఎవరైన మార్కెట్ చేసుకోవాలన్న తరుచూ హైవే రోడ్డును దాటి వెళ్ళాల్సి వుంటుందని ఇటు వంటి హైవేకి గ్రామాల రోడ్లు ఆనుకొని ఉండడం కారణంగా, పాదచారులు నిత్యం రోడ్డును క్రాస్ చేసిన పుడు తరుచూ యాక్సిడెంట్స్కి గురి అవుతూ వుండడం జరుగుతుందని ఇటీవలే జూలై 3న చంద్రంపాలెం హైస్కూలుకి వెళుతున్న ముగ్గురు విద్యార్థులు హైవే రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ప్రమాదానికి గురి అయ్యారని ఆ తరువాత 22న మధురవాడ జెడ్.పి. హైస్కూల్ దగ్గర హైవేరోడ్డును క్రాస్ చేస్తుండగా లారీ ఢీకొని 18 సం.ల ఎం.ఎల్.టి.జి.టి.ఎం.ఆర్. కాలేజ్ చదువుతున్న విద్యార్థిని శిరా షర్మిలా అమ్మాయి రెండు కాళ్ళు నుజ్జు అయిపోవడంతో కె.జి.హెచ్లో రెండు కాళ్ళు తీసివేయడం జరిగిం దని కాబట్టి దీనిపై అధికారులు దృష్టి సారించి ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ గాని ఫ్లై ఓవర్ బ్రిడ్జిగాని నిర్మాణం చేపట్టాలని భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం జిల్లా ఉపాధ్యక్షులు తాతపూడి ప్రదీప్ కుమార్ వినతిపత్రం ఇచ్చి కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ 9వ వార్డు అధ్యక్షులు బి.అభిరామ్ దినేష్ కుమార్ తదితరులు కార్యక్రమం పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు



పీఎం పాలెం, జూలై 26, ప్రభాతవార్త

శ్రీ శోభకృత్ నామ సంవత్సర అధిక శ్రావణ మాసం శుక్ల పక్షం సప్తమి మంగళవారం మధురవాడ చంద్రం పాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం లో క్షేత్ర పాలకుడిగా ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి పంచామృత సుగంధ జలాభిషేకం జరిపించి అనంతరం అలంకరణ చేసి సింధూరార్చన, నాగవల్లి దళార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల రాంబాబు శర్మ, హరి స్వామి తదితరులు జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## వనుగుపుట్టు గ్రామంలో రీసర్వే ముగింపు కార్యక్రమం



ముంచంగిపుట్టు, జూలై 26, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి గ్రామ పంచాయితీలో గల వనుగుపుట్టు గ్రామంలో రీసర్వే ముగింపు కార్యక్రమాలు హాజరైన స్థానిక సర్పంచ్ నరసింగరావు ఆధ్వర్యంలో (భూ రీ సర్వే ప్రారంభించి) ఈ రోజుతో పూర్తి అయ్యింది. వనుగుపుట్టు గ్రామంలో మొత్తం (75 ఎకరాలు) రీ సర్వే చేయటం జరిగిందని ఈ సందర్భంగా సర్పంచ్ నరసింగరావు మాట్లాడుతూ ఈ అవకాశం మీరు వినియోగించుకోవాలని ఎటువంటి గొడవలు లేకుండా చక్కగా రీ సర్వే చేయించుకోవాలని గ్రామ స్తులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిపార్ట్మెంట్, సిబ్బంది సర్వేయర్, వి.వీరయ్య, విఆర్.ఏ.వార్డు మెంబర్, కె.బలరాం, గ్రామస్తులు హాజరయ్యారు.

## వరి నారుమడిలో సస్యరక్షణపై పొలంబడి



ఎస్.రాయవరం, జూలై 25, ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్లో వరి నారుమడిలో సస్యరక్షణ చర్యలపై రైతులకు పొలంబడి కార్యక్రమంలో అవగాహన కల్పి చినట్లు మండల వ్యవసాయాధికారి సౌజన్య తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం పెట్టుగోళ్ళపల్లి గ్రామంలో ఆరోగ్యవంతమైన నారు పెంచటానికి రైతులకు పలు సూచనలు చేశారు. ముందుగా పొలాల్లోని ఆకుమడులను పరిశీలించిన అనంతరం రైతులతో సమావేశ మయ్యారు. 5 సెంట్ల నారుమడికి 2కిలోల నత్రజని ఒక కిలో భాస్వరంతో పాటు, మరో కిలో విత్తిన 12-14 రోజులకు, 1 కిలో భాస్వరం, 1కిలో పొటాష్ నిచ్చే ఎరువులను దుక్కిలో వేయాలన్నారు. చలి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భాస్వరం రెట్టింపు వేయాలని, మొలకలు కట్టిన విత్తనాన్ని సెంటుకు 5 కిలోల చొప్పున చల్లుకోవాలన్నారు. నారు పూర్తిగా [illegible] వరకు [illegible] తర్వాత పలుచగా నీరు నిలకట్టులని, జింకు లోపాన్ని గమనిస్తే లీటరు నీటికి 2గ్రా. జింకు ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. చలి ఎక్కువగా ఉండే దాళ్వా వరిసాగులో జింకు లోప లక్షణాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. విత్తిన 10 రోజులకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు సెంటు నారుమడికి 160 గ్రా చొప్పున వేయాలి లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ లేక క్లోరిపైరిఫాస్ 2.0 మి.లీ. లీటరు నీటికి కలిపి విత్తిన 10 రోజులకు, 17 రోజులకు పిచికారి చేయాలి లేదా నారు తీయటానికి 7 రోజుల ముందు సెంటు నారుమడికి 160 గ్రా కార్బోఫ్యూరాన్ గుళికలు తక్కువ నీటిలో వేయాలని తల్లి పురుగులు గ్రుడ్లను కొసల మీద పెడుతుంది కావున నారు నాటేటప్పుడు కొనలు విరిచి నాటాలని దీనితో గ్రుడ్లను నిర్మూలిం చవచ్చని రైతులకు సూచనలు పాటిస్తే దిగుబడి అధికంగా వస్తుందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం లో రైతులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 15 రోజుల్లో నాతవరం తాండవ రోడ్డు అభివృద్ధి చేయకపోతే ఆమరణ నిరాహారదీక్ష చేపడతా

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర హెచ్చరిక



నర్సీపట్నం(నాతవరం), జూలై 25, ప్రభాతవార్త

15 రోజుల్లో నాతవరం తాండవ రోడ్డుని అభివృద్ధి చేయకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజా వీర సూర్యచంద్ర హెచ్చరించారు. మంగళవారం జనసేన నాతవరం మండలం అధ్యక్షులు వెలగల వెంకటరమణ ఆధ్వర్యంలో నాతవరం తాండవ రోడ్డును అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యచంద్ర పాదయాత్ర చేపట్టారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా 9 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ రోడ్డు అభివృద్ధి చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్ నాలుగేళ్ల కాలంలో ఈ రోడ్డుని అభివృద్ధి చేయడంలో ఘోరంగా విఫలం చెందారని ఆరోపించారు. ఈ రోడ్డు అధ్వానంగా ఉండటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అయినప్పటికీ ఎమ్మెల్యే ఈ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయించడంలో విఫలం కావడమే అతని చేతకానితనానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. గతంలో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలంటూ పాదయాత్రలు, నిరసన కార్యక్రమాలు జనసేన పార్టీ ఆధ్వర్యంలో చేపట్టామన్నారు. అంతేకాకుండా జన సైనికులతో కలిసి గుంతల పడిన రోడ్డుపై స్వయంగా మట్టిని తీసుకొచ్చి పూడ్చి వేయడం జరిగిందన్నారు. 15 రోజుల్లో రోడ్డును అభివృద్ధి చేయాలని, లేకపోతే అమరణ నిరాహార దీక్ష చేపడతారని ఆయన హెచ్చరించారు. నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాతవరం మండల యూత్ అధ్యక్షులు బైన మురళి, భాస్కర్, నాయుడు, మారిశెట్టి రాజు, గూడెపు తాతబాబు, చినరాజు, బద్రీనాథ్, గొలుగొండ మండల నాయకులు రేగుబల్ల శివ, వాసం వెంకటేష్, జన సైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంత గ్రామాలలోని భూములకు గిరాకీతో దళారీలు గిరిజనుల మధ్య చిచ్చు

### కలెక్టర్కు ఫిర్యాదు చేసిన ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజునాయుడు



పాడేరు, జూలై 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో భూ అవసరాలు ఎక్కువై భూ బకాసురులు రోజురోజుకు అధికమై, గిరిజనుల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకొంటున్న దళారులపై అల్లూరి జిల్లా కలెక్టర్, పాడేరు సబ్ కలెక్టర్ దృష్టి తీసుకు వెళ్లి తమకున్న అధికారంతో తగిన చర్య తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజునాయుడు, జిల్లా అధ్యక్షులు బూడిదే చిట్టిబాబు, మహిళా శాఖ జిల్లా ఉపాధ్యక్షురాలు, ఎస్.సావిత్రి, కొయ్యూరు, చింతపల్లి, జీకే వీధి మండలాల కన్వీనర్ ధరణి(దారాలమ్మ) జిల్లా కార్యవర్గ సభ్యులు జే.శ్రీరాములు, జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్లను వారి వారి కార్యాలయాల్లో కలిసి వినతి పత్రం అందజేసినట్టు పేర్కొన్నారు. నూతన జిల్లా ఏర్పడిన తరువాత నుండి, జాతీయ హైవే గిరిజన గ్రామాలకు ఆనుకోని రోడ్ల నిర్మాణం, ముఖ్యంగా పర్యాటక ప్రాంత గ్రామాలలోని భూములకు గిరాకీ పెరిగి పోవడం మూలాన, కొంత మంది ప్రజాప్రతినిధుల పేర్లు ఉపయోగించుకుంటూ, క్రింది స్థాయి ఉద్యోగులను ప్రలోభాలకు గురిచేస్తూ వారు అడ్డదారి కొనుగోళ్లు, రిజిస్ట్రేషన్లు, పట్టాలు పొందటం వంటివి జరుగుతున్నాయని ఫిర్యాదులు తెలిపినట్టు ఆయన తెలిపారు. పైవిషయాలు అధికమై, అసలు హక్కుదారులకు లేదా సుద్ధక్రియానికి కొనుగోలు చేసి, అనివార్య కారణాలు చేత రిజిస్ట్రేషన్ ఆలస్యమైనా, వాటిని వేరొకరికి విక్రయించడం వంటి చర్యలు ద్వారా సుద్ధక్రీయానికి కొనుగోలు చేసిన వారికి కుచ్చుటోపి పెట్టటం ద్వారా పలు ఇబ్బందులకు గురి అవ్వడమే కాక ఆర్థికంగా, మానసికంగా అన్నిరంగాల్లో నష్టానికి గురవుతున్నారాన్నారు. ఉదాహరణకు చింతపల్లి మండలం లమ్మసింగి పంచాయితీకి చెందిన ఆదివాసీ గ్రామం, లబ్బంగిం కొత్తవీధి రెవెన్యూ పరిధిలో 2019 వ.సంవత్సరంలో ఇరువురి గిరిజనుల మధ్య క్రయ విక్రయాలు జరిగి, కొనుగోలు దారైన బారంగి మీనాక్షి అను ఆమె సదరు స్థలంలో మీనాక్షి పేరుతో పర్యాటకుల అవసరాల కనుగుణంగా రీసార్ట్ నిర్మించుకొని దాని ఆదాయంతో ఉపాధి పొందుతూ ఉండగా, దాన్ని కాజేయాలనే దురుద్దేశ్యంతో కొందరి దురాలోచనాపరులు ప్రాబల్యంతో సదరు రీసాట్ను ఆక్రమించు ప్రయత్నంగా సదరు విక్రయదారు, సదరు స్థలం క్రియాచీటికి అమ్మలేదని, లీజుకు మాత్రమే ఇచ్చానని, గ్రామంలోని కొందరితో, రాజకీయ నాయకులు, క్రిందిస్థాయి రెవెన్యూ ఉద్యోగులు ఇతరత్రా చోటా బినామీలతో కలసి దౌర్జన్యంగా సదరు రీసాట్ను స్వాధీన పర్చుకొన్నారన్నారు. సదరు భూములు కొనుగోలు వ్యహారం పై, ఏవిధమైన లోపాలు లేవనీ మండల తహశీల్దార్, సర్వే అధికారులు అన్ని విధాల నిర్ధారించి ధృవ పరిచి ఉన్నప్పటికీ దౌర్జన్య పరుల వేధింపులు మామూలుగా కాకుండా రాత్రి పూట వచ్చి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజునాయుడు తెలిపారు. ఈ వ్యవహారంపై అధికారులకు, అలాగే మా ఆదివాసీ వికాష్ పరిషత్ దృష్టికి తీసుకు రాగా, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి న్యాయం చేయాలని విజ్ఞప్తి చెయ్యటం జరిగిందన్నారు. అందుకు వ్యతిరేకంగా జరిగేతే యావత్ ఆదివాసీ ప్రజా ఉద్యమం చేయుటకై వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు. మా విజ్ఞప్తిని మన్నించి జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఫోన్లు చేసి తగిన చర్యలు తీసుకో వలసిందిగా ఆదేశించారని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజునాయుడు తెలిపారు.

## రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం



పాడేరు,జూలై 25,ప్రభాతవార్త

విద్యా రంగ సమస్యలు పరిష్కారం చేయాలని ఏఐఎస్ఎఫ్, టిఎన్ఎస్ఎఫ్, జిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం ఇవచ్చిన బంద్ పిలుపు విజయవంతం అయింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఐటిడిఏ వరకు ర్యాలిగా వెళ్లి ధర్నా చేశారు. అనంతరం సూపరింటెండెంట్ని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్, టిఎన్ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు తామర్ల సత్యనారయణ, జిఎస్యు జిల్లా కార్యదర్శి మాధవరావు నానితో మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికై రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్, టిఎన్ఎస్ఎఫ్, జిఎస్యు ఆధ్వర్యంలో 25న బంద్ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న గిరిజన, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు నాణ్యమైన భోజనం లేక, సరైన మౌళిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. పెరిగిన నిత్యావసరల ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని అనేక రూపాలలో ఆందోళన నిర్వహించిన ఈ ప్రభుత్వానికి చలనం లేదని వాపోయారు. అధికారంలోకి రాక ముందు జగన్మోహన్ రెడ్డి అనేక హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన తర్వాత విద్యార్థుల్ని మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద ఇంటర్మీడియట్ విద్యార్థులకు గతంలో ప్రభుత్వం ఉచితంగా పాఠ్య, నోటు పుస్తకాలు మెటీరియల్స్ ఇచ్చేవారన్నారు. కానీ ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. డిగ్రీలో విద్యా విధానంలో ప్రవేశపెడుతున్న మేజర్, మైనర్ సబ్జెక్టు విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు చదువు చెప్పటానికి గురువులు లెరన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 53వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెం.77 వలన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద పీజీ విద్యార్థులు చదువుకోలేకపోతున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. నూతన జాతీయ విద్యా విధానం వలన రాష్ట్రంలో వేల సంఖ్యలో స్కూల్స్ మూతపడ్డాయని 3,4,5 తరగతుల విలీనం వలన విద్యార్థులకు విద్య దూరమవుతుందన్నారు. విశ్వవిద్యాలయలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, నాన్ టీచింగ్ పోస్టులను కూడా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికై బంద్ను జయప్రదం చేసిన విద్యా సంస్థ యాజమాన్యాలకు, తల్లిదండ్రులకు విద్యార్థుల తరపున కృతజ్ఞత తెలియజేస్తూన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, టిఎన్ఎస్ఎఫ్, జిఎస్యు నాయకులు నాగరాజు, ఆమోస్ అనిల్, రవి ప్రసాద్, రాజశేఖర్, దేవదాస్, రామకృష్ణ, ధానియెల్, ఉదయ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రైనీ కలెక్టర్లు బృందం ఏజెన్సీలో పర్యటన



పాడేరు, జూలై 25, ప్రభాతవార్త

సీతారామరాజు జిల్లా పాడేరు పరిధిలో ట్రైనీ కలెక్టర్స్ 10మంది మంగళవారం ఏజెన్సీలో పర్యటించారు. మొదట మొదపల్లి గ్రామాన్ని సందర్శించి కాఫీ తోటలు చూశారు. అక్కడ ఆ గ్రామ సభ్యులతో మాట్లాడారు. అలాగే అక్కడ నుంచి వీడి వీకే మార్ట్ను సంద్శించడం జరిగింది. కలెక్టర్ బంగ్లాను సందర్శించారు. అక్కడ కలెక్టర్ ఇంటరాక్ట్ కావటమైనదని అక్కడ నుండి మోదకొండమ్మ గుడి దగ్గర దర్శనం చేసుకుని డల్లపల్లి వ్యూ పాయింట్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ పీవో వి.అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ అసుతోష్ శ్రీవాత్సవ, డిఆర్డిఎపిడి, వి.మురళి తదితరులు పాల్గొన్నారు.

## భారీగా అంతర్ రాష్ట్ర మద్యం పట్టివేత



ఎస్.రాయవరం, జూలై 25, ప్రభాతవార్త

మండల కేంద్రమైన రాయవరంలో పద్దెమినిది కేసుల అంతర్ రాష్ట్ర మద్యంను పట్టుకున్నట్లు నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్నబాబు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్లో స్థానిక విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలను అందించారు. ఎస్.రాయవరం వెంకటేశ్వర స్వామి గుడి దగ్గరలో ఉన్న ఒక్క షెడ్లో అక్రమంగా మద్యం నిల్వ చేస్తూ వేరు వేరు గ్రామాలకు తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారన్నారు. అక్కడ ఇద్దరు వ్యక్తులు అనుమాస్పదంగా తిరుగాడుతుండగా వారిని ప్రశ్నించేలోగా పారిపోయేందుకు ప్రయత్నించారని వారిని పట్టుకుని వారి నుండి 18 బాక్సులతో ఉన్న యానాం మద్యం బాటిళ్ళను స్వాధీనం పరుచుకున్నట్లు సిఐ అప్పన్నబాబు తెలిపారు. ఎస్.రాయ వరం పోలీసులు కేసు నమోదు చేసి ఇరువురిని అరెస్టు చేశామని ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు.

## మణిపూర్ ఘటనపై స్పందించని నరేంద్ర మోడీ గద్దె దిగాలి : సిపిఐ పార్టీ డిమాండ్




పాడేరు, జూలై 25, ప్రభాతవార్త

సిపిఐ పార్టీ పిలుపు మేరకు మణిపూర్లో జరుగుతున్న రాచకాలపై స్పందించని నరేంద్ర మోడీ గద్దె దిగాలని సిపిఐ పార్టీ నిరసన కార్యక్రమంలో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు దీసరీ బిమలమ్మ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య జరుగుతున్న వివాదంపై కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా సిగ్గుచేటని స్పందించలేని నరేంద్ర మోడీని గద్దె దిగాలని గత కొంతకాలంగా మణిపూర్ రాష్ట్రంలో అల్లరి మోకలతో రాష్ట్రమంతా అట్టడికి పోతుంటే గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన కేంద్ర ప్రభుత్వం మాట్లాడకపోవడం చాలా సిగ్గుచేటని దీనిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్మో సాటి గిరిజనురా ఇలా అయి ఉండి కూడా స్పందించకపోవడం చాలా దుర్మార్గం. ఈ దాడుల వెనుక ఆర్ఎస్ఎస్, బిజెపి నడిపిస్తున్న పరిస్థితి రెండు తెగల మధ్య దాడులకు ఉసిగొల్పుతున్న పరిస్థితి ఉంది దేశంలో మతోన్మాదం పెంచి పోషిస్తున్న బిజెపి ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పాలని మణిపూర్ రాష్ట్ర గిరిజనులకు మణిపూర్ రాష్ట్రం కాపాడాలని డిమాండ్ చేస్తారు. కూడ రాధాకృష్ణ, అమర్, లక్ష్మణరావు, వై.కుమార్ విమల పాల్గొన్నారు.

## ఎల్ఎల్బి విద్యార్థుల అన్ని రకాల ఫీజులు ఐటీడీఏ, ప్రభుత్వం చెల్లించాలి

### జిల్లా కలెక్టర్కు టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి వినతి



పాడేరు, జూలై 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రభుత్వ లా యూనివర్సిటీలో చదువుతున్న బి.ఏ ఎల్ఎల్బి విద్యార్థుల అన్ని రకాల ఫీజులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్కు దారేల సర్పంచ్ టీడీపీ డివిజన్ నాయకుడు కోరారు. ఈ సందర్భంగా టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు చెల్లించేవారని నేడు వైసీపీ ప్రభుత్వంలో అది కనిపించడం లేదని అయితే గిరిజన పివిటీజి విద్యార్థి కిల్లో జాన్సన్ రాబిన్ దామోదర్ సంజీవయ్య జాతీయ లా యూనివర్సిటీలో ఎల్ఎల్బి సబ్బవరంలో చదువుతున్నాడని కిల్లో జూన్సన్ రాబిన్ కుమార్ ఫిజులు కట్టుకోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నాడని జిల్లా కలెక్టర్కి కలిసి విద్యార్థికి ఐటీడీఏ, ప్రభుత్వం నుండి ఫీజు కట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ఖచ్చితంగా విద్యార్థికి ఆర్థికంగా సహాయం చేస్తామని హామీ ఇచ్చారని గిరిజన విద్యార్థుల అన్ని రకాల ఫిజులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని గతంలో తెలుగుదేశం పార్టీలో అన్ని రకాల ఫీజులు ప్రభుత్వం చెల్లించేదని కానీ నేడు వైసీపీ ప్రభుత్వంలో ఆ పరిస్థితి కనిపించడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గిరిజన విద్యార్థులకు అన్ని రకాల ఫిజులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి వైసీపీ ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు దారెలా పంచాయితీ మాలిపుట్టు బ్రిడ్జి వెంటనే నిర్మించాలని కలెక్టర్ని కోరగా 40 లక్షలు సంక్షన్ చేస్తునని కలెక్టర్ ఇచ్చారని అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ సమస్యను వెంటనే పరిస్కారం అయ్యో విధంగా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పివోను కలెక్టర్ చెప్పారని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. ఎల్ఎల్బి విద్యార్థి కిల్లో జూన్సన్ రాబిన్ కుమార్, టీడీపీ నాయకుడు కిల్లో లైకోన్ పాల్గొన్నారు.

## ధృవపత్రాలు మంజూరు -8,534, పంపిణీ 4,328 : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూలై 25, ప్రభాతవార్త

మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 4,328 ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 05 మండలాల పరిధిలోని 09 సచివాలయాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. 8,149 గృహాల నుంచి వాలంటీర్ల యాప్లో వివిధ సర్టిఫికెట్ల కోసం 7,324 వినతులు రాగా, 10,004 టోకెన్లు నమోదు చేయడం జరిగింది. 8,534 దరఖాస్తులను ఆన్లైన్ చేయడం జరిగిందని, అందులో 4,328 సర్టిఫికెట్లు పంపిణీ చేశామని, 12 దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా మిగిలిన సర్టిఫికెట్లు రానున్న రెండు, మూడు రోజుల్లో వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

## జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



చింతపల్లి, జూలై 25, ప్రభాతవార్త

భావి తరాల కొరకు ప్రతీ ఒక్కరూ మొక్కలను పెంచాలని పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. స్థానిక డివిజనల్ అటవీ అధికారి పరిధిలో మంగళవారం జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా అటవీ అధికారులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెట్లు ఒక్కటే మనిషి ఆయుష్షును పెంచే ఆయుధాలని ఆమె పేర్కొన్నారు. మొక్కల పెంచడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని ఆమె పిలుపునిచ్చారు. అభివృద్ధిలో భాగంగా నగరాలు విస్తరిస్తున్న నేపథ్యంలో భూభాగం కాలుష్య కోరల్లో చిక్కుకుంటుందని దాని నుంచి చెట్లు ఒకటే మనకి ఉపశమనం కలిగించగలవని ఆమె తెలిపారు. స్వచ్ఛమైన ఆక్సిజన్ ఇచ్చే చెట్లతో ఉన్న ప్రయోజనాలను ఈ సందర్భంగా ఆమె వివరించారు. సర్పంచ్ దురియా పుష్పలత, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఎంపిపి కోరాబు అనూషా దేవి, పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి, ఎంపిటిసి పద్మ,డిసిసిబి డైరెక్టర్ కిముడు సీతారామరాజు, కో-ఆప్షన్ సభ్యులు నాజర్ వలి, డిఎఫ్ఓ సూర్య నారాయణ పడాల్, చింతపల్లి, ఆర్వి నగర్, లోతుగెడ్డ రేంజి అధికారులు చిట్టితల్లి, శ్రీనివాస్ రావు, ఎల్బి కె.పాత్రుడు, అటవీ శాఖాధికారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్ళకలకలుపై అవగాహన కార్యక్రమంను నిర్వహించిన దృష్టి ఐకేర్ మేనేజింగ్ డైరెక్టర్ డా.గాలి జగన్



చింతపల్లి, జూలై 25, ప్రభాతవార్త

వాతావరణంలో ఏర్పడిన మార్పుల వలన ప్రస్తుతం కళ్ళకలకలు అధికంగా వస్తున్నాయని దృష్టి ఐ కేర్ మేనేజింగ్ డైరెక్టర్, కన్సల్టెంట్ ఒప్టోమెట్రిస్ట్ గాలి జగన్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 66 మందికి కళ్ళకలక వచ్చినందున మంగళవారం కళాశాల వసతి గృహ నిర్వాహకులు పసుపులేటి వినాయకరావు అభ్యర్ధన మేరకు ప్రాంతీయ వైద్యాలయ సూపరింటెండెంట్ డా.రుక్మిణి చొరవతో కంటి వైద్య నిపుణులు జగన్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. కళ్ల కలకలపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళ్ల కలకల వలన భయపడాల్సిన అవసరం లేదన్నారు. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందన్నారు. కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రి, ఇళ్లల్లో ఎవరైనా కళ్ళ కలకలతో బాధపడుతున్న వారు ఉంటే వారికి కొంచెం దూరంగా ఉండాలన్నారు. వారు వాడిన తువాలు, సబ్బు వంటివి తాకడం, వాడడం చేయరాదన్నారు. పొరపాటున ముట్టుకుంటే చేతులు సబ్బు, శానిటైజర్ తో శుభ్రంగా కడుక్కోవాలన్నారు. కన్ను ఎర్రగా మారడం, కంటి నుండి నీరు కారడం లేదా ఉబ్బిపోవడం, నిద్ర పోయినప్పుడు కళ్ళు రెప్పులు అంటుకుపోవడం, కంటి నుండి పుసులు రావడం, కంటి నొప్పి, దురద మంట, వంటివి ఉంటే కళ్ళ కలకలు వచ్చే అవకాశం ఉందన్నారు. అటువంటి లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని ఆయన తెలిపారు.


## చింతపల్లిలో కనిపించని విద్యాసంస్థల బంద్

చింతపల్లి, జూలై 25, ప్రభాతవార్త

విద్యార్థుల సమస్యలపై తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ టీఎన్ఎస్ఎఫ్ నాతో పాటు ఏఐఎస్ఎఫ్, జిఎస్యు సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ తలపెట్టారు. మంగళవారం బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో చింతపల్లిలో విద్యాసంస్థలు బంద్ కాన రాలేదు. తమ ఉనికిని చాటుకునేందుకు టీఎన్ఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్, జిఎస్యు సంఘాల నాయకులు పిలుపునిచ్చినప్పటికీ ఆ ప్రభావం విద్యాసంస్థలపై చూపలేదు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు యధావిధిగా పనిచేశాయి.

## అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు





ఎస్.రాయవరం, జూలై 25, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. మంగళవారం మండలంలోని గుడివాడ గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని, గ్రామస్తుల కష్ట సుఖాలను తెలుసుకుంటూ సమస్యల సత్వర పరిష్కారానికై చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కాకర దేవి, పార్టీ మండల అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతి రాజు, పలు గ్రామాల సర్పంచులు, రెవెన్యూ సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ప్రకారం ఓటర్ల జాబితా తయారు

ముంచంగిపుట్టు, జూలై 25, ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు పాటిస్తూ పక్కాగా ఓటర్ల జాబితా తయారు చేస్తున్నామని తహశీల్దార్ నర్సమ్మ అన్నారు. మండలంలోని ఏనుగురాయి మాకవర పాలెం, దార్రెల పంచాయితీల్లో అవుతున్న ఓటర్ల నమోదుపై ఇంటింటా సర్వేను ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నర్సమ్మ మాట్లాడుతూ బూత్ లెవల్ ఆఫీసర్లు ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు సక్రమంగా చేయాలని అన్నారు. ప్రతి రోజు సర్వే నివేదికను తెలియజేయాలన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లంతా ఒకే పోలింగ్ బూత్ పరిధిలో ఉండేలా చూడాలన్నారు. డబుల్ ఎంట్రీలను తక్షణమే తొలగించాలన్నారు. బూత్ లెవల్ ఆఫీసర్లు సీతమ్మ, విజయలక్ష్మి, కనక తదితరులు పాల్గొన్నారు.



# నేను పేదల పక్షాన పోరాడుతున్నాను....

-దేశంలో అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా వెలుగొందుతున్న మీరు చెప్పడం ఈ తరానికి అతి పెద్ద పొలిటికల్ జోక్ -మీ చర్యల వల్ల ఇల్లు కట్టుకున్న అమాయక పేదలు నిలువునా బలైపోతారు -ప్రతిసారి నేను ఒక అమాయకుడుననే పేదరికపు హాస్యాన్ని రక్తికట్టిస్తున్నారు : ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల విషయంలో కోర్టు తుది ఉత్తర్వులు వెల్లడించకుండానే మీరు ఒక బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి పదవిలో ఉండి ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడమనేది నిరుపేదల జీవితాలతో ఆడుకోవడమే జగన్మోహన్‌రెడ్డి.....ఒక వేళ రేపు తుది తీర్పు వ్యతిరేకంగా వస్తే ఆ సెంటు భూమిలో ఇంటి నిర్మాణానికి ఖర్చు చేసిన ప్రజాధనానికి ఎవరు బాధ్యత వహిస్తారు. మీ మూర్ఖత్వపు చర్యల వలన ఇల్లు కట్టుకున్న అమాయకమైన పేదలు నిలువునా బలైపోతారు. గత నాలుగున్నరేళ్ళుగా నిద్దురపోయి తుది తీర్పు వెలువడక ముందే ఇప్పుడు ఆగమేఘాల మీద పట్టాల పంపిణీ శంకుస్థాపన చేయాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. రైతుల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ మిగతా 11లో

# జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపక్షాల ప్రశ్నల వర్షం

వావ్వ... 482 భవనాలకు విద్యుత్ కనెక్షన్ నిలుపుదల - నిబంధనలు ఉల్లఘించిన భవనాలకు ఫైన్లు వేయండి









11లో

# విశాఖ జిల్లాలో 5.6 మి.మీల వర్షపాతం నమోదు

మరో రెండు రోజుల పాటు ఉత్తరాంధ్రలో వర్షాలు





11లో

# శ్రీపోలమాంబ, భూలోకమాంబ, కొత్తమాంబ అమ్మవార్ల నూతన దేవాలయ నిర్మాణ కార్యక్రమం

దక్షిణ నియోజకవర్గం నాయకులు సీతంరాజు సుధాకర్




11లో

# గిరిజనుల అభ్యున్నతే మా ప్రభుత్వ ధ్యేయం

రాజ్యసభలో స్పష్టం చేసిన విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని వైఎస్సార్సీపీ సభ్యులు రాజ్యసభలో వి.విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఆర్డర అయిదవ రాజ్యాంగ సవరణ బిల్లుపై మంగళవారం సభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాదు దేశంలో ఎక్కడైనా గిరిజనులకు మేలు చేకూర్చే ఎలాంటి చర్యలనైనా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమర్ధిస్తుంది అందుకు సంపూర్ణ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. అంతకుముందు సభలో టీడీపీ సభ్యుడు చేసిన ఆరోపణలను ఆయన ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత గిరిజనుల అభ్యున్నతి కోసం చేపట్టిన పలు చర్యలను వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు మంజూరు చేసిన గిరిజన విశ్వవిద్యాలయాన్ని గిరిజన నివాసిత ప్రాంతంలోనే నెలకొల్పేందుకు వైఎస్ మిగతా 11లో

# జీవీఎంసీ మండలి సమీక్షా సమావేశంలో మాజీ మంత్రి ముత్తంశెట్టి



11లో

# నాణ్యతతో కూడిన సేవలు అందించడమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లక్ష్యం

50వ వార్డులో గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కెకెరాజు



11లో

# విద్యార్థులు డ్రగ్స్ బారిన పడొద్దు

- మత్తును వీడి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి

- డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌ను సృష్టిద్దాం - యాంటీ డ్రగ్స్ అండ్ గాంజా క్యాంపైన్‌తో సీపీ త్రివిక్రమ వర్మ




11లో

# ఏపీలో లక్షా 20వేల కోట్లతో సాగరమాల ప్రాజెక్టులు

రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

సాగరమాల కింద ఆంధ్రప్రదేశ్‌లో లక్షా 20వేల కోట్ల రూపాయలతో 113 ప్రాజెక్టులు చేపట్టినట్టు కేంద్ర పోర్టులు షిప్పింగ్ వాటర్ వేస్ శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ పేర్కొన్నారు. రాజ్యసభలో మంగళవారం విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి రాత పూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. సాగరమాల ప్రోగ్రాం కింద తెలిపారు. సాగరమాల ప్రొగ్రాం కింద ప్రస్తుతం ఉన్న పోర్టులు టెర్మినల్స్ రోల్ ఆన్, రోల్ ఆఫ్, టూరిజం జెట్టీల ఆధునికరణ పోర్టుల కనెక్టివిటీ, విస్తరణ, ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అభివృద్ధి స్కిల్ డెవలప్మెంట్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు వంటి ప్రాజెక్టులు చేపడుతున్నట్టు మంత్రి తెలిపారు. సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలు స్టేట్ మారిటైం బోర్డులు మేజర్ పోర్టులు, పబ్లిక్ రంగం ప్రేవేట్ భాగస్వామ్యంతో స్పెషల్ పర్సప్ వెహికల్ సమన్వయంతో ప్రాజెక్టులను అమలు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. విశాఖ పోర్టు ఆధారిటి ఎన్‌హెచ్‌ఏఐ రాష్ట్ర రోడ్ల విభాగం, పబ్లిక్ వర్స్క్ డిపార్మెంట్ ఇండియన్ రైల్వే ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖ విద్యుత్ శాఖ, ఐఆర్ఎస్ ఏపీ టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ ఏపీ మారిటైం బోర్డు మొదలగు సంస్థలు ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలుగా వ్యవహరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో చేపట్టిన మొత్తం ప్రాజెక్ట్‌లు ఇప్పటికే 32వేల కోట్లతో చేపట్టిన 77 ప్రాజెక్టులు మిగతా 11లో

# వర్షాలు పడుతున్నందున ప్రజలు అప్రమత్తంగా వుండాలి


-కొండవాలు ప్రాంతాల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

-ఏ ఒక్క సమస్య ఉన్న స్ధానిక కార్పొరేటర్లకు, నాయకులకు, పార్టీ కార్యాలయంలో తెలియజేయండి - మీ ఆనంద్ యాప్‌ని వినియోగించుకోండి : పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి



విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు వర్షాలు పడుతున్నందున కొండవాలు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏ ఒక్క సమస్య ఉన్న స్ధానిక కార్పొరేటర్లకు గానీ స్ధానిక నాయకులకు కానీ లేదా పార్టీ కార్యాలయానికి గానీ మీతో మీ ఆనంద్ యాప్ ద్వారా గాని తెలియజేయాలని విశాఖ డెయిరీ ఛైర్మన్ పశ్చిమ నియోజకవర్గం సమన్వ యకర్త, ఏపిఎంఎస్ఎంఈడిసి ఛైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ మరి ముఖ్యంగా ప్రజలంతా వ్యక్తిగత జాగ్రత్తలు పాటించి నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించి తాజా నీటిని నింపుకోవాలని అలాగే ప్రతీ ఒక్కరూ సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియా చికున్ గునియా తదితర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ తగిన అవగాహన చెంది సంపూర్ణ ఆరోగ్య వంతులుగా జీవనం సాగించాలని ఆకాంక్షిస్తూ వున్నారని తెలిపారు.




# ముత్తంశెట్టి చేతుల మీదుగా వైఎస్సార్ బీమా అందజేత

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

పద్మనాభం మండలం కోరాడ పంచాయితీ కి చెందిన దాసరి తౌడు (లేటు) మేడ పైన పరంజా నుంచి పడిపోయి మరణించడం జరిగింది. వైయస్సార్‌భీమా పధకం క్రింద 5లక్షలు రూ. మంజురు కావడంతో తొలి దఫాగా 10వేలు దాసరి అప్పలనారాయణకు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందివ్వడం జరిగింది.






# జర్నలిస్టులు వృత్తిలో రాణించాలంటే నిరంతరం స్కిల్స్ పెంచుకోవాలి


జాతీయ ఓబీసీ అధ్యక్షుడు పోతల ప్రసాద్‌నాయుడు



11లో

# వీడిన ఐఐటీ స్టూడెంట్ మిస్సింగ్ మిస్టరీ

విశాఖ బీచ్‌లో శవమై తేలిన విద్యార్థి





11లో

## సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం

పాయకరావుపేటరూరల్, జూలై 25 ప్రభాతవార్త




ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాయకరావుపేటలో మంగళవారం రాష్ట్రవ్యాప్తబంద్ నిర్వహించారు. అఖిలభారతవిద్యార్ధి ఫెడరేషన్ జిల్లాఅధ్యక్షులు బిబాబ్జి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బిసి, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సంక్షేమ హాస్టల్ మౌళిక సదుపాయాలను కల్పించాలన్నారు. ప్రభుత్వపాఠశాలల్లో టీచర్‌పోస్టులను భర్తీచేయాలని, 3,4,5 తరగతుల విలీనం ప్రక్రియ నిలిపివేయాలని, కార్పోరేట్ ప్రయివేట్ విద్యాసంస్థల ఫీజులదోపిడీ అరికట్టాలని, జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్నభోజనంయధావిధిగా కొనసాగించాలని, విద్యార్థులకు ఉచితపాఠ్యపుస్తకాలను పంపిణీచేయాలని, డిగ్రీవిద్యావిధానంలో ప్రవేశపెడుతున్న మేజర్, మైనర్ సబ్జెక్టులవిధానాన్ని విరమించుకోవాలని, ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న భోదన,భోదనేతర పోస్టులను భర్తీచేయాలని, జీఓనెంబర్ 77 రద్దుచేయాలని ఈసమస్యలనుపరిష్కరించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్థామని అన్నారు. ఈకార్యక్రమంలోమండలనాయకులు జగదీష్ కరుణాకర్ పూజిత జైశ్రీప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనాల పనితీరుపై డిఎం ఆకస్మిక తనిఖీ

పాయకరావుపేటరూరల్, జూలై 25 ప్రభాతవార్త



పాయకరావుపేటలో మంగళవారం 108వాహనాల పనితీరుపట్ల విశాఖపట్నం, అనకాపల్లి ఉమ్మడిజిల్లాల డిఎం త్రినాదరావు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. 108లో పరికరాలు ఏవిధంగా పనిచేస్తున్నాయన్న విధివిధానాలు తీరుతెన్నులపట్ల సిబ్బందిని అడిగి తెలుసుకోవడమేకాకుండా పరికరాలు వాటిపనితీరుపై సిబ్బందికి అవగాహన కలుగచేసారు. 108వాహనాలపట్లసిబ్బంది ఎప్పటికప్పుడు సక్రమంగా ఉన్నాయోలేదో అన్న వాటిపై అప్రమత్తంగా ఉండాలనిసూచించారు. కేసులవిషయంలో జాగ్రత్తగా మెలగాలన్నారు. ప్రమాదసంఘటననుండిఫోన్‌సమాచారం వచ్చిన వెంటనే వీలైనంత వేగంగా ప్రమాద ప్రదేశానికి చేరుకుని సేవలు అందించడంలో 108 సిబ్బంది క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్పించేవిధంగా చురుకైన కీలకపాత్ర పోషించాలని డిఎం త్రినాదరావు తెలియచేసారు. ఈకార్యక్రమంలో 108 అనకాపల్లి డివిజన్ ఆఫరేషన్ ఎగి ్క్యూటివ్ నాగేశ్వరరావు, నర్సీపట్నం డివిజన్ ఆఫరేషన్ ఎగి ్క్యూటివ్ సామ్యూల్, పాయకరావుపేట 108 సిబ్బంది రాము, శ్రీనివాస్, చంద్రమౌళి, డిశ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మణిపూర్ చిచ్చులో బిజెపి ప్రమేయం

**సిపిఐ నాయకులు అర్జునరావు-సుబ్బలక్ష్మి**

పాయకరావుపేట, జూలై 25 ప్రభాతవార్త



మణిపూర్ బాదితులకు సంఘీభావంగా పాయకరావు పేట మండలం సిపిఐ సమితిఆధ్వర్యంలో చిత్రమందిర్ థియేటర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యురాలు బందులసుబ్బలక్ష్మి, మండలకార్యదరివెలుగులఅర్జునరావు వీరు మాట్లాడుతూ గతరెండు నెలలకుపైగా మణిపూర్‌లో జరుగుతున్నహింసాకాండ సంఘటనలకు బిజెపి ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. శాంతిసామరస్యాలుఏర్పడేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేసారు. తక్షణమే ముఖ్యమంత్రిబీరెన్‌సింగ్ రాజీనామా చేయాలని బాదితుల్లో విశ్వాసం కల్పించే చర్యలు చేపట్టాలని అన్నారు. ఉన్నతాధికారి సంస్థ లేదా సుప్రీంకోర్టు అజమాయిషీలో విచారణజరిపించి న్యాయం చేయాలని అన్నారు. ఈరార్యక్రమంలో నక్కపల్లిమండలకార్యదర్శిఅజయ్‌పార్థ, చీడిపల్లి చక్రవర్తి, చొక్కావీరబ్బాయ్, ఎస్అప్పారావు, నక్కపల్లి మండలంచీడిక ఆదివాసివాసులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలంటూ ఏఐఎస్ఎఫ్ ఆందోళన

నక్కపల్లి, జూలై 25 ప్రభాతవార్త



సమస్యలను పరిష్కరించాలంటూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నక్కపల్లిలో మంగళవారం రాష్ట్రవ్యాప్తబంద్ నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లాకార్యవర్గసభ్యులు కెసంతోష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బిసి, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సంక్షేమ హాస్టల్ మౌళిక సదుపాయాలను కల్పించాలన్నారు. ప్రభుత్వపాఠశాలల్లో టీచర్‌పోస్టులను భర్తీచేయాలని, 3,4,5 తరగతుల విలీనం ప్రక్రియ నిలిపివేయాలని, కార్పోరేట్ ప్రయివేట్ విద్యాసంస్థల ఫీజులదోపిడీ అరికట్టాలని, జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్నభోజనంయధావిధిగా కొనసాగించాలని, విద్యార్థులకు ఉచితపాఠ్యపుస్తకాలను పంపిణీచేయాలని, డిగ్రీవిద్యావిధానంలో ప్రవేశపెడుతున్న మేజర్, మైనర్ సబ్జెక్టులవిధానాన్ని విరమించుకోవాలని, ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న భోదన,భోదనేతర పోస్టులను భర్తీచేయాలని, జీఓనెంబర్ 77 రద్దుచేయాలని ఈసమస్యలనుపరిష్కరించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్థామని అన్నారు. ఈకార్యక్రమంలోమండలనాయకులు రమణ శామ్యూల్, శ్రీను, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసత్యదేవుని అన్నదాన పథకానికి రూ1లక్ష విరాళం

అన్నవరం, జూలై 25 ప్రభాతవార్త



అన్నవరం శ్రీవీరవెంకటసత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలోఎంతోప్రతిష్ఠాత్మకంగా నిర్వహింప బడుతున్న శ్రీసత్యదేవ నిత్యాన్నదాన పథకానికి 1లక్షరూపాయలు విరాళం అందజేసారు. తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలం నదురుబాడకు చెందిన ఉండపల్లి వెంకటసుబ్బారావు లక్షరూపాయల విరాళం చెక్కును పిఆర్‌ఓ సూపరింటెండెంట్‌కవరపుకేశవకు అందజేసారు. ఈసందర్భంగా దాతసుబ్బారావును అభినందించారు.

## ఓటరు సవరణలో ఇంటింటా సర్వేకు పార్టీలు సహకరించాలి



**తహశీల్దార్ జి.ఆనందరావు**

గొలుగొండ జూలై 25, ప్రభాతవార్త

ఎన్నిక కమిషన్ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఓటరు సవరణ ఇంటింటా సర్వేలో బిఎల్‌ఓలకు మండలంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని తహశీల్దార్ జి.ఆనందరావు కోరారు. కార్యాలయంలో మంగళవారం రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు సూచనలు చేసారు. ఇంటింటా నిర్వహిస్తున్న సర్వేలో బూత్ స్థాయి అధికారులకు సహకరించి పార్టీల తరుపున ఒక్కరు పాల్గొనవచ్చన్నారు. అతేకాకుండా వారికి పార్టీలు గుర్తింపు కార్డులు అందజేసి సవరణ సర్వేలో పాల్గొనాలన్నారు. ఒక్క పార్టీ నుండి ఒక్కరు మాత్రమే పాల్గొనాలి అన్నారు. జాబితాలో ఐతవరకు ఉన్న ఓట్లు వాటి వివరాలు పరిశీలనలో తలెత్తే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వచ్చి సామరస్యంగా పరిష్కారం చేసేందుకు సహకారం అందించాలని కోరారు. చనిపోయిన ఓట్లు, గ్రామం విడిచి ఉన్న ఓట్లు,వివాహాలు జరిగిన వారి ఓట్లు తొలగింపుకు ఇరు పార్టీలతో పాటు కుటుంబ సభ్యులు అంగీకారంతో తొలగిస్తున్నారు. కొత్త ఓట్లు చేర్పులు కూడా ఈ సవరణ సర్వేలో నమోదు చేసుకోవచ్చు అన్నారు. మండలంలో ఉన్న 56 పోలింగ్ బూత్‌ల్లో సర్వే నెలాఖరు వరకు సాగుతుందని తెలియజేసారు. ఈ ప్రక్రియలో ఏవైనా సమస్యలు అనుమానాలు తలెత్తితే తక్షణం బిఎల్ఓల ద్వారా గాని, గానూ తనకు గాని తెలియపరచాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఓటర్ల పరిశీలన డీటి సుదావాణి,ఆర్ఐ నాగరాజు,వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ,టిడిపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గండేపల్లి రాము,సిపిఐ మండల పార్టీ కార్యదర్శి ఈశ్వ బాస్కరరావు పాల్గొన్నారు.

## మండలంలో భారీ వర్షం

గొలుగొండ జూలై 25, ప్రభాతవార్త

తుఫాన్ ప్రభావంతో కురుసున్న భారీ వర్షాలకు గెడ్డలు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. గడచిన రెండు రోజులుగా మొదలైన ప్రభావం మంగళవారం భారీ వర్షంతో మొత్తం జలమయంగా మారి వరి పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. ఇప్పటి వరకు ఈ ఏడాదిలో భారీవర్షం కురవడం ఇదే ప్రథమంగా చెప్పవచ్చు. ఈ వర్షం రైతులకు మేలు చేసినప్పటికి మెట్టపంటలకు నష్టవాటిల్లే ప్రమాదం ఉంది. రోజు మెత్తం విడతలుగా భారీ వర్షం కురిసి గెడ్డలు పొంగి నదుల్లో కలవడంతో ఉపొంగా... దీంతో ఆయకట్టుగా ఉన్న చెరువులు,జలాశయాలు నిండుకుండల్లా తలపిస్తున్నాయి. తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు గాలి ప్రభావం లేకపోవడంతో పంటలకు నష్టం లేక రైతులు ఊపిరి పీల్చుకున్నారు. మంగళవారం రాత్రికి వర్షాలు మరింత పెరిగే అవకాశం ఉండటంలో అధికారులు ఇప్పటికే దిగువస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసారు.

## సైబర్ నేరాల పట్ల తస్మాత్ జాగ్రత్త

**ఎస్ఐ జోగారావు**

పాయకరావుపేటరూరల్, జూలై 25 ప్రభాతవార్త



పాయకరావుపేటమండలం పిఎల్‌పురంగ్రామంలో మంగళవారం ఎస్ఐ జోగారావుసైబర్‌నేరాలు పట్ల విద్యార్థులకు, యువకులకు గ్రామస్తులకు అవగాహన కలుగచేసారు.ఆన్‌లైన్‌ద్వారా అలాగే పలుయాప్‌ల ద్వారా సొమ్ములు అపహరిస్తారని ఆ విషయంలో ఏమరుపాటు చెందకుండా తగిన విధంగా జాగరూకతతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళాపోలీస్ తదితరులు ఉన్నారు.

## దేశంలో ఆదివాసీలపై అప్రకటిత యుద్ధం ఆపాలి

**తక్షణమే రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలి**

**మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి**

**ఆదివాసీలు తమ రక్షణ కోసం ప్రభుత్వం ఆయుధాలు సరఫరా చేయాలి**

**మణిపూర్‌లో మృతి చెందిన ఆదివాసీ కుటుంబాలకు 5 కోట్లు నష్టపరిహారం చెల్లించాలి**

**దండకారణ్య విమోచనసమితి జాతీయ అధ్యక్షులు చెండా ఏలియా డిమాండ్**

పాడేరు, జూలై 25,ప్రభాతవార్త



భారతదేశ ఆదివాసీలపై ఇటీవల వరుసగా జరుగుతన్న దాడులు చాలా అమానీయంగా ఉన్నాయని భారతదేశ స్వయంపాలన రాజ్యాధికార పోరాట యోధుడు,దండకారణ్య విమోచన సమితి జాతీయ అధ్యక్షులు చెండా ఏలియా ఆవేదన వ్యక్తం చేశారు. పాడేరు ఎన్జీఒ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెండా ఏలియా మాట్లాడారు. మొన్న మద్యప్రదేశ్, నిన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలులలో ఆదివాసీ బిడ్డలా నోట్లో మూత్రం పోయడమే కాకుండా చిత్ర హింసలకు గురి చేసి తీవ్రంగా దాడి చేయడం దారుణమన్నారు. ఈశాన్య భారతదేశ అంతర్భాగమైన మణిపూర్‌లో గత మూడు నెలలుగా సమాచార వ్యవస్థను పూర్తిగా బంద్ చేసి విచక్షణ రహితంగా మారణాయుదాలతో అక్కడ ఆదివాసీలపై దాడులు చేస్తున్నారని ఇది అమానుషమని ఈ చర్యలను దండకారణ్య విమోచన సమితి జాతీయ అధ్యక్షులు చెండా ఏలియా ఆవేధన వ్యక్తం చేశారు. ఈ దాడులు ఉగ్రమూకలు చేసే దాడులకంటే దారుణమైనదని ఏలియా అన్నారు.మహిళలును మానభంగాలు చేయడం, బట్టలూడదీసి నగ్నంగా ఊరేగించడం చిత్రహింసలు చేసి తుపాకీలతో కాల్చి చంపుతూ మారణహోమం సృష్టించడం ఉగ్రవాదులు చరిత్రలో కూడా లేదని ఇలాంటి నీచానికి వారు కూడా దిగజారుపోయారన్నారు. అంతేకాకుండా దేశంలో పీడిత ప్రజల కోసం విముక్తి పోరాటాలు చేస్తూ తుపాకీ గొట్టంతో భారతదేశ రాజ్యాధికారం కైవసం చేసుకుంటామని వర్గ పోరాటం చేసే మావోయిస్టులను నేటి పాలకులు దేశ ద్రోహులుగా ముద్రవేస్తున్నారని వారి చరిత్రలో కూడా ఇలింటి దుస్పరిణామాలు జరగలేదని జాతీయ అధ్యక్షులుచెండా ఏలియా పేర్కొన్నారు. ప్రస్తుతం మణిపూర్‌లో పది వేల మంది కేంద్ర పారామిలటరీ దళాలు మద్య సంపన్న వర్గ దుండగులు సుమారు మూడు నెలలుగా సమాచార వ్యవస్థను పూర్తిగా నిలిపివేసి ఆదివాసీ గూడేలుపై పడి మహిళలను సహితం వివస్త్రలనే చేసి విచక్షణ రహితంగా మారణాయుధాలతో ఆదివాసీలపై దాడులు చేస్తుంటే భారత పాలకులు చోధ్యం చూస్తున్నారని డిఎల్ఒ జాతీయ అధ్యక్షులు చెండా ఏలియా తీవ్ర స్థాయిలో విమర్శించారు.దేశం కానీ దేశంలో హిమాలయాల్లో జమ్ము కశ్వీర్ మొదలగు దట్టమైన అడవుల్లో ఉండే ఉగ్రవాదులను భారత సైన్యం-పోలీసులు నిర్భందిస్తూ అవసరమైతే హతమార్చుతున్నారన్నారు. అంతేకుండా దేశంలో దట్టమైన భూజ్ మద్,నల్లమల,దండకారణ్యం మొదలైన అభయ అరణ్యంలో ఉండే మావోయిస్టులను భారత రాజ్యాంగ పర భూ హక్కుల కోసం పోరాటం చేస్తున్న చత్తీస్‌ఘర్ ఆదివాసీలపై సహితం వైమానిక దాడులు చేస్తూ హతమారుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మణిపూర్ ఆదివాసీలపై విచక్షణ రహితంగా మారణాయుదాలతో దాడులు చేస్తున్న దుండగుల విషయంలో జోక్యం చేసుకోవడాన్ని తప్పు పడుతూ ఈ దాడులు ముమ్మాటికీ ప్రభుత్వ దాడులేనని డిఎల్ఒ జాతీయ అధ్యక్షులు చెండా ఏలియా ఆరోపించారు.భారతదేశ ఆదివాసీలపై జరుగుతున్న దాడులన్నీ చూస్తే దేశ ఆదివాసీలపై ప్రభుత్వం అప్రకటిత యుద్ధం ప్రకటించినట్టుగా ఉందని ఇది రాజ్యాంగ ఉల్లంగించడమేనని ఇది దేశ అంతర్గత భద్రతకు ఆదివాసుల మనుగడకు ముప్పుగా చెండా ఏలియా పరిగణించారు.సీమాంతర ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణిచివేస్తామని ప్రగడ్బాలు పలుకుతున్న భారత ప్రధాని నరేంద్రమోడీకి మణిపూర్ ఆదివాసీలపై జరుగుతున్న అమానవీయ దాడులు సీమాంతర ఉగ్రవాదాన్ని తలపించేలా కనిపించడం లేదా అరి చెండా ఏలియా ప్రశ్నించారు.మణిపూర్ ఆదివాసీలను రక్షించడంలో ప్రభుత్వాలకు చేతకాదని చేతులెత్తేసింది కనుక ఆదివాసీలకు వారి రక్షణ కొరకు ప్రభుత్వంమే ఆయుధాలను సరఫరా చేయాలని అప్పుడే తమకు తాము రక్షించుకోగలరని డిఎల్ఒ జాతీయ అధ్యక్షులు చెండా ఏలియా డిమాండ్ చేసారు.అంతేకాకుండా మణిపూర్ ఆదివాసీలపై జరుగుతున్న దాడుల వెను కేంద్ర ప్రభుత్వం,మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రుల కుట్ర ఉందని డిఎల్ఒ అభిప్రాయం వ్యక్తం చేస్తుందని చెండా ఏలియా ఆరోపించారు. మణిపూర్ దాడులకు పూర్త బాధ్యత వహిస్తూ భారత ప్రధాని నరేంద్రమోడీ, మణిపూర్ ముఖ్యమంత్రి బిరెన్ సింగ్ తక్షణమే రాజీనామా చేయాలని దండకారణ్య విమోచన సమితి జాతీయ అధ్యక్షులు చెండా ఏలియా డిమాండ్ చేశారు. రాష్ట్రపతి తక్షణమే జోక ్యం చేసుకోని రాష్ట్రపతి పాలన విధించాలని ఏలియా డిమాండ్ చేశారు. ఈ అప్రకటిత యుద్ధంలో మరణించిన,జీవనం కోల్పోయిన ఒక్కొక్క ఆదివాసీ కుటంబాలకు 5 కోట్ల రూపాయలు నష్ట పరిహారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాలని డిఎల్ఒ జాతీయ అధ్యక్షులు చెండా ఏలియా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డిఎల్ఒ రాష్ట్ర అధ్యక్షులు పి.రంజిత్ కుమార్,డిఎస్ఒ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.జాన్‌బాబు,ఎపిసిఎల్‌సి మాజీ కార్యదర్శిఎస్.సుగుణాధం,ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్‌లో ఉపాధ్యాయులకు శిక్షణ

రాజవొమ్మంగి, జూలై 25, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం శరభవరం పాఠశాలలో మంగళవారం స్కూల్ కాంపెక్స్ పరిధిలో ఉపాధ్యాయులకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ శిక్షణా కార్యక్రమం కాంప్లెక్స్ హెచ్ఎం పి.రాంబాబు అధ్యక్షతన జరిగింది. క్లాస్ రూమ్ ఎసైన్ మెంట్‌పై చర్చ, ఫౌండేషన్ లిట్రసీ అండ్ న్యూమరసీ, తెలుగు అక్షరమాల, లెక్కల్లో చదుర్వేద ప్రక్రియ ఏవిధంగా చెబుతున్నారనే అంశాలు, ప్రతీ రోజూ తెలుగు, ఇంగ్లీషు లెర్న్ఏవర్డ్ అభివృద్ధిపై కార్యక్రమాలు ఆన్‌లైన్, ఆప్‌లైన్‌లో సాగాయి. క్లాస్ రూమ్‌లో ప్రశ్నపత్రాలు ఎలా నిర్వహించాలనే అనే అంశాలుపై చర్చ జరిగింది. ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ సందేశాన్ని ఉపాధ్యాయులు అందరూ ఆన్‌లైన్‌లో వీక్షించారు. ఈకార్యక్రమంలో సిఆర్పీ నీలాద్రి విష్ణువర్ధన్, 16 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటర్ వెరిఫికేషన్‌లో మండల టిడిపి నేతలు



కొయ్యూరు, జూలై 25, ప్రభాతవార్త

మంగళవారం మండలంలోని పలుగ్రామాల్లో తహశీల్దార్ కార్యాలయ అధికారులు నిర్వహించిన ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమంలో మండల టిడిపి నేతలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా రాజేంద్రపాలెం గ్రామంలోని పోలింగ్‌బూత్ నెం.74లో జరిగిన వెరిఫికేషన్‌లో పాల్గొన్నారు. చింతలపూడి, చీడిపాలెం, కొయ్యూరు, రాజేంద్రపాలెం, ఎం.మాకవరం, మర్రివాడ పంచాయితీల్లోని ఓటర్లు అదే పంచాయితీలో ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ, ఎస్టీసెల్ సీనియర్ నేత కొర్రురామ్మూర్తి, వై.వరహాల బాబు, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు పొటుకూరి సన్యాసిరావు, ఎస్టీసెల్ మండలాధ్యక్షులు కొర్రు పుల్లయ్య, బూత్ కన్వీనర్ పొటుకూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## రెండు గ్రామాల్లో ప్రభుత్వ వైద్యశిబిరాలు

రాజవొమ్మంగి, జూలై 25, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి పిహెచ్‌సి పరిధిలో గడుఓకుర్తి, బూసిలిపాలెం గ్రామాల్లో మంగళవారం పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.సుష్మ ఆద్వర్యంలో ప్రభుత్వ వైద్యశిబిరాలను నిర్వహించారు. రెండు గ్రామాల్లో 43 మంది రోగులకు డా.సుష్మ వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. గడుఓకుర్తి గ్రామంలో యంటియస్ పల్లాల సోమరాజురెడ్డి పర్యవేక్షణలో దోమలు నివారణకు దోమలు మందు పిచికారీ జరిగింది. ఈకార్యక్రమంలో డా.సుష్మ, సిహెచ్ఓ దైవకృపాచార్యులు, యం.యల్.హెచ్‌పి సుష్మ, యంటియస్ పల్లాల సోమరాజురెడ్డి, సచివాలయ ఎఎన్ఎమ్ డి.కృష్ణవేణి, ఆశవర్కర్లు జి.సుభద్ర, కె.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## రెండు డెంగ్యూ కేసులు నమోదు

నక్కపల్లి,జూలై25,ప్రభాతవార్త



మండలంలోని పెదతీనార్ల, ఉపమాక గ్రామాల్లో రెండు డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ఉపమాకలో ఒక వృద్దుడు వైద్యపరీక్షలు చేయించుకోగా డెంగ్యూ సోకినట్లు గుర్తించడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న వైద్యులు పలు చర్యలు చేపట్టారు. ఈనెల 14వ తేదీన విశాఖ కేజిహెచ్‌లో అధికంగా జ్వరం రావడంతో చేరాడు. వైద్యపరీక్షల అనంతరం డెంగ్యూ నిర్ధారణ చేశారు. అదే విధంగా పెదతీనార్లలో ఒక బాలుడికి తీవ్రంగా జ్వరం రావడం వలన కేజిహెచ్‌లో చేరగా, వైద్యపరీక్షల అనంతరం డెంగ్యూ నిర్ధారణ అయ్యింది. దీంతో గొడిచర్ల పిహెచ్‌సి వైద్యసిబ్బంది దోమల నివారణ చర్యలు చేపట్టారు.

## ఓటర్ల జాబితా పరిశీలనలో అనిత



నక్కపల్లి,జూలై25,ప్రభాతవార్త

ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని జరుగుతున్న ఓటర్ల పరిశీలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని దేవవరంల జరుగుతున్న ఓటర్ల జాబిత పరిశీలనలో టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్‌బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత హాజరై పరిశీలన చేస్తున్న బిఎల్‌ఓలు, సచివాలయ సిబ్బందితో మాట్లాడారు. అర్హ్వత కలిగిన ప్రతీ ఒక్కరికి సంబంధించి ఓటర్ల జాబితాలో పేరుండాలని సూచించారు. ఏమాత్రం అవకతవకలు చేయాలని చూస్తే క్షమించేది లేదన్నారు. ఆమెతో పాటు మండల పార్టీ అధ్యక్షులు కొపి ప్పశెట్టి వెంకటేష్, మాజీ ఎంపిపి దేవర సత్యనారాయణ, జిల్లా, మండల పార్టీ నాయకులు గింజాల లక్ష్మణరావు, అమలకంటి అబద్దం, నాగేశ్వరావు, రాఘవులు, సూర్యగణేష్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌భాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

రాజవొమ్మంగి, జూలై 25, ప్రభాతవార్త



పొలిమేరు దాటకుండా ఇంటివద్ధకే వలంటీర్లు ద్వారా అవినీతికి తావులేకుండా పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ బాస్కర్ అన్నారు. అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లబ్బర్తి పంచాయతీలో మంగళవారం సర్పంచ్ మిరియాల సత్యవతి అద్యక్షతన గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ ఈప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందించడం జరిగిందన్నారు. లబ్బర్తి సచివాలయ పరిధిలో లబ్బర్తి, లాగరాయి పంచాయతీల్లో అన్ని గ్రామాలకు కలిపి సుమారు 6వేల మందికి రూ.11 కోట్ల సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధిని పొందటం జరిగిందన్నారు. లబ్బర్తిలో గ్రామంలో లోఓల్టేజీ సమస్య, 110 మీటర్లు సిసి రోడ్డు కావాలని, త్రాగునీటి సమస్యను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే దృష్టికి సర్పంచ్ సత్యవతి తేవడంతో జెడ్‌పిటిసి నిధులు రూ.5లక్షలుతో సిసి రోడ్డు నిర్మాణానికి వెంటనే శంకుస్థాపన చేయడం జరిగింది. లోఓల్టేజీ సమస్య వెంటనే పరిష్కరించాలని ఇన్‌చార్జి ఏఇ సురేష్‌కుమార్‌కు ఎమ్మెల్సీ సూచించారు. లబ్బర్తి గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కొళాయిలు ద్వారా త్రాగునీటి సౌకర్యానికి రూ.69 లక్షలు మంజూరు అయ్యాయని, డిసెంబరులో పనులు మొదలుపెట్టడం జరుగుతుందని ఎమ్మెల్సీ అనంతబాబు వివరించారు. ఇంటింటికీ వెళ్ళి అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, దాట్ల వెంకటేష్‌రాజు, వైస్‌యంపిపిలు చప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, డిప్యూటీ తహశీల్ధారు అల్లి సత్యనారాయణ, ఏపిఓ సురేష్‌కుమార్, ఏపియం ఆదినారాయణ, సిడిపిఓ యల్.దేవమణి, ఆర్‌డబ్ల్యుయస్ ఏఇ నారాయణరావు, హౌసింగ్ ఏఇ చలపతి, సర్పంచులు మిరియాల సత్యవతి, మిరియాల గణిలక్ష్మి, చీడిశివ, ఆగూరి శుభలక్ష్మి, కొంగర మురళీకృష్ణ, తోంటా ఆదిరాజు, సవిరాల చంద్రుడు, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, బొడ్డు వెంకటరమణ, యంపిటిసిలు సుంద్రు లోవలక్ష్మి, ఆవుగడ్డ నిర్మలాదేవి, కనిగిరి గంగదుర్గ, మండల మహిళా సమైఖ్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి, పూసం లింగమ్మ, వైసిపి నేతలు మంతెన ముసలయ్య, జుర్రా జాన్‌బాబు, నాగులపల్లి కుశరాజు, బంటుపల్లి చంద్రరావు, తోలాటి దుర్గాప్రసాద్, నీలి అంజిబాబు, యస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్, ఎస్ఐలు తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, కె.షరీఫ్ పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు విధులను నిర్వహించారు.

## ఇన్నేళ్లకు ఆ హంతకుల 'పాపం' పండింది..



**2010 సం.లో హత్య చేశారు - 2023లో పోలీసులకు చిక్కారు**

కొయ్యూరు, జూలై 25, ప్రభాతవార్త

చేసిన పాపం ఏనాటికైనా పండకతప్పదని పెద్దల నానుడి ఆ హంతకుల విషయంలో మరోసారి రుజువైంది. హత్యచేసి సుమారు 13 సంవత్సరాల పాటు పోలీసుల కళ్లుగప్పి తిరిగిన హంతకులను ఎట్టకేలకు పోలీసులు పగడ్బంధీవ్యూహంతో పట్టుకున్న అరుదైన సంఘటన వివరాలిలా ఉన్నాయి, 2010వ సంవత్సరంలో మండలంలోని మంప పోలీసుస్టేషన్ పరిధిలోని బూదరాళ్ల పంచాయితీ, సల్దిగెడ్డ శివారు కొత్తపల్లి గ్రామానికిచెందిన బొంజిబాబును తూములోవ, సల్దిగెడ్డ, కొత్తపల్లి గ్రామస్థులు ఆరుగురుకలిసి హతమార్చారు. ఈ ఆరుగురులో ఇప్పటివరకు ముగ్గురుమాత్రమే అరెస్టుకాబడగా, ముగ్గురు నిందితులు తూములోవ గ్రామానికి చెందిన గెమ్మెలి బుజ్జిబాబు, పాంగిఅప్పారావు, కొత్తపల్లి గ్రామానికి చెందిన గెమ్మెలి రాంబాబు మాత్రం పోలీసుల కళ్లుగప్పి 13 సంవత్సరాలుగా తప్పించుకు తిరుగుతున్నారు. ఈ విషయమై కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు నేతృత్వంలో మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ ప్రత్యేకదృష్టి సారించి, తమసిబ్బందితో కలిసి చాకచక్యంగా పట్టుకున్నారు. వీరిలో కొత్తపల్లి గ్రామానికి చెందిన రాంబాబును కొత్తపల్లి గ్రామంలోనే రాత్రిసమయంలో మాటువేసి పట్టుకున్న పోలీసులు, మిగతావారి ఆచూకి ఆరాతీసిమరీ తుని సమీపంలోని ముక్కమల్ల గ్రామంలో అదుపులోనికి తీసుకున్నారు. దీనితో మంగళవారం వారిపై ఉన్న నాన్‌బెయలబుల్ వారంట్‌ను ఎగ్జిక్యూట్‌చేసి హంతకులు ముగ్గురిని రిమాండ్‌కు తరలించారు.

## వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కశింకోట, జూలై 25, ప్రభాతవార్త



మండలంలోని వెదురుపర్తి పంచాయితీలో క్లస్టర్ 9లో ఎస్సీ జనరల్లకు ఒకటి పేరంటాలపాలెం క్లస్టర్ 15లో బీసీ మహిళకు ఒకటి సోమవారం పంచాయితీలో సి 21 ఎస్సీ మహిళ సి 22 లో ఒక పోస్టుకు బీసీ జనరల్ వాలంటరీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కశింకోట ఎంపిడీవో వివి.రవికుమార్ నోటీఫికేషన్ ద్వారా తెలిపారు. దరఖాస్తులు చేసుకోబోయే అభ్యర్ధులు 18 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని పదో తరగతి పాస్ అయ్యి ఉండాలని, స్థానికులై ఉండాలని తెలిపారు. ఈనెల 26 నుంచి 27 వరకు దరఖాస్తులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ నెల 28న దరఖాస్తులు పరిశీలిస్తామని అలాగే ఈ నెల 31న సెలక్షన్ కమిటీల ద్వారా ఎన్జీవోల నిర్వహించి అభ్యర్ధులను నియమిస్తామని తెలిపారు.

## వరి పొలంలో అజోల్లా వేస్తే భూసారం కలుపు నివారణ



**ఎన్ఎఫ్ఏలు రత్నరాజు, గంగరాజు**

రాజవొమ్మంగి, జూలై 25, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయితీ ఉర్లాకులపాడు గ్రామంలో ఏపిసియన్ఎఫ్ ప్రకృతి వ్యవసాయంలో అజోల్లా ప్రాముఖ్యతపై రైతులకు ఎన్ఎఫ్ఏలు రత్నరాజు, గంగరాజులు మంగళవారం శిక్షణ ఇచ్చారు. 6 అడుగుల వెడల్పు, 10 అడుగుల పొడవుతో అజోల్లా పిట్‌ను తయారు చేసి వాటిలో అజోల్లా (ఆకుపచ్చగా ఉండే లభించే మొక్కలు) లను వేసి పెంచితే వారానికి నాలుగు కిలోలు అజోల్లా తయారు అవుతుందన్నారు. ఒక ఎకరం వరి పొలంలో 4కిలోలు అజోల్లాను అక్కడక్కడ వేస్తే కలుపు నివారణ తోబాటు భూమికి 23 కిలోలు నత్రజని బల సామర్థ్యం పెరుగుతుందన్నారు. అజోల్లా పొలంలో వేయడం వలన కలుపు నివారణ జరుగుతుందని అన్నారు. ప్రతీ ఒక్కో గ్రామానికి ఒక్కో అజోల్లా పిట్ ద్వారా తయారు చేసిన అజోల్లాను రైతులకు ఇస్తామన్నారు. పొలంగట్లుపై బంతి, కంది, జొన్న, వంగ, తీగజాతులు, పెద్ధబొప్పాయి వేసుకోవడం వలన రైతులకు 365 రోజులు ఆదాయ వనరులుగా ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ గంగరాజు, రత్నరాజు, ప్రసాద్, యంసిఆర్పీలు అప్పలరాజు, ఎల్ ఐ నాగరాజు, కమల, కాసులమ్మ, లోవలక్ష్మి, నర్సయ్య, రైతులు తమ్మారావు, అచ్చిరాజు మంగావతి, లక్ష్మి, విఓఏ ఆదిలక్ష్మి, గ్రామసమైఖ్య లీడర్ నాగమణి పాల్గొన్నారు.

## అప్పన్నబాబును సత్కరించిన వీసం

నక్కపల్లి,జూలై25,ప్రభాతవార్త



నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జి. అప్పన్నబాబును మంగళవారం పట్టణ, మున్సిపల్ అడ్మినిస్టేటివ్ ప్రభుత్వశాఖ డైరెక్టర్ , రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ సత్కరించారు. నక్కపల్లి సర్కిల్‌కు సమర్ధవంతమైన ఇన్‌స్పెక్టర్ రావడం సంతోషంగా ఉందని, చెడుమార్గం పడుతున్న యువతలో మార్పు తీసుకువచ్చేందుకు తమ సహకారాన్ని అందిస్తామని సి.ఐకు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సి.ఐను కలసిన వారిలో వైకాపా మండల పార్టీ సీనియర్ నాయకులు పొడగట్ల పాపారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, సర్పంచ్‌లు, వైకాపా నాయకులు సురేష్‌వర్మ, భార్గవ్, పొడగట్ల వెంకటేశ్వరరావు, పెదపూడి శంకరరావు, గంటా తిరుపతిరావు, వెదుర్ల పాపారావు, వెదుర్లరమణ, మనబాల తాతారావు తదితరులు ఉన్నారు.

## అధికారులకు వినతిపత్రాలు అందజేసిన టీడీపీ నాయకులు



నక్కపల్లి,జూలై25,ప్రభాతవార్త

మండలంలోని జగనన్న లేఅవుట్ పేరు మీద మంజూరుచేసిన ఇళ్లపట్టాలకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేసి సమాచారం అందజేయాలని టీడీపీ మండలశాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మంగళవారం ఎండిఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ అంబేద్కర్‌లకు వేరువేరుగా వినతిపత్రాలు అందజేశారు. 2019 నుంచి 2023 వరకు సంవత్సరాల వారీగా ఎంతమందికి ఇళ్లపట్టాలు పంపిణీ చేశారు. తీసుకున్న భూములు అసైన్డ్ భూములా అనేది పూర్తి స్థాయిలో విచారణ చేయాలని కోరారు. ఇదిలా ఉండగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద 2019 నుంచి ఇప్పటి వరకు జరిగిన పనుల వివరాలు తెలియపరచాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ద్వారా జరిగిన పనులు, కూలీల వివరాలు తెలియజేయాలని, ఐకెపి ద్వారా ఇచ్చిన డ్వాక్రా సంఘాల రుణాలు వివరాలు కూడా అందజేయాలని సమాచార హక్కుచట్టం ద్వారా ధరఖాస్తు చేశారు. వెంకటేష్‌తో పాటు పట్టణ అధ్యక్షుడు అడ్డూరి లోవరాజు, మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరావు, కొప్పిశెట్టి వీరబాబు, పల్లా రాంబాబు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**-విద్యుత్ కార్మికుల నగదు రహిత అపరిమిత వైద్య సౌకర్యం -ఏపి విద్యుత్ సంస్థల్లో పనిచేయవారికి క్రమబద్దీకరణ - సమాన పనికి సమాన వేతనం - ఆగస్టు 10 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నాం**

**: ఏపీ రాష్ట్ర ఉద్యోగ జేఏసి చైర్మన్ పి.చంద్రశేఖర్**

విశాఖపట్నం. జూలై 25, ప్రభాతవార్త




ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిం చాలని లేని పక్షంలో ఆగస్టు 10 నుంచి నిరవధిక సమ్మె బాట పడతామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జేఏసి చైర్మన్ పి.చంద్రశేఖర్ హెచ్చరించారు. ఈమేరకు మంగళవారం ఉదయం డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్, రామ్‌నగర్ లయన్స్ క్లబ్ నుంచి ఉద్యోగులు, కార్మికులతో కూడిన సమీక్షా సమావేశం నిర్వహించారు. భవిష్యత్తు కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ.కా,స సమస్యలు పరిష్కరించాలని జూలై 20న విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్చలకు పిలిచి అర్ధాంతరంగా చర్చలు ఆపేశారని దీనిపై 20న రాష్ట్ర ఇందన శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చామని తెలిపారు. దశలవారిగా చేస్తున్న నిరసనలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రం అంధకారంలోకి వెళ్తుందని హెచ్చరించారు. విద్యుత్ వినియోగదారులకు పరిశ్రమలకు ఇబ్బంది కలిగితే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. విద్యుత్ ఉద్యోగుల సమస్య కోసం యాజమాన్యంతో చర్చలు జరిపినా ఫలితం లేకపోవడంతో సమస్యలు ఎక్కువ అవుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో విద్యుత్ ఉద్యోగుల సమస్యలు దశలవారిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఎనర్జీ అసిస్టెంట్లు సుమారు 140 మంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని వారి కుటుంబ సభ్యులకు వెంటనే ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఇప్పటివరకు మాకు డిఏ లను రిలీజ్ చేయాలని, వేతన సవరణ అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని వాపోయారు. ఆగస్టు 9లోపు సమస్యలు పరిష్కరించకపోతే ఆగస్ట్ 10 నుంచి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి పి ప్రతాప్‌రెడ్డి కన్వీనర్ బి సాయికృష్ణ, ఈపీడీసీఎల్ డిస్కమ్ యూనిట్ (సిఐటియు) చైర్మన్ గణపతిరావు, జనరల్ సెక్రటరీ పి త్రినాధరావు, కన్వీనర్ బి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మద్దిల ఆధ్వర్యంలో ఇంటింటా సర్వే



ఆరిలోవ, జూలై 25, ప్రభాతవార్త

జాబితాలో మార్పులు, చేర్పులు కొరకు చేపడుతున్న సర్వే మంగళవారం స్థానిక 10వ వార్డులో టీడీపీ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మిరాజశేఖర్ ఆధ్వర్యంలో బూత్ 67 వివేకానందనగర్‌లో.. బిఎల్వో విజయలలితతో పాటు బూత్ 77 సుందరనగర్ బిఎల్వో గోపి కలిసి బూత్‌లో ఓటరు సర్వే చేపట్టి ఇంటింటికి వెళ్ళి ఓట్లు పరిశీలించారు. కొత్తగా చేరికలు, మార్పులు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాలను పారదర్శకంగా తయారు చేసేందుకు నెల రోజులు పాటు చేపట్టే సర్వేకు ప్రజలు ఓటరు సర్వే చేపడుతున్న బిఎల్వో సహాకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, క్లస్టర్ ఇంచార్జు మద్దిల రాజేష్, సిహెచ్ అప్పలనాయుడు, బి.తాతారావు, వియన్ మూర్తి, కాళ్ళ శ్రీనివాసరావు, కాసూరి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# అపోలోలో అరుదైన 'కవాట' మార్పిడి చికిత్స

ఆరిలోవ, జూలై 25, ప్రభాతవార్త



గుండె ఎడమ కవట మూసుకుపోయి, శరీరంలో ప్రధాన అవయవాలు.. కాలేయము, మూత్రపిండాలు ఊడా పాక్షింకంగా దెబ్బతిని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వృద్ధునికి అపోలోలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి ప్రాణాలకు కాపాడారు అపోలో వైద్యులు. ఈమేరకు మంగళవారం ఆరిలోవ అపోలో ఆసుపత్రి నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో కార్డియాలజీ వైద్య బృందం మాట్లాడుతూ శ్రీకాకుళంకు చెందిన బానూజీరావు అనే వృద్ధునికి గుండె ఎడమ కావటం మూసుకు పోవడంతో రక్త ప్రసరణ సరిగా జరగక ఊపిరితిత్తులు, శరీర ఇతర భాగాల్లో నీరు చేరుకుంది. అపోలో కార్డియాలజీ విభాగం వైద్య పరీక్షలు నిర్వహించి రోగికి ఎడమ కవాటం మార్పిడి అవసరమని నిర్ధారించారు. ఈ రోగికి హృద్రోగ సమస్యతో పాటు ఇతర అవయవాలు కూడా పాక్షికంగా పాడై ఉండడంతో ఓపెన్ హార్ట్ సర్జరీకి వీలుపడదని కార్డియాలజీ విభాగం నిర్ధారించారు. దీంతో అపోలో కార్డియాలజీ వైద్య బృందం సాహసోపేతంగా కుడి తోడబాగం నుండి చిన్న రంధ్రం చేసి గుండెలో 27.5 ఎం ఎం కవాటం ట్రాన్స్కెథటర్ ట్రాన్స్ కెథటర్ మైట్రల్ వాల్వ్ రిప్లేస్‌మెంట్ ప్రక్రియ చేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉండి దినవారి చర్యలు చేసుకోలేనటువంటి పరిస్థితుల్లో ఉన్న బానూజిరావు వారం రోజుల్లోనే కోల్కొని సాదారణ స్థితికి వచ్చాడు. ఈ అరుదైన చికిత్సలో కార్డియాలజీ వైద్య బృందం డా॥ చక్రధర్ పెడాడ, డా॥ బి.కె. బారువ, డా॥ ఎన్.కె. పాణిగ్రహి, డా॥ శశాంక్, డా॥ రవికాంత్, డా॥ జైదీప్ కుమార్ త్రివేది విజయవంతంగా నిర్వహించారు.

# యాజమాన్యం నిర్లక్ష్యం వలనే ఇబ్బందులు పడుతున్న కార్మికులు

**స్టీల్‌ప్లాంట్ ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్**

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త



యాజమాన్యం నిర్లక్ష్యం వలనే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. ప్లాంట్‌లో మంగళవారం జరిగినసమావేశంలో ఆయన మాట్లాడుతూ నాన్ ఎగ్జిక్యూటివ గా విధుల్లో చేరిన వారు కార్మికులుగా మిగిలిపోతున్నారని గతంలో ఇంటక ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన పదోన్నతుల పాలసీని యాజమాన్యం తుంగల్లోకి తొక్కుతుందన్నారు. 2008-09 బ్యాచ్ ఉద్యోగులు ఎస్ 6కు వచ్చారని అయితే వీరికి తక్షణమే క్లస్టర్ టెస్ట్‌లు నిర్వహించి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పదోన్నతులు పొందేందుకు అర్హులుగా ఉన్నప్పటికి యాజమాన్యం పట్టించుకోలేదన్నారు. తక్షణమే వీరికి ఇంటర్యూలు నిర్వహించి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు కార్మిక వర్గం సంక్షేమమే యాజమాన్యం తీవ్ర నిర్లఠ్యం ప్రదర్శించటంతో కారి ్మకులు ఆర్ధిక ప్రయోజనాలు నష్టపోతున్నారన్నారు. సంస్థ ప్రగతి కోసం ఆహర్నిశలు శ్రమిస్తున్న కార్మికులకు అన్ని విధాల నష్టం జరుగుతుందన్నారు. వేతన సమవరణ చేయకపోవడం ఇన్సెంటీవ్ రాకపోవటం విభాగంలో పలు ఇబ్బదలు ఉన్నాయని వీటిని పరిష్కరించాలని యాజమాన్యంకు విన్నవించిన ఫలితం లేకుండా పోతుందని కార్మిక సమస్యలు తక్షణమే పరిస్కరించాలని లేని పక్షంలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు నాయకులు కారు రమణ గొందేశి ప్రభాకర్‌రెడ్డి ఎస్‌ప నాయుడు నాయక్ సదుర్శన్‌రావు రాథోడ్, కొమ్ము ప్రసాద్ పల్లం గోపి, ఎస్ నర్సింగరావు, లోకేష్ మధు, సింహాచలం గంగవరం గోపి పాల్గొన్నారు.

# రూ.7.27 కోట్లతో ఉద్యాన పంట సేకరణ, శీతల గిడ్డంగులు నిర్మాణం

**జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి**



అనకాపల్లి, జూలై 24,ప్రభాతవార్త

జిల్లాలో రూ.3.20 కోట్లతో ఇప్పటివరకు 18 ఉద్యాన పంట సేకరణ కేంద్రాలు 4 శీతల గిడ్డంగులు నిర్మించినట్టు జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి ముఖ్యమంత్రికి తెలిపారు. మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యాన ఉత్పత్తుల సేకరణ కేంద్రాలు, శీతల గిడ్డంగులను రైతులకు అంకితంచేసే కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రితో ఆయన మాట్లాడుతూ రూ.7కోట్ల 27 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో జిల్లాకు 36 పంట సేకరణకేంద్రాలు 15 శీతల గిడ్డంగుల నిర్మాణానికి నిధులు మంజూరైనట్టు తెలిపారు. సేకరణ కేంద్రాల ద్వారా పండ్లు కూరగాయలు ఇతర ఉత్పత్తులను శుభ్రపరచి నిల్వచేసుకునే సౌకర ్యం కల్గిందన్నారు. రైతుల ఉత్పత్తులను భద్రపరచుకునేందుకు శీతల గిడ్డంగులు ఎతగానోఉపయోగపడుతున్నాయన్నారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరుచేసిన శీతల గిడ్డంగులు, సేకరణ కేంద్రాల వలన రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. ముఖ్యంగా చోడవరం, పెందుర్తి నియోజకవర్గాల రైతులకు మద్దతు ధరకు మించి అమ్ముకునేందుకు అవకాశం వచ్చిందన్నారు.చోడవరంలో కూడా గోల్డ్క కోల్డ్‌స్టోరేజ్‌లు మంజూరుచేయాలనికోరారు. పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజు మాట్లాడుతూ కేంద్రాల ద్వారా రైతులకు ఎంతో లాభపడుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర ్పర ్సన్ జె.సుభద్ర, వైస్‌జెడ్‌పిపి బి.వరాహ సత్యవతి, జిల్లా ఉదా ్యనవన శాఖ అధికారి ప్రభాకరరావు, అమృత ఫల రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ అప్పలనాయుడు సిఇఒ కె.మౌక్తిక తదితరులు పాల్గొన్నారు.

# 100 శాతం సమస్యల పరిష్కార దిశగా జగనన్న సురక్ష కార్యక్రమం అంటున్న ముత్తంశెట్టి

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పద ్మనాభం మండలం లోగల కోరాడ బి ఆర్ తాళ్ళ వలస పంచాయితీ లలో జగనన్న సురక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉద్దేశించి ముత్తశెట్టి శ్రీనివారావు మాట్లాడుతూ ఈజగనన్న సురక్ష అనే కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలో కి రాకమునుపు ప్రజలకు ఏదైతే వాగ్దానాలు కేవలం రెండు పేజీల ద్వారా తెలియపరచి.. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో సుమారు 99శాతం హామీలను కులాలు చూడకుండా మతాలు చూడకుండా రాజకీయాలు చేయకుండా ఆఖిరికి పార్టీలు కూడా చూడకుండా లంచాలకు తావు లేకుండా ప్రజలకు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కే చెందిందన మిగిలినవి సమస్యలు కూడా పరిశీలించి పరిష్కరించాలన్న ఉద్దేశంతో ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చయడం జరిగిందని ప్రజలు చేయడం జరిగిందని అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వినూత్న పాలన ఆలోచన విధానంలో ఎటువంటి రుసుము లేకుండా పూర్తి ఉచితంగా ఈ జగనన్న సురక్ష కార్యక్రమ ఏర్పాటు హార్షించదగ్గ విషయం అని దీని వలన ప్రతీ ఒక్కరికీ నేరుగా అక్కడి కక్కడే సత్వర పరిష్కారం జరుగుతుందని కొన్ని సందర్భాలలో సర్వర్ స్లోగా ఉన్న కారణంగా ఆలస్యమైనా సరే ఎవరూ ఎలాంటి అపోహలకు గురికావాలిసన పని లేదని వారికి కూడా త్వరితగతిన అందజేయడం జరుగుతుంది అని ప్రజకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే సంబంధిత వాలంటీర్ల ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరింప చేసుకోవచ్చని ఇంతటి గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కి హృదయపూర్వక దన్యవాదాలు తెలుపుతున్నానని అవంతి మాట్లాడారు అనంతరం అవంతి శ్రీనువాసరావు చేతుల మీదుగా పద ్మనాభం మండలం పరిధిలో గల కోరాడలో 285మంచి బిఆర తాళ్ళవలసలో 92మంది లబ్దిదారులకు సర్టిఫికేట్స అందివ్వడం జరిగింది. జగనన్న సురక్ష ద్వారా పైసా రుసుము తీసుకోకుండా కేవలం 24గంటల వ్యవధులోనే సర్టిఫికేట్స్ అందివ్వడం చాలా సంతోషంగా ఉందని లబ్దిదారులకు సంతోషం తో జై జగన్ జై అవంతి అంటూ హర్షం వ్యక్తం చేశార. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మండల నాయకులు సచివాలయ కన్వీనర్ లు గృహసారధులు , కార్యకర్తలు సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజక వర్గంలో ప్రజల సమస్యల పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకు స్వయంగా వచ్చి విన్నవించారు. వారివద్ద నుంచి సంబంధిత వినతిపత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబందిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# నేటి నుంచి శ్రీవారి శ్రావణ మాసోత్సవ సప్తాహం




విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

స్థానిక ఎంవిపి కాలనీ తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో శ్రీహరి శ్రావణ మాసోత్సవ సప్తాహం వైదిక ధర్మప్రకారం నిర్వహిస్తామని వైదిక ధర్మప్రకారం నిర్వహిస్తామని వైదిక విజ్ఞాన విపంచి విశాఖ సాగర్ శ్రీ వారి కార్తీక దీపోత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. మంగళవారం ఎంవిపి కాలనీ టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కమిటీ ప్రతినిధి హిమాన్ను ప్రసాద్ మాట్లాడుతూ శ్రీహరి సేవా వాలంటీర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ టీటీడీ హిందూ ధర ్మ ప్రచార పరిషత్ విశాఖ జిల్లా ధార్మిక మండలి వైదిక విజ్ఞాన విపంచి విశాఖ సాగర శ్రీహరి కార్తీక దీపోత్సవ కమిటీ ఆధ్వర్యంలో వీటిని నిర్వహిస్తామన్నారు ఈ రోజుల్లో ప్రతి రోజూ ఉదయం 9 గంటల వరకు అధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కమిటీ ప్రతినిధులు హరిభవన్ ప్రసాద్, ఎన్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా హాస్పిటల్ ఆవరణలో నూతనంగా క్రిటికల్ కేర్ బ్లాక్

**-నిర్మాణ నిధులు మంజూరు చేసిన కేంద్ర మంత్రిత్వ శాఖ**

**-కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్‌మాండవీయకు ధన్యవాదాలు తెలిపిన ఎంపీ సత్యవతి**

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా హాస్పిటల్ ఆవరణలో నూతనంగా పిఎం-ఏబిహెచ్ఐఎం స్కీమ్ ద్వారా 22.5 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణానికి నిధులను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ సందర్బంగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్‌మాండ్ వీయను కలిసి పుష్పగుచ్చాన్ని అందించి ధన్యవాదాలు తెలియజేసిన అనకాపల్లి పార్లమెంట్ సభ ్యరాలు డాక్టర్ సత్యవతి అమ్మ, ఆంధ్ర రాష్ట్రానికి 11 క్రిటికల్ కేర్ బ్లాక్స్ మంజూరు కాగా, అనకాపల్లి జిల్లా హాస్పిటల్‌ను ప్రత్యేకశ్రద్ధతో అభివృద్ధి చేస్తున్నందున ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సిసిబి నిర్మాణం ద్వారా అత్యవసర సేవల వైద్యం అనకాపల్లి జిల్లా హాస్పిటల్‌లోనే అందుబాటులోనికి వస్తుందని తన హార్షాన్ని వ్యక్తం చేశారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహణ




విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

జీవీఎంసీ 6వ వార్డు కె 2కాలనీలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. రోటరీ క్లబ్ వైజాగ్ డిమాండ్స్ సంయుక్తంగా ఈ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారుగా 100 మందికి వైద్యం చేసి మందులు పంపిణీ చేశారు. పిల్లల వైద్య నిపుణులు స్త్రీల వైద్య నిపుణులు అయిన డాక్టర్లు కెవి రాజారమేష్ మౌనికచే వైద్యం అందించారు. ఈ సందర్భంగా ముందుగా రోటరీ క్లబ్ అధ్యక్షులు శశి జైశ్వావాల్ మాట్లాడుతూ పేదలకు మా సంస్థ ద్వారా సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలియజేశారు. వైద్య సేవలే కాకుండా విపత్తుల కాలంలోనూ సహాయం చేయడానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఇంకా అనేక రూపాల్లో సేవలు అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు జీ.రాంబాబు, ఎస్ కామేశ్వరరావు, కె నగేష్ కుమార్, విఠల్‌ప్రసాద్, శ్రీదేవి, వినోద్ కుమార్, గోపాల్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.




# కొత్తవలస-4లో నూతన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన కడుబండి శ్రీనివాసరావు

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త



శృంగవరపు కోట నియోజకవర్గం కొత్తవలస మండలం కొత్తవలస -4లో నూతన గ్రామ సచివాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు యలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, పిఏసిఎస్ చైర్మన్ శివ, ఎంపిపి ఎన్ గోపమ్మ, ఎంపీటీసీలు వి.బాబ్జి, పెదిరెడ్ల



అనూష బొంతల వెంకట్రావు వై.మాధవరావు, పిఏఎన్ పాత్రుడు, రమణపాత్రుడు, అనంతరం జగనన్న సురక్ష కార్య క్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అర్హులైన వారందరికీ 11 రకాలైన క్యాస్ట్ రెసిడెన్స్ ఇన్కమ్ బర్ ్త, డేత్, మ్యారేజ్, ముటేషన్ ఫ్యామిలిమెంబర్ ఆధార్ మొబైల్ ఫోన్ నెంబర్ లింక్ సిసిఆర్‌సి పంట సాగు హక్కు నూతన రైస్ కార్డులు హౌస్ హోల్డ్ ఫ్యామిలి మెంబర్స్ స్ప్లిట్ మొత్తం 11 రకాల ధ్రువీకరణ పత్రాలను అర్హులైన వారికి ఈ సర్టిఫికేట్లు అందజేయడమైందని ఇంకా ఎవరైనా అప్లయ్ చేసుకోవాలని అనుకుంటే మీ వలంటీర్ సచివాలయం సిబ్బందిని సంప్రదించి ఈ జగన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినయోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ఇతర ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కండ్ల కలకల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు**



విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

ప్రస్తుత సీజన్‌లో అతి వేగంగా వ్యాపిస్తున్న కండ్ల కలకల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు అన్నారు. కండ్ల కలకను పింక్ ఐ అని కూడా పిలుస్తారని ఇది కంటిలోని పొర (ఇంచక్టినా)కు ఇన్ఫెక్షన్ సోకి, దాని ఫలితంగా కలిగిన వాపు కంజక్టివా అనేది మీ కనురెప్పను మీ కళ్ళులోని తెల్లని భాగాన్ని కప్పి ఉంచే పారదర్శక పోర అన్నారు. కండ్ల కలకలు ఇన్ఫెక్షన్ కారణంగా పారదర్శక పొర ఎరుపు లేదా గులాబీ రంగులోకి మారడానికి కారణమవుతాయని అందుకే దీనికి పింక్ ఐ అనే పేరు వచ్చిందన్నారు. కండ్ల కలక మన దృష్టికి ప్రభావితం చేయదని కానీ కొన్నిసార్లు రేపుదలను కలిగిస్తాయన్నారు. ఇది ఒక అంటువ్యాధి కావున కండ్ల కలకలకు అది ప్రారంభ దశలో ఉన్నప్పడే చికిత్స అవసరమన్నారు. ఇది సాధారణంగా బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్ ఫలితంగా కలుగుతుందన్నారు. కండ్ల కలక సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు డాక్టర్ సూచించిన విధంగా కంటి చుక్కలు లేదా లూబ్రికెంట్లను ఉపయోగించాలన్నారు. ఓవర్ ది కౌంటర్ ఉత్పత్తులను ఉపయోగించడం అస్సలు మంచిది కాదన్నారు. మీ కళ్ళను చేతులతో తాకొద్దని, చేతులలోని బ్యాక్టీరియా ఈ సమస్యను మరింత పెంచే అవకాశముందన్నారు. మీ కళ్లను నీళ్ల చిమ్మరిస్తూ శుభ్రం చేసుకోవాలని ఎక్కువ నీరు తాగుతూ హైడ్రేటెడ్‌గా ఉండాలన్నారు. కండ్ల కలక సులువుగా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తిస్తుంది. కావున కండ్ల కలక ఉన్నవారు ఒంటిరిగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాంటాక్ట్ లెన్సులు వాడటం మానేయాలని బయటకు వెళ్లాల్సి వస్తే కళ్ళను షేడ్స్ పెట్టుకుని వెళ్లాలన్నారు. కండ్ల కలక సాధారంగా రెండు రోజుల్లో తగ్గిపోతుందని, కావున కంగారు పడకండి తగ్గకుంటే వైద్యుని సూచనలు కచ్చితంగా పాటించాలన్నారు.

# కిరండోల్-కోరాపుట్ లైన్‌ను పరిశీలించిన డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్



జగదాంబ, జూలై 24,ప్రభాతవార్త

వాల్తేరు డిఆర్ఎంగా పదవీ భాధ్యతలు చేపట్టిన డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్ కిరండోల్-కోరాపుట్ లైన్‌లో పలు ప్రాంతాలను సందర్శించారు.ఈ సందర ్భంగా సైడింగ్‌లు, రైల్వే ఎష్టాబ్లిష్‌మెంట్లు, రైల్వే కాలనీ, ఎన్ఎండిసి మైనింగ్ ప్రాంతాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన విండో నుంచి ట్రాక్, కర్వ్లు, బ్రిడి ్జలు,పాయింట్లు, క్రాసింగ్‌లను పర్యవేక్షించారు.

# భారీ వర్షానికి గుంతలో ఇరుక్కున్న వాహనం

జగదాంబ, జూలై 25,ప్రభాతవార్త



విశాఖ పోర్టు ఏరియాలో భారీ వర్షానికి చేరిన నీటి కారణంగా ఈ ప్రాంతంలో వెళ్ళే వాహనాలు వర్షపు నీటి గుంతలు ఎక్కడ ఉన్నాయో తెలియక గుంతల్లో కూరుకుపోయి కదలలేని పరిస్థితిలో వాహనాన్ని అక్కడే వదలి వెళ్ళాల్సిన పరిస్థితి ఎదురయ్యింది.

# మినిట్ మెయిడ్ పల్ప్ ఆరెంజ్ తాజా టీవీసీ విడుదల

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

కోకా కోలా కంపెనీ ఫ్రూట్ జ్యూస్ బ్రాండ్ మినిట్ మెయిడ్ పల్ప్ ఆరెంజ్ దాని తాజా టెలివిజన్ వాణిజ్యం ప్రకటన విడుదల చేసింది. దీనిని ఎలా గుజ్జు చేస్తారు అనే ట్యాగ్ లైన్ ఉపయోగించి టీవీసీ రూపొందించారు. బ్రాండ్ నిజమైన నారింజ రసం రుచికరమైన నారింజ గుజ్జు అసమాన కలయికతో అత్యుత్తమ నారింజ సంతృప్తిని అందజేస్తుందని మినిట్ మేయిడ్ ప్రతినిధి చెప్పారు. గుజ్జు సంతోషకరమైన సమృద్ధిని ఆస్వాదిస్తూ గుల్ప్ ఇట్ స్లర్ప్ ఇట్ చూ ఇట్ వంటి నారింజ గుజ్జును ఆస్వాదించే అనేక మార్గాలను ఈ చిత్రం ప్రదర్శిస్తుందన్నారు. ప్రచారంపై వ్యాఖ్యానిస్తూ కోకాకోలా ఇండియా న్యూట్రిషన్ కేటగిరీ మార్కెటింగ్ డైరెక్టర్ అజయ్ కొనాలే మినిట్ మెయిడ్ పల్ప్ ఆరెంజ్‌లో శ్రద్ధా కపూర్ ఎనర్జిటిక్ ప్రెజెన్స్ నాని యొక్క వైబ్రేంట్ డైనమిక్ పర్సనాలిటీ కలిసి బ్రాండ్‌ను సంపూర్ణం చేస్తాయన్నారు.

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— ఇంటర్ లేదా డిగ్రీ
— స్థానికంగా నివాసం
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

పెందుర్తి, గాజువాక, సబ్బవరం, అనకాపల్లి రూరల్, దేవరాపల్లి, కోటపాడు, బుచ్చియ్యపేట

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-07-2023 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ : 8500297996

## మా గ్రామంలో పాఠశాలను నిర్మించాలంటూ ఎంఈఓకు వినతి



అడ్డతీగల, జూలై 25, ప్రభాతవార్త

అడ్డతీగల మండలం కొచ్చావారి వీధి గ్రామంలో చదువుకునే విద్యార్థులకు పాఠశాల నిర్మించాలని ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావుకు విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం వినతి పత్రం అందించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో గల అడ్డతీగల మండలంలో కోనలోవ పంచాయితీ కొచ్చావారి వీధికి చెందిన 24 మంది విద్యార్థులు వాగు దాటి కోనలోవ ఎంపీపీ పాఠశాలకు వెళుతున్నారని వర్షాకాలంలో ఈ వాగు ప్రమాదకరంగా ఉధృతంగా ప్రవహిస్తుందని దానివలన విద్యార్థులు పాఠశాలకు దూరమవుతున్నారని, వాగు ఉధృతంగా ప్రవహిస్తే వాగు దాటడం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని ఎంఈఓకు తల్లిదండ్రులు వివరించారు. కొచ్చావారి వీధిలో పాఠశాలను నూతనంగా నిర్మించి ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు వినతి పత్రం అందించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తానని ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వర రావు విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు.

### మణిపూర్ రాష్ట్రంలో జరుగుచున్న హింసకాండపై

## నిరసన తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించిన దేవుని సేవకులు

అడ్డతీగల, జూలై 25, ప్రభాతవార్త



మణిపూర్ రాష్ట్రంలో గత రెండు నెలలుగా జరుగుతున్న హత్యలు, మానభంగాలు, గృహదహనాలపై అడ్డతీగల మండల కేంద్రంలో ఆరోగ్య రాజు ఆధ్వర్యంలో మౌనంగా నిరసన తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. మంగళవారం అడ్డతీగల పురవీధుల్లో మౌన ప్రదర్శన చేసుకుంటూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం చేరుకుని తహశీల్దార్ ద్వారా గవర్నర్‌కు మెమోరాండం సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య రాజు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న దాడులు ముఖ్యంగా దళితులు మైనార్టీలు మహిళలపై అలాగే ఆదివాసీల మీద దాడులను ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని తెలిపారు. మణిపూర్‌లో జరిగిన సంఘటనతో దేశవ్యాప్తంగా దళితుల గిరిజనులు ఆదివాసీలు ముఖ్యంగా మైనార్టీలు అభద్రతాభావంలో వెళ్లడం జరిగిందని వెంటనే మణిపూర్‌లో జరుగుతున్నటువంటి హత్యాకాండను ఆపేలా చర్యలు తీసుకోవాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సేవకులు ఐజాక్ సామ్యూల్ రాజు, మిల్కీ సెడక్, మాణిక్యం, భూషణం, ఆనంద్ మణికుమార్, భాస్కర్, అమృత, లలిత కుమారి, ఇవాంజిలిన్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ, మలేరియా నివారణ ప్రచారం



మాధవధార, జూలై 26, ప్రభాతవార్త

వార్డు నెం. 49,51, 54 మాధవధార, మురళీ నగర్, బాపూజీ నగర్ 104 ఏరియా ప్రాంతాల్లో డెంగ్యూ, మలేరియా నివారణ ప్రచారం, పారిశుధ్య కార్యకలాపాలు, మస్టర్ చెకింగ్, ప్లాస్టిక్ అవగాహన, వర్మీకరణ, ఎవిఎల్ కార్యకలాపాలు, ఇంటింటికి సేకరణ, వినియోగదారుల చార్జీలు, క్లాప్ 55 వాహనాల తనిఖీలు తదితర కార్యక్రమాలపై జోన్-5 ఆర్టీవి కృష్ణ అవగాహన కల్పించారు. 45 వార్డులతో పాటు ఎస్ఐలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## కోలా గురువులను కలిసిన వాల్తేర్ డివిజన్ డిఆర్యూసీ మెంబర్

మాధవధార, జూలై 26, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా వైఎస్సార్సీపీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన కోలా గురువులను అతని స్వగృహంలో వాల్తేర్ డివిజన్ డిఆర్యూసీ మెంబర్ వై.వరలక్ష్మీ మర్యాద పూర్వకంగా కలిశారు. విశాఖపట్నం నుంచి అసెంబ్లీ స్థానాల్లో వైఎస్సార్సీపీ గెలిచే దిశగా మనందరం కలిసి పనిచేయాలని గురువులు సూచించారు. విశాఖపట్నం జిల్లా అంతట పార్టీ గెలిస్తే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 175/175 లక్ష్యం సునాయాసంగా సాధించవచ్చని అతను ఈ సందర్భంగా అన్నారు.

## టూ ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ ఎన్సిసి విజయనగరం కమాండింగ్ ఆఫీసర్ కార్నల్ నోటీయల్‌కి వీడ్కోలు సభ

### ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్యా విద్యాసంస్థల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్‌రావు -కమాండింగ్ ఆఫీసర్ కార్నల్ నోటీయల్‌కి వీడ్కోలు సన్మానం

మాధవధార, జూలై 26, ప్రభాతవార్త



టూ ఏ గర్ల్స్ బెటాలియన్ ఎన్సిసి విజయనగరం కమాండింగ్ ఆఫీసర్ వి.కె. నోటీయల్ బదిలీ సందర్భంగా విజయనగరం ఎన్సిసి బెటాలియన్‌లో వీడ్కోలు సభని నిర్వహించారు. బెటాలియన్ స్టాఫ్, ఎన్సిసి ఆఫీసర్స్, సత్యా కళాశాల నోటియల్‌కి ఘనంగా సన్మానం చేశారు. కమాండింగ్ ఆఫీసర్ నోటియల్ మాట్లాడుతూ ఈ మూడు సంవత్సరాలుగా విజయనగరంలో పనిచేయటం పట్ల ఆనందాన్ని వ్యక్తపరుస్తూ, ఎన్సిసిలో పనిచేయడం వలన తను చాలా విషయాలు తెలుసుకున్నానని, ఈనాటి యువతతో చాలా దగ్గరగా పరిశీలించడం వాళ్ళని ఉత్తేజపరచడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. ఆయన రాబోయే కాలంలో ఎన్సిసిలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. ఈ మూడు సంవత్సరాలు విజయవంతంగా తన విధులు నిర్వహించడంలో సహాయ సహకారాలు అందజేసిన సిబ్బంది అందరికీ, ప్రత్యేకంగా సత్యా విద్యాసంస్థలకు తమ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సభకి సత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ గత సంవత్సరాలుగా కమాండింగ్ ఆఫీసర్ నోటీయల్ చేసిన సేవలను తలుచుకుంటూ ఇతని ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ ఢిల్లీ పెరేడ్ 2022కి సీతం కళాశాల ఎన్సిసి క్యాడెట్ కుమారి నేహా థామస్ వెళ్ళిందని చెప్పి ఇది తమ కళాశాలకి గర్వకారణం అని సంతోషం వ్యక్తం చేశారు. ఎడ్మిన్ ఆఫీసర్ మేజర్ శివాని శ్రీవాస్తవ మాట్లాడుతూ ఈ మూడు సంవత్సరాల్లో ట్రైన్ లేకుండా తన విధులను సక్రమంగా నిర్వహించుకోమని చెప్పిన కమాండింగ్ ఆఫీసర్ తనకి ఆదర్శప్రాయమని చెప్పారు. సుబేదార్ మేజర్ రామ్‌దత్, సూపరింటెండెంట్ సురేష్ మాట్లాడుతూ సర్వీస్‌లో ఈ మూడు సంవత్సరాలు మర్చిపోలేని రోజులని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సభకి ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్యవేణి, లెఫ్టినెంట్ ఏ.వరలక్ష్మి, లెఫ్టినెంట్ అమృత, పిఐ స్టాఫ్, ఎన్సిసి గర్ల్స్ బెటాలియన్ సివిల్ స్టాఫ్ హాజరు అయ్యారు.

## డ్రంకెన్ డ్రైవ్ కేసులకు భారీ జరిమానాలు

మాధవధార, జూలై 26, ప్రభాతవార్త



త్రాగిన మైకంలో వాహనాలు నడిపి డ్రంకెన్ డ్రైవ్ చెకింగ్‌లో కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్‌కి దొరికిన 18 మందికి 3వ స్పెషల్ మేజిస్ట్రేట్, ఇన్‌ఛార్జ్ 5వ స్పెషల్ మేజిస్ట్రేట్ వై.గణపతిరావు భారీ జరిమానాలు విధించారు. త్రాగి కారు నడిపిన వ్యక్తికి రూ.10వేలు, త్రాగి లారీ నడిపిన వ్యక్తికి రూ.10వేలు, వాహనంనకు పొల్యూషన్ సర్టిఫికెట్ లేనందుకు సెక్షన్ 196(2) ఎంవి యాక్ట్ ప్రకారం రూ.1,000 డ్రైవింగ్ లైసెన్స్ లేనందుకు సెక్షన్ 181 ఎంవి యాక్ట్ ప్రకారం రూ.6వేలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి వాహనం నడపడానికి వాహనాన్ని ఇచ్చిన వాహన యజమానికి సెక్షన్ 180 ఎంవి యాక్ట్ ప్రకారం రూ.6వేలు చొప్పున మొత్తం 18 మందికి రూ.1,31,000లు ఫైన్‌లను విధించడం జరిగిందని కంచరపాలెం ట్రాఫిక్ సిఐ మళ్ల అప్పారావు చెప్పారు.

## విధులకు గైర్హాజరైతే సహించేది లేదు : జిల్లా క్షయ నివారణ అధికారి విశ్వేశ్వర నాయుడు

హుకుంపేట, జూలై 26, ప్రభాతవార్త



వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది విధులకు గైర్హాజరైతే సహించేది లేదని జిల్లా క్షయ నివారణ అధికారి విశ్వేశ్వర నాయుడు హెచ్చరించారు. స్థానిక ఆసుపత్రి ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హెల్త్ అసిస్టెంట్ ఎల్వి ఆర్ నాయుడు, ఎస్టీఎస్ వి.ప్రసాదులు గత కొన్ని నెలలుగా విధులకు సక్రమంగా హాజరు కాలేదని గుర్తించి వైద్యాధికారుల వద్ద నుండి వివరాలు తీసుకున్నారు. విధులకు రాకుండా గైర్హాజరైన వారిపై జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామని వారిని విధులను తొలగిస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సిబ్బంది విధులకు రాకుండా కాలయాపన చేస్తే సహించేదే లేదని హెచ్చరించారు. అనంతరం ఉరాడు బొడ్డ పుట్టులో నిర్వహించే వైద్య శిబిరాన్ని సందర్శించి గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యాధికారులు పాల్గొన్నారు.

## గోదావరి వరద ముంపు వడ్డిగూడెం గ్రామంలో మంచినీరు సరఫరా

వి.ఆర్.పురం, జూలై 25, ప్రభాతవార్త



మండలంలోని గోదావరినది వరద ముంపు గ్రామమైన వడ్డిగూడెం గ్రామంలో మంగళవారం స్థానిక సర్పంచ్ సోడి నర్సమ్మ, ఎంపిటిసి ముత్యాల భవానిల ఆధ్వర్యంలో, గ్రామ పంచాయితీ సిబ్బంది మంచినీరు (మినరల్ వాటర్) సరఫరా చేశారు. ఆతర్వాత పరిస్థితుల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు (ట్రాక్టర్ ద్వారా తాగు నీరు సరఫరా చేయటం పట్ల వడ్డిగూడెం ప్రజలు ఊరట చెందారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా నాయకులు బొడ్డు సత్యనారాయణ, స్థానిక నాయకులు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నేతల పర్యటనతో వరద బాధితులకు ఒరిగింది శూన్యం : సిపిఎం



వి.ఆర్.పురం, జూలై 25, ప్రభాతవార్త

గోదావరి నది వరదలు గత వారం రోజులుగా దోబూచులాడుతుండటంతో, ముంపు గ్రామాల ప్రజలు చిగురుటాకులా వణికి పోతున్నారని, అధికార పార్టీ ఎంఎల్‌సి అనంతబాబు, ఎంఎల్ఏ నాగులపల్లి ధనలక్ష్మిలు, ముంపు గ్రామాల్లో పర్యటించినప్పటికి, వారి పర్యటనతో వరద బాధితులకు ఒరిగింది ఏమీ లేదని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్య నారాయణ ఘాటుగా విమర్శించారు. మంగళవారం చొక్కనపల్లి గ్రామంలో వరద బాధితులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజక్ట్ కోసం సర్వం త్యాగం చేస్తున్న తమ పట్ల ప్రభుత్వ నిర్లక్షాన్ని నిరసిస్తు సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పూనెం సత్యనారాయణ మాట్లాడారు. గోదావరి వరదల కు అనేక గ్రామాలు జల దిగ్బంధనలో ఉన్నాయని, వారం రోజుల నుండి గోదావరి రహదారులను ముంచేయడంతో, రాకపోకలు లేక, నిత్యావసరాలు అందక, వరద బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వరదలు వస్తున్నాయని పునరావాస కేంద్రాలకు తరలించిన అధికారులు, ఆతరువాత బాధితుల బాగోగులు పట్టించుకోవటం మరిచారని ఆయన ఆరోపించారు. నిర్వాసితుల పట్ల ప్రభు త్వానికి, ప్రభుత్వ యంత్రాంగానికి ఇంత నిర్లక్ష్యం ఏమిటని సత్యనారాయణ ప్రశ్నించారు. వరదలు వచ్చి వారం కావస్తున్నా ఒక్క వరద బాధిత కుటుంబానికి ఇప్పటి వరకు నిత్యావసరాలు, గుడారాలపై కప్పుకో వటానికి బరకాలు ఇవ్వలేదని, బాదితులు చిమ్మ చీకట్లో క్రిమీ, కీటకాల నడుమ బ్రతుకెళ్ళదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు సోడి మల్లయ్య, ఆ పార్టీ నాయకులు తోడం రాజు, గుండెపూడి లక్ష్మణరావు, వార్డు సభ్యులు గొంది ధారయ్య, మాజీ సర్పంచ్‌లు పులి సీతమ్మ, సోడి బూబామ్మ, శ్రీరామగిరి మాజీ శాఖ కార్యదర్శి నేర్రి బోయిన రాజు, నాయకులు ఆత్మకూరు కాంతారావు, నల్లారపు చంద్రరావు, దారోగు బాబూరావు, చొక్కనపల్లి గ్రామస్తులు వరద బాధితులు పాల్గొన్నారు.

## ఉప్పొంగిన వరదలతో గోదావరి పరివాహక కొండరెడ్ల నరక యాతన

### ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి ఆవేదన

వి.ఆర్.పురం, జూలై 25, ప్రభాతవార్త



ఉప్పొంగిన గోదావరి వరద తుమ్మిలేరు గ్రామ పంచాయితీ పరిధిలోని కొల్లూరు, గొందూరు, కొండేపుడి, తుమ్మిలేరు గ్రామాలను ముంచెత్తటంతో, గడిచిన వారం రోజులుగా సంబంధిత గ్రామాల ప్రజలు బాహ్య ప్రపంచంతో సంభంధాలు లేక, కొండలపై గుట్టపై వర్షానికి తడుస్తూ చిమ్మ చీకట్లలో నరకం చవిచూస్తున్నారని, జీడిపుప్ప ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఎంపిటిసి వెంకటేశ్వర రెడ్డి తదితరులు జలమార్గం ద్వారా పోచవరం గ్రామాన్ని సందర్శించి, సంబంధిత గ్రామాల్లో నెలకొన్న పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి వెంకటేశ్వరరెడ్డి, పోలవరం ప్రాజక్ట్ బ్యాక్ వాటర్ కారణంగా అక్కడ నెలకొన్న పరిస్థితులను వివరించారు. గోదావరి వరదకు పై గ్రామాలతో పాటు, నది పరివాహంలోని అనేక గ్రామాల కొండరెడ్లు, గిరిజనులు గుడారాల పై కప్పుకోవటానికి టార్బలిన్ కవర్లు లేక, దీపాలు వెలిగించుకోవటానికి కిరోసిన్ లేక పడరాని పాట్లు పడుతున్నారని అన్నారు. వరదల్లో చిక్కుకున్న ప్రజలకు అత్యంత అవసరమైన కిరోసిన్, బరకాలు అందివ్వలేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని ఆయన విమర్శించారు. వరద గ్రామాల్లో ఇటీవల పర్యటించిన ఎంఎల్‌సి, అనంత బాబు, ఎంఎల్ఏ ధనలక్ష్మిలు ఇద్దరు, బాధ్యతగల ప్రజా ప్రతినిధులై ఉండి అలా వచ్చి ఇలా ముఖం చూపించి వెళ్లారే తప్ప, ఇక్కడి వరద బాధితులకు చేసిందేమి లేదన్నారు. ఇప్పటికైనా ఎంఎల్‌సి, ఎంఎల్ఏ ముంపు గ్రామాల పట్ల దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరద బాధిత కుటుంబాలకు గోదావరి వరదలు పూర్తిగా తగ్గేవరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రతి కుటుంబానికి కూరగాయలు, 5. లీటర్ల కిరోసిన్, ఇంటింటికి ఒక టార్బాలిన్ అందివ్వాలన్నారు. అదే విధంగా వరద సాహాయం క్రింద ప్రతి కుటుంబానికి 50 కేజీల బియ్యం చొప్పున పంపిణీ చేయాలన్నారు.

## మునుపెన్నడు లేని అభివృద్ధి జగనన్నతో సాధ్యమవుతుంది

### చిరునవ్వుతో పలకరిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగడం సంతోషం -గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



గూడెంకొత్తవీధి, జూలై 25, ప్రభాతవార్త

మండలంలో జర్రెల గ్రామ సచివాలయం పరిధిలోని వంతాడపల్లి, నిట్టమామిడిపాలెం, జర్రెల గ్రామాలలో పాడేరు నియోజకవర్గ శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అందరిని చిరునవ్వుతో పలకరిస్తూ ప్రజల తెలిపిన సమస్యలను పరిష్కరిస్తూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 230 గడపలను సందర్శించారు. గడపగడపకు తిరుగుతూ ఈ నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు వివరాలు గణాంకాలతో సహా వివరించారు. ఈ సందర్భంగా ప్రజలంతా సంక్షేమ పథకాల వల్ల సంతోషంగా ఉన్నామని ఆనందం వ్యక్తం చేస్తుంటే చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. ఈ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి వారి జీవన స్థితిగతులను మార్చేందుకు శతవిధాలా ప్రయత్నం చేస్తుందన్నారు. ఒకపక్క అభివృద్ధిని మరోపక్క సంక్షేమానికి సమానంగా ప్రాధాన్యతనిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి గిరిజనులు అందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. గిరిజన ప్రాంతంలో ఇదివరకు ఎన్నడూ చూడని అభివృద్ధిని ఈరోజు మనం చూడగలుగుతున్నాం అంటే దానికి కారణం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు. విద్యా విధానానికి ఆమడ దూరంలో ఉన్న పాఠశాలల్లో మౌలిక వసతుల సదుపాయాల కల్పనతో పాటు విద్యాసంస్కరణలు చేపట్టడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతంలో మన బిడ్డలంతా నిత్యం ఎదుర్కొనే ఆరోగ్య సమస్యను అధిగమించేందుకు ఈ జిల్లాకు ప్రత్యేకంగా మెడికల్ కళాశాలను మంజూరు చేయడం జరిగిందని దాంతోపాటు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా పల్లె పల్లెకు వైద్యులు నేరుగా వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులు ఇదివరకు ఎప్పుడూ చూడలేదని తెలిపారు. స్థానిక సర్పంచ్ విరోజి నాగరాజు, వైస్ సర్పంచ్ చిలకల చిన్నతల్లి, ఎంపీటీసీ అడపా లోవకుమారి, గ్రామ పెద్ద అడపా విష్ణు మూర్తి, ఎంపీపీ బోయిన కుమారి, మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, దేవుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కంకిపాటి గిరిప్రసాద్, అంజి, ముప్వల చిన్నబ్బాయి, రీమల బుజ్జిబాబు, బి.సత్యనారాయణ, టి. లోవరాజు, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయాలతో ప్రజలకు పాలన చేరువైంది

### సంకాడ గ్రామ సచివాలయం ప్రారంభోత్సవంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

గూడెంకొత్తవీధి, జూలై 25, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ వలన ప్రజలకు పాలన చేరువైందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. సంకాడ గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో గతంలో ప్రజలందరూ ఎప్పుడూ పొందినటువంటి అనేక సేవలను ఈరోజు పొందగలుగుతున్నారని తెలిపారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా డిగ్రీ, డిప్లమో, పీజీ లాంటి విద్యా ర్హతలు ఉన్న నిరుద్యోగులకు ఇక్కడే ఉద్యోగాలు ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడం అనేది నిజంగా శుభ పరిణామమన్నారు. మన పిల్లలే మన సచివాలయంలో ఉద్యోగాలు చేస్తూ మన ప్రజలకు అద్భుత మైన సేవలు అందిస్తున్నందుకు వాళ్ళందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. సంకాడ గ్రామ సచివాలయం పరిధిలోని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కూడా ఇదివరకే నిర్వహించడం జరిగిందని ఆయా కార్యక్రమం నిర్వహించినప్పుడు ప్రజల తెలియజేసినటువంటి సమస్యల పరిష్కారానికి సంబంధించి ప్రతిపాదనలు కూడా అధికారులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పరిపాలన అనుమ తులు లభించిన వెంటనే ఆ పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. మసవాడకు మూడు లక్షలు, ఎర్నాపల్లెకు నాలుగు లక్షలతో పనులు ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందని, గోవాడకు రూ.75 లక్షలతో ఎన్ఆర్ఈజీఎస్‌లో రోడ్డు ఫార్మేషన్ చేసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా భాగ్య లక్ష్మి వెల్లడించారు. ఒకే ప్రాంగణంలోని గ్రామ సచివాలయం, వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్‌ని ఏర్పాటు చేసుకుంటున్నాం కాబట్టి వీటి సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు సేవలు అందించేందుకే మీ పరిధిలో వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, మండల అధికారులు ఉన్నారని తెలిపారు. స్థానిక సర్పంచ్ దేశగిరి నాగులమ్మ, ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీలు దేవుడు, ఆనంద్, మామిడి చంద్రరావు, మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, నాయకులు కంకిపాటి గిరిప్రసాద్, పిల్ల బుజ్జిబాబు, పిండి రామకృష్ణ, అరికట్ల అంజి, వి.ఆనందరావు, మెట్టడం లక్ష్మణరావు, దేశగిరి కృష్ణ పడాల్, జర్తా బాలరాజు, గబ్బలంగి అప్పారావు, ముర్ల కోటేశ్వరరావు, గుంట గెన్ను, టి.లోవరాజు, ఈశ్వర్, కార్యకర్తలు, మండల అధికారులు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సుకూరు హెచ్.ఎంపై క్రమ శిక్షణాచర్యలు

### 8వ తరగతి ప్రవేశానికి డబ్బు వసూలు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూలై 25, ప్రభాతవార్త

ఎనిమదవ తరగతిలో ప్రవేశానికి రూ.700లు తీసుకుని ప్రవేశం కల్పించకుండా వేరే పాఠశాలలో చేరమని విద్యార్థికి చెప్పిన సుకూరు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైరాగి మజ్జిపై క్రమశిక్షణా చర్యలకు కలక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. హుకుంపేట మండలం జామిగూడ కు చెందిన సీదిరి గణేష్ ఎనిమదవ తరగతి ప్రవేశానికి తన తల్లితో కలసి మంగళవారం సుకూరు ఆశ్రమ పాఠశాలకు వెళ్ళారు. ప్రధానోపాధ్యాయుడు బైరాగి మజ్జిని సంప్రదించగా ప్రవేశం కల్పిస్తానని చెప్పి రూ.700లు తీసుకుని బాకూరు పాఠశాలలో చేరమని త్రిప్పి పంపించి వేసినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను రాత్రి 8గం.ల సమయంలో కలసి ఫిర్యాదు చేశారు. కలెక్టర్ వెంటనే స్పందించి ఎటిడబ్ల్యుఓ రజనితో మాట్లాడి వివరాలు తెలుసుకుని బుధవారం ఉదయం గిరిజన పాఠశాల ప్రధానోపాధ్యాయుడుని కలెక్టర్ కార్యాలయంలో హాజరు పరచాలని, వారితో పాటు డిడి, ఎటిడబ్ల్యుఓ హాజరు కావాలని ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థిని కూడా హాజరు కావాలని సూచించారు. వారికి డబ్బులు తిరిగి ఇప్పించటమే కాకుండా పాటశాలలో సీటు కూడా ఇప్పించటం జరుగుతుందని కలక్టర్ హామీ ఇచ్చారు.

## అధ్యాపకుల భర్తీకి ఆదివాసీలు అర్హులు కాదా పీఓ సారు? : ఆదివాసి జేఏసీ



గూడెంకొత్తవీధి, జూలై 25, ప్రభాతవార్త

అధ్యాపక, ఉపాధ్యాయ పోస్టులకు ఆదివాసీలు అర్హులు కాదా అని పాడేరు ఐటీడీఏ పిఓకు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు ప్రశ్నించా రు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ పరిధిలో గల ఎపి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళశాలలో మొత్తం 9 ఉపాధ్యాయ, అధ్యాపకుల పోస్టుల నియామకం కొరకు పాడేరు ఐటిడిఏ పిఓ నోటిఫికేషన్ జారీ చేయగా, అందులో ఒక్క పోస్ట్ కూడా ఆదివాసీలకు గానీ గిరిజనులకు గానీ కేటాయించకపోవడం దారుణమైన చర్య అని,సుప్రీంకోర్టు జిఓ నెం.3 రద్దు చేయడంతో అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని, జిఓ 3 మీద రివ్యూ పిటిషన్ వేయగా, అది విచారణలో ఉండగా అధికారులు ఇలాంటి నిర్ణయం తీసుకోవడమేమిటని,ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్ కూడా ఇక్కడ అమలు చేయకపోవడం దారుణమని అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పూర్తిగా షెడ్యూల్డ్ ఏరియా మాత్రమే కాకుండా పూర్తిగా ఆదివాసీలు ఉండే ప్రాంతం. ఈ ప్రాంతంలో ఉన్న చట్టాల ప్రకారం ఆదివాసేతరులు ఉండేందుకే నిషేదమైతే వారికి ఉద్యోగాలు ఎలా ఇస్తారని, ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని, అధికారులు చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ ఉద్యోగాలు ఆదివాసీలకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఏసి మండల కన్వీనర్ కొర్ర బలరాం, కో-కన్వీనర్ కొర్ర నీలకంఠం, ప్రధాన కార్యదర్శి బత్తుల సిద్దార్థ మార్క్, సోషల్ మీడియా రాష్ట్ర సభ్యులు రీమెల పాల్, జెఏసి నాయకులు మహేష్, బాలయ్య పాల్గొన్నారు.

### అద్దె మైకులైన ప్రజాప్రతినిధులు.....

ఆదివాసీలకు ఎన్నో సమస్యలు ఎదురౌతుంటే ప్రజా ప్రతినిధులైన ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు ప్రభుత్వ పథకాల గురించి, ముఖ్యమంత్రి గురించి అద్దె మైకుల్లా గొప్పలు చెబుతున్నారు తప్పా ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయల గురించి మాట్లాడం లేదని, గత పాలకులు ఇలా వ్యవహరించడం వల్లనే ఇంటికి పోయారని వీరు కూడా ఇంటికి పోవడానికి సిద్దపడుతున్నారని, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవినీతి రహితంగా పాలన అందిస్తున్నారని, అడిగితేనే దేవుడు వరాలు ఇస్తాడనీ, అడక్కుండానే జగన్ పథకాలు ఇస్తున్నాడు. కొయ్యూరు ఎంపీపీ మఠం భీమవరంలో అన్నారు. అదే మఠం భీమవరంలో బురదరోడ్డులో చిక్కుకొన్న జీపులో గర్భిణీ స్త్రీ ప్రసవ వేదన గురించి వారికి తెలియకపోవడం విడ్డూరమని, ఈ ప్రజాప్రతినిధులు జగన్ సేవకులు తప్పా, జనం సేవకులు కాదని వారు ఎద్దేవ చేస్తూ, వీరి చేతగానీ తనం వల్ల ఆదివాసీలకు ఇబ్బందులు వస్తున్నాయని ఆదివాసీ జెఏసి నాయకులు అన్నారు. కనీస గిరిజన హక్కులను కాపాడుకునే ప్రయత్నం ప్రజాప్రతినిధులు చేయాలని అటువంటి ప్రయత్నం లేకపోతే భవిష్యత్తు తరాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని డిమాండ్ చేశారు.

## కౌలుకు భూమి వేలం

భీమునిపట్నం, జూలై 25, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం(శివకేశవ స్వామి ఆలయం) హక్కుభుక్తంలో భీమునిపట్నం మండలంలోని టి.నగరపాలెం పంచాయతీ పరిధిలో గల సర్వేనెంబర్ 51/1లో ఎ.1.26 సెంట్లు భూమి సాలు సరి కౌలు చెల్లించు పద్ధతిపై, మూడు సంవత్సరముల కాలమునకు అనగా తేదీ 01-08-2023 నుండి 31-07-2026 వరకు కౌలు చేసుకొనుటకు సదరు భూమి వద్ద బహిరంగ వేలం పాట నిర్వహించగా సంవత్సరం 1కి రూ.26వేలు చెల్లించుటకు అంగీకరిస్తూ పూసర్ల రామారావు హెచ్చు పాట పాడుకుని ఉన్నారు. వేలంపాటకు పర్యవేక్షణాధికారిగా పివిఎస్ఎన్ మూర్తి వ్యవహరించగా ఆలయ కార్య నిర్వహణ అధికారి బొంగరాల మురళీమోహన్ ఇన్‌స్పెక్టర్ బి.వసంత కుమార్, గ్రామ సర్పంచ్ పోట్నూరు చంద్రశేఖర్ చాయ గౌతమి సచివాలయం మహిళ పోలీస్ వారు, ఇతర అధికారులు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జీరు పైడియ్య రెడ్డి మృతికి సంతాపం



భీమునిపట్నం, జూలై 25, ప్రభాతవార్త

కార్మిక నేత, గ్రామ పెద్దలైన జీరు పైడియ్య రెడ్డి(97) మృతికి చిట్టివలస జ్యూట్ మిల్లు కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు, వై.కా.పా. నాయకులు సంతాపం తెలిపారు. చిల్లపేట గ్రామంలో జీరు రాములు నరసయమ్మా దంపతులకు తేది.7-7-1927న జన్మించిన ఆయన అంచులంచెలుగా ఎదుగుతూ చిట్టివలస జ్యూట్ మిల్లులో ఉద్యోగుల్లో చేరిన నాటి నుండి కాంగ్రెస్ కార్మిక సంఘంలో వైస్ ప్రెసిడెంట్‌గా ప్రధాన పాత్ర పోషిస్తూ కీర్తి శ్రేయస్సులు చిల్ల శంకర్ రెడ్డి నాయకత్వంలో అనేక పోరాటాలు చేశారు. అదేవిధంగా చిల్లపేట గ్రామంలో ఆనాటి నుండి ఈనాటి వరకు గ్రామ పెద్దగా వ్యవహరిస్తు వచ్చారు. ఆయన మంచి పేరు సంపాదించుకోగలిగారు. అటు గ్రామానికి, ఇటు కుటుంబానికి పెద్దదిక్కు లేని లోటు తీరనిది. గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం సుమారు 12గం.ల కాలంలో స్వర్గస్తులైనారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని వేడుకుంటున్నామన్నారు. చిట్టివలస జ్యూట్ మిల్లు కాంగ్రెస్ కార్మిక సంఘం, అధ్యక్షులు జే.వీ.కైలాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లి అప్పల రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎం.ఆదినారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు గుండెల అప్పారావు, సి.హెచ్.ఆదిరెడ్డి, జి.రాము, బోరా రామారావు, ఎస్.ఈశ్వరరావు, అప్పలరెడ్డి, జి.రమణ, టి.కుర్మారావు, నీలాపు శంకర్ రెడ్డి, సి.హెచ్. గణేష్ రెడ్డి, వై.కా.పా. నాయకులు సి.హెచ్.భాస్కర రెడ్డి, బింగి హరి కిరణ్ రెడ్డి, శరగడ శివాంజనేయ రెడ్డి తదితరు నాయకులు సంతాపం తెలియజేశారు.

## మంత్రి అవంతి భారీ మెజారిటీతో గెలవాలి

భీమునిపట్నం, జూలై 25, ప్రభాతవార్త



మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే అవంతి 2024 ఎలక్షన్‌లో భారీ మెజారిటీతో గెలిచి మళ్ళీ మళ్ళీ మా నియోజక వర్గం మంత్రిగా సేవలు అందించాలని 2వ వార్డ్ ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్, రాష్ట్రరెడ్డిక బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ శీరపు అప్పలరెడ్డి ఆధ్వర్యంలో ఒడిస్సా రాష్ట్ర రాయ గడ మజ్జి గౌరమ్మను మనస్ఫూర్తిగా వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ స్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్ సరగడ నాగిరెడ్డి, బీసీ షెల్ సెక్రటరీ తెడ్లపు అప్పలరాజు, వికలాంగుల సంఘ అధ్యక్షులు చేట్ల ఎల్లయరెడ్డి, మైనారిటీ సంఘ అధ్యక్షులు గాఫుర్ కొండపు శ్రీనివాసరెడ్డి, నమ్మి అశోక్ పాల్గొన్నారు.



## భూసమస్య పరిష్కారం దిశగా అడుగులు

భీమునిపట్నం, జూలై 25, ప్రభాతవార్త

భీమిలి మండలం, తాటితూరు పంచాయితీలో 189,145 - 2,157లలో రైతులు భూసమస్య పరిష్కారం దిశగా అడుగులు వేయుటకై రెవన్యూ శాఖ ఆధ్వర్యంలో సభ ఏర్పాటు చేయడం జరిగింది. దీని విషయమై మద్దిల గురు నాయుడు వివరణ ఇస్తూ తాటితూరు పంచాయితీలో సర్వే నెం 189, 145/2, 157లలో రైతులు పొజీషన్‌లో ఉన్నారని చెంచెలి కామేశ్వరి భర్త లేటు రామ లింగేశ్వరావు దగ్గర ఎటువంటి ఆధారాలు లేకపోయినా తమ భూమి అంటున్నారని దీని విషయమై వారికి నోటీసులు జారీ చేయడం కూడా జరిగిందని, రైతులకు న్యాయం చేసి వారి భూములకు వారినే హక్కు దారులుగా చేయుటకు గ్రామ పెద్దలు సమీక్ష రెవెన్యు శాఖ ద్వారా శ్రీకారం చుట్టడం జరిగిందని, దీనికి గ్రామ పెద్దలు హాహాకారాలు మరువలేనివని మాట్లాడారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## విద్యుదుత్పత్తిలో సీలేరు పదేళ్ల రికార్డును తిరగరాసింది



మోతుగూడెం, జూలై 25, ప్రభాతవార్త

విద్యుత్ ఉత్పత్తిలో పదేళ్ల రికార్డును సీలేరు కాంప్లెక్స్ జల విద్యుత్ ప్రాజెక్టులు తిరగరాసింది. రోజు వారి ఉత్పత్తిలో సగటు ఉత్పత్తి ఇంజనీర్లు అంటున్నారు. సీలేరు కాంప్లెక్స్‌లో మాచ్ కొండ (120) సీలేరు(240) డొంకరాయి(25) పోల్లూరు(460) మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసే నాలుగు జలవిద్యుత్ ప్రాజెక్టులు వున్నాయి. మొత్తం 845 మెగావాట్ల వీటి నిర్మాణం చేసి 40 ఏళ్లు దాటినవి. అయినప్పటికీ విద్యుత్ అథారిటీ నిర్ణయించే లక్ష్యాలను ఎప్పుడూ చేరుకుంటునే పనిచేస్తున్నాయి. ఏడాదిలో అడపదడపా యూనిట్లూ మొరాయి స్తున్నప్పటికి నిర్దేశించిన లక్ష్యం చేరటానికి ప్రయత్నిస్తునే వున్నాయి. సీలేరు కాంప్లెక్స్‌లో వున్న నాలుగు జల విద్యుత్ కేంద్రాలలో ఇటివల కాలంలో చూస్తే సరాసరి 6 లేక 7 మిలియన్ విద్యుత్ ఉత్పత్తి చూస్తుండగా 24న సోమవారం ఒక్కరోజునే 9.9855 మిలియన్ల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి గత 10సం.ల రికార్డును తిరగరాసినట్లు సీలేరు కాంప్లెక్స్‌ల చీఫ్ ఇంజనీర్ బి.శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులుగా ఈ ప్రాంతంలో వర్షాలు అధికంగా కురవటంతో పాటు డొంకరాయి జల విద్యుత్ కేంద్రం కూడా అందుబాటులోకి రావడంతో సోమవారం గరిష్ఠ స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి సాధించగలిగామన్నారు. లోడ్ డిస్పాస్ సెంటర్ ఆదేశాలు మేరకు జలాశయాలు నిటి మట్టాలు పెరగడం యూనిట్లు అందుబాటులో ఉండటంతో పదేళ్ల రికార్డు తిరగరాసామన్నారు. కార్మికుల నుంచి ఇంజనీర్లు వరకు అందరి కృషి వలన ఈ రికార్డును సాధించటం సాధ్యమయ్యిందన్నారు. వర్షాలు పడుతుండటంతో పవన సౌర విద్యుత్ అందుబాటులో లేకపోవడంతో జలవిద్యుత్ కేంద్రాల మీదా లోడ్ డిస్పాస్ సెంటర్ ఆధారపడి వున్నదని దీంతో వారనుకున్న విధంగా విద్యుత్ ఉత్పత్తి చేసి అందించామని అన్నారు.

## దొర్ల సురవరం గ్రామ యువతకు క్రికెట్ కిట్ అందజేసిన రాయపురెడ్డి



మాడుగుల, జూలై 26, ప్రభాతవార్త

మాడుగుల మండలం సాగరం పంచాయితీలో ఉన్న దొర్ల సురవరం గ్రామ యువతకు జనసేన నాయకులు కృష్ణ ఒక క్రికెట్ కిట్‌ను సురవరం గ్రామ జనసేన నాయకులు గుమ్మాల అప్పలనాయుడు, పల్లా రాజు చేతుల మీదుగా అందజేశారు. అడిగిన వెంటనే కిట్టి ఇచ్చినందుకు సురవరం గ్రామ జనసైనికులు రాయపరెడ్డి కృష్ణకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, తాతబాబు, మహేష్, సాగరం పంచాయితీ జన సైనికులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభ్యున్నతే మా ప్రభుత్వ ధ్యేయం

7వ పేజీ తరువాయి

జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపారని అన్నారు. ఇందుకోసం ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఒప్పించారు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కు అవసరమైన వందలాది ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చింది గిరిజన యూనివర్సిటీ భవనాలు క్యాంపస్ నిర్మాణం ప్రారంభమైందని విజయసాయిరెడ్డి చెప్పారు. అలాగే అనాదిగా వైద్య ఆరోగ్య సౌకర్యాలకు నోచుకోని గిరిజనుల కోసం ఏజెన్సీ ప్రాంతమైన పాడేరులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో కూడిన వైద్య కళాశాల నిర్మాణానికి పూనుకున్నారు పోడు వ్యవసాయమే గిరిజనుల జీవనాధారం అయినందున అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద పోడు సాగు చేసే భూములకు పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమానికి అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. 1లక్షా 30వేల ఎకరాల్లో 55వేల మంది గిరిజనులకు పట్టాల పంపిణీ జరిగిందని విజయసాయిరెడ్డి ఉద్ఘాటించారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ గిరిజను సంక్షేమానికి గాలికి వదిలేసింది. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక పోడు సాగు చేసే గిరిజనులకు తిరిగి పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఎస్టీ జాబితాలోకి వాల్మీకి బోయి కులాలను చేర్చాలి మైదాన ప్రాంతంలో ఆర్థికంగా సామాజికంగా బాగా వెనుకబడిన వాల్మీకి బోయి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఈ ఏడాది మార్చిలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించింది. దీనిపై కేంద్ర తుది నిర్ణయం తీసుకోవలసి ఉందని విజయసాయిరెడ్డి అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డి కింద ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. దాని ప్రకారం ఎస్టీ జాబితాలోని కులాలకు 7శాతం రిజర్వేషన్ కల్పించారు. కొత్తగా ఏదైనా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం వలన జనాభా ప్రాతిపదికపై రిజర్వేషన్ పరిమితిని పెంచాల్సి ఉంటుంది. కావున అప్పటికే ఎస్టీ జాబితాలో ఉన్న కులాలకు ఎలాంటి అన్యాయం జరగదని ఆయన అన్నారు. మహిళలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోంది. లోక సభ నుంచి మొదలు పెట్టి స్థానిక సంస్థల వరకు మహిళలకు 50 శాతం స్థానాలను రిజర్వ్ చేయడం వలన గిరిజనులకు తమకు కేటాయించిన 7 శాతం రిజర్వేషన్ కాకుండా అదనంగా చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కుతుందని విజయసాయిరెడ్డి అన్నారు.

# విశాఖ జిల్లాలో 5.6 మి.మీల వర్షపాతం నమోదు

జగదాంబ, జూలై 25, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మహారాష్ట్రలోని విదర్భప్రాంతంలో బలహీనపడింది. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల అవర్తనం సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి కొనసాగుతుంది. దీనికి అనుబంధంగా ఉన్న అల్పపీడన ద్రోణి కూడా సగటు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల నుంచి 7.6 కిలోమీటర్ల మధ్య ఎత్తులో స్థిరంగా ఉంది. వీటి ప్రభావంతో మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. 13 జిల్లాల్లో సగటున 2.6 మి.మీ వర్షపాతం నమోదయ్యింది. అత్యధికంగా విజయనగరం జిల్లాలో 9.9 శ్రీకాకుళంలో 9.మీమీ, సగటు వర్షపాతం నమోదయ్యింది. విశాఖపట్నంలో 5.6 మి.మీ, కృష్ణాజిల్లాల 5, తూర్పుగోదావరిలో 4.9, పశ్చిమగోదావరిలో 4.2,ప్రకాశం జిల్లాలో 2.2 మిమీ సగటు వర్షపాతం నమోదయ్యింది. రానున్న రెండు రోజులు కోస్తాంధ్రలోని పలుచోట్ల భారీ వర్షాలు, అనేక చోట్ల ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రాయలసీమలో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. బుధవారం ఉత్తరాంధ్రలో, గురువారం ఉత్తరాంధ్రతోపాటు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని విశాఖ వాతావరణ కేంద్రం ప్రకటించింది.

# నేను పేదల పక్షాన పోరాడుతున్నాను....

7వ పేజీ తరువాయి

రాజధాని నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసి...పేదల సంక్షేమం ముసుగులో అమరావతి మాస్టర్ ప్లాన్‌ను ధ్వంసం చేస్తున్నారు. ఇప్పుడు రాజధానిలో పేదలకు ఇళ్ల నిర్మాణం పేరుతో అమరావతిని నాశనం చేసేందుకే ఇలాంటి ఎత్తులు వేస్తూ నాటకాలు ఆడుతున్నారు అని ఎద్దేవా చేశారు. ఒక పక్క...మీ స్వార్థపూరిత రాజకీయ జిత్తులకు అమాయకపైన నిరుపేదలను బలిచేస్తూ మరోపక్క నేను పేదల పక్షాన పోరాడుతున్నాను రాష్ట్రంలో పేదలకు పెట్టుబడిదారులకు మధ్య వర్గపోరు నడుస్తోందంటూ.. దేశంలో అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా వెలుగొందుతున్న మీరు చెప్పడం ఈ తరానికి అతి పెద్ద పొలిటికల్ జోక్ అని, ప్రతి మీటింగ్‌లో ప్రతిసారి నేను ఒక నిరుపేదని, నాకు అంగబలం లేదు, నాకు ఆర్థిక బలంలేదు, నాకు మోసం చేయడం తెలియదు నాకు నక్కజిత్తులు తెలియవు, నేను ఒక అమాయకుడుననే పేదరికపు హాస్యాన్ని బాగా రక్తికట్టిస్తున్నారు.... ప్రజలేమి అమాయకులు కాదు జగన్ రెడ్డి తెలిసో తెలియకో 2019లో ఒక్క అవకాశం మాయలో పడి కోలుకోలేని అతి పెద్ద తప్పు చేశారనేది తెలుసుకున్నారు. విముక్తి కోసం అదే ప్రజలు ఎప్పుడా అని 2024 కోసం ఎదురు చూస్తున్నారు.... అని అన్నారు.

# శ్రీపోలమాంబ, భూలోకమాంబ, కొత్తమాంబ అమ్మవార్ల నూతన దేవాలయ నిర్మాణ కార్యక్రమం

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

విశాక దక్షిణ నియోజకవర్గం, కొత్త జాలారిపేట పెయిందోర పేట మత్స్యపారిశ్రామికుల సంక్షేమ సంఘం నందు గల శ్రీ పోలమాంబ, భూలోకమాంబ, కొత్తమాంబ అమ్మవారాళ్ల నూతన దేవాలయ నిర్మాణ కార్యక్రమాలు దక్షిణ నియోజకవర్గం నాయకులు సీతంరాజు సుధాకర్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మత్స్యపారిశ్రామికుల సంక్షేమ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు సీతంరాజు సుధాకర్ ముఖ్యఅతిధిగా పాల్గొని ఆలయ నిర్మాణ కార్యక్రమం నిర్విరామముగా కొనసాగేలా పూజ కార్యరకమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కులపెద్ద నోళ్ళు మురళీకృష్ణ, గ్రామ పూజారి చింతపల్లి జింబుబాబు, సంఘ అధ్యక్షులు వాడమోదులపెంటయ్య, సంఘం సెక్రటరీ చింతపల్లి అయ్యప్పరాజు, క్యాషియర్ గుండ్లు నూకరాజు, సంఘ ఎడ్ కమిటీ ఓలిశెట్టి కొరలయ్య, స్థానికులతో పాటు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపక్షాల ప్రశ్నల వర్షం

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

విశాఖ నగరపాలక సంస్థలో మంగళవారం కౌన్సిల్ సమావేశం ప్రతిపక్షాల ప్రశ్నలతోనే ప్రారంభించారు. గత కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు ఇప్పటికీ అమలు కాకపోవడం జీవీఎంసీ తీసుకుంటున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలపై టీడీపీ జనసేన లెఫ్ట్ పార్టీలు బీజేపీ సభ్యులు కడిగి పారేశారు. మేయర్ గొలగాని హరివెంకటకుమారి అధ్యక్షతన ప్రారంభించాలని ప్రతిపక్ష కార్పొరేటర్లు పట్టుపట్టగా కమిషనర్ సాయికాంత్ వర్మ సమక్షంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, గణబాబు నగరాభివృద్ధిపై దృష్టిసారించాలని పట్టుబట్టారు. అదే క్రమంలో మిగతా సభ్యులు తమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేశారు. గతంలో మెకానికల్ విభాగంలో చోటు చేసుకున్న తీసుకున్న నిర్ణయాలపై ప్రశ్నించారు. గాజువాకలో రోడ్డు నిర్మాణంపై చర్యలు ముమ్మరం చేయాలని పల్లా శ్రీనివాసరావు గాజువాక ప్రాంత సంస్థలపై నిర్లక్ష్యం వహిస్తున్నారని గంధం శ్రీనివాసరావు మేయర్ దృష్టికి తీసుకువెళ్లారు. 74వ వార్డు కార్పొరేటర్ వంశీరెడ్డి తాము చెబుతున్న సమస్యలు జీవీఎంసీ కమిషనర్ దృష్టికి చేరడం లేదని వివరించారు. 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు కిందస్థాయి సిబ్బందితోనే సమాధానాలు చెప్పిస్తున్నారంటూ తెలిపారు. ఇటీవల జరిగిన పలు అన్యాయాల్ని ప్రశ్నిస్తూ జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఎదుట కొద్ది సేపు నిరసన వ్యక్తం చేశారు. నగరంలో సుమారు 482 భవనాలు పనులు పూర్తియినా విద్యుత్ కనెక్షన్ జారికి జీవీఎంసీ అడ్డుపడుతోందని సభ్యులు మండిపడ్డారు. నిబంధనలు ఉల్లంఘించి భవనాలు కడితే వాటికే ఎన్‌వోసీ ఆపేస్తున్నామని కమిషనర్ చెబుతున్నా సభ్యులు వినలేదు. జనం కడుతున్న ఇళ్ల పనులపై మాత్రం జీవీఎంసీ అడ్డుపడడం సబబు కాదని అన్నారు. దీంతో కమిషనర్ సమాధానమిస్తూ తదుపరి కౌన్సిల్ వాటికి చర్యలు చేపడతామని చెప్పగా సభ్యులు అంగీకరించలేదు. తన వార్డులో జీవీఎంసీ ఆస్తులు ఆక్రమణకు గురవుతున్నాయని అధికార వైసీపీ నేతల హస్తం ఉందని 64వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ తాను ప్రశ్నిస్తున్నాననే డిప్యూటీ మేయర్ సహా కొంతమది సభ్యులు తనపై అభియోగాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా సంబంధిత సమస్యలు మాట్లాడాలని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ సభ్యులను కోరారు. అందుకే అయన్ను తమ పార్టీ నుంచి కూడా సస్పెండ్ చేశారని స్పష్టం చేశారు. అంతేకాకుండా 44 అంశాలతో అజెండా 11 అనుబంధ అంశాలతో కౌన్సిల్‌కు సిద్ధమైనా భోజనాల సమయం వరకు జీరో అవర్ మాత్రమే నడిచింది.

# జీవీఎంసీ మండలి సమీక్షా సమావేశంలో మాజీ మంత్రి ముత్తంశెట్టి

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

జీవీఎంసీ మండలి సమీక్షా సమావేశంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది. సమీక్ష సమావేశంలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తోడ్పాటుతో భీమిలి నియోజకవర్గంలో ఉన్న జీవీఎంసీ వార్డులలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చయడం జరిగిందని అర్హత ఉండి అందని వారికి జగనన్న సురక్షలో అందివ్వడం జరిగిందని అలాగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటనకు వెళ్ళినప్పుడు గుర్తించిన సమస్యలు ఏవైతే ఉన్నాయో సిసి రోడ్లు డ్రైనేజీ లు మరమ్మత్తులు చేపట్టడం తాగునీటి సమస్యలు పరిష్కారం విద్యుత్ సమస్యలు పరిష్కారం పార్కులు అభివృద్ధి చేయడం జరిగిందని ఇప్పుడు ప్రధానంగా భీమిలి జీవీఎంసీ మధురవాడ పరిధిలో హౌసింగ్ బోర్డు కాలనీలు నిర్మాణం చేపట్టే విధానంలో జీవీఎంసీ వారు స్వాధీనం చేసుకోలేదు దానివలన స్థానికులు ఎవరైతే ఉన్నారో వారందరికి మౌళిక సదుపాయాలు కల్పించడంలో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిపై ఓ కమిటీ వేసి హౌసింగ్ బోర్డు జీవీఎంసీలో విలీనం అయ్యేవిధంగా చేయాలని చేయకపోడం వలన స్థానికులు ఇంటి పన్ను కట్టడం లేదు దాని వలన వీరికి పన్ను కట్టడం లేదు దానివలన వీరికి రోడ్డు వేయడం తాగునీరు సౌకర్యార్థం మౌళిక సదుపాయలు కల్పించడం కుదరడం లేదని ఎప్పుడైతే జీవీఎంసీలో విలీనం చేస్తామని అలా చేస్తామో ప్రజలకు మౌళిక వసతులు కల్పించడం జరుగుతుందని కనుక అలాగే మధురవాడ జోన్ పరిధి చంద్రపాలెం హైస్కూల్ వద్ద తరుచుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. చాలామంది క్షతగాత్రులు అవుతున్నారని ప్రాణాపాయాలు సంభవిస్తున్నాయని పుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని అలాగే మధురవాడ రేవళ్ళపాలెంలో మాస్టర్ ప్లాన్ రోడ్లు సింహాచలం బిఆర్టియస్ రోడ్లు నిర్మాణం చేపట్టాలని సమీక్ష సమావేశంలో మేయర్ దృష్టిలో పెట్టి ప్రస్తావించడం చేశారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో తనిఖీల్లో పాల్గొనాలి

జగదాంబ, జూలై 24,ప్రభాతవార్త

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ–2024లో భాగంగా ఈనెల 21 నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు నెలరోజుల పాటు బూత్‌స్థాయి అధికారి బిఎల్ఓలతో ఎన్నికల సంఘం ఇంటింటి తనిఖీలు నిర్వహిస్తుండగా ఆయా పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ బూత్‌స్థాయి ఏజెంట్లు, బిఎల్ఎలు, బిఎల్ఓల వెంట వెళ్ళి తనిఖీల్లో పాల్గొనాలని మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్రకార్యాలయం ఆదేశాల మేరకు తెలిపినట్టు తెలుగుదేశం పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు డా.ఈతలపాక సుజాత విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం వివరాల కోసం టెలిగ్రామ్ బాట్ సమస్యల పరిష్కారం కోసం తెలుగుదేశం పార్టీ హెల్ప్ లైన్ నెంబ్ 9182981134కు దయల్ చేయాలని డా.ఈతలపాక సుజాత తెలిపారు.

# వీడిన ఐఐటీ స్టూడెంట్ మిస్సింగ్ మిస్టరీ

## విశాఖ బీచ్‌లో శవమై తేలిన విద్యార్థి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఎనిమిది రోజుల క్రితం హైదరాబాద్ కంది ఐఐటీ కళాశాల క్యాంపస్ నుంచి అదృశ్యమయిన విద్యార్థి కార్తిక్ విశాఖ బీచ్‌లో శవమై తేలాడు. పర్స్, చెప్పులు అన్నీ గట్టున పెట్టీ సముద్రంలో దూకి కార్తిక్ బలవన్మరణానికి పాల్పడ్డట్టుగా పోలీసులు గుర్తించారు. దీంతో కొడుకు ఆచూకీ కోసం కంట్లో దీపాలు పెట్టుకుని తిరుగుతున్న తల్లిదండ్రులకు తీరని విషాదాన్ని మిగిల్చింది.

**17వ తేదీ మిస్సింగ్, 19 నుంచీ వెతుకులాట....**

నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని వాటర్ ట్యాంక్ తండాకు చెందిన సాధారణ రైతు, చిరు వ్యాపారి అయిన ఉమ్లా నాయక్ కుమారుడు కార్తిక్ ఐఐటీ హెచ్లో బీటెక్–మెకానికల్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. ఈనెల 17న ఐఐటీ క్యాంపస్ నుంచి అదృశ్యమయ్యాడు. 17న ఉమ్లా నాయక్ ఫోన్ చేసినా కార్తిక్ లిఫ్ట్ చేయలేదు. తర్వాత స్విచ్ ఆఫ్ అని వచ్చింది. ఒక రోజు వేచి చూసిన తల్లిదండ్రులు 19న కూడా స్విచ్ ఆఫ్ రావడంతో ముందుగా హాస్టల్ వార్డెన్ గోపీనాథ్‌కు ఫిర్యాదు చేశారు. క్యాంపస్‌లో కనపడడం లేదని చెప్పడంతో నేరుగా సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న ఐఐటి క్యాంపస్‌కు వెళ్లారు. తల్లిదండ్రులు రావడం, కార్తిక్ ఆచూకీ తెలియకపోవడంతో వార్డెన్ గోపీనాథ్ సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్లో 19వ తేదీనే ఫిర్యాదు చేశారు. వెంటనే ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా కార్తిక్ ఆచూకీను గుర్తించే ప్రయత్నం చేశారు. పోలీసులు కార్తిక్ మొదట సంగారెడ్డి నుంచి లింగంపల్లికి చేరుకొని ఎంఎం టీఎస్ ట్రైన్‌లో సికింద్రాబాదు రైల్వేస్టేషన్‌కు వెళ్లి, అక్కడి నుంచి జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో విశాఖపట్నానికి వెళ్లినట్లు తేల్చారు. వెంటనే తల్లితండ్రులు ఒక హెడ్ కానిస్టేబుల్ సహాయంతో సంగారెడ్డి నుంచి నేరుగా విశాఖ వచ్చారు. స్థానిక పోలీసుల సహాయంతో వెతుకులాటను ప్రారంభించారు. సిగ్నల్స్ ఆధారంగా మొదట రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ బేకరీ షాప్‌కు వెళ్లి కొన్ని తిండి పదార్థాలు తీసుకున్నట్టు గుర్తించారు. తన తండ్రి బ్యాంక్ అకౌంట్‌కు చెందిన నెట్ బ్యాంకింగ్‌ను వాడుతూ అవసరమైన చోట డబ్బులు కడుతూ వచ్చారు. దాంతో ఆ మెసేజ్ తండ్రికి వస్తుండడంతో వెంటనే అక్కడకు వెళ్లి అరా తీస్తుంటే అక్కడ కనిపించేవాడు కాదు. ఇలా దాదాపు నాలుగు రోజులపాటు బీచ్ రోడ్‌తో పాటు అనేక ప్రాంతాలలో సంచరించిన ఆనవాళ్లను సైతం సేకరించారు. పోలీసులు అయినా కార్తిక్‌ను సజీవంగా పట్టుకొలేకపోయారు.

**కారణం ఇదేనా?...**

పోలీసులు కార్తిక్ బలవన్మరణానికి కారణాలపై దర్యాప్తు ముమ్మరం చేశారు. కార్తిక్ మొదటి సంవత్సరం బ్యాక్ లాగ్స్ ఉన్నట్టు గుర్తించారు. ఆ ఒత్తిడిలో ఉండేవాడని సహ విద్యార్థుల నుంచి సమాచారాన్ని తెలుసుకొన్నారు. తల్లిదండ్రులకు కూడా బ్యాక్ లాగ్స్ గురించి చెప్పి బాధపడ్డట్టు పోలీసుల విచారణలో తేలింది. దీంతో ఆ ఒత్తిడిని తట్టుకోలేక ఆ సమయంలో సరైన కౌన్సిలింగ్ దొరకక బలవన్మరణానికి పాల్పడాలని నిర్ణయించుకునే తమ తల్లిదండ్రులకు తెలియకుండా ఆత్మహత్య చేసుకోవాలని విశాఖ వచ్చి బలవన్మరణానికి పాల్పడి ఉండొచ్చన్న ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు సైతం కార్తిక్ బలవన్మరణంతో ఇష్టం లేకుండా తల్లిదండ్రుల బలవంతం, వాళ్ళ ఇష్టాయిష్టాల కోసం ఒత్తిడి పెంచుకుని, ఆ సమయంలో సరైన కౌన్సిలింగ్ లేకపోతే విద్యార్థులు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో ఇదొక ఉదాహరణ కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ తల్లితండ్రుల పుత్ర శోకం ఎవరూ తీర్చలేనిది.

# విద్యార్థులు డ్రగ్స్ బారిన పడొద్దు

## మత్తును వీడి బంగారు భవిష్యత్తుకు బాటల వేసుకోవాలి -డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌ను సృష్టిద్దాం -యాంటీ డ్రగ్స్ అండ్ గాంజా క్యాంపైన్‌లో సీపీ త్రివిక్రమ వర్మ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

డ్రగ్స్ బారిన పడి విద్యార్థులు తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా.సి.ఎం. త్రివిక్రమ వర్మ అన్నారు. యాంటీ డ్రగ్స్ అండ్ గాంజా క్యాంపైన్‌ను పిఎంపాలెం, వైజాగ్ కన్వెంషన్స్‌లో గాయత్రీ విద్యా పరిషత్ విద్యార్థులకు డ్రగ్స్ వద్దు–చదువే ముద్దు అను నినాదంతో నిర్వహించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా జరుగుతున్న ఈ క్యాంపైన్‌కు ముఖ్య అతిథిగా సీపీ త్రివిక్రమ వర్మ హాజరయ్యారు. మెడిసన్, ఇంజనీరింగ్ చదువుతున్న 3000 మంది విద్యార్థులకు యాన్టి–డ్రగ్ పై (డ్రగ్స్ వాడకం వల్ల దుష్పరిణామాలు, డ్రగ్స్ విషయంలో గల నార్కోటిక్స్ చట్టాలు, మార్పు కౌన్సిలింగ్ సెంటర్) విస్తృత అవగాహన కల్పించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలు వాడినా, కలిగి ఉన్నా, సరఫరా చేసినా, అమ్మినా ఎన్డిపిఎస్ చట్టం ద్వారా అత్యంత కఠిన శిక్షలు పడతాయాన్నారు. మత్తుకు బానిసై పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, నేరాలకు పాల్పడి చికిత్స పొందుతున్న పలువురు కోసం తెలియజేసారు. యాన్టి–డ్రగ్స్‌పై అవగాహన యువతకి కల్పించే ఉద్ధేశంతో కళాశాలకు రావడం జరిగిందని తెలిపారు. మాదక ద్రవ్యాలు వాడటము వలన ఆరోగ్యం పాడవంతో పాటు, కుటుంబ సభ్యులతో ప్రేమసంబంధాలు తగ్గిపోతాయని, ఆర్థిక ఇబ్బందులు మొదలవుతాయని తెలిపారు. ముఖ్యంగా యువత డ్రగ్స్ దూరంగా ఉంటూ మంచి భవిష్యత్తుకు బాటల వేసుకోవాలని సూచించారు. విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేస్తూ చట్టాలపైన అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలపై ఎటువంటి సమాచారం తెలియజేయాలన్నా, ఫిర్యాదుల కొరకు 14500 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి తెలియపరచాలని సూచించారు. అనంతరం అవగాహనా కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ విద్యార్థులందరూ డ్రగ్స్ పైన పూర్తి అవగాహన ఉండాలని, డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని, పక్క వారు వాటి బారిన పడుతున్నా తమ వంతు సాయంగా పోలీసులకు తెలియజేయాలన్నారు. అలాగే నగర సి.పి త్రివిక్రమ వర్మ ఒక బాధ్యత తీసుకొని కళాశాలకు వచ్చి విద్యార్థులకు అవగాహన కల్పించడం డ్రగ్స్ ను నిర్మూలించడంలో పెద్ద అడుగు వేశారన్నారు. ప్రతి విద్యార్థి డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ ఎమోషనల్ ఇంటెలిజెన్స్ పెంచుకుంటూ మంచి భవిష్యత్తుకు బాట వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చివరగా యాంటీ డ్రగ్స్ అండ్ గాంజా క్యాంపైన్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కార్యక్రమ ఉద్దేశ్యం తెలుసుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నగర పోలీసులకు, కాలేజీ యాజమాన్యానికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డి.సి.పి -1(ఎల్ అండ్ ఓ) విద్యా సాగర్ నాయిడు, ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫసర్ అండ్ హెచోడి అఫ్ సైకాలజీ, చైర్మన్ ఫాకల్టీ అఫ్ సైన్స్, ప్రిన్సిపాల్ ఇన్ చార్జ్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డా.ఎమ్.వి. ఆర్.రాజు, ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ఎడ్యుకేషన్స్ కౌన్సిలర్, చైర్‌పర్సన్ ఆఫ్ గ్రీన్ వాలీ ఫౌండేషన్ ఉమా రాజ్, హెచోడి కేర్ అఫ్ మెంటల్ హెల్త్ కే.వి.రామిరెడ్డి, చైర్మన్ అఫ్ గాయత్రి విద్యాపరిషత్ డా.పి.సోమరాజు, సి.ఈ.ఒ ద్రోణ కన్సల్టెన్సీ సురేష్ బెతా పాల్గొన్నారు.


# మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలను వ్యతిరేకిస్తూ సిపిఐ నిరసన



చోడవరం, జూలై 26, ప్రభాతవార్త

భారతదేశంలో స్వతంత్రం వచ్చి 75సం.లు దాటి స్తున్న నేటికీ మహిళపై దాడులు అత్యాచారాలు మాన భంగాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మణిపూర్ రాష్ట్రంలో గిరిజన మహిళపై వివక్షతను చేసి అత్యా చారం చేయడం దుర్మార్గమైన చర్య అని ఆ చర్యలు పాల్పడిన వారిపై కఠినంగా శిక్షించాలని బిజెపి గవర్న మెంట్‌లో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హెూం శాఖ మంత్రి అమిత్ షా ఈ విషయానికి భారతదేశం సిగ్గుపడే పరిస్థితిలో వాళ్ల కొనసాగిస్తున్నా రని అధికారంలో ఉన్న బిజెపి గవర్నమెంట్‌లో మంత్రులు, క్యాబినెట్ హెూదా కలిగిన సభ్యులు రాజీ నామా చేయాలని మణిపూర్‌లో ఉన్న బిజెపి ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని అక్కడ ఉన్న కులాల మధ్య చిచ్చు రేపు గిరిజన ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను, గంజాయి వ్యాపారానికి అనుకూలంగా చేసుకోవడానికి అక్కడున్న బిజెపి ప్రభుత్వం గిరిజన మహిళ అత్యాచారాలకు ఒడిగడతా ఉందని దీన్ని కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు వ్యతిరేకిస్తూ చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మనోహారం చేసి బిజెపి గవర్నమెంట్ కి ఎంత దిగాలని, మహిళపై అత్యాచారం చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమంలో బంగారు శీను, కరెడ్ల శీను, సత్యనారాయణ రాజు, జానీ, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాల శాశ్వత భవన నిర్మాణానికి భూమి కేటాయింపు



మాడుగుల, జూలై 26, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం నందు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదంతో శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ చేతుల మీదుగా 2019వ సంవత్సరంలో మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రారంభించబడింది. ఈ పాఠశాల యందు ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు 240 మంది విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తున్నారు. అయితే నాటి నుంచి శాశ్వత భవనం లేనందున అద్దె భవనంలో విద్యార్థినిలు ఉన్నత విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తూ సరియైన మౌళిక వసతులు లేనప్పటికీ మంచి ఫలితాలను సాధిస్తున్నారు. శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ కృషితో జిల్లా కలెక్టర్ చోడవరం మండలం జన్నవరం గ్రామంలో సుమారుగా 10 ఎకరాల ప్రభుత్వ భూమిని బాలికల పాఠశాలకు శాశ్వత భవన నిర్మాణానికి కేటాయించడం జరిగిందని దీనికి సంబంధించి భవన నిర్మాణానికి శాసన సభ్యులు ప్రభుత్వం నుంచి రూ.35 కోట్ల అనుమతిని కూడా మంజూరు చేయించారని శాశ్వత భవన నిర్మాణానికి సంబంధించి సంస్థ రాష్ట్ర కార్యదర్శి ఏ.కృష్ణమోహన్, బిసి సంక్షేమ సంస్థ వారు చేసిన కృషి మరువలేనిదన్నారు. శాసనసభ్యులు కరణం ధర్మశ్రీకి, కార్యదర్శి కృష్ణమోహన్‌కి, ఇతర ఉన్నతాధికారులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.వి రత్న కుమారి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

# వరలక్ష్మి చిట్టీల పేరిట టోకరా

## రూ.2 కోట్లతో పరారైన వ్యక్తి..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పప్పు చిట్టీలు, వరలక్ష్మి చిట్టీల రూపంలో స్థానిక నుండి సుమారు రూ.2 కోట్లు ఓ వ్యక్తి వసూలు చేశాడు. వరలక్ష్మి వ్రతం సమీపిస్తున్న సమయంలో దాచుకొన్న డబ్బుల కోసం ఎదురు చూడగా సదరు వ్యక్తి నుండి చెల్లింపులు రాకపోవడంతో ఆరా తీయగా పరారైనట్టు తెలుసుకొని లబోదిబోమన్నారు. పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగుచూసిన మోసంపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే మధురవాడ, వాంబే కాలనీకి చెందిన బచ్చుల మురళి అనేక ఏళ్ళ నుండి పప్పుల చిట్టీలు, వరలక్ష్మి చిట్టిలను నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో వరలక్ష్మి చిట్టీల పేరిట అనేక మంది నుండి సుమారు రూ.2 కోట్లను వసూలు చేశాడు. ఈ నేపథ్యంలో చెల్లింపుల సమయం వచ్చేసరికి పరారయ్యాడు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా చిట్టీల పేరిట ప్రజలను మోసగించిన వ్యక్తి వైఎస్సార్ సీపీ 7వ వార్డు బీసీసెల్ ప్రచార కార్యదర్శిగా స్థానికులు చెబుతున్నారు.

# నాణ్యతతో కూడిన సేవలు అందించడమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లక్ష్యం

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వార్డు మహాత్ కోలని సచివాలయం 1086288 వంశీనగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు 50వార్డు కార్పొరేటర్ వావిలాపల్లి ప్రసాద్‌తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ గతంలో రాజకీయ నాయకులను చూసాం కేవలం రాజకీయాలు కోసం, స్వార్థం కోసం రాజకీయాలు చేస్తే ఈయన పూర్తిగా సంపూర్ణ మనసుతో ప్రజలకు మంచి చేయాలని దృఢ సంకల్పంతో ఆయనకు ఉన్న సమయాన్ని మొత్తం కూడా ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం వెచ్చిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షురాలు పప్పల సునీత, డైరెక్టర్లు పైడి శ్రీను, ప్రసన్నరెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివ గణేష్, జెసిఎస్ మండల కన్వీనర్ అమర్ రెడ్డి, 50వ వార్డు నాయకులు భగాతి విజయ్, పైడి కృష్ణారావు మాస్టర్, సనపల నారాయణస్వామి, ఎవిఎన్ రాజు, సబ్బవరపు శ్రీను, పొన్నాడ అప్పారావు మాస్టర్, ఎం.లక్ష్మీ, పాతపట్నం రామ్మోహన్, రాంబాబు, శివరాం, త్రినాథ్, చిరంజీవి, కంచరాన రాజేశ్వరరావు, సన్యాసి రావు, నారాయణ రావు, రెడ్డి, నాయుడు, మూల అప్పన్న, అప్పారావు, సీనియర్ నాయకులు పైడి ప్రతాప్, షేక్ బాబ్జి, బోగవల్లి గోవింద్, సమ్మెట్ల వెంకటేష్, అశోక్, ప్రసన్న, జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో లక్షా 20వేల కోట్లతో సాగరమాల ప్రాజెక్టులు

5వ పేజీ తరువాయి

పూర్తిచేశామని మిగిలిన రూ. 91 వేల కోట్లతో చేపట్టిన 77 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నట్టు మంత్రి వివరించారు. పోర్టు ఆధునీకరణ కనెక్టివిటీ పెంపు పరిసర ప్రాంతాల్లో పరిశ్రమల అభివృద్ధి కోస్టల్ కమ్యూనిటీ డెవలప్మెంట్ కోస్టల్ షిప్పింగ్ ఇన్ ల్యాండ్ వాటర్ ట్రాన్స్ పోర్ట్ కు సంబంధించి రూ. 32210 కోట్లతో చేపట్టిన 36 ప్రాజెక్టులు పూర్తయ్యాయని తెలిపారు. అలాగే రూ. 17,741 కోట్లతో చేపట్టిన 27 ప్రాజెక్టులు పురోగతి దశలోనూ రూ. 73527 కోట్లతో చేపట్టిన మిగిలిన 50 ప్రాజెక్టులు అమలు దశలోనూ ఉన్నట్టు మంత్రి తెలిపారు. రైతులకు ఆందుబాటులో నానో డీఏపీ నానో డీఏపీని మార్కెట్లోకి ప్రవేశపెట్టి రైతులకు అందుబాటులో ఉంచినట్లు కేంద్ర ఎరువులు రసాయానాల శాఖ సహాయ మంత్రి భగవంత్ ఖూబా వెల్లడించారు. రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు ఆయన రాతపూర్వకంగా బదులిస్తూ ఈ విషయం తెలిపారు. ఇఫ్కో సమాచారం ప్రకారం నానో డీఏపీ ద్రవరూపంలో ఉండగా, సాంప్రదాయ డీఏపీ కణికల రూపంలో ఉంటుందని తెలిపారు. నానో డీఏపీ విత్తనాలు, వేర్లు, ఆకులకు అందేలా వినియోగించగా, సాంప్రదాయ డీఏపీ మట్టిలో మాత్రమే వినియోగిస్తారని తెలిపారు. వినియోగ సామర్థ్యం 20శాతం, 30 శాతంగా ఉన్న సాంప్రదాయ డీఏపీతో పోలిస్తే నానో డీఏపీ వినియోగ సామర్థ్యం 60శాతం 90 శాతం ఉంటుందని అన్నారు. సాంప్రదాయ డీఏపీకి రాయితీ అందిస్తుండగా నానో డీఏపీకి మాత్రం సబ్సిడీ లేదని తెలిపారు.


# జర్నలిస్టులు వృత్తిలో రాణించాలంటే నిరంతరం స్కిల్స్ పెంచుకోవాలి

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

ఢిల్లీ అశోక్ హోటల్ జరిగిన ఈపీసి వరల్డ్ మీడియా అవార్డ్సుకు ముఖ్యఅతిధిగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, విశిష్ట అతిధిగా జాతీయ ఓబీసీ అధ్యక్షుడు పోతల ప్రసాద్ హాజరయ్యారు. వృత్తిలో రాణించేందుకు నిరంతరం స్కిల్స్ పెంచుకోవాలంటూ యువ జర్నలిస్ట్లకు సలహానివ్వడంతో పాటు అవార్డ్సు గెలుచుకున్న ప్రముఖులను అభినందించి సన్మానించిన ప్రసాద్ నాయుడు, భారతదేశం అన్ని రంగాల్లోనూ వేగంగా అభివృద్ధి చెందుతోందని మౌలిక సదుపాయాలు రోడ్స్ అభివృద్ధి చెందిన దేశాలకు తీసిపోలేదని పేర్కొన్నారు. ఇన్‌చార్జి రియల్ ఎస్టేట్ మీడియా మినలర్స్ మెటల్ రంగాల్లో విశిష్ట వ్యక్తులకు నితన్ గడ్కరీతో కలిసి ప్రసాద్‌నాయుడు అందించారు. ఢిల్లీలో ఒక తెలుగు వ్యక్తికి ప్రతిష్టాత్మక అవార్డ్సు ఫంక్షన్‌కు విశిష్ట అతిధిగా పిలవడం గర్వకారణమని ఢిల్లీ తెలుగు అసోసియేషన్ ప్రశంసించింది. పార్లమెంట్ సమావేశాల్లో ఓబీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని కులాలవారీగా జన గణన జరపాలని ఈ సందర్భంగా నితిన్ గడ్కరీని ప్రసాద్‌నాయుడు కోరారు. అది తమ దృష్టిలో ఉందని గడ్కరీ చెప్పారు.

# అడ్వాన్సులు తీసుకుని పనులు చేయని కాంట్రాక్టర్లపై చర్యలు

## అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరిక



పాడేరు,జూలై 25,ప్రభాతవార్త:

ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలకు ముందుగా అడ్వాన్సులు తీసుకుని పనులు చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు.ప్రభుత్వ నిధులు దుర్వినియోగం జరిగితే చర్యలు తీసుకుంటామన్నారు.రైతు భరోసా కేంద్రాలు,వెల్ నెస్ సెంటర్ల నిర్మాణపు పనులు పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో భౌతికంగాను రంపచోడవరం డివిజన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లోనూ సమీక్షించారు.ఇంజనీరింగ్ అధికారులతోమాట్లాడుతూ పెండింగ్ బిల్లులపై ఆరా తీసారు.భవన నిర్మాణాలు పూర్తి చేసిన నరులకు వెంటనే బిల్లులు ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు.చింతపల్లి,జి.మాడుగుల అరకువేలీ మండలాల్లో అడ్వాన్సులు తీసుకుని పనులు చేయడంలేదని ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అడ్వాన్సులు పొంది పనులు చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని తహశీల్దారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.పూర్తియిన భవనాలు సంబందిత అధికారులకు అప్పగించాలన్నారు.నిర్మాణపు పనుల్లో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని ఆయన సూచించారు.విద్యుత్ పరికరాలు,టైల్స్ కొనుగోలులో నాణ్యతలు పాటించాలన్నారు.మండలాల వారీగా భవన నిర్మాణ స్థాయిలు అడిగి తెలుసుకుని వేగవంతంగా పూర్తి చేయాలని అలాగే ఇసుక సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.ఈ సమావేశంలో రంపచోడవరం ఐటిడిఎ పిఓ సూరజ్ గనోరే,పిఆర్(పిఐయు) ఈఈ లావణ్యకుమార్,పంచాయితీరాజ్ ఈఈ టి.కొండయ్య పడాల్,పిఆర్,గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ ఈఈలు ఎఈలు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదిముర్ము నేరస్తులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలి

## రాష్ట్రపతి జోక్యం చేసుకుంటే ఆదివాసీలకు నూటికి నూరుశాతం న్యాయం

## జనసేనపార్టీ అరకుపార్లమెంట్ ఇన్‌చార్జి డా.వంపూరు గంగులయ్య డిమాండ్



పాడేరు,జూలై 25,ప్రభాతవార్త:

మణిపూర్ ఘటనలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ జోక్యం చేసుకోవాలని అలాగే కుకీ మహిళలను వివస్త్రను చేసి దారుణంగా నగ్న ప్రదర్శన చేయించి మానభంగానికి పాల్పడి హత్య చేసిన నేరస్తులను కఠినంగా శిక్షించేలా బహిరంగంగా ఉరితీయాలని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య డిమాండ్ చేసారు.మంగళవారం అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి గంగులయ్య మాట్లాడారు.మణిపూర్ వ్యవహారంఐ రాష్ట్రపతి ముర్మూ కలుగజేసుకుంటే ఆదివాసీ గిరిజనులకు నూటికి నూరు శాతం న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేసారు.మణిపూర్‌లో కుకీస్ వర్గంపై జరుగుతున్న దాడులుఅత్యంత దారుణంగా ఉన్నాయన్నారు.మానవమృగాలు వేటలో బలైనటువంటి ఆదివాసీ బిడ్డలు ఆర్తనాధాలను వినిపించడం కోసమే జనసేన పార్టీ తరుపున ఈ సమావేశం ఏర్పాటు చేసామన్నారు.మణిపూర్ ఘటన ఎంతగానో కలిచివేసిందన్నారు.మణిపూర్‌లో ఆదిపత్యానికి అస్థిత్వానికి జరుగుతున్న పోరాటం అని గంగులయ్య అన్నారు.ఆదివాసీలపై మైతేలు దాడుల్లో కికులీలు దారుణంగా హత్యలకు గురౌతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు.కుకీల ఆదివాసీ యువతను మానభంగం చేసి హత్యలు చేసిన ఘటనలు సమాజం తలదించుకోవలసి సుగ్గుపడవలసిన విషయమని గంగులయ్య ఆవేధన వ్యక్తం చేసారు.ఈ సంఘటనలకు పాల్పడిన నిందితున్ని ఇప్పటి వరకూ పట్టుకోకుండా కఠినంగా శిక్షించిన దాఖలాలు లేకపోవడం దారుణమన్నారు.మణిపూర్‌లో మైతేలను కికుస్ ఎస్టీ జాబితాలో కలపవద్దని మైతేలు కలపమని చేస్తున్న పోరాటం చేస్తున్నారన్నారు.దీని వలన కికూస్ ఆదివాసీలకు తీరని నష్టం కలగనుందన్నారు.మణిపూర్ సంఘటన ఆధిపత్యానికి అస్థిత్వానికి జరుగుతుందన్నారు.మణిపూర్ ఘటలను ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పన్నంకాకుండా వైసిపి ప్రభుత్వం బోయవాల్మీకులను,బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని అలాగే పార్లమెంట్‌లో బిల్లు నాస్ కాకుండా వైసిపి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఒక వేళ అదే గాని జరిగితే ఆంధ్రాలో కూడా ఆధిపత్యానికి అస్తిత్వానికి మధ్య పోరాటం జరగే అవకాశాలు ఉన్నాయని డా.గంగులయ్య అభిప్రాయం వ్యక్తం చేసారు.సుమారు 18 లక్షల మంది గిరిజనులు ఉన్నారని అలాగే సుమారు 40 లక్షల మందికి పైగా బోయవాల్మీకి,మెంతు ఒరియాలు ఉన్నారని వారిని ఎస్టీ జాబితాలో చేర్చితే తీవ్ర అన్యాయానికి గిరిజనులు గురౌతారని కావునా మణిపూర్‌లా జరగకుండా ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని జనసేన పార్టీ ఇన్‌చార్జి డా.గంగులయ్య డిమాండ్ చేసారు.వైసిపి ఇరత పార్టీల ప్రజా ప్రతినిధులుఅస్తిత్వం మీద ఆలోచన చేయాలని గంగులయ్య హితవు పలికారు.ఇలా ఆలోచనలు చేయకపోతే మరో మణిపూర్ లాగా ఆదివాసీలు అస్తిత్వం కోసం పోరాటం చేయకతప్పదన్నారు.ఓట్ల రాజకీయం కోసం మెజార్టీ వర్గాలను తృప్తి పరచటం కోసం ఈ ప్రయత్నాలన్నారు.గిరిజన ఆచారాలు,సంప్రదాయాలకు సంబందంలేని మెజార్టీ వర్గంగా ఉన్న బోయవాల్మీకి,బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చితే మైనార్టీలో ఉన్న అసలైన గిరిజనులు తీవ్ర అన్యాయానికి గురౌతారన్నారు.మణిపూర్ ఘనటలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయంతో పాటు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించి న్యాయం చేయాలని గంగులయ్య డిమాండ్ చేసారు.అలాగే మణిపూర్ ఘటనపై రాష్ట్రపతి జోక్యం చేసుకుని ఆదివాసీలకు న్యాయం చేయాలని అలాగే మానభంగం,హత్యలకు పాల్పడిన నేరస్తులను తక్షణమే కఠినంగా శిక్షించేలా బహిరంగంగా ఉరితీయాలని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య డిమాండ్ చేసారు.ఈ విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ వీరమహిళలు కిట్లంగి పద్మ,బొంకుల దివ్యలత,జనసైనికులు కిల్లో రాజన్,నందోలి మురళికృష్ణ,మాసాడ భీమన్న,సాలేబు అశోక్,కోటీశ్వరరావు పడాల్,పరదాని సురేష్ జన సైనికులు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి : సిపిఎం డిమాండ్



సాలూరు, జూలై 25 ప్రభాతవార్త

మణిపూర్‌లో జరుగుతున్న అఘయిత్యాలను అదుపు చేసి శాంతిని నెలకొల్పేందుకు ప్రదాని జోక్యం చేసుకుని చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.వేణు ఆధ్వర్యంలో కార్మికులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో అత్యాచారాలు ఘర్షణలు చేసే వారిని అదుపులోకి తీసుకుని వెంటనే శిక్షించాలన్నారు. దేశంలో రాజ్యాంగంపై బిజెపికి నమ్మకం లేదని అందుకే రిజర్వేషన్లు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు.రాజ్యాంగంలో కులమతాలపై స్పష్టమైన ఆదేశాలు ఉన్న కాని ఎవరు ఏమి తినాలో ఏమి మాట్లాడాలో బిజెపి నిర్ణయిస్తుందని అనేక విషయాలపై మాట్లాడారు. పట్టణ సీపీఎం కార్యదర్శి ఎన్.వై నాయుడు,శంకర్, రాముడు, ఇందు, రవి తదతరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ కష్టాన్ని అర్థం చేసుకోండి : ఎమ్మెల్యే

శృంగవరపుకోట, జూలై 25 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ అహర్నిశలు రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పడుతున్న కష్టాన్ని అర్థం చేసుకోవాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఎస్.కోట కేంద్రంలో సచివాలయం 1,3 కార్యాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అదేవిధంగా ప్రస్తుతం జగనన్న సురక్ష పథకం కార్యక్రమం ప్రవేశ పెట్టిన 11 రకాల సేవలను ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. జగనన్న సంక్షమ పథకాలు ద్వారా రాష్ట్రంలో అన్ని రంగా ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభాహైమావతి, డ్వాక్రా ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల వైసీపీ అధ్యక్షుడు మోపాడ కుమార్, ఎంపిడిఒ శేషుబాబు, వైసీపి నాయకులు రామకృష్ణ, జగదీష్, శంకర, భారతి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా జగనన్న హయాంలో అభివృద్ధి : సర్పంచ్ ఇజ్జాడ



పాచిపెంట, జూలై 25 ప్రభాతవార్త

జగనన్న పాలనలో పేద మధ్య తరగతి ప్రజల ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని కోటికిపెంట సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు అన్నారు. మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం సచివాలయం ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కరించడానికి ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఆయన అన్నారు. త్వరలో సార్వత్రిక ఎన్నికల రూపంలో యుద్ధం జరుగుతుందని, ఈ యుద్ధంలో మంచి చేసిన వ్యక్తి వైపు మనం ఉంటామా, మోసం చేసిన వ్యక్తి వైపు మనం ఉంటామా అనే విషయాన్ని ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. అన్ని రకాలుగా మనల్ని ఆదుకుంటూ మంచి పనులు చేస్తున్న జగన్ అన్న మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత అందరూ తీసుకుంటారని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట ఎంపిటిసి సభ్యులు దండి ఏడుకొండలు మాట్లాడుతూ ప్రజలు సమస్యలు పరిష్కరించడానికి జగనన్న ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ఆయన అన్నారు. స్థానిక ఎంపిటిసి సభ్యులు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# మూల్యాంకనంపై అవగాహన కలగాలి

రామభద్రపురం,జూలై 25 ప్రభాతవార్త



విద్యార్థులను సామర్థ్యాధారిత మూల్యాంకనంలోనే మనం వారి ప్రతిభని అంచనా వేస్తామని బొబ్బిలి ఉప విద్యాశాఖాధికారి శ్రీ బ్రహ్మాజీ అన్నారు.రామభద్రపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రైమరీ స్కూల్ కాంప్లెక్స్ సందర్భంలో ఉపాధ్యాయులకు కొనిన సూచనలను చేశారు. తరగతి గదిలో వినూత్న బోధన చేయడం ద్వారా విద్యార్థులకు సంబంధిత తరగతి సామర్థ్యాలను పొందగలుగుతారని వారు తెలిపారు. నేడు విద్యా,సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నామని ఐఎఫ్‌పి బోర్డులు,ట్యాబులు తదితరరావడం వల్లనూ వారు నేరుకునేసేయాని ప్రభుత్వం పెంచుకునే అన్ని విధాల మనకు అవకాశాలు కల్పించిందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో చేసిన కృత్యాలను పరిశీలించారు. వీరి వెంట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.కామేశ్వరరావు, పాఠశాల కార్యదర్శి ఎం.మురళీధరరావు, సీనియర్ ఉపాధ్యాయులు కె.దాలినాయుడు, ఆంగ్ల ఉపాధ్యాయులు ఆర్.ప్రభాకరలు ఉన్నారు.

# జగనన్న సురక్షితంగా ఉంటేనే ప్రజలకు మేలు జరుగుతుంది



శృంగవరపుకోట, జూలై 25 ప్రభాతవార్త

జగనన్న సురక్షితంగా ఉంటేనే ప్రజలకు మేలు జరుగుతుందని ఎంపిపి సొండి సోమేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఎస్.కోట మండల కేంద్రంలోని సచివాలయం 1,3కార్యాలయం పరిధిలోని జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు ప్రజలని మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాజు, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషికుమారి,పలువురు ఎంపిటిసిలు, వార్డుమెంబర్లు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే గడప గడపకు...

## ఎంఎల్ఎ బడ్డుకొండ, ఎంఎల్సి డాక్టర్ సురేష్‌బాబు




నెల్లిమర్ల, జూలై 25 ప్రభాతవార్త

ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నదని ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని మల్యాడ గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంఎల ఎ బడ్డుకొండతో పాటు ఎంఎల్సి డాక్టర్ సురేష్‌బాబు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు గ్రామంలో పర్యటించారు. అనంతరం పంచాయితీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో బడ్డుకొండ మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి నవ పాళ్లలో చేసేదట వైసిపి ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని అన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో ప్రతి కుటుంబానికి ఏటా లక్షలాది రూపాయిలు ఆర్థిక లబ్ది అందుతున్నదని అన్నారు. జగనన్న అమ్మఒడి, చేయూత, ఆసరా, జగనన్న విద్యాదీవెన, వైఎస్ఆర్ గోరుముద్ద తదితర కార్యక్రమాలు అమలుచేసిన ఘనత సిఎం జగన్‌దేనని అన్నారు.మళ్ళీ రానున్న ఎన్నికల్లో సిఎంగా వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జగనన్న సురక్ష శిబిరాలు విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సి డాక్టర్ పెనుమత్స సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు)తో పాటు ఎంపిపి అంబల్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వేబోర్డు మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, జెడ్పిటిసి గదల సన్యాసినాయుడు,డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ పప్పల నారాయణమ్మ, పార్టీ నాయకులు పప్పల బలరామ్, పప్పల కృష్ణ, రెడ్డి అప్పలనాయుడు, పంచాది శ్రీరాములునాయుడు, రేవల్ల శ్రీనివాసరావు, రెడ్డి సత్యనారాయణ, ఎంపిడిఓ జి.గిరిబాల, తహసీల్దార్ కెవి రమణరాజు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

## వార్డు కౌన్సిలర్ పైల భారతి



నెల్లిమర్ల, జూలై 25 ప్రభాతవార్త

ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని నగర పంచాయితీ పరిధిలోని తుర్పుమహరాజుపేట (కొండపేట) వార్డు కౌన్సిలర్ పైల భారతి అన్నారు. కొండపేటలోని ఎంపిపి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆమె మంగళవారం తన చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి ఎంతో ప్రాధాన్యత నిచ్చి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నదని అన్నారు. అమ్మఒడి పేరిట ప్రతి విద్యార్థి తల్లి గత నాలుగేళ్ళ కాలంగా 13 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం గొప్ప విషయమని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణ స్థాయి పెంపుదలకు ఉపాధ్యాయులు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని లక్ష్మి, వైసిపి నాయకుడు పైల మురళి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



గరివిడి, జూలై 25 ప్రభాతవార్త

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందివ్వడమే లక్ష్యంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, ఎంపిపి మీసాల విజయలక్ష్మి, ప్రతినిధి మీసాల విశ్వేశ్వరారవు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం కొండపాలెం-1,2 సచివాలయాల పరిధిలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్దిదారులకు ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వాకాడ, మీసాల ప్రజలి న్న ఉద్దేశించి ఉపన్యసించారు. ప్రజల సంక్షమమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమన్నారు. ప్రజావసరాలు తీర్చడం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమన్నారు. ప్రజావసరాలు తీర్చడంలో ముందుండే సీఎం సర్కార్‌కి ప్రజలు ఆశీస్సులు అందివ్వాలని కోరారు. ప్రతీ పేవానికి ఆకలితీర్చిన జగనన్న ప్రభుత్వంకి ప్రజలు అండగా నివాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు, తహశీల్దార్ తాడ్డె గోవింద్, ప్రత్యేకాధికారి అధికారితో పాటు వైకాపా నాయకులు వలిరెడ్డి లక్ష్మణ, కొండపాలెం సర్పంచ్ పి.ప్రమీల, పి.కుమార్, డిసీసీబీ డైరెక్టర శివుకు కాంతారావు, నీలాద్రి సూర్యనారాయణ, పాన్నాడ కుమార్ మాజీ ఎంపిపి కొణిశి కృష్ణంనాయుడు, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్ తదితరులు పాల్గొని సురక్ష ప్రాధాన్యతను వివరించారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ భవనాలు పరిశీలన

బామిని, జూలై 25 ప్రభాతవార్త

బామిని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణాలను గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్‌దండే సీతంపేట ఐటిడిఎ పిఒ కల్పనకుమారితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ పనులను వేగవంతం చేయాలని భవన కాంట్రాక్టర్‌కు సూచించారు. పనుల్లో నాణ్యత లోపించకూడదని అన్నారు. సెప్టెంబర్ 15 నాటికి భవన నిర్మాణం పూర్తి కావాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. నిర్మాణ పనులు ఆగకుండా చూసుకోవాలని సంబంధిత ఇంజనీర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఇన్‌చీఫ్ శ్రీనివాసరావు, ఈఈ సింహాచలం, ఏఈ సత్యనారాయణ, డీడీ శ్రీనివాసరావు ఇతర సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

# .ఆశావర్కర్లకు ఇచ్చిన నోటీసులు ఉపసంహరించుకోవాలి

గరుగుబిల్లి, జూలై 24 ప్రభాతవార్త



గరుగుబిల్లి పిహెచ్‌సి ఆశావర్కర్స్‌కు ఇచ్చిన షాకాజ్ నోటీసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఆశవర్కర్స్ గరుగుబిల్లి పిహెచ్‌సి వద్ద మంగళవారం దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బి.వి.రమణ, వై.మన్మధరావు, వి.ఇందిరలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 18వ తేదీన అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆశవర్కర్ల సమస్యలపై ఆందోళన నిర్వమించామని, ముందుగానే జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారులకు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరు అయినట్లు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు, ఆశావర్కర్లకు నోటీసులు ఇవ్వడం సమంజసం కాదని విమర్శించారు.సమస్యలు పరిష్కారం కోసం అనేక దశలలో ఆందోళనలు చేపడతామని ఇది ప్రభుత్వానికి సమస్యల తీవ్రతనుతెలియజేసేందుకు చేసే ప్రయత్నమని దీనికి కూడా అధికారులు అవకాశం కల్పించకుండా ఇలా బెదిరించడం సరైన విధానం కాదన్నారు. రాష్ట్రంలోని ఏజిల్లాలో పిహెచ్‌సిలో ఆశావర్కర ్లకు నోటీసులు ఇవ్వలేదని ఒక్క గరుగుబిల్లిలోనే ఏ కారణం చేత నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. ఆందోళన నేపథ్యంలో వైద్యాధికారి డాక్టర్ కె.కె.సాగర్ వర్మ జిల్లా అధికారులతో సంప్రదింపులు జరిపిన షోకాజ్ నోటీసులు ఉపసంహరిస్తున్నట్లు నాయకులకు తెలిపారు. దీంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చితాడ అప్పమ్మ, మరడాన గంగాభవాని, దేవాతి మాలతి, పైడమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో మహిళలపై జరిగిన దాడిని నిరసిస్తూ



## సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ

గరుగుబిల్లి, జూలై 25 ప్రభాతవార్త

మణిపూర్‌లో మహిళలపై జరిగిన అమానుష దాడికి నిరసనగా సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర ్భంగా నాయకులు బి.వి రమణ, వి.ఇందిర, వై.మన్మధరావులు మాట్లాడుతూ దేశంలోనే రోజురోజుకీ మహిళలపై ఆరాచకాలు, అఘాయిత్యాలు పెరుగుతున్నాయని దానికి ప్రత్యక్ష ఉదాహరణ మణిపూర్ ఘటనేనని ఆందోళన వ్యక్తం చేశారు.మణిపూర్ రాష్ట్రంలో మోజారిటీ మైథి కుస్తులను గిరిజన జాబితాలో చేర్చి బిజెపి మైధి, కుకిల మధ్య కుల ఘర్షణలు పురిగొల్పిందని విమర్శించారు. మతాన్ని, కులాన్ని రాజకీయాలకు వినియోగించుకునే నీచపు సంస్కృతి దేశంలో బిజెపి వల్లనే పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో జరుగుతున్న మారణ హోమాన్ని ఆపేందుకు అక్కడ రాష్ట్ర బీజెపి ప్రభుత్వ, కేంద్రంలోని బీజెపి ప్రభుత్వం కనీస చర్యలు చేపట్టకపోగా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈ ధోరణి ప్రజాస్వామ్య దేశంలో సరైనది కాదన్నారు. మణిపూర్ సంఘటనను ప్రజలు ప్రజాసా వ్మ్యవాదులు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎం.సావిత్రి, స్వాతి, కృష్ణవేణి, మాలతి, గంగభవాని తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలు పారిశుద్ధ్య పనివారిపై గ్రామ పెద్దలు నిరసిస్తూ ధర్నా

రామభద్రపురం, జూలై 25 ప్రభాతవార్త



గ్రామంలో పంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామ ప్రజలు పెద్దలు పారిశుద్ధ్య పనివారిపై నిరసిస్తూ దర్నా చేశారు. గతకొన్ని రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు కావాలనే పారిశుద్ధ్య పనులు చేయకుండా ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నారని లేనిపోని శెలవులు పెట్టి ప్రతి పనికి డబ్బులు ఇస్తే తప్ప పని చేయడంలేదు వీరు కాంట్రాక్టు పనిపై నియమింపజేసి గ్రామ ప్రజలు పెద్దలు విసిగివేజారి తక్షణమే వీరిన పని నుంచి తొలగించి నూతన పనివారిని నియమించాలని వినపత్రి పత్రం ఈవో రవికుమారికి వైస్ ప్రెసిడెంట్ చింతల రామకృష్ణకు, ప్రెసిడెంట్ రవ్వా ఈశ్వరరావుకు అందించారు.

# గుంకలాంలో వైఎస్సార్ పొలంబడి



విజయనగరం రూరల్, జూలై 25 ప్రభాతవార్త

వచ్చే ఖరీఫ్‌కు సంబంధించి విత్తన ఎంపిక, విత్తన శుద్ధి, యాజమాన్య పద్దతులు, సాగు విదానంపై మంగళవారం విజయనగరం మండలం గుంకలాంలో వైఎస్సార్ పొలంబడి నిర్వహించారు. వ్యవసాయాధికారి ఎం. ఉమామహేశ్వరరావు నాయుడు తొలుత రైతులతో గ్రామ సభ నిర్వహించారు. అనంతరం పొలానికి వెళ్ళి అక్కడ రైతులకు వారి సాగు విధానంపై అవగాహన కల్పించారు.విత్తనశుద్దిలో సోడోమేనస్ 8 గ్రాముల మందును కిలో విత్తనంలో కలిపి శుద్ధి చేయాలని సూచించారు. నారుమడి తయారీ విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు,ఎం.శోభ, రైతులు పాల్గొన్నారు.

# నడక దారి కోసం సంతకాల సేరకణ

కొత్తవలస, జూలై 25 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జంక్షన్ వద్ద నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జిలోంచి కాలినడకలకు ఎత్తెయిన ఖానా మార్గాన్ని నిర్మించాలని కోరుతూ సిపిఐ నాయకులు దేగల అప్పలరాజు మంగళవారం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బవరం, కోటపాడు మార్గాల్లో నివసిస్తున్న ప్రజలు జంక్షన్ నుంచి రావాలంటే ఆర్‌యుబిలోంచి రావాలని చెప్పారు. వర్షం పడితే ఆర్‌యుబి నీటితో నిండిపోతుందని పీకల్లోతు నీటిలో నుంచి నడిచి వెళ్ళాల్సి వస్తోందని తెలిపారు. కాలినడకదారి ఏర్పడే వరకు స్థానిక ప్రజలంతా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

# ఓటరు నమోదుకు అందరూ సహకరించాలి



కురుపాం, జూలై 25 ప్రభాతవార్త

నియోజకవర్గంలో ఓటర్ల పరిశీలన కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని సబ్ కలెక్టర్ నూరిల్ అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ఓటర్ల నమోదు కార్యక్రమం జరుగుతుందని సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్‌కుమార్, వైఎస్సార్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి, సీపీఎం, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# సిఎం సమస్యలు పరిస్కారంకే నియోజకవర్గస్థాయి సమావేశాలు

## ఇన్‌చార్జి మంత్రి అమర్‌నాథ్

## సాలూరు నియోజకవర్గ సమీక్షసమావేశం



,పార్వతీపురం మన్యం:జూలై25ప్రభాతవార్త

సమస్యలు పరిస్కారంకు సిఎం నియోజకర్గ సమావేశాలు పెట్టమన్నది అని మంత్రి వెల్లడించారు.అధిక ప్రాధాన్యత ఆంశాలు పరిస్కారంలో అధికార్లు శ్రద్ధవహించాల నియోజకవర్గస్థాయి సమావేశాలతో అధిక సమస్యలకు పరిస్కారం జరుగుతుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడించారు.నియోజకవర్గస్థాయి సమీక్షసమావేశం పార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌స్థాయి సమావేశంకు ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర,జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈసందర్భంగా మంత్రి అమర్‌నాథ మాటా ్లడుతూ నియోజకరవ్గస్థాయి సమావేశాలు జరిపంది సత్వర పరిస్కారం చూపందేకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈకార్యక్రమాన్ని రూపొందించారని అన్నారు.3నెలలోపు రాష్ట్రంలో అనేక సమస్యలు పరిస్కాంర కావాలని అన్నారు.ముఖ్యమంత్రిస్థాయి,ప్రభుత్వస్థాయిలో ఉన్న ఆంశాలను అన్ని ఆంశాలు ఉన్నతస్థాయిలో పరిస్కారం దొరుకుతుందని అన్నారు.మన్యంకు జాతీయ స్థాయి ఆవార్డు రావడం పై మంత్రి హర్షం వ్యక్తం చేసారు. అధికార్లులను అభినందించారు.సాలూరులో1.5 ఎకరాలలో స్థలంలో ట్రక్‌బే ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికలకు తనకు అందజేయాలని అన్నారు.ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర మాట్లాడుతూ సమస్యలుపై అధికార్లు వెంటనే స్పందించాలని అన్నారు.అత్యంత ప్రాద్యన్యత ఉన్నపనులపైప్రత్యేక శ్రద్ధవహించాలని అన్నారు. అధికార్లు శ్రద్ధ లేక పోవడంపై పెద్దగెడ్డపనులు ఇంకాపూర్తి కాలేదని అన్నారు.అభివృద్ధి సంక్షేమం పై ప్రజా ప్రతినిధులను సంప్రదించవసి ఉందని అన్నారు.24 అంగన్వవాడీ భవనాలు ఇంకా అంశపూర్తిగా ఉన్నాయని అన్నారు.వాటిని వెంటనే పూర్తిచేయాలని అన్నారు.సాలూరు-మక్కువ రహదారి 55కోట్లుతో మంజూరి అయందని అన్నారు. జిల్లా కలెక్టర్ వాటి పనులు పరిశీలించాలని అన్నారు.ఆర్‌అండ్‌బి అధికార్లు ప్రత్యేక శ్రద్ధతీసుకొవాలని అన్నారు.పెద్దగెడ్డ, చెరుకు పల్లిగెడ్డ పనులు ఆక్వాడేక్ట్ పనులు చేపట్టాలని అన్నారు.సురాపాడుపై ప్రతిపాధనలు సమర్పించాలని అన్నారు.పాఠశాలలో ప్రహరీగోడలు గేట్లు సిసికెమారాలు , సెక్యూరిటీ గారు ్గలు ఉండాలని ఆమేరకు జి ఓ 40జారీసేమని అన్నారు.వీటిపై అధికార్లు దృష్టిసారించాని అన్నారు.జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ శాఖల వారిగా వచ్చే ప్రతిపాధనలుపై వాటిపై పనులపై సృష్టత ఉండాలని అన్నారు.ప్రాధాన్యతా భవనాలు పూర్తిచేయాలని అన్నారు. దలవలసవద్ద పెద్దగెడ్డపై డైవట్షన్‌లోముంపుకు గురిఅవుతున్న భూములకు ప్రత్యాన్మయ భూమి ఇచ్చుటకు భూములు గుర్తించామని అన్నారు.ప్రహరీగోడలు,గేట్లులేని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల వివరాలు సమర్పించాలని ఆయన ఆదేశించాలని అన్నారు.విద్యుత్ కార్యనిర్వహణ ఇంజనీరు గుమ్మడం గృహ కాలనీ పరిశీలించి విద్యుత్ కల్పించుట చర్యలు చేపట్టాలని ఆయన అదేశించారు.చిలక మెండుంగి,బంద మెండంగి తాడిపుట్టి,దోయవర్ మీదుగా మక్కువ మండలం సిరివర వరకు13కోట్లుతో రహదారి , సాలూరు నుంచి పారన్నవలస రహాదారి లో వేగావతిపై అసంపూర్తి ఉన్న శివరాంపురం బ్రిడ్జిని5.95కోట్లుతో నిర్మించుటకు ఆంచనాలు తయారు చేయడం జరిగిందని అన్నారు.అబివృద్ధి పనులు వేగవంతం చేసి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆనే సమస్యలుపై చర్చి పరిస్కార మార్గం చూచించారు.ఎమ్మెల్యే అలజంగి జోగారావు, పాముల పుష్పశ్రీవాణీ తదితరులు . జేసి గొవిందరావు, పిఒసి విష్టుచరన్ జిల్లా రెవిన్యూ అధికారి జె వెంకటరావు, ఆర్‌డిఒ మేమలత,తదితర అధికార్లు పాల్గొన్నారు.

# 80లక్షలతో చింతాడలో మూడు భనాలు ప్రారంభం



బొబ్బిలి:25జూలైప్రభాతవార్త

మండలంలో చింతాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ బంకురు తిరుపతి ఆద్వర్యంలో 80లక్షలరూపాయలుతో నూతనంగా నిర్మించిన భవనాలు ఎమ్మెల్యే ప్రారంబించారు .మంగళవారం మండలంలో చింతాడ గ్రామంలో సచివాలయం ,వెల్‌నెస్ ,ఆర్‌బికే కేంద్రాలను ఎమె ్మల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలను అందుబాటులోతీసుకు రావాలన్న ఉద్దేశంతో సచివాయల వ్యవస్థను ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. ప్రతీ పనికి మండలకేంద్రాకు వెల్లవలసిన అవసరం లేకుండా గ్రామాలలోనే సౌలభ్యంగా ఉండడానికి ఈకేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి శంబంగి లక్ష్మి,జెడ్పిటీసి సంకిలిశాంతకుమారి,ఎడిఎ మజ్జివామసుందర్ ,ఎంపిడిఓ రవికుమార్, మండల జేసి కన్వీనర్ తమ్మిరెడ్డిదామోదరరావు దామోదరావు తదిరులు పాల్గొన్నారు

# వైసిపి ప్రభుత్వంలోని ప్రజలకు మేలు

దత్తిరాజేరు, జూలై 25 ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వంలోని ప్రజలకు మేలు జరిగిందని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. గోబ్యాం, మజ్జిపేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందజేసిన పథకాలపై వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవ్చేడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కరిగిపోయి గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలకి సిసి రోడ్లు కాలువలు అంగన్వాడీ వనం, బస్సు షెల్టర్ ఇంటింటి కొళాయిలు వేయాలని మహిళలు అడిగారు. పెన్షన్ కావాలని, ఇల్లు బిల్లులు ఇంజనీరింగ్ అసిస్టెంట్ సరిగ్గా పని చేయడంలేదని గ్రామస్తులు తెలిపారు. వ్యవసాయం విద్య ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల ముత్యాలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపిపిలు అప్పలనాయుడు, రమేష్‌నాయుడు, బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, పిఏసిఎస్ అద్యక్షులు సుమల శ్రీనివాసరావు, సర్పంచ్ లక్ష్మంనాయుడు, ఎంపిటిసి వంగపండు కృష్ణ, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ గురుమూర్తి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# రెండు కోట్లతో రెండు గ్రామాలకు రహదారి

కురుపాం, జూలై 25 ప్రభాతవార్త



ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించడమే ధ్యేయంగా కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి కృషి చేస్తున్నారు. మంగళవారం మండలంలో మారుమూల గిరిజన ప్రాంతాల్లో బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. నాగర బిటి రహదారి నుంచి సంతోష్‌పురం గ్రామం వరకు 40 లక్షలతో 680 మీటర్లు అలాగే కోటి 50 లక్షలతో సంతోషపురం గ్రామం నుంచి మీగడ గ్రామం కోటి యాభై లక్షలతో 1860 మీటర్ల మేర నూతన బిటి రహదారి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే చేశారు. అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పిస్తామని మాజీ ఉపముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, వైస్ ఎంపిపి రంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరావు, మాజీ ఎంపిపి ఇందిరాకుమారి, మాజీ జడ్పీటీసీ అందవరపు కోటేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొబ్బిలి గ్రోత్ సెంటర్‌ను పరిశీలించిన మంత్రి అమర్‌నాథ్

బొబ్బిలి:జూలై 25ప్రభాతవార్త

స్థానిక బొబ్బిలి గ్రోత్ సెంటర్‌ను పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విచ్చేసారు. మంగళవారం రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నరదొర, స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు , శంబంగి వేణుగోపాలనాయుడు , నారాయణప్పవలస సర్పంచ్ జాగరాపు శ్రీనివాసరావు కలిసి ఇక్కడ సమస్యలు ఆయన దృష్టికితీసుకు వచ్చారు.గ్రోత్‌సెంటర్ జోనల్‌మేనేజర్ యతిరాజు, ఆర్‌డిఓ శేషశైలజ, కలసి మంత్రి దృస్టికి గ్రోత్ సెంటర్‌లో సమస్యలు తెలియజేసారు. విద్యుత్ తదితర సమస్యలు తెలియజేసారు. రోడ్లుతదితర సమస్యలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జిశ్రీనివాసరావుకు పాల్గొన్నారు.

# సైకిల్ యాత్రను విజయవంతం చేయండి

## ఎస్ఎఫ్ఐ పిలుపు



గజపతినగరం, జూలై 25 ప్రభాతవార్త

విద్యారంగ సమస్యలపై ఈ నెల 31 నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టనున్న సైకిల్ యాత్రను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి డి.రాము పిలుపునిచ్చారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సైకిల్ యాత్రకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి రాము మాట్లాడుతూ కొత్తవలసలో శ్రీకారం చుట్టి విజయనగరం వరకు సుమారు 400 కిలోమీటర్లు సైకిల్‌యాత్ర నిర్వహిస్తామన్నారు. బకాయి ఉన్న విద్యాదీవెన, వసతి దీవెన విడుదల చేయాలన్నారు. గజపతినగరం నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి సొంత భవనం ఏర్పాటు చేయాని, మంజూరైన పోస్టులను భర్తీ చేయాలని కోరారు. దత్తిరాజేరు జూనియర్ కళాశాలలో పోస్టులు భర్తీ చేసి, సొంత భవనం ఏర్పాటు చేయాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు. బొండపల్లి ప్రభుత్వ హైస్కూల్ పక్కన ఉన్న సంక్షేమ హాస్టల్ భవనాన్ని వెంటనే ఓపెన్ చేయాలన్నారు. మెంటాడ ప్రభుత్వ హైస్కూల్ గ్రీన్‌ఫీల్డ్ హైవేలో భాగంగా తొలగించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. తక్షణమే నూతన భవనం నిర్మించి పిల్లందరినీ అక్కడికి మార్చిన తరువాత పాత భవనాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్స్ మెస్ చార్జీలు పెంచాని, బకాయి ఉన్న కాస్మోటిక్ చార్జీలు ఇవ్వాలన్నారు. వార్డెన్ పోస్టును భర్తీ చేయాలన్నారు. ఈ డిమాండ్ల పరిష్కారానికి ఆగస్టు 3 తేదీన గజపతినగరంలో జరగబోయే ఈ సైకిల్ యాత్రను విద్యార్థి లోకమంతా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కూర్మారావు, మండల నాయకులు పి.లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష పథకం ప్రజలకు దక్కిన వరం

## డిప్యూటీ సీఎం రాజన్నదొర



మక్కువ, జూలై 25 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరంలాంటిదని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. మంగళవారం మక్కువ మండలంలో ఒకటి రెండు సచివాలయాల పరిధిలో లబ్దిదారులకు 1400 ధృవపత్రాలను అందజేశారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు మద్యతరగతి ప్రజలకు అవసరమైన 11 రకాల ధృవపత్రాలు ఎటువంటి డబ్బులు చెల్లించకుండా ప్రజల ఇంటి ముందుకే అందించే కార్యక్రమని అన్నారు. ఇది వరకు లాగా ధృవపత్రాలు గురించి ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా ఇంటివద్దకే ధృవపత్రాలు వాలంటీర్ల ద్వారా అందజేయడం జరుగుతుందని అనాన్నారు. ఒక్క మక్కువ మండలంలోని నాలుగు సంవత్సరాలలో 20 కోట రూపాయలకు పైగా 13 వేల మంది లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందజేశామని అన్నారు. నూతనంగా ఇల్లు కట్టాలనుకుని నియోజకవర్గంలో 2300 ఇళ్లకు దరఖాస్తులు వచ్చాయని మంజూరు గాను ప్రతిపాదన పంపినట్లు డిప్యూటీ సీఎం రాజన్నదొర అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క అర్హత ఒక్కటి ఉంటే చాలని సంక్షేమ పథకాలు వాటివారి ఇంటి వద్దకే చేరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మక్కువ మండల జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యఓఉడు మావుడి రుంగునాయుడు, తహశీల్దార్ ఆవాల సూర్యనారాయణ, ఎంపిడిఓ సూర్యనారాయణ పాల్గొన్నారు.

# అసంపూర్తిగా కల్వర్టు పనులు



వేపాడ, జూలై 25 ప్రభాతవార్త

మండలంలోని అతి ప్రదానమైన సోంపురం -ఆనందపురం ఆర్.అండ్.బి రహదారిలో అసంపూర్తిగా కల్వర్టు పనులు ఆగిపోవడంతో వాహన చోదకులు అనేక అవస్థలు పడుతున్నారు. ఈ రోడ్డులోని భర్తవానిపాలెం గ్రామానికి సమీపంలోని పాపమ్మ చెరువు వద్ద ఎం.సింగవరం చెరువులోకి వెళ్ళే గెడ్డపై నిర్మిస్తున్న శ్లాబ్ కల్వర్టు పనులు పూర్తి కాపోవడంతో రాకపోకలకు ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు ఈ గెడ్డ పొంగి ప్రహిస్తుండటంతో డైవర్షన్ రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయింది. శ్లాబ్ కల్వర్టు పనులు పూర్తి కాకపోవడం డైవర్షన్ రోడ్డు ముంపునకు గురికావడంతో ఆటోలు బైకుల రాకపోకలు దాదాపుగా స్తంభించాయి. దాంతో కూలీలు,రైతులు ఉద్యోగులు, ఇతర వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి శ్లాబ్ కల్వర్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, తక్షణమే రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలుతీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల చలో కలెక్టరేట్



లక్కవరపుకోట, జూలై 25 ప్రభాతవార్త

జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న బోజన కార్మికుల జూలై 31న తమ సమస్యలు పరిష్కారం కోరుతూ చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిఐటియు మండల అధ్యఓఉడు తరిని వెంకటరమణ తెలిపారు. మంగళవారం చలో కలెక్టరేట్ గోడ పత్రికను ఆయన మధ్యాహ్న బోజన కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా మధ్యాహ్న భోజన కార్మికులు పని చేస్తున్నారని వీరిని కార్మికులుగా గుర్తించి పది వేల జీతం ఐదోతేదీలోపు ఇవ్వాలని రషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలల్ని మూసిస్తే వీరు ఉపాధి కోల్పోతున్నందున వీరికి ఉద్యోగ భద్రత, బీమా భద్రత కల్పించాలని గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, 12 నెలలు వేతనాలు ఇవ్వాలని తదతర సమస్యల పరిష్కారం కోసం కార్మికులు చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నారని తెలిపారు.

# గ్రామ సచివాలయ వ్యవస్థతో సుపరిపాలన

## ఎంఎల్ఎ కడుబండి శ్రీనివాసరావు



కొత్తవలస, జూలై 25 ప్రభాతవార్త

గ్రామ సచివాలయ వ్యవస్థతో సుపరిపాలన అందుతున్నదని శృంగవరపుకోట ఎంఎల్ఎ కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట నియోజక వర్గ పరిధిలోని కొత్తవలస-4 గ్రామ సచివాలయ భవనాన్ని ఎంఎల్ఎ కడుబండి మంగళవారం లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు.అలాగే జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని పలువురుకి సర్టిపికేట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ కడుబండి మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ తో పరిపాలక కొత్త రూపును సంతరించుకున్నదని అన్నారు. సచివాలయ వ్యవస్థతో పాటు వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ రెండు వ్యవస్థల ను ప్రజలు సది వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.అలాగే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలు అందించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎలమంచిలి నియోజక వర్గ ఇన్‌చార్జ్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం,వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, పిఎసిఎస్ చైర్మన్ శివ, ఎంపీపీ గోపమ్మ, ఎంపిటిసీలు బాబీ, పెదిరెడ్ల అనూష, బొంతల వెంకటరావు,వై.మాధవరావు, పిఎస్ఎన్ పాత్రుడు,రమణ పాత్రుడు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

# మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

నెల్లిమర్ల, జూలై 25 ప్రభాతవార్త

నెల్లిమర్లలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో 4 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరం సిఇసిలో 60 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆ కళాశాల ప్రిన్సిపాల్ కె.ఉషారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్‌లో జాయిన్ కాగోరు వారు 2022-23 సంవత్సరంలో పదో తరగతిలో రెగ్యులర్ విద్యార్థులుగా పాసై ఉండాలని, 5వ తరగతి, ఇంటర్ లో చేరేందుకు ఆసక్తితో ఉన్న విద్యార్థినులు ఆదార్, కులధృవీకరణపత్రం, ఆదాయ ధృవీకరణ పత్రాలతో ఈ నెల 27వ తేదీలోగా కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు.

# కలమటపై మండిపడిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెళియాపుట్టి, జూలై 25 ప్రభాతవార్త

చరిత్ర మర్చిపోయి ఏ పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచారో ఆ పార్టీకి ద్రోహం చేసి ఈ రోజు నీతులు చెబుతున్నావా అని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణపై ఎమ్మెల్యే రెడ్డి శాంతి మండిపడ్డారు. మెళియాపుట్టి మండలంలోని పెద్దపద్మాపురం సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సురక్షపై ప్రజలకు జరిగిన లబ్ధిని వివరించారు. మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా వ్యక్తిగత దూషణలకు దిగజారి ప్రవర్తిస్తున్న మాజీ ఎమ్మెల్యే కలమటకు సిగ్గుండాలని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో మీరు చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు? స్వలాభం కొరకు పార్టీలు మారి ఇసుక దందాలు చేసుకుని అభివృద్ధిని గాలికి వదిలేసిన మీరు ఈ రోజు పాతపట్నం నియోజకవర్గం ప్రజల సుభిక్షం కోసం మాట్లాడే అర్హత కలిగి ఉన్నారా?అని వ్యాఖ్యానించారు. హిరమండలం వంశధార నిర్వాసితులకు అన్యాయం చేసి వారి సొమ్ములను కాజేసిన పాపం ఊరికే పోదని విమర్శలు గుప్పించారు. జగనన్నకి పాతపట్నం ప్రజలకు వెన్నుపోటు పొడిచిన నువ్వు పాతపట్నం ప్రజలకు మంచి చేస్తావా అని ప్రశ్నించారు? అన్‌పార్లమెంటరీ భాషలో మాట్లాడుతూ మహిళా ఎమ్మెల్యేకు కనీస గౌరవం లేని మాటలతో ప్రెస్ ముందుకు వస్తే గొప్ప అనిపించుకుంటారని అనుకుంటున్నారా మహిళలను గౌరవించడం తెలుగుదేశంపార్టీలోనే లేదని అన్నారు. మీ ప్రవర్తన శైలిని పాతపట్నం ప్రజలు గమనిస్తూనే ఉన్నారని రానున్న ఎన్నికల్లో ఇంటికి పంపడానికి సిద్ధమయ్యారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఉదయ్‌కుమార్, జెడ్పీటీసీ గూడ ఎండయ్య, పెద్దపద్మాపురం సర్పంచ్ మాలతి జయలక్ష్మి, పద్ద సర్పంచ్ రామచంద్ర మజ్జి, స్థానిక ఎంపీటీసీ ఉర్లాన హంసమ్మ అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేత



కోటబొమ్మాళి, జూలై 25 ప్రభాతవార్త

న్యూఢిల్లీలో శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడుతో కలిసి కేంద్ర వెనుకబడిన వర్గాలు సామాజిక అభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ వీరేంద్రకుమార్‌ను పలువురు కులసంఘం నాయకులు పార్లమెంట్‌లో మంగళవారం వినతిపత్రం అందజేశారు. కళింగ వైశ్య సొండి, శిష్టకరణ మరియు అరవల కులస్తులకు అమలవుతున్న బీసీ రిజర్వేషన్‌ను కేంద్రం జాబితాలో అమలు చేయాలని కోరుతూ ఆయా సంఘాల ప్రతినిధులు కోరారు. రిజర్వేషన్ల అంశాలపై వివరంగా కేంద్ర మంత్రితో చర్చించారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ల సాధనకు తన శక్తి మేరకు కృషి చేస్తానని పార్లమెంట్ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళింగకోమటి బిసి సాధికార సమితి టీడీపీ కన్వీనర్ బోయిన గోవిందరాజులు, పీవీరమణ, డబ్బీరు శ్రీనివాస్, కిరణ్, రత్నాల కాశీవిశ్వనాథ చౌదరి, బెహరా రాజారావులు ఉన్నారు.

# 250 ఎకరాలు నీటి మునక



హిరమండలం, జూలై 25 ప్రభాతవార్త

మండల కేంద్రమైన హిరమండలం మేజర్ పంచాయతీలోని కోరాడ రెవెన్యూ గ్రూపులో శుభలయ గ్రామ పొలిమేరల్లోని పంట భూములుల్లో గత రెండు రోజులుగా కురిసన భారీ వర్షాలకు సుమారు 250 ఎకరాల వరకు వరినాట్లు నీట మునిగాయి. దీంతో రైతులు భారీగా నష్టపోయారు. ఈ విషయంపై పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదేశాలు మేరకు హిరమండలం మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వెంకట రామకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ ఎ.వి.సురేష్ వ్యవసాయాధికారి సంధ్య, హిరమండలం సచివాలయం 3 అగ్రికల్చర్ అధికారి మధు, గ్రామ రైతులు సుంకర మురళిరావు, సాహుకారి రమణ, కొర్ను మన్మధరావు, పిన్నింటి రామారావు, బెవర సోమేశ్వరరావు, తామాడ రామారావు, కొంత మంది రైతులు కలిసి ముంపు ప్రాంతం దగ్గర ఉన్న మునిగిన పొలాలను మంగళవారం పరిశీలన చేశారు. ఈ పొలాలు యొక్క నష్టపరిహారాన్ని సంబంధించిన అధికారులకు తెలియజేస్తానని మండల వ్యవసాయాధికారిణి బి.సంధ్య తెలిపారు.

# పోరాటాలే పరిష్కార మార్గాలు



పాతపట్నం, జూలై 25 ప్రభాతవార్త

దళిత డప్పు కళాకారుల సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలే శరణ్యమని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తా ంద్ర ప్రకాష్ అన్నారు. పాతపట్నంలోని బిసి సామాజిక భవనంలో దళిత డప్పు కళాకారుల సంఘం నిర్వహిస్తున్న రెండు రోజుల అధ్యయన తరగతుల ప్రారంభ సభలో తాండ్ర ప్రకాష్ మాట్లాడారు. తొలుత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి డికెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గణేష్ పూలదండతో నివాళులు అర్పించారు. ఎపిటిఎఫ్ సీనియర్ నాయకులు ప్రకాశం తరగతులను తన ప్రసంగం ద్వారా ప్రారంభించారు. అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, ఎఐకె యంఎస్ రాష్ట్ర నాయకులు పి.ఈశ్వరరావు, కృష్ణమూర్తి పలు సామాజిక అంశాలపై మాట్లాడారు. దేశంలో భూమి సమస్యకు పరిష్కారం లభించకుండా వ్యవస్థలో మార్పు సాధ్యపడదని, భారతదేశాన్ని పట్టి పీడిస్తున్న భూస్వామ్య, సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం సాగాలని వారన్నారు. ఈ సమావేశంలో డికెఎస్ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు ఎన్.సంజీవ్ అధ్యక్ష వహించారు. అరుణోదయ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయలక్ష్మి, డికెఎస్ నాయకులు మీసాల వెంకటరావు, అప్పలస్వామి, భాస్కరరావు తదితరులు మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా దళిత డప్పు కళాకారులు అధ్యయన తరగతుల్లో పాల్గొన్నారు.

# సన్యాసిరావు సేవలు అమోఘం

బూర్జ, జూలై 25 ప్రభాతవార్త

బూర్జ మండలం ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు గిరిజన గ్రామాల్లో చేసిన సేవలు అమోఘమని ఐఎఫ్ఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి, నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ గోపాల్ చేతుల మీదుగా మంగళవారం విజయవాడలో నూక సన్యాసిరావుకు మన్యం సహజ ఉత్పత్తిదారుల కంపెనీకి 42వ నాబార్డు ఫౌండేషన్‌డే సందర్భంగా ఉత్తమ రాష్ట్రస్థాయి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ అవార్డును అందించారు. ఈ సందర్భంగా వారు అవార్డు గ్రహీతకు అభినందించారు. ఆయనే చేసిన సేవలను కొనియాడారు. అవార్డు గ్రహీత నూక సన్యాసిరావు మాట్లాడుతూ మన్యం సహజ ఉత్పత్తిదారుల కంపెనీ 2017లో ప్రారంభించి 151 మంది రైతుల వాటాదారులతో సీతంపేట మండలంలో 70 గ్రామాల్లో పని చేసి నేటికి మూడు కోట్ల రూపాయల వ్యాపారాన్ని చేయడం జరిగిందన్నారు.ఈ అవార్డుకు ఎంపిక కావడానికి సహకరించిన శ్రీకాకుళం నాబార్డ్ డిడిఎం కుప్పిలి వరప్రసాద్, మన్యం జిల్లా డిడిఎం తుపాన్ నాగార్జునలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# నాటుసారా అక్రమ రవాణా చేస్తుండగా పట్టుకున్న పోలీసులు



పాచిపెంట, జూలై 25 ప్రభాతవార్త

మండలంలో పి.కోనవలస జాతీయ రహదారిలో గల కోనవలస తనిఖీ కేంద్రం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మంగళవారం వేరే సమయంలో ఒక కారు స్కూటీతో నాటుసారా అక్రమ రవానా చేస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం ఒడిసా పొట్టంగి వైపు నుంచి వస్తున్న ఒక మారుతి డైజర్ కారులో ఇద్దరు వ్యక్తులు నాటుసారా తరలిస్తుండగా వెయ్యిప్యాకెట్లు నాటుసారా సుమారు 50లీటర్లు స్కూటీపై 45 ప్యాకెట్లతో ఇద్దరు నాటు సారాతో పోలీసులకు పట్టుబడినట్లు వీరి ఇరువురి ఒడిసా రాష్ట్రం లావుడి గ్రామానికి చెందిన వారని ఎస్.ఐ తెలిపారు. మంగళవారం తనిఖీల్లో పట్టుబడిన సుజుకి డిజైర్ కారు,స్కూటీని సీజ్ చేసి ఈ నలుగురిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్.ఐ పక్రుద్దీన్ తెలిపారు.

# జగనన్న సురక్ష కార్యక్రమంపై సమీక్ష సమావేశం



నందిగాం, జూలై 25 ప్రభాతవార్త

నందిగాం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం నందిగాం 1, 2 దిమ్మిడిజోల సచివాలయాల పరిధిలోని వాలంటీర్లు సచివాలయ సిబ్బందితో ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి జగనన్న సురక్ష కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివప్రసాద్, పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావుయాదవ్,జెసిఎస్ మండల కన్వీనర్ జడ్యాడ జయరాం, దీనబందుపురం సర్పంచ్ మడపాల సంజీవరావు, ఎంపీటీసీ సభ్యులు అంబోడి విష్ణు, వైస్ ఎంపీపీ ప్రతినిధి ఆర్.కూర్మారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# సమగ్ర ఓటరు సర్వే



కోటబొమ్మాళి, జూలై 25 ప్రభాతవార్త

మండలం కురుడు పంచాయతీలోని పాకివలస గ్రామంలో సమగ్ర ఓటరు సర్వే కార్యక్రమం మంగళవారం కూడా కొనసాగింది. 18 సంవత్సరాలు నిండిప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో చేరవచ్చని మృతి చెందిన వారి ఓట్లు తొలగింపు ఈ నెల 21 నుంచి ఆగస్టు 21 వరకు ఇంటింటా వెళ్లి బూత్‌స్థాయి అధికారి సర్వే ఓటర్ల జాబితాలో రెండుసార్లు నమోదు, నకిలీ ఓట్లు ఉన్నట్లయితే గుర్తిస్తారు. తదితర విషయాలు సమగ్రంగా పరిశీలన చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రతినిధి దండాసి సింహాచలం ఉన్నారు.

# అందుబాటులో ఎరువులు

కోటబొమ్మాళి, జూలై 25 ప్రభాతవార్త

కోటబొమ్మాళి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో (పిఎసిఎస్)లో యూరియా మరియు డిఏపి ఎరువులు అందుబాటులో ఉన్నాయని పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి ఒక ప్రకటనలో తెలిపారు. ఎరువులు కావల్సిన రైతులు ఆధార్‌కార్డు జిరాక్స్, 1బి జిరాక్స్ తీసుకుని కార్యాలయానికి రావాలని ఆయన కోరారు.

# పూడికపోయిన వంశధార కుడికాలువ

నందిగాం, జూలై 25 ప్రభాతవార్త

మండలంలో ప్రవహిస్తున్న వంశధార కుడికాలువ సుమారు 12వేల ఎకరాలకు సాగునీరు అందించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. అయినప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో కాలువలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు తొలగించకపోవడం వల్ల ఎగువ నుంచి వచ్చే నీరు ప్రవాహం తగ్గుతుంది. దీని వలన దిగువ ప్రాంత రైతులు తీవ్ర నిరాశ చెందాల్సి వస్తుంది. గత ఏడాది కూడా సరైన సమయానికి నీరు అందకపోవడంతో పంట దిగుబడి చాలా తక్కువ వచ్చిందని రైతులు తెలిపారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి కాలువలో పిచ్చిమొక్కలు తొలగించాల్సిందిగా పలువురు రైతులు అధికారులకి మొర పెట్టుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఆనందపురం సర్పంచ్ ప్రతినిధి రోణంకి ధర్మారావు అధికారులను కోరారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



జలుమూరు, జూలై 25 ప్రభాతవార్త

మండలంలో శ్రీముఖలింగం, తిమడాం సచివాలయాలకు సంబంధించి జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. శ్రీముఖలింగంలో ఎంపిడిఓ ఎల్.వి.అప్పారావు, తిమడాంలో ఎమ్మార్వో బి.సత్యం ఆధ్వర్యంలో జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇచ్చేందుకు అవసరమైన పత్రాలను అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమని అన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థతో ప్రజల ముంగిటకే సేవలు అందుతున్నాయని అన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సచివాలయ వ్యవస్థతో ప్రతి గడపకు చేరవేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. జగనన్న సురక్ష కా ్యంపులో 11 రకాల సేవలకు సంబంధించిన పత్రాలను ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వానగోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, శ్రీముఖలింగం, తిమడాం సర్పంచ్‌లు తమన్నగారి సతీష్, వెలమల సత్యవతి, ఎంపీటీసీ కరుకోల హరిప్రసాద్, ప్రత్యేక సలహాదారు విఠల్‌రావు, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు దామ మన్మధరావు, చల్లవానిపేట పిఎసిఎస్ అధ్యక్షులు రాజప్పలనాయుడు, నాయకులు నేతాజీ, విజయ భారతి, పిఎసిఎస్ డైరెక్టర్ బసవ రమణమూర్తి, అధికారులు డీటీ శ్రీనివాసరావు, ఇఓపిఆర్‌డి ఉమా మహేశ్వరరావు, మండల ఇంజనీర్ శ్రీధర్, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ చైతన్య, ఎఓ సురేష్, ఎపిఓ సోమేశ్వరరావు, జనార్ధనరావు, ఆర్ఐ సతీష్, హౌసింగ్ ఎఇ ప్రసాదరావు, ఎఇ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఎర్రముక్కాం వాసికి ఉత్కృష్ట సేవా పతకం

సోంపేట, జూలై 25 ప్రభాతవార్త

చత్తీస్‌ఘడ్ రాష్ట్రం అంబికాపూర్‌లో గత 22 సంవత్సరాలుగా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా ఉత్తమ సేవలందిస్తున్న బైపల్లి పాపారావుని భారతీయ రైల్వే అందించే ఉత్కృష్టసేవా పతకానికి ఎంపికయ్యారు. బిలాస్పూర్‌లో ఐసి (ఆర్పిఎఫ్, ఎస్ఈసి రైల్వే బిలాస్‌పూర్) మునవార్ ఖుర్షీద్ చేతుల మీదుగా పతకాన్ని అందుకున్నారు. 2001వ సంవత్సరంలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ డిపార్ట్‌మెంట్‌లో చేరిన పాపారావు ప్రస్తుతం అంబికాపూర్‌లో విధులు నిర్వహిస్తున్నారు. గతంలో నాగ్‌పూర్, బిలాస్‌పూర్ స్టేషన్‌లలో విధులు నిర్వహించారు. పాపారావుది పుట్టిన ఊరు ఎర్రముక్కాం అయినప్పటికీ తన తండ్రి ఉద్యోగరీత్యా చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బిలాస్‌పూర్‌లో రైల్వే డిపార్ట్‌మెంట్‌లో పని చేసి స్థిరపడ్డారు. విషయం తెలిశాక కటుంబ సభ్యులతో పాటు సర్పంచ్ బైపల్లి ఈశ్వరి, ఉపసర్పంచ్ చీకటి అశోక్, ఎంపీటీసీ పుక్కల్ల సరోజిని, యువజన సంఘం, గ్రామస్తులు అభినందించారు.



# అతి వ్యాయామం అనర్థమే..

వ్యాయామాలు చేయడం వల్ల ఆరోగ్యంగా, దృఢంగా మారతామని తెలుసు. అయితే అతి దేనికైనా అనర్థమే. దీన్ని గుర్తించక కొందరు.. మితిమీరి కసరత్తులు చేస్తుంటారు. అవసరానికంటే ఎక్కువగా శ్రమపడి పోతుంటారు. మరి ఆ విషయాన్ని ఎలా గుర్తించాలి తెలుసుకుందాం..

- రోజూ గంటలు గంటలు వ్యాయామం చేసి.. ఆ తర్వాత నిస్సత్తువతో మంచానికో, కుర్చీకో పరిమితం అవుతున్నారా? ఏ చిన్న పని చేయాలన్నా కండరాల నొప్పులూ.. ఇతరత్రా నిరాసక్తతో ఇబ్బంది పడుతున్నారా? అయితే మీ వ్యాయామ ప్రణాళికను సరిచూసుకోండి.



- సైక్లింగ్, స్విమ్మింగ్, నడక, పరుగు వంటి ఏరోబిక్ వ్యాయామాలు చేస్తున్నప్పుడు..ఆ కాసేపు ఆయాసంగా అనిపించినా వెంటనే ఉత్సాహం వచ్చేస్తుంది. చెమట పట్టిన శరీరం గాలిలో తేలిపోతున్నట్టు తేలిగ్గా అనిపిస్తుంది. అలాకాకుండా మీ శరీరం మీకు భారంగా అనిపిస్తోందా? అయితే మీరు అవసరానికిమించి శ్రమపడుతున్నారనే అర్థం. ఇలాంటప్పుడు ముందు మరింత ఎక్కువ ప్రొటీన్ ఆహారాన్ని తీసుకోవడానికి ప్రయత్నించండి. అప్పటికీ సమస్య అదుపులోకి రాకపోతే..మీ వ్యాయామ సమయాన్ని కుదించుకోవాల్సిందే..
- సాధారణంగా వ్యాయామాల వల్ల ఉత్పత్తయ్యే ఎండార్ఫిన్స్ మనసుని రోజంతా ఉత్సాహంగా ఉండేలా చూస్తాయి. అలాకాకుండా ఆకారణంగా ఏదో ఆందోళనా, వ్యాకులతా, ఒత్తిడీ వంటి సమస్యలు కనిపిస్తే.. మీ వ్యాయామ తీరుని సమీక్షించుకోండి.
- మీ శరీరానికి సరిపోయే వ్యాయామం గాఢమైన నిద్రనిస్తుంది. కానీ అతి వ్యాయామం వల్ల కలత నిద్రే మిగులుతుంది. శరీరం నుంచి చెమట రూపంలో అతిగా గ్లూకోజ్ పోవడమూ కారణమే!
- ఆకస్మాత్తుగా మూత్రం రంగు కాస్త ఎర్రగా మారినట్టు అనిపిస్తోందా? ఇందుకూ మీరు గంటల తరబడి చేసే కసరత్తులే కారణం కావొచ్చు. ఈ పరిస్థితి ఒక్కోసారి డీహైడ్రేషన్ సమస్యకు దారి తీయొచ్చు. లేదంటే అంతర్గత రక్తస్రావాలూ జరగొచ్చు. ఇలాంటప్పుడు వైద్యులను సంప్రదించడమే మేలు. ❑

**ఆఫీసులో, ఇంట్లో బాధ్యతల్ని నిర్వర్తించే క్రమంలో మహిళలు పూర్తిగా అలసిపోతుంటారు. తిరిగి శరీరం ఉత్తేజితమవ్వాలంటే. విశ్రాంతి తీసుకోవడమే కాకుండా. మీ కోసం మీరు ఈ పనులు చేసి చూడండి. అంటున్నారు మానసిక నిపుణులు. అవేంటంటే..**

**మనసు విప్పి చెప్పండి..** ఇబ్బందుల్లేని జీవితం ఉండదు. అలాగని ప్రతిదీ మనసులో పెట్టుకుని బాధపడన్కర్లేదు. కొన్నిసార్లు మనకున్న సమస్యను మనసుకి నచ్చిన వారితో పంచుకుంటేనే పరిష్కారం సాధ్యమవుతుంది. ఇలా మీ భావాలను స్వేచ్ఛగా పంచుకోగలిగేవారితో మాట్లాడి చూడండి.

# విశ్రాంతి పొందడానికి దారుంది ..

**ధ్యానం చేస్తే :** మనసులో అలజిడి, ఒత్తిడి, విసుగు వంటివి కనిపిస్తుంటే.. ధ్యానం మనసుకెంతో హాయినిస్తుంది. శారీరకంగా ఉపశమనం కలిగిస్తుంది. ఇందుకోసం సుఖాసనంలో కూర్చుని, ఎడమచేతిని ధ్యాన ముద్రలో ఉంచి కుడి చేత్తో శ్వాసను నిలపడం, వదలడం చేయండి. పచ్చని చెట్ల మధ్య కూర్చుని చేస్తే ప్రాణవాయువు బాగా అంది ఆందోళన తగ్గుతుంది. ప్రతికూల ఆలోచనలు పోతాయి.



**ఆరోమా థెరపీ :** విశ్రాంతి పొందేందుకూ, మెదడుకు సాంత్వన అందించేందుకూ ఈ థెరపీ సాయపడుతుంది. గోరువెచ్చని నీటిలో రెండు చుక్కల లావెండర్ నూనెని కలుపుకొని స్నానం చేయండి. లేదంటే ఆరోమానూనెలతో తయారుచేసిన కొవ్వొత్తుల్ని ఇంట్లో వెలిగించుకోవచ్చు. ఇవన్నీ ఓ ఒత్తిడిని తీసి పారేసేవే.

**నువ్వేస్తే పోలా :** నవ్వు అనేక రోగాలకు మంచు అంటే నమ్ముతారా? ఇప్పటికే అనేక అధ్యయనాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. హాయిగా నవ్వడం వల్ల ఒత్తిడి స్థాయులు చాలా సులువుగా అదుపులోకి వస్తాయి. కామెడీ షో, హాస్య కథలు, సినిమాలు..ఇలా మీకు నవ్వు తెప్పించే విషయాల్లో కాస్త మునిగి తేలండి. మిమ్మల్ని మీరే మర్చిపోతారు. ఒత్తిడి దూరమవుతుంది.

**వ్యాయామం :** ఈ ఫలితాలు అందడానికి కేవలం మారథాన్‌లో పరుగెత్తాల్సిన అవసరమే లేదు. మీకు తోచిన వ్యాయామం దేన్నయినా చేయొచ్చు. దానివల్ల ఫీల్‌గుడ్ రసాయనాలు విడుదల అవుతాయి. ముఖ్యంగా శరీరం మొత్తాన్ని కదిలిస్తూ బ్రిస్క్‌వాక్ చేయొచ్చు.❑



# మహిళల సమస్యలకు సహజసిద్ధ పరిష్కారం..

**ఇంటి పనులు, ఆఫీస్ బాధ్యతలతో.. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే తీరిక కూడా దొరకదు చాలమందికి. దీనికి తోడు నెలసరి, గర్భధారణ, ప్రసవానంతరం, మెనోపాజ్..తదితర దశల్లో తలెత్తే శారీరక, మానసిక సమస్యలు మరో సవాలు. ఇక వీటి నుంచి బయటపడేందుకు రోజుల తరబడి మందులు వాడలేం.. నెలల కొద్దీ ఆహార పద్ధతుల్ని పాటించే ఓపికా ఉండదు. స్వీయానుభవంతో ఇలాంటి సమస్యల్ని గుర్తించిన రిచా.. సుళబమైన పద్ధతుల్లో, ఒకే వేదికగా వీటికి పరిష్కారం చూపాలనుకుంది. ఈ ఆలోచనతోనే కార్పొరేట్ కెరీర్‌కు స్వస్తి చెప్పి.. వ్యాపారవేత్తగా మారిన ఆమె.. సహజసిద్ధమైన పద్ధతుల్లోనే మహిళలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని చేరువ చేయడానికి ప్రయత్నిస్తోంది. మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏ బాధ్యతనైనా సమర్థంగా నిర్వర్తించగలుగుతారు. అందుకే ముందు వారు తమ ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్య మివ్వాలం'టోన్న రిచా.. తన వ్యాపార ప్రయాణం గురించి ఏం చెబుతున్నారో తెలుసుకుందాం..**

రిచా పెండేక్‌ది ఢిల్లీ. ఎంబిఎ కోసం ముంబయి వచ్చిన ఆమె.. పెళ్లి తర్వాత ఇక్కడే సెటిలయ్యారు. చదువు పూర్తయ్యాక కార్పొరేట్ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె.. 12 ఏళ్ల పాటు విభిన్న హోదాల్లో పనిచేశారు. 'నాది వ్యాపార నేపథ్యం ఉన్న కుటుంబం.. అయినా నేను ఈ రంగంలోకి రావాలని కానీ, వస్తానని కానీ ఎప్పుడూ అనుకోలేదు. కార్పొరేట్ రంగంలోనే అంచెలంచెలుగా ఎదిగి సిఇఓ స్థాయికి చేరుకోవాలని కలలు కనేదాన్ని.. అంటున్న రిచా.. అనుకోకుండా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టారు.

**అడుగడుగునా ప్రోత్సహించే వారే...** తన తల్లిదండ్రులకు రిచా ఒక్కర్తే కూతురు. దాంతో అల్లారుముద్దుగా ఆమెను పెంచారు. అన్ని విషయాల్లోనూ ప్రోత్సహించేవారు. ఇక భర్త, అత్తమామలు కూడా ఇలాంటి వారే దొరకడం తన అదృష్టమంటున్నారామె. మనలోని తపనకు కుటుంబ ప్రోత్సహం తోడైతే ఏదైనా సాధించగలం. ఈ విషయంలో నేను చాలా అదృష్టవంతురాలిని, అమ్మానాన్నలతో పాటు అత్తమామలు, భర్త కూడా నన్ను ప్రోత్సగించే వారే దొరికారు. ఇక నేను అమ్మనయ్యాక మా అత్తయ్య నాతో ఓ మాట అంది ఇంత చదువు చదివి ఇంట్లో కూర్చోవడ మెందుకు? బేబీని నేను చూసుకుంటా.. నువ్వు నీ కెరీర్‌పై దృష్టి పెట్టు అని! ఆ మాటలు నాలో సరికొత్త ఉత్సాహం నింపాయి. ఆ తర్వాత తిరిగి కార్పొరేట్ ప్రపంచంలోకి అడుగుపెట్టా.. అంటోందామె.

**వాళ్ల సమస్యలు చూశాక...** ఇలా 12 ఏళ్ల పాటు ఈ రంగంలో పనిచేసిన ఆమె.. ఎంత బిజీగా ఉన్నా.. తన ఆరోగ్యంపై దృష్టి పెట్టేది. ముఖ్యంగా పోషకాహారానికి సంబంధించిన విషయాలు తెలుసుకోవడమన్నా. వాటి గురించి ఇతరులకు వివరించడమన్నా ఆమెకు మక్కువ ఎక్కువ. ఇలా తన కెరీర్‌లో భాగంగా ఎంతోమంది సహోద్యోగుల జీవనశైలిని దగ్గర్నుంచి గమనించింది రిచా. ఈ క్రమంలో వారు తమ ఆరోగ్యాన్ని, ఇతర పనుల్ని బ్యాలన్స్ చేసు కోలేకపోవడం. ఫలితంగా పలు అనారోగ్యాలకు గురవడం.. గుర్తించింది. మరోవైపు నెలసరి దగ్గర్నుంచి గర్భధారణ, ప్రసవానంతరం, మెనోపాజ్.. వంటి దశల్లో మహిళలు ఎదుర్కొనే శారీరక, మానసిక సమస్యల్ని స్వీయానుభవంతో తెలుసుకుంది. అప్పుడే వీటికి పరిష్కారం చూపాలన్న ఆలోచన వచ్చిందంటోంది రిచా. 'చాలామంది మహిళలు ఇంటి బాధ్యతలపై పెట్టినంత శ్రద్ధ తమ ఆరోగ్యంపై పెట్టరు. ఫలితంగా వివిధ రకాల అనారోగ్యాల బారిన పడుతుంటారు. మా ఇంట్లో ఆడవాళ్ల సంఖ్య ఎక్కువ! దీంతో ఇలాంటి అనుభవాలు నేను ప్రత్యక్షంగా చూశాను. ఇక నేను పనిచేసే చోట నా కొలీగ్స్‌లో చాలామంది ఇలాంటి సమస్యలే నా దృష్టికి తెచ్చేవారు. మరోవైపు నా ప్రెగ్నెన్సీ, ప్రసవానంతర సమయాల్లోనూ కొన్ని సమస్యలు నాకు సవాలు విసిరాయి. ఇవన్నీ ఆలోచిస్తున్నప్పుడే ఎలాగైనా వీటన్నింటికీ సమాధానం చూపాలనిపించింది. మహిళల్లో వివిధ దశల్లో తలెత్తే సమస్యలకు విరుగుడుగా ఓ వ్యాపారం ప్రారంభించాలన్న ఆలోచన చేశాను. ఇదే 2019లో నా భర్తతో కలిసి న్యూట్రిజో అనే సంస్థను ప్రారంభించేందుకు కారణమైంది అంటోందీ టెకీ.

**స్ట్రిప్స్. బార్స్ రూపంలో....** నెలసరి దగ్గర్నుంచి గర్భధారణ. ప్రసవానంతరం, మెనోపాజ్..దాకా ఆయా సమస్యల్ని బట్టి పోషకాలతో కూడిన సహజసిద్ధమైన స్ట్రిప్స్, బార్స్, బైట్స్ తయారుచేస్తున్నారు రిచా. మా ఉత్పత్తుల తయారీలో వాడే ప్రతి పదార్థం ప్రయోగశాలల్లో పరీక్షించాకే. ఎఫ్ఎస్ఎస్ఎఐ ఆమెదం పొందాకే ఉపయోగిస్తుంటాం. నెలసరి నొప్పిని నివారించే ఓరల్ స్ట్రిప్స్, తల్లిపాల ఉత్పత్తికి తోడ్పడే లాక్టో బార్స్/బైట్స్, గర్భిణిగా ఉన్నప్పుడు వేవిళ్లకు పరిష్కారంగా ఓరల్ స్ట్రిప్స్, గర్భిణులకు పోషకాలతో కూడిన స్ట్రిప్స్, మహిళల చర్మ-కేశ సౌందర్యాన్ని ఇనుమడించే బార్స్, వంటి ఉత్పత్తులు ప్రస్తుతం మా వద్ద లభిస్తున్నాయి. వీటన్నింటి లోకెల్లా లాక్టో బార్స్‌కి ఎక్కువ డిమాండ్ ఉంది. డేట్స్, మెంతులు, క్రాన్‌బెర్రీ, అలీవ్ గింజలు మునగాకులు, బఠానీ.. వంటి సహజ పదార్థాల్ని ఈ బార్స్ తయారీలో వాడతాం. అలాగే ఇతర ఉత్పత్తుల్లోనూ పూర్తిగా సహజసిద్ధంగా దొరికే పదార్థాల్నే ఉపయోగిస్తాం. ఇక వీటి తయారీలో కృత్రిమ రంగులు, ప్రిజర్వేటివ్స్, షుగర్స్, వంటివేవీ ఉండవు. కాబట్టి ఇవి వంద శాతం సహజసిద్ధమైనవి. అలాగే తయారీ దగ్గర్నుంచి ప్యాకింగ్ దాకా మేం ఉపయోగించే నానోటెక్నాలజీ వల్ల పదార్థాల ఎక్కువ కాలం నిల్వ ఉండడంతో పాటు.. 40 సెకన్ల లోపే వాటిలోని పోషకాల్ని శరీరం గ్రహించగలదు.. అని చెప్పుకొచ్చిందామె.

**విదేశాలకూ విస్తరిస్తా...** ప్రస్తుతం తన ఉత్పత్తుల్ని తన వెబ్‌సైట్‌తో పాటు ప్రముఖ ఈ-కామర్స్ వెబ్‌సైట్స్‌లోనూ విక్రయిస్తోన్న రిచా.. స్థానికంగా పలు ఆస్పత్రులతోనూ భాగస్వామ్యం కుదుర్చుకుంది. త్వరలోనే నా వ్యాపారాన్ని యుఎఇ, సింగపూర్, వంటి దేశాలకూ విస్తరించాలనుకుంటున్నా. అలాగే రొమ్ముక్యాన్సర్, పిసిఓఎస్.. తదితర సమస్యలకూ సహజసిద్ధమైన పరిష్కారాలు చూపే దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి. మహిళలకు సంబంధించిన ప్రతి ఆరోగ్య సమస్యకూ సులభమైన, సహజసిద్ధమైన పరిష్కార మార్గాలు కనుకుంటూ, విశ్వసనీయమైన బ్రాండ్‌గా ఎదగడమే నా లక్ష్యం. ❑

## చెలి చిట్కా

వేపుడు పులుసు.. కూర ఏదైనా ఉప్పు ఎక్కువైతే దానిలో పచ్చి ఉల్లిపాయ ముక్కలు వేయండి. పావు గంట తర్వాత వాటిని తీసేస్తే సరిపోతుంది. ❑

# క్యారెట్ కార్న్ బజ్జీ



వర్షాకాలంలో వేడివేడి బజ్జీలు తినడానికి ఎక్కువ ఇష్టపడుతుంటారు. చాలామంది. అయితే ఈసారి క్యారెట్ కార్న్ బజ్జీ ట్రై చేసి చూడండి. మరి ఆ తయరీ విధానమేంటో చూసేయండి..

**కావల్సినవి :** క్యారెట్-3 (పెద్దవి, గుండ్రంగా లేదా పొడవుగా కట్ చేసుకోవాలి), శనగపిండి-1 కప్పు, ఉప్పు, కారం-సరిపడా, కార్న్ పౌడర్-పావు కప్పు, బేకింగ్ సోడా -కొద్దిగా, నీళ్ల-తగినన్ని, నూనె - డీప్‌ఫ్రైకి సరిపడా..

**తయారీ విధానమిలా :** ముందుగా ఒక బౌల్‌లో శనగపిండి, కార్న్‌పౌడర్, ఉప్పు, కారం, గరంమసాలా, బేకింగ్ సోడా వేసుకుని.. కొద్దికొద్దిగా నీళ్ల పోసుకుంటూ ఉండలు లేకుండా, బజ్జీల పిండిలా పలుచగా కలుపుకోవాలి. అందులో క్యారెట్ ముక్కల్ని ఒకదాని తర్వాత ఒకటి ముంచి.. నూనెలో దీప్ ఫ్రై చేసుకుంటే సరిపోతుంది. ఈ బజ్జీలను వేడివేడిగా సాస్‌లో లేదా అల్లం చట్నీలో నంజుకుని తింటే రుచిగా ఉంటాయి. ❑

# కీళ్ల నొప్పుల నివారణ కోసం..

ఆర్థరైటిస్ సమస్య ఉన్నవారికి సహజంగానే ఎప్పటి కప్పుడు నొప్పులు వస్తుంటాయి. చలి కాలంలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. ఒకవేళ అధిక బరువు ఉన్నట్లయితే తగ్గడానికి ప్రయత్నిం చాలి.

- అలోవెరా (కలబంద)ను అనేక ఆయుర్వేద ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. అలోవెరాలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల అర్థరైటిస్ నొప్పులు తగ్గుతాయి. ఇందుకుగాను కొద్దిగా కలబంద గుజ్జును తీసుకుని నేరుగా సంబంధిత ప్రదేశంలో రాయాలి.
- శల్లకి అనే వృక్షానికి చెందిన జిగురుతో కీళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చు. ఇందులోనూ యాంటీ ఇన్ఫామేటరీ గుణాలు ఉంటాయి. దీన్ని తెలుగులో ధూపము, గుగ్గిల అని పిలుస్తారు. దీని జిగురును నిత్యం 1 గ్రాము మోతాదులో తీసుకోవచ్చు. దీని వల్ల కీళ్ల నొప్పులు తగ్గుతాయి. శల్లకి మనకు మార్కెట్‌లో ట్యాబ్లెట్లు, క్రీముల రూపంలోనూ లభిస్తుంది. 3. నీలగిరి ఆకుల తైలాన్ని 15 చుక్కల మోతాదులో తీసుకుని దానికి 2 టేబుల్ స్పూన్ల బాదం నూనె నొప్పిగా ఉన్న దగ్గర మాలిష్ చేయాలి కొంత వరకు రిలీఫ్ అవుతుంది. ❑



# సహజంగా వదిలించేద్దాం !

పిల్లలకు స్కూళ్లు మొదలయ్యాయి. ఉదయాన్నే మల్లె పూవుల పంపిస్తామా. సాయంత్రానికి మరకలతో వచ్చేస్తారు. వాటిని వదలగొట్టేసరికి మనకి నీరసం వస్తుంది. రసాయన ఉత్పత్తులు పిల్లలకు అలర్జీలకు కారణమవుతాయేమోనన్న భయం. ఈ సహజ చిట్కాలు ప్రయత్నించండి.

**బేకింగ్ సోడా..** పాఠశాలలంటే చదువే కాదు.. ఆటలు కూడా చెమటలు కక్కుకుంటూ వస్తారు కదా. దుమ్ముతో కలిసి దుస్తులు ఒకలాంటి వాసన వస్తాయి. వాటిని కొద్ది సేపు బేకింగ్ సోడా వేసిన నీటిలో నానబెట్టి ఉతకండి. వాసనతోపాటు దుమ్మూ వదులుతుంది.



**నిమ్మ..** చెమట కారణంగా తెల్ల షర్టుల చేతుల కింద పసుపు వర్ణంలోకి మారతాయి. బస్సు, స్కూల్లో, గ్రిల్స్ తుప్పు మరకల ప్రమాదం కూడా! ఈ రెంటికీ నిమ్మతో చెక్ పెట్టేయొచ్చు. దుస్తులు నానబెట్టే నీటిలో నిమ్మరసం పిండండి. కాసేపయ్యాక రుద్ది, జాడించేస్తే చాలు.

**డిస్టిల్డ్ వైట్ వెనిగర్..** దుస్తులు మెరవాలి. మెత్తగా, మృదువుగా ఉండాలని ఫ్యాబ్రిక్ సాఫ్ట్‌నర్లను వాడుతుంటాం కదా! బదులుగా జాడించే నీటిలో వెనిగర్‌ని కలపండి చాలు. పౌడర్..కూర, నూనె మీద పడేసుకున్నారా? ఆ మరకల మీద పౌడర్ లేదా మొక్కజొన్న పొడి చల్లి కొద్దిసేపు వదిలివేయండి. తర్వాత సబ్బుతో ఉతికితే తేలిగ్గా వదులుతాయి.

**పాలు..** స్కూలన్నాక ఇంకు మరకలు సరేసరి. ఒక పాత్రలో తగినన్ని పాలు తీసుకొని మరక వరకూ మునిగేలా ఉంచండి. కొన్ని గంటలు అలా వదిలేసి, తర్వాత ఉతికేస్తే సరి. ❑



# మార్గం చూపే మహాభారతం

స్థితిగతులనేవి విధివిధేయా లంటారు కొందరు. అదేంకాదు, అన్నీ మనచేతిలోనే ఉంటాయంటారు ఇంకొందరు ఏదీ మన అధీనంలో ఉండదు. అనుకుంటే అది నిరాశావాదం. అంతా మన సొంతమే అనుకుంటే అహంకారం, నిదానంగా ఆలోచిస్తే నిజమేంటో తెలుస్తుంది. అనాదిగా మనవాళ్లు సృష్టిరహస్యం తెలుసుకోవడానికి కృషి చేస్తూనే ఉన్నారు. ఆ మర్మం గ్రహించినవారు చీకూచింతా లేక నిశ్చింతగా ఉంటారు. అర్థంకాని సామాన్యులే సతమతమవుతుంటారు. సగటు మనిషికి చావుపుట్టుకల రహస్యం పట్ల ఆసక్తి లేకపోవచ్చు. చావు గురించి బెంగ లేకున్నా భయం లోలోపల బాధపడుతుంటుంది. తాను లేకపోతే తనవాళ్ల గతి ఏమిటన్న భీతి కలుగుతుంది. మహాభారతం మరణభయాన్ని పోగొట్టగల ధర్మరాజు ఒకరోజు మార్కండేయ మహర్షి ఆశ్రమానికి వచ్చిడు. ధర్మపత్ని ద్రౌపది కష్టాలపాలు అయినందుకు కన్నీళ్లు పెట్టుకున్నాడు. సతీసావిత్రి మృత్యువును పసిగట్టి సత్యవంతుణ్ణి రక్షించుకున్నట్టు ద్రౌపది సకల సౌభాగ్యవతి కాగలదని ధైర్యం నూరిపోశాడు మహర్షి. అహంకార, మమకారాలు భవరోగ కారణాలు. ప్రారబ్ధ కర్మ స్వయంకృతా పరాధం. భవిష్యత్తులో కర్మబంధం ఏర్పడకుండా సద్భావన కలిగి సన్మార్గంలో పయనించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అదే జీవన్ముక్తి. ఒక జీవి ఎరుకతో, విచక్షణతో చేసే పనులన్నీ దివ్యకర్మలే అవుతాయి. హంస వలె పాలు, నీరు వేరుచేయగల స్థితిలో పరమ పురుషార్థం (మోక్షం) సాధించడమే జీవిత గమ్యం.❑

ఆధ్యాత్మికం

# కొత్త ఆలోచనే రావట్లేదు..

**అలవాటు ఉన్నదే.. ఆనందంగా, చిటికెలో చేసిందే.. ఎన్నోసార్లు పైవాళ్లతో శభాష్ అనిపించుకున్న పనే! ఒక్కసారిగా బుర్రంతా ఖాళీ అయిపోయిన భావన. ఎంత ప్రయత్నించినా అలసటే తప్ప కొత్త ఆలోచనలే రాకపోవడం.. భయం పుట్టిస్తుంది. కానీ.. ఇది చాలా సాధారణమంటున్నారు నిపుణులు.**

- బయటపడాలంటే.. అనవసర భయం, పోటీని తట్టుకోలేక పోవడం, ఆత్మవిశ్వాసం తగ్గడం.. ఇలా దీనికి బోలెడు కారణాలు. మరి మీదేంటి? కొత్త నీరొస్తోంటే. పాత నీరు వెళ్లిపోవడమనేది పాత సామెత. మిమ్మల్ని మీరు కొత్తగా ఆవిష్కరిస్తున్నంత కాలం ఎవరూ మీ స్థానాన్ని భర్తీ చేయలేరు. కాబట్టి కొత్త పోటీదారులను చూసి భయపడొద్దు. వాళ్లతో సమానంగా నేర్చుకుంటూ ముందుకు సాగండి. పోటీ కూడా ఉత్సాహాన్ని తెచ్చిపెట్టగలదు.
- ఇన్నేళ్ల అనుభవం.. నేను నేర్చుకునేదేంటి? ఇల్లు, ఆఫీసు సరిపోతోంది. ఇంక సమయమేది? చాలామంది మహిళలు ఆగిపోయేది ఇక్కడే. కాలాన్ని బట్టి మార్పులు వస్తుంటాయి. వాటిని గమనించడం, ఆకళింపు చేసుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి. అలాగని మార్పును గ్రహించి నాకు రాదు, చేతకావట్లేదు. నేను చేయలేను అనుకోవడమూ మంచిది కాదు. కొద్ది రోజులు ఆలోచనలను పక్కన పెట్టి మనసు స్థిమితపడేలా ప్రయత్నించండి. తర్వాత ఏం చేయొచ్చా అని మార్గం వెతుక్కుంటే సరి.
- అప్పటికీ ప్రయోజనం లేదా? ప్రతి ఒక్కరికీ స్నేహితులు, అభిమానించే వ్యక్తులు, మెంటార్లు ఉంటారుగా! మీకెవరు? వాళ్ల వద్దకు వెళ్లి సమస్యను వివరించండి. మీ మనసు తెలిసినవాళ్లు, ఎదుగుదలను గమనించిన వారైతే ఇంకా మంచిది. వాళ్ల సాయం కోరొచ్చు.
- ఒకేరోజు పదివేల అడుగులు. 5 కి.మీ పరుగు కుదిరే పనేనా? ఒళ్లు అలసిపోతుంది వునా! కెరియర్ కూడా అంతే కొత్త అంశాలు నేర్చుకోవడం, నైపుణ్యాలను ఒడిసిపట్టుకోవడం.. ఏదైనా చిన్న చిన్న టాస్కులుగా విడగొట్టుకొని చేసుకుంటూ వెళ్లండి. నేర్చుకోవడం సులువవుతుంది. మీమీద మీకూ నమ్మకమూ ఏర్పడుతుంది. ఈ క్రమంలో వచ్చే చిన్న చిన్న విజయాలను ఆస్వాదించడం మర్చిపోవద్దు. గతంలో ఇంతకంటే పెద్దవే సాధించినా.. ఈకొత్త ప్రయాణంలో ఇదీ సానుకూల మార్పే కదా! ❑



# ఇంటిని అలంకరిద్దామిలా ..

సిరామిక్‌తో తయారు చేసే వస్తువుల్ని ఇష్టపడని వారుండరు. విరిగిపోతాయనో, పిల్లలు కుదురుగా ఉండనివ్వరనో వాటిని ఇంట్లో పెట్టుకోడానికి అంతగా ఆసక్తి చూపించం. అన్ని చోట్ల కాకపోయినా కొన్ని అనువైన స్థలాల్లోనైనా వీటిని పెడితే అందం, ఆహ్లాదం..

**డైనింగ్ ప్రాంతం ...** భోజనాల బల్ల మీద గిన్నెలు, ప్లేట్లు, కొవ్వొత్తులు పెట్టే స్టాండ్లకు వీటిని ప్రయత్నించండి. తినేటప్పుడు ఎలానూ పిల్లలు మన పర్యవేక్షణలోనే ఉంటారు కాబట్టి పాత్రలు విరుగుతాయన్న భయం ఉండదు. ప్లాస్టిక్ వినియోగాన్నీ తగ్గించిన వారమవుతాం.



**గోడల్ని..** సిరామిక్ వాల్ డిజైన్స్ మార్కెట్లో చాలానే అందుబాటులోకి వచ్చాయి. ఇంటి అందాన్ని అవి మరింత పెంచుతాయి. చేయాల్సిందల్లా ఒక్కటే తగిన స్టాండ్‌ను ఏర్పాటు చేయాలి. మంచి బౌల్స్, కుండీలను తెచ్చుకుని వాటిలో పువ్వులు వేసి ఫ్లవర్‌వాజ్‌లుగా అలంకరిస్తే సరి.

**మొక్కలకు..** ఇంటి ముందు మొక్కలను అలంకరణగా పెట్టుకోవడానికి ఇప్పుడు చాలా మంది ఇష్టపడుతున్నారు. మట్టి, ప్లాస్టిక్ కుండీల్లో కాకుండా ఒక్కసారి సిరామిక్‌ను ప్రయత్నించి చూడండి. ❑

# ఎలక్ట్రికల్ ఏఈ నిర్లక్ష్యంతో జగనన్న కాలనీ పనులు జాప్యం



ఇచ్ఛాపురం, జూలై 25 ప్రభాతవార్త

స్థానిక ఎలక్ట్రికల్ ఏఈ కిల్లి గోవిందరావు నిర్లక్ష్యం వల్ల జగనన్న కాలనీ పనులు జాప్యం జరుగుతున్నాయని సభ్యులు ధ్వజమెత్తారు. ఎంపీపీ బోర పుష్ప అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సమావేశం జరిగింది. కేదారిపురం, బూర్జపాడు, డొంకూరు జగనన్న కాలనీలకు విద్యుత్ సౌకర్యం లేక లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టడం లేదని సభ్యులు నిలదీశారు. మండలంలో విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయని అధికారులు స్పందించడం లేదని ఎలక్ట్రికల్ ఎఇ పనితీరు పట్ల ధ్వజమెత్తారు. మండలంలో విద్యుత్ సమస్యలుంటే తెలియజేస్తే పరిష్కరిస్తానని జగనన్న కాలనీ విద్యుత్ సౌకర్యానికి ప్రభుత్వం నిధులు అందిస్తుందని చెప్పారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ పాల్గొన్నారు. అభివృద్ధి పనులకు అధికారులు నిర్లక్ష్యం అడ్డుపడుతుందని అన్నారు. మండలంలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలు జాప్యంపై జేఈ దొళాయిని నిలదీశారు. ప్రజాప్రతినిధులతో కలిసి అభివృద్ధి పనులు సమన్వయంతో చేయాలని, సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు నిర్మాణాలు పూర్తయితే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని మెడికల్ ఆఫీసర్ వెచ్చా చలమాజీని ఎంపీటీసీ దక్కత ఏకాంబరిదేవి కోరారు. ఈదుపురం జగనన్న కాలనీలో 3 అడుగుల ఎత్తు భూమట్టం పెంచాలని సర్పంచ్ నర్తు ప్రసాద్ కోరారు. ఈక్రాప్ నమోదు అలసత్వం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు ప్రశ్నించారు. రైతు భరోసా కేంద్రాల వద్ద ఈక్రాప్ నమోదు చేసుకున్నట్లు వ్యవసాయాధికారి భార్గవి చెప్పారు. నిర్మాణాలు పూర్తి చేయని సీసీ రోడ్లను రద్దు చేసి తిరిగి నిధులు మంజూరు చేస్తారని తెలిపారు. బూర్జపాడు వంతెనకు 6.3 కోట్ల రూపాయలు కాజ్‌వే మరియు వంతెన నిర్మాణానికి 10కోట్ల రూపాయలు మంజూరైనట్లు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ చెప్పారు. సమావేశంలో జెడ్పీటీసీ బోర పుష్ప, ఎంపీడీఓ ఈశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారావు రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేకే ఆక్రమణలు కూల్చివేత

ఇచ్ఛాపురం, జూలై 25 ప్రభాతవార్త



పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేక తన స్థలంలో ఆక్రమణలను బలవంతంగా కూల్చి వేస్తున్నారని తెలుగుదేశం సీనియర్ నాయకులు, మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సదానంద రౌళో, మాజీ ఎఎంసీ చైర్మన్ సాడి సహదేవరెడ్డి, మాజీ ఎఎంసీ వైస్‌చైర్మన్ సీపాన వెంకటరమణ, మాజీ జెడ్పీటీసీలు బెందాళం రమేష్, పొందల కృష్ణారావు, రాష్ట్రకార్యదర్శి సాలిన ఢిల్లీరావు, కంచిలి మాజీ ఎఎంసీ చైర్మన్ బంగారు కురయ్య, కౌన్సిలర్ పత్రి తవిటయ్య, తదితరులు అన్నారు. రత్తకన్నలో సుమారు రెండు ఎకరాల మెట్టుభూమిలో కాళ్ల ధర్మారావు ఆధీనంలో ఉండగా ఇదే స్థలంలో జగనన్న ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలు కేటాయించాలని ఈ విషయమై అధికారులకు ఆధారాలతో సహా చెప్పినప్పటికీ పట్టించుకోకుండా బలవంతం చేశారని ఇటీవల 12లక్షల రూపాయల వ్యయంతో ప్రహారీగోడ నిర్మించారని చెప్పారు. అధికారపార్టీ నాయకులు అధికారులపై ఒత్తిడి చేసి చేపడుతున్న చర్యల పట్ల తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి, జన్నెల సంతోష్‌యాదవ్, మణిప్రకాష్‌రెడ్డి, సదానంద పండా, మల్లా వైకుంఠరావు, నందిగాం కోటి, బచ్చు శంకర్, కాళ్ల అర్జున్, కొర్రాయి ధర్మరాజు, దుక్క రామారావు, గిలాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, జూలై 25 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులకు ఆగస్టు 3లోగా ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.నాగరాణి చెప్పారు. కార్జివీధి సహాయకురాలు పోస్టు బిసి-సి కేటగిరినకు మాణిక్యపురం సహాయకురాలు పోస్టు ఓపెన్ కేటగిరినకు, బసవకొత్తూరు కార్యకర్త పోస్టు ఈడబ్ల్యుఎస్ కోటానకు రిజర్వు చేయబడిందని చెప్పారు.

# ఉద్దానం పైపులైన్ పనులు పరిశీలించిన జాయింట్ కలెక్టర్ నవీన్

మెళియాపుట్టి, జూలై 25 ప్రభాతవార్త



మండల కేంద్రంలో జరుగుతున్న ఉద్దానం ప్రాజెక్ట్ పైపులైన్ పనులను జెసి ఎం.నవీన్ పరిశీలించారు. చాపర గ్రామంలో పరిశీలనకు వెళ్లినప్పుడు ఆ సమయంలో కొంత మంది రైతులు వచ్చి మా పంట పొలాలపై పైప్‌లైన్ వెళ్తుందని మా పంటలు నష్టపోయే పరిస్థితి ఉందని మాకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. అందుకు జేసీ ఎం.నవీన్ మాట్లాడుతూ అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ సరోజిని, మెగా ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# బేతాళపురంలో భూసమగ్ర సర్వే



మందస, జూలై 25 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం ద్వారా భూసమగ్ర సర్వేతో దశాబ్దాల నుంచి ఉన్న రైతన్నలు యొక్క భూవివాదాలు పరిష్కారమవుతాయని ఒక మహోన్నతమైన నమ్మకంతో భూసమగ్ర సర్వేను మూడు దశల్లో పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. అందులో భాగంగానే మందస మండలం బేతాళపురం గ్రామంలో కూడా రీసర్వే ప్రారంభించారు. మొదటి దశలో 5300 రెవెన్యూ గ్రామాల్లో రెండో దశలో 5700, మూడో దశలో 6460 రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేయాలని ప్లాన్ వేశారు. ఈ సర్వే ప్రక్రియలో నాలుగు కీలక పనుల్ని పూర్తి చేసేందుకు షెడ్యూల్ రూపొందించారు. డ్రోన్ సర్వే పూర్తి చేసి ఆ ఫోటోలను ఇవ్వడం, క్షేత్రస్థాయి సర్వే, సర్వే పూర్తయినట్లు ప్రకటించే నోటిఫికేషన్, వైఎస్సార్ జగనన్న భూహక్కు పత్రం జారీ చేసేందుకు కృషి చేస్తున్నారని వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్శిటీ బోర్డ్ మెంబర్ బత్తిని లక్ష్మణ్, జుత్తు నారాయణ, మడియా రుషి, గార దినేష్, బత్తిని రాజేష్, విఆర్వో, సర్వేయర్ పాల్గొన్నారు.

# కులవృత్తులకు ప్రోత్సహించేందుకు వైసీపీ సర్కార్ ప్రత్యేక చర్యలు

## ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, జూలై 25 ప్రభాతవార్త



మినీ ఖాధీ క్లస్టర్ ఏర్పాటు ద్వారా నేతన్నకు ఆధునిక పద్ధతుల్లో వస్త్రాలు నేత అందుబాటులోకి వస్తుందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మంగళవారం మండలం అక్కులపేట క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా శ్రీసీతారామ స్వామి చేనేత సహకార సంఘం కామన్ పెసిలిటి సెంటర్ అక్కులపేటలో మొదటి విడతలో మంజూరైన రూ.73లక్షల విలువ గల చేనేత మగ్గములు, ఇతర చేనేత పరికరముల పంపిణీ కార్యక్రమంలో సభాపతి తమ్మినేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ ఈ క్లస్టర్ యూనిట్‌కు సుదీర్ఘమైన చరిత్ర ఉందన్నారు. ఇక్కడ నేతన్న నేసిన ఖాది వస్త్రాలు నాణ్యతతో కూడిన మన్నిక కలిగి ఉంటూ వినియోగదారుల అభిమానాన్ని చొరగొందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించిందన్నారు. ముఖ్యంగా ప్రాచీన కాలం నుంచి వృత్తులపై ఆధారపడే కులాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. వృత్తులు అంతరించకుండా ఉండేందుకు వాటిని ప్రోత్సహించేలా ప్రభుత్వం పలు అన్వేషణ చర్యలకు సిద్ధమైందన్నారు. రైతు నాగలిపట్టిన తర్వాత నాగరికత అభివృద్ధి బాట పడితే, చేనేత వస్త్రాలు అభివృద్ధితో భారతీయ సంస్కృతి కొత్త బాటలు పట్టిందన్నారు. చేనేత వస్త్ర పరిశ్రమకు శ్రీకాకుళం జిల్లా పుట్టినిల్లు వంటిదన్నారు. పొందూరు ఖాధీ వస్త్ర పరిశ్రమకు ప్రత్యేకత ఉందన్నారు. దేశ విదేశాల్లోను వస్త్ర మార్కెట్‌లో పొందూరు ఖాదీకు ప్రముఖ స్థానం ఉందన్నారు. త్వరలో పొందూరు ఖాదీకు పేటెంట్ హక్కులు రానున్నాయని తెలిపారు. ఆధునిక డిజైన్లను ఆవిష్కరించేందుకు డిజైన్ డెవలప్‌మెంట్ అధికారిని నియామకం ఉపయోగపడనుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ ధర్మారావు, ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, డీసీసీబీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, సచివాలయం కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, కూటికుప్పల సన్యాసిరావు, దన్నాన సత్యన్నారాయణ, స్థానిక నాయకులు గురుగుబెల్లి ప్రభాకరరావు తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారసాంబని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం

## మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు



పలాస, జూలై 25 ప్రభాతవార్త

పలాస మున్సిపాలిటీకి ప్రథమ గ్రామమైన పారసాంబ గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ బల్ల గిరిబాబు అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిశీలించమని 10వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి సర్వాన గీతరవి కోరడంతో మంగళవారం గ్రామానికి వచ్చిన చైర్‌పర్సన్ బల్ల గిరిబాబు, కమిషనర్ నాగేంద్రకుమార్ గ్రామమంతా పర్యటించారు. గ్రామానికి ముఖ్యంగా కావల్సిన మౌళిక సదుపాయాలను ఏర్పాటుకు నివేదిక తయారు చేయమని ఆదేశించారు. ఈ సందర్భంగా బల్ల గిరిబాబు మాట్లాడుతూ గ్రామానికి ముఖ్యంగా కావల్సిన డ్రైనేజీలు, రోడ్డు మరమ్మతులు, ఇప్పటికే ముత్యాల పోలమ్మ గుడి రోడ్డు గడపగడపకు నిధులలో మంజూరు చేశామని, త్వరలో పరసాంబని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పడవ బోల్తా పడి మత్స్యకారుడు మృతి

సోంపేట, జూలై 25 ప్రభాతవార్త



సోంపేట మండలం ఇసకలపాలెంలో సముద్రపు వేటకు వెళ్లిన పడవ అలల తాకిడికి బోల్తా పడటంతో ఒకరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం వేకువజామున నాలుగు గంటలకు ఇసకలపాలెంకు చెందిన ఐదుగురు మత్స్యకారులు వేటకు వెళ్లారు. ఆ సమయంలో అలల తాకిడికి పడవ బోల్తా పడడంతో జనార్ధన్ (40) అనే వ్యక్తికి తలకి బలమైన గాయం తగలడం వలన మృతి చెందారని, మరో నలుగురు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారని తెలిపారు. విషయం తెలుసుకుని మృతుని కుటుంబ సభ్యులకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు,జెడ్పీటీసీ ప్రతినిధి తడక జోగారావు, స్థానిక సర్పంచ్ బైపల్లి ఈశ్వరరావు, ఎంపీటీసీ ప్రతినిధి బైపల్లి తిరుపతిరావు పరామర్శించారు.

# మణిపూర్ ఆదివాసీలపై దాడులు ఖండిద్దాం : వామపక్షాలు



పలాస, జూలై 25 ప్రభాతవార్త

మణిపూర్ రాష్ట్రంలో కుక్కి, నాగజాతికి చెందిన ఆదివాసీలపై మహతి తెగ దాడులను ఖండించాలని పలాస వామపక్ష పార్టీ నాయకులు మద్దిల మల్లేశ్వరరావు, చాపర సుందర్‌లాల్, నెయ్యల గణపతి, మద్దిల వినోద్ డిమాండ్ చేశారు. మంగళవారం కాశీబుగ్గ గాంధీ విగ్రహం దగ్గర సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో గత రెండు నెలలుగా ఆదివాసీలపైన జరుగుతున్న హత్యలు, హత్యాచారాలను వెంటనే అదుపు చేయాలని వివస్త్రను చేసి ఆదివాసీ మహిళలను ఊరేగించడాన్ని , ఊరేగించిన వ్యక్తులను వెంటనే శిక్షించాలని, మణిపూర్ మారణ హోమానికి దేశ ప్రధాని, హోంశాఖమంత్రి, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీ నాయకులు సవర హరికృష్ణ, చాపర వేణుగోపాల్, తామాడ సన్యాసిరావు, నాగేశ్వరరావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై గోవింద

కొత్తూరు, జూలై 25 ప్రభాతవార్త



పశువుల అక్రమ రవాణాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలకు గురి కాక తప్పదని స్థానిక ఎస్సై మురపాక గోవింద అన్నారు. ఇటీవల కాలంలో మూగజీవుల అక్రమ రవాణాకు అదుపు లేకుండా పోతుండడం అందరికీ తెల్సిందే. ఈ నేపథ్యంలో కొత్తూరు సిఐ ఆర్.వేణుగోపాల్ ఆదేశాల మేరకు కొత్తూరు ఎస్సై మురపాక గోవింద మండలంలోని ప్రధాన వారపు సంత అయిన బలద సంతపై ప్రత్యేక దృష్టి సారించి మంగళవారం ఉదయం తన సిబ్బందితో కలిసి వారపు సంతను పరిశీలించారు. అనంతరం సంత ప్రదేశంలో పలువురు పశువుల వర్తకులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి పశువుల అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన ఇబ్బందులు గురించి అవగాహన కల్పించారు. దీంతో పాటు గోవధ మహాపాపమని, గోహత్యకు ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా కారకులైతే ఏడు తరాల వరకు ఈ మహాపాపం వెంటాడుతుందని గుర్తు చేశారు. ఇప్పటికైనా మీరంతా పశువుల అక్రమ రవాణాను వదిలి ఇతరత్రా వృత్తులు చేస్తూ జీవనోపాధులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తూరు ఎస్సై మురపాక గోవింద, సిబ్బందితో పాటు పలువురు పశువుల వర్తకులు కూడా పాల్గొన్నారు.

# జగనన్నతోనే అందరికీ న్యాయం



సోంపేట, జూలై 25 ప్రభాతవార్త

సోంపేట మేజర్‌పంచాయతీ గ్రామ సచివాలయం 3లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, మేజర్‌పంచాయతీ సర్పంచ్ నగిరి ప్రభావతి పాల్గొన్నారు. ఎంపీపీ దాసు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం గొప్పదని, సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా అర్హులై ఉండి ఏ ఒక్కరు లబ్ధి అందకుండా మిగిలి పోకూడదన్న లక్ష్యంతో జగనన్న సురక్ష ద్వారా 11 రకాల ధృవీకరణపత్రాలు సర్వీస్ చార్జ్ లేకుండా ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసుతో పాటు వైస్ ఎంపీపీ రేగు ప్రేమ, ఎంపీటీసీ సభ్యులు పొడుగు కామేష్, బొమ్మిడి ధర్మారావు, నర్తు జోగారావు, వైస్ సర్పంచ్ మల్లా వెంకటరమణ, ఈఓ వరప్రసాద్, హౌసింగ్ ఎఇ శివరాం, వాలంటీర్లు, కన్వీనర్లు, గృహసారధులు, అధికారులు, ముఖ్యనాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మండలంలో చురుగ్గా యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

కొత్తూరు, జూలై 25 ప్రభాతవార్త

కొత్తూరు మండలం మెట్టూరు, ఇరపాడు, మెట్టూరుగూడ, గులివిం దలపేట, బమ్మిడి కలిగాం, పారాపురం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో గల ఉపాధ్యాయులతో యుటిఎఫ్ ప్రతినిధులు ఉపాధ్యాయ సమస్యలపై పలు చర్చలు జరిపారు. యుటిఎఫ్ కొత్తూరు మండల శాఖ అధ్యక్షులు కె.విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్ ఈ పర్యటనలో నేరుగా ఉపాధ్యాయులతో చర్చించి సందేహాలను నివృత్తి గావించారు. సేకరించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలందు పలువురు ఉపాధ్యాయులు సంఘం సభ్యులుగా చేరి సభ్యత్వం పొందారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జి.మాధవరావు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రావల్సిన బకాయిలను సత్వరమే రాబట్టే దిశగా తమ సంఘం కృషి చేస్తుందని అన్నారు. యుటిఎఫ్ ప్రతినిధి బోడ శ్రీను మాట్లాడుతూ ప్రతినెలా ఒకటో తేదీ నాటికి జీతాలు విడుదల చేసేలా చూడాలని, పెండింగ్ డీఏలను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వీరితో పాటు సంఘం ప్రతినిధులు బి.సంతోష్‌కుమార్, ఆర్ఆర్ఎం కొండలరావు, ఎన్.లక్ష్మీనారాయణ, ఎన్.ప్రసాదరావు, భద్రయ్య, బాలకృష్ణ, వరదరాజులు, మోహన్‌దాస్, భరత్, బుజ్జి మాస్టర్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త
25 Glorious years

# ఓటరు సర్వేలో తేడాలుంటే ఉపేక్షించేది లేదు

## ఆర్డీఓ శాంతికుమారి

బూర్జ, జూలై 25 ప్రభాతవార్త



ఓటరు నమోదులో, సవరణలో, సర్వేలో ఏ మాత్రం అవకతవకలు జరిగినట్లయితే ఉపేక్షించేది లేదని ఆర్డీఓ శాంతికుమారి హెచ్చరించారు. మంగళవారం ఉప్పునివలస ఏబిసి పేట గ్రామాలను ఆమె సందర్శించారు. ముందుగా క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఓట్ల సర్వే ప్రక్రియ ఏ విధంగా నిర్వహిస్తున్నారని నేరుగా బిఎల్‌ఓలు వద్దకు వెళ్లి స్వయంగా పరిశీలించారు. సర్వేలో జాప్యం చేసినట్లయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ఉప్పినవలస సచివాలయంకి వెళ్లి కంప్యూటర్‌లో సర్వేలను, సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం భూసర్వే ఏ విధంగా జరుగుతుంది, ఎప్పటిలోగా పూర్తి చేస్తారని తహశీల్దార్ ఎస్.రమణారావుని అడిగి తెలుసుకున్నారు. భూసర్వేను వేగవంతం చేసి రైతులకు సంబంధిత పత్రాలను అందించాలని ఆయనకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సబల రమణారావు, డిప్యూటీ తహశీల్దార్ సంతోష్‌కుమార్, డిజిటల్ అసిస్టెంట్ సూర్యారావు, సచివాలయం, రెవెన్యూ సిబ్బంది, బిఎల్‌ఓలు ఉన్నారు.

# పేద ప్రజలకు రక్ష జగనన్న సురక్ష

## టెక్కలి ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి



సంతబొమ్మాళి, జూలై 25 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు రక్ష వంటిదని టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి అన్నారు. మండల కేంద్రం సంతబొమ్మాళిలో మంగళ వారం సచివాలయం 1, 2 పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చి హామీలన్ని శతశాతం నెరవేర్చిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. పేద ప్రజలకు ఇంత వరకు కొన్ని కారణాలు వల్ల అందని సంక్షేమ పథకాలు ఈ సురక్ష కార్యక్రమంలో అందించామని తెలిపారు. అలాగే ప్రజలు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా వారి వద్దకు వచ్చి 11 రకాల ధృవపత్రాలు అందిస్తున్నామంటే జగనన్న ప్రభుత్వం పేద పక్షం అని ఇంత కన్నా రుజువులు కావాలా ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు బియ్యం కార్డులు, ధృవపత్రాలు దువ్వాడ వాణి అందించారు. సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దువ్వాడ వాణితో పాటు మండల ప్రతినిధులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), వైస్ ఎంపీపీ ప్రతినిధి పొందల రామకృష్ణ, కన్వీనర్ మోడీ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రేమలీల, తహశీల్దార్ చలమయ్య, ఎంపీటీసీలు దూబ లక్ష్మివేణు, శిమ్మ రమణమ్మ, సోమేష్, ఉపసర్పంచ్ అట్టాడ ఇందుమతి, రమణ, కళింగపట్నం నాగరాజు, సచివాలయం సిబ్బంది, గృహసారధులు, వాలంటీర్లు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిలో టమాటా రూ.50లకే లభ్యం

## రైతు బజారులో టమాటా విక్రయ కేంద్రం ప్రారంభం -పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి -త్వరలో అన్ని పట్టణాల్లో విక్రయకేంద్రాలు :జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం, జూలై 25 ప్రభాతవార్త

జిల్లా ప్రజల సౌకర్యార్ధం కిలో టమాటాలను రూ.50లకే లభ్యమయ్యేలా టమోటా విక్రయ కేంద్రాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బిలాఠకర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రైతుబజారులో సబ్సిడీపై రూ.50లకే కిలో టమోటా విక్రయ కేంద్రాన్ని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై టమోటా విక్రయ కేంద్రానికి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కొనుగోలుదారులకు టమోటాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ గత రెండు వారాలుగా దేశ, రాష్ట్ర వ్యాప్తంగా టమోటా ధరలు విపరీతంగా పెరిగాయని, ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కిలో టమోటా రూ.120ల వరకు చేరుకుందని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల సౌకర్యార్ధం మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా మదనపల్లి నుంచి టమోటాలను సేకరించి సబ్సిడీపై రూ.50లకే కిలో టమోటా విక్రయ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. తొలివిడతగా జిల్లాకు 5వేల టన్నుల టమోటాలను దిగుమతి చేసుకున్నామని, వీటిని పట్టణ ప్రజల సౌకర్యార్ధం అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. ప్రజలందరికీ టమోటాలు లభ్యమయ్యేలా ఒక్కొక్కరూ కేజీ టమోటాలను మాత్రమే కొనుగోలు చేసుకునేలా లిమిట్ చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో జిల్లాకు మరిన్ని టమోటా లోడులను దిగుమతి చేసుకుని ప్రజలకు లభ్యమయ్యేలా చూస్తామని అన్నారు. ప్రభుత్వం కల్పించే ఈ సౌకర్యాన్ని పట్టణ ప్రజలందరూ ప్రశాంతంగా వచ్చి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి కేంద్రాల ద్వారా బహిరంగ మార్కెట్‌లో ఉన్న టమోటా ధరలు తగ్గుముఖం పట్టే అవకాశముంటుందని, తద్వారా మరింత వెసులుబాటు కలగవచ్చని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను బట్టి రానున్న వారంలో మరిన్ని టమోటాలను దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, త్వరలో ఆమదాలవలస, పలాస వంటి పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ వివరించారు. రైతు బజారులో మురుగునీటి కాలువలు, వర్షపునీటి సమస్యలు వలన ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని శాశ్వత లేదా పాక్షిక ప్రతిపదికన పనలు చేపట్టేలా నగరపాలక సంస్థ కమీషనర్‌కు ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఎం.కాళేశ్వరరావు, రైతు బజారు ఎస్టేట్ అధికారి రాజశేఖర్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



26-7Pg10:Layout 1 1/1/02 6:03 AM Page 1



## హైదరాబాద్, వైజాగ్‌లో ప్రారంభం కానున్న
# టి20, టెస్ట్ మ్యాచ్‌లు

**హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న ఐదు టి20ల సిరీస్, భారత్, ఇంగ్లండ్ మధ్య జరగనున్న ఐదు టి20ల సిరీస్‌ల్లోని మ్యాచ్‌లు హైదరాబాద్, వైజాగ్ క్రికెట్ స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ మ్యాచ్‌ల కోసం నిరీక్షిస్తున్న తెలుగు రాష్ట్రాల అభిమానులకు ఈ నాలుగు మ్యాచ్‌లు ప్రత్యక్షంగా చూసే అవకాశం దక్కనుంది. అప్‌కమింగ్ సీజన్‌లో సొంతగడ్డపై జరగనున్న మ్యాచ్‌ల వివరాలు, వేదికలను భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్రకటించింది. సొంతగడ్డపై భారత జట్టు ఆడనున్న 16 అంతర్జాతీయ మ్యాచ్‌ల వివరాలను వెల్లడించింది. ఇందులో అయిదు టెస్ట్‌లు, మూడు వన్డేలతో పాటు 8 టి 20లు ఉన్నాయి. అమితాబ్ విజయ్‌వారిగ్య, జయేంద్ర సెహగల్, హరినారాయణ్ పుజారీలతో కూడిన బిసిసిఐ టూర్స్, ఫిక్చర్స్, టెక్నికల్ కమిటీ సొంతగడ్డపై భారత్ ఆడబోయే మ్యాచ్ వేదికలను వెల్లడించింది. రొటేషన్ పాలసీలో భాగంగా ఈ వేదికలను ఖరారు చేసినట్లు పేర్కొంది. వన్డే ప్రపంచకప్ ముందు ఆస్ట్రేలియతో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌తో టీమిండియా హోమ్ సీజన్ ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 22 నుంచి 27 వరకు జరిగే మూడు వన్డేల సిరీస్‌కు మొహాలి, ఇండోర్, రాజ్‌కోట్ ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అనంతరం అక్టోబర్5 నుంచి నవంబర్ 19 వరకు వన్డే ప్రపంచకప్ జరగనుంది.

మెగా టోర్నీ అనంతరం నవంబర్ 23 నుంచి డిసెంబర్ 5 వరకు భారత్, ఆస్ట్రేలియా మధ్య అయిదు టి20ల సిరీస్ జరగనుంది. నవంబర్ 23న విశాఖ వేదికగా తొలి టీ 20 జరగనుండగా, నవంబర్ 26న త్రివేండ్రం వేదికగా రెండో టి20, నవంబర్ 28న గౌహతి వేదికగా మూడో టి20, డిసెంబర్ 1న నాగ్‌పూర్ వేదికగా నాలుగో టీ20 జరగనుంది. చివరి టీ20 డిసెంబర్ 3న హైదరాబాద్ వేదికగా జరగనుంది. వన్డే ప్రపంచకప్‌లో ఆతిథ్య హక్కులు దక్కని మైదానాలకు ఓదార్పుగా భారత్, ఆస్ట్రేలియా టీ20 సిరీస్ మ్యాచ్‌లు కేటాయించారు. వచ్చే ఏడాది జనవరి 24 నుంచి ఇంగ్లండ్‌తో భారత్ అయిదు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. జనవరి 24న హైదరాబాద్ వేదికగా తొలి టెస్ట్ జనగనుండగా ఫిబ్రవరి 6న వైజాగ్ రెండో టెస్ట్ జరగనుంది.




## ఆసియా గేమ్స్ నుంచి తప్పుకొంటున్నా
## పాక్ క్రికెటర్ సంచలన నిర్ణయం

**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ మహిళా జట్టు మాజీ కెప్టెన్ బిస్మాహ్ మరూఫ్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఆసియాగేమ్స్‌లో ఆడనున్న పాక్ జట్టు నుంచి తాను తప్పుకుంటున్నట్లు మంగళవారం ప్రకటించింది. టోర్నీకి పిల్లలను అనుమతించకపోవోనే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు బిస్మాహ్ మరూఫ్ తెలిపింది. ఆసియాగేమ్స్‌లో పాల్గొనే క్రికెటర్లు తమ పిల్లల్ని వెంట తీసుకురావద్దని ఆసియా గేమ్స్ నిర్వాహకులు నిబంధన పెట్టారు. దీంతో రెండేళ్ల



చంటిబిడ్డను వదిలి వెళ్లడం ఇష్టం లేని మరూఫ్ టోర్నీ నుంచి తప్పుకుంది. ఇక బిస్మాహ్ పాక్ ప్రధాన బ్యాటర్లలో ఒకరు. 2006లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన ఆమె పాక్ తరపున 108 వన్డేల్లో 2602 పరుగులతో పాటు 44 వికెట్లు, 108 టి 20ల్లో 2202 పరుగులతో పాటు 36 వికెట్లు పడగొట్టింది. 2021 ఏప్రిల్‌లో బిస్మాహ్ బిడ్డకు జన్మనివ్వడం కోసం క్రికెట్‌కు బ్రేక్ ఇచ్చింది. మళ్లీ అదే ఏడాది డిసెంబర్‌లో మైదానంలో అడుగుపెట్టింది. 2022లో బిస్మాహ్ పరుగుల వరద పారించింది. పాక్ మహిళల జట్టు తరఫున ఆ ఏడాది వన్డేలు, టి20ల్లో అత్యధిక పరుగులు కొట్టి రికార్డు సృష్టించింది. అంతేకాదు ఒక్క సెంచరీ లేకుండానే వన్డేల్లో ఎక్కువ పరుగులు చేసిన రికార్డు ఆమె పేరు మీదే ఉంది. దురదృష్టవశాత్తు పాక్ జట్టు బిస్మాహ్ మరుఫే సేవల్ని కోల్పోనుంది. పిల్లల్ని వెంట తీసుకురావద్దనే నియమం కారణంగా ఆమె తన చిన్న పాపతో చైనాకు రాలేని పరిస్థితి అని మహిళల జట్టు హెడ్ తానియా మల్లిక్ పేర్కొంది. ఇక ఈ యేడాది ఆసియా గేమ్స్ సెప్టెంబర్ 19 నుంచి 26 వరకు చైనాలోని హాంగ్జూ నగరం వేదిక కానుంది.



## డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో పడిపోయిన టీమిండియా స్థానం!

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో సెకండ్ టెస్ట్ డ్రాగా ముగియడంతో డబ్ల్యుటిసి పాయింట్స్ టేబుల్‌లో టీమిండియా ర్యాంకు పడిపోయింది. ఫస్ట్ ర్యాంక్ నుంచి రెండో స్థానానికి దిగింది. దాయాది పాకిస్థాన్ టాప్ ప్లేస్‌లో నిలిచింది. డబ్ల్యూటిసి 2023చ 25 సైకిల్ ఇటీవల ప్రారంభమైన విషయం తెలిసిందే. వెస్టిండీస్ సిరీస్‌తో టీమిండియా మూడోసారి తనప్రయాణాన్ని ప్రారంభించింది. తొలి టెస్టులో గెలిచిన రెండో టెస్టు కూడా గెలిచేదే. కానీ వరుణుడు అడ్డురావడంతో చివరి రోజు ఆట సాగలేదు. దీంతో మ్యాచ్ డ్రా అయింది. దీంతో ఒక గెలుపు, ఒక డ్రాతో పాయింట్లు తగ్గిపోయాయి. ఇదే సమయంలో శ్రీలంకతో ఆడిన మ్యాచ్‌లో గెలవడంతో పాకిస్థాన్ తొలి స్థానంలోకి వెళ్లింది. ప్రస్తుతం జరుగుతున్న రెండో టెస్టు కూడా గెలిచేలానే ఉంది. దీంతో పాయింట్లు పెరగడంతోపాటు, తొలిస్థానంలోనే కొన్ని రోజులు పాక్ కొనసాగే అవకాశం ఉంది. ప్రస్తుతం పాకిస్థాన్ 12 పాయింట్లు, ఇండియా 16 పాయింట్లతో ఉన్నాయి. అయితే పాక్ 100 శాతంవిన్నింగ్ పర్సంటేజీతో తొలి స్థానంలో ఉంది. టీమిండియా 66 శాతంతో ఉంది. ఇక ఈ లిస్ట్‌లో రెండు విజయాలు, ఒక ఓటమి, ఒక డ్రాతో ఆస్ట్రేలియా మూడో స్థానంలో ఒక గెలుపు, రెండు ఓటములు, ఒక డ్రాతో నాలుగో స్థానంలో ఇంగ్లండ్ నిలిచాయి. వెస్టిండీస్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, సౌతాఫ్రికా, శ్రీలంక వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. రెండేళ్లపాటు సుదీర్ఘంగా ఈ చాంపియన్‌షిప్ కొనసాగనున్న నేపథ్యంలో మ్యాచ్‌లు జరిగే కొద్దీ ర్యాంకులు తారుమారయ్యే అవకాశంఉంది. ఇకఅంతకుముందు జరిగిన 2డబ్ల్యూటిసి ఫైనల్స్‌కు టీమిండియా అర్హత సాధించింది. కానీ కప్‌నుఅందుకోలేకపోయింది. తొలిసారిన్యూజిలాండ్, ఇటీవలఆస్ట్రేలియా గెలిచాయి.

## లైవ్‌లోనే సొమ్మసిల్లిన సీనియర్ కామెంటేటర్

**కాలిఫోర్నియా:** సీనియర్ కామెంటేటర్, మాజీ ప్రీమియర్ లీగ్ గోల్‌కీపర్ షకా హిస్లాప్ లైవ్‌లోనే ఒక్కసారిగా కుప్పకూడంతో మైదానాంలోని వాతావరణం ఆందోళనకరంగా మారింది. వెంటనే సహాయక సిబ్బంది అతడిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం హిస్లాప్ పరిస్థితి ఫర్వాలేదని వైద్యులు తెలిపారు. అయితే ఇలా జరగడానికి కారణమేంటో తెలియడంలేదని, కొన్ని పరీక్షలు చేసిన తర్వాత వెల్లడిస్తామని పేర్కొన్నారు.

కాలిఫోర్నియాలో ఎండ క్కువగా ఉండటంతో కళ్లు తిరిగిపడిపోయి ఉండవచ్చని సహచరులు చెబుతున్నారు. కాలిఫోర్నియాలో రియల్ మాండ్రిడ్, ఎసి మిలన్ జట్ల మధ్య స్నేహపూరిత మ్యాచ్ జరిగింది. హోస్ట్ డాన్ థామస్‌తో కలిసి షకా హిస్లాప్ కామెంట్రీ చేశాడు. అప్పటి వరకు బాగానే ఉన్న హిస్లాప్ ఒక్కసారిగా కిందకు ఒరుగుతూ పడిపోయాడు. వెంటనే థామస్ సహాయం కోసం అరుస్తూ సిబ్బందిని హెచ్చరించాడు. దీనికి సంబంధించిన వీడియో బయటకొచ్చింది. ట్రినిడాడ్ అండ్ టొబాగోకు చెందిన 54 యేళ్ల షకా హిస్లాప్ ఫుట్‌బాల్ కెరీర్ ముగిసిన తర్వాత వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు.


## మేం మ్యాథ్స్‌లో వీక్, అందుకే ఇప్పటి వరకు గుర్తించలేకపోయాం: ఇషాంత్, జహీర్



**న్యూఢిల్లీ:** టీమిండియా వెటరన్ బౌలర్ ఇషాంత్ శర్మ, మాజీ ఆటగాడు జహీర్ ఖాన్ కామెంటేటర్లుగా అవతారమెత్తిన విషయం తెలిసిందే. తమదైన శైలిలో కామెంట్రీ చేస్తూ వీరిద్దరు అలరిస్తున్నారు. అయితే వీరు ఓ విషయంలో మాత్రం ఆశ్చర్యపోయారు. ఇదేంటి తమ మధ్య పోలిక ఇలా ఉందేంటని విస్మయానికి గురయ్యారు. ఈ ఘటన వెస్టిండీస్, భారత్ మధ్య రెండో టెస్టుకు కామెంట్రీ చేస్తున్న సమయంలో చోటు చేసుకుంది. అసలేం జరిగిందంటే వర్షం కారణంగా వెస్టిండీస్‌తో రెండో టెస్టు డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. వరుణుడు ఆటంకం కలిగించడంతో అయిదో రోజు ఆట పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. ఇదే సమయంలో జియో సినిమాకు ఇషాంత్, జహీర్ కామెంట్రీ చేస్తున్నారు. మ్యాచ్ కొనసాగకపోవడంతో ఆ ఛానల్ వీరిద్దరి టెస్టు గణాంకాలను ప్రదర్శించింది. అయితే అందులో చాలా విషయాల్లో ఒకేరకమైన గణాంకాలు ఉండటంతో వీరిద్దరూ ఆశ్చర్యపోయారు. వీరితో పాటు కామెంట్రీ నిర్వహిస్తున్న వసీం జాఫర్, ఆకాశ్ చోప్రా కూడా . ఇప్పటి వరకు ఈ విషయాన్ని గమనించలేదే అంటూ అవాక్కయ్యారు.

## రోల్స్‌రాయిస్ కారులో ధోనీ చక్కర్లు

**రాంచి:** టీమిండియా మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనికి కార్లు, బైకులంటే మహాప్రీతి అన్న సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రాంచీలోని తన ఇంట్లో ఉన్న గ్యారేజీని చూస్తే ఎవరికైనా ఈ విషయం ఇట్టే తెలిసిపోతుంది. ధోని కలెక్షన్‌లో ఉన్న వింటేజీ కార్లు, బైకులు చూస్తే వాహన ప్రియులకు మతి పోవాల్సిందే! ధోనీ దగ్గర అనేక రకాల విలాసవంతమైన కార్లు ఉన్నాయి. అందులో ప్రఖ్యాత రోల్స్ రాయిస్ మరింత ప్రత్యేకం.



తాజాగా ఈ కారులో ధోని చక్కర్లు కొట్టిన వీడియో వైరల్‌గా మారింది. రాంచీ వీధుల్లో రాయల్‌బ్లూ కలర్‌కారులో ధోని జామ్‌జామ్ అంటూ దూసుకుపోయిన దృశ్యాలు అభిమా నులను ఆకట్టుకుంటున్నాయి. కాగా ఇటీవలే మాజీ క్రికెటర్ వెంకటేశ్ ప్రసాద్ కారణంగా ధోనీ గ్యారేజీలో ఉన్న ఆటోమొబైల్ కలెక్షన్‌ను చూసే అవాకశం ఫ్యాన్స్‌కు లభించింది. తాజాగా మిస్టర్ కూల్ కారు నడుపుతున్న వీడియో వెలుగులోకి వచ్చింది. ఇక ఐపిఎల్ 2023లో చెన్నై సూపర్‌కింగ్స్‌ను ధోని విజేతగా నిలిపిన విషయం తెలిసిందే. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్లో గెలుపొందిన సిఎస్‌కె ఏకంగా అయిదోసారి ఛాంపియన్‌గా అవతరించింఇ. తద్వారా ఐపిఎల్‌లో అత్యధిక సార్లు టైటిల్ గెలిచిన కెప్టెన్‌గా ధోనీ ముంబై ఇండియన్స్ సారథి రోహిత్ శర్మ రికార్డును సమం చేశాడు. ఇక కెప్టెన్‌కూల్‌ధోనీ టిమిండియాకు మూడు ఐసిసి టైటిళ్లు అందించిన విషయాన్ని ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. భారత జట్టు స్టార్ క్రికెటర్‌గా, సిఎస్‌కె సారథిగా ఇలా ఎన్నో విజయాలు అందుకున్న ధోని దాదాపు వెయ్యి కోట్లకు పైగానే ఆర్జించినట్లు అంచనా. ఇక ఇటీవలే సినీరంగంలోనూ నిర్మాతగా అవతారమెత్తాడు ధోని. తమిళ ఇండస్ట్రీలో ఎల్‌జిఎం పేరిట సినిమా నిర్మించాడు.

# వాణిజ్యం

## ఇన్వెస్టర్లకు సెబి గుడ్‌న్యూస్..

**ముంబై, జులై 25:** దేశీయ స్టాక్ మార్కెట్లలో అనేక మంది చిన్న ఇన్వెస్టర్లు ఉన్నారు. వారు ట్రేడింగ్ చేసే సొమ్ము కూడా చాలా తక్కువ. వారికి లిక్విడిటీ క్రంచ్ కూడా ఎక్కువగా ఉంటుంది. దీనికి సెబి తీసుకుంటున్న నిర్ణయం చక్కటి పరిష్కారంగా మారనుంది. అతి త్వరలో మీరు స్టాక్స్ విక్రయించిన వెంటనే డబ్బు తక్షణమే ఇన్వెస్టర్ల ఖాతాకు బదిలీ చేయబడే సౌలభ్యం అందుబాటులోకి రానుంది. ఇప్పటికే దీనిపై తాము పనిచేస్తున్నట్లు సెబి ఛైర్ పర్సన్ మాధబి పూరి బుచ్ వెల్లడించారు. మార్కెట్ రెగ్యులేటర్ సెబి స్టాక్ మార్కెట్‌లోని ట్రేడ్‌ల తక్షణ పరిష్కారం కోసం టిప్లస్‌ఒ సిస్టమ్ అని పిలువబడే సిస్టమ్‌పై పని చేస్తోంది. ప్రస్తుతం ట్రేడింగ్ చేసిన తర్వాతి రోజు సెటిల్‌మెంట్ జరిగి డబ్బు జమ అవుతోంది. ఇదే విధంగా స్టాక్‌ను కొనుగోలు చేస్తే, అదే రోజున అది మీ డీమ్యాట్ ఖాతాలో ప్రతిబింబిస్తుంది. భారతదేశం తన అన్ని సెక్యూరిటీల కోసం టిప్లస్‌వన్ సెటిల్‌మెంట్‌కు మారిన మొదటి ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని సెబి చీఫ్ వెల్లడించారు. ఈ చర్య ఇన్వెస్టర్లకు అదనంగా రూ.10వేల కోట్ల మార్జిన్ ఫండ్స్ అందించడంతో సహాయపడుతుందని ఆమె తెలిపారు. ప్రపంచంలోని చాలా అభివృద్ధి చెందిన దేశాల మార్కెట్లు టిప్లస్2 సిస్టమ్‌పై పనిచేస్తుండగా, భారత్ టిప్లస్‌వన్ వ్యవస్థలో అగ్రగామిగా ఉందని అన్నారు. ఈ విధానం యేడాది జనవరి నెలాఖరులో పూర్తిగా అమల్లోకి వచ్చింది. సెకండరీ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్‌లలో వేగవంతమైన సెటిల్‌మెంట్ పబ్లిక్ ఇష్యూలలో త్వరిత కేటాయింపులు వంటి




పెట్టుబడిదారుల, మార్కెట్ స్నేహపూర్వక చర్యల కారణంగా ఇన్వెస్టర్లుయేడాదికి రూ.3,500 కోట్లవరకు ఆదా చేయగలిగారని సెబి చీఫ్ తెలిపారు.

## డిజిటల్ రియాల్టీలో రిలయన్స్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జులై 25:** ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో భారీ డీల్ ప్రకటించింది. రిలయన్స్ గ్రూప్ దేశంలో డేటా సెంటర్‌లను అభివృద్ధి చేయడానికి బ్రూక్‌ఫీల్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డిజిటల్ రియాల్టీలో పెట్టుబడిని ప్రకటించింది. భారతదేశానికి చెందిన బ్రూక్ ఫీల్డ్ అండ్ డిజిటల్ రియాల్టీ కంపెనీల్లో 33.33శాతం వాటాను రిలయన్స్ కొనుగోలు చేస్తోంది. అవసరాన్ని బట్టి తర్వాతి కాలంలో పెట్టుబడి మొత్తాన్ని రూ.622 కోట్ల వరకు పెంచొచ్చని తెలుస్తోంది. డిజిటల్ రియాల్టీ ట్రస్ట్, బ్రూక్‌ఫీల్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉమ్మడి వ్యాపారం భారతదేశంలోని డిజిటల్ సేవల కంపెనీలకు కీలకమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తోంది. ఇది అధిక-నాణ్యత, అధిక-కనెక్ట్ మరియు ఆన్-డిమాండ్ స్కేలబుల్ డేటా సెంటర్‌లను అమలు చేస్తుంది. తాజా ఒప్పందం తర్వాత ఉమ్మడి వ్యాపారంలో రిలయన్స్ సమాన భాగస్వామి అవనుంది. కొత్త జాయింట్ వెంచర్ 'డిజిటల్ కనెక్షన్ ఎ బ్రూక్‌ఫీల్డ్, జియో అండ్ డిజిటల్ రియాల్టీ కంపెనీ'గా రీబ్రాండ్ చేయబడుతోంది. జాయింట్ వెంచర్ ప్రస్తుతం



దేశంలో చైనా, ముంబైలలో డేటా సెంటర్లను అభివృద్ధి చేస్తోంది. చెన్నైలోని 100 మెగావాట్ల కాంప్లెక్స్‌లో మొదటి 20 మెగావాట్ల గ్రీన్‌ఫీల్డ్ డేటా సెంటర్ 2023 చివరి నాటికి పూర్తవుతుందని రిలయన్స్ ఒక ప్రకటనలో తెలిపింది. 40 మెగావాట్ల డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముంబైలో 2.15 ఎకరాల భూమిని సేకరించినట్లు ఇటీవలే ప్రకటించింది. తాజా పెట్టుబడి డిజిటల్ పరివర్తన, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్, ప్లగ్ అండ్ ప్లే సొల్యూషన్‌లను అందించడంలో దోహదపడుతుందని జియో ప్లాట్‌ఫారమ్‌ల లిమిటెడ్ సిఇఒ కిరణ్ థామస్ అభిప్రాయపడ్డారు.

## స్పైస్‌జెట్ కార్యకలాపాలపై నిఘా తొలగింపు!


**న్యూఢిల్లీ, జులై 25:** గత కొన్ని నెలలుగా అనేక ఆర్థిక అవరోధాల్ని ఎదుర్కొంటున్న విమానయాన సంస్థ స్పైస్‌జెట్‌పై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) నిఘా ఉంచిన విషయం విదితమే. మంగళవారం నుంచి నిఘాను తొలగించినట్లు సీనియర్ అధికారి తెలిపారు. డిజిసిఎ మార్గదర్శకాలకు అనుగుణంగా స్పైస్‌జెట్ విమానాల నిర్వహణకు చర్యలు తీసుకుందని, అందుకే కంపెనీ కార్యకలాపాలపై ఉన్న నిఘాను తీసేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. గత యేడాది జూన్ 19 నుంచి జులై 6వ తేదీ మధ్య దాదాపు ఎనిమిది సాంకేతిక లోపాల కారణంగా డిజిసిఎ జూన్ 22న స్పైస్‌జెట్‌పై నిఘా ఉంచింది. వరుస సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్తగా నిఘా చర్యలు తీసుకున్నట్లు డిజిసిఎ అధికారులు గతంలో చెప్పారు. మరోవైపు ఆర్థికంగా పలు సవాళ్లను ఎదుర్కొంటున్న స్పైస్‌జెట్‌లో దాని ప్రమోటర్ అజయ్ సింఘ్ రూ.500 కోట్ల పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.




ఈ మూలధన నిధుల కేటాయింపు ద్వారా కంపెనీ ఆర్థిక స్థితిని మెరుగుపరిచేందుకు వీలవుతుందని కంపెనీ భావిస్తోంది.

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, జులై 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. వడ్డీరేట్ల విషయంలో అమెరికా ఫెడ్ నిర్ణయం, కార్పొరేట్ల ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. మరోవైపు విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలు, క్రూడాయిల్ ధరలు పెరుగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో చివరికి సెన్సెక్స్ 29.07 పాయింట్లు క్షీణించి 66,355.71 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 8.25 పాయింట్లు లాభపడి 19,680.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.87గా ఉంది.




జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, ఐటిసి, ఎల్‌అండ్‌టి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టివిఎస్‌కు చెందిన టివిఎస్ సప్లయ్ చైన్ సొల్యూషన్స్ ఐపిఒకు సెబీ ఆమోదం తెలిపింది. ఐపిఒలోభాగంగా రూ.750 కోట్ల విలువైన కొత్త షేర్లను జారీ చేయనున్నారు. దాదాపు 2కోట్ల ఈక్విటీషేర్లను ప్రమోటర్లు, షేర్‌హోల్డర్లు వదులుకోనున్నారు. ఐపిఒద్వారా వచ్చిన మొత్తాన్ని రుణ చెల్లింపులకు, కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నారు.

## పెరిగిన స్మార్ట్‌ఫోన్ల సేల్స్!

**న్యూఢిల్లీ, జులై 25:** ఈ యేడాది జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో భారత్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 3.61 కోట్ల యూనిట్ల సరఫరాను నమోదు చేసిందని, ఇది గతేడాది కంటే ఒకశాతం తగ్గిందని ప్రముఖ పరిశోధనా సంస్థ కెనాలిస్ నివేదిక తెలిపింది. గత త్రైమాసికంతో పోలిస్తే స్మార్ట్‌ఫోన్ సరఫరా 18శాతం పెరగడం విశేషం. గత మూడు త్రైమాసికాలుగా భారీ క్షీణతను చూస్తున్న పరిశ్రమకు ఇది కొంత ఊరట కలిగించే అంశమని కెనాలిసిస్ అభిప్రాయపడింది. వచ్చే త్రైమాసికం నుంచి పండుగ సీజన్ మొదలు కానున్న నేపథ్యంలో కంపెనీలు అమ్మకాలు పెరుగుతాయని ఆశిస్తున్నాయి. మాస్-మార్కెట్‌తో పాటు ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌లకు ఆఫ్‌లైన్ మార్కెట్లో భారీ గిరాకీ కనిపించింది. కాబట్టి ఈ సారి పండుగ సీజన్‌లో ఆఫ్‌లైన్ మార్కెట్‌పై స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు దృష్టిసారిస్తాయని కెనాలసిస్‌కు చెందిన సన్యామ్ చౌరాసియా అన్నారు. ఈయేడాది ప్రారంభంలో రెండు ఫ్లాగ్‌షిప్ రిటైల్ స్టోర్లను ప్రారంభించిన ఆపిల్‌కు పోటీగా శాంసంగ్ మరిన్ని స్టోర్లను తెరిచింది. వన్ ప్లస్ కూడా టైర్-1, టైర్-2 నగరాలపై దృష్టిసారించి కొత్త స్టోర్లను ప్రారంభిస్తోంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్లలో డిమాండ్ అత్యధికంగా ఉంది. ఆన్‌లైన్ విభాగంలో అమ్మకాలు స్థిరంగా ఉన్నాయి. కెనాలసిస్ నివేదిక ప్రకారం, జూన్ త్రైమాసికంలో శాంసంగ్ అగ్రస్థానంలో 66 లక్షల స్మార్ట్‌ఫోన్ సరఫరాతో 18శాతం మార్కెట్ వాటాను దక్కించుకుంది.

## ఏడు కంపెనీలకు కేంద్రం ఝలక్

**న్యూఢిల్లీ, జులై 25:** భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ భారీగా ఉన్న విషయం విదితమే. కావున వాహన తయారీ సంస్థలు ఇలాంటి వెహికల్స్ తయారు చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచడానికి ఫేమ్2 పథకం కింద ప్రయోజనాలను అందిస్తోంది. దీనిని అదునుగా తీసుకున్న చాలా కంపెనీలు నిబంధనలను పాటించలేదని గుర్తించి మొత్తం రికవరీ చేయాలనీ కేంద్రం ఆదేశించింది. నివేదిక ప్రకారం, ఫేమ్ 2 నియమాలను అదునుగా తీసుకున్న 7 కంపెనీలు రూ.469 కోట్లు క్లెయిమ్ చేసుకున్నట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ మోసాన్ని గుర్తించిన కేంద్రం ఫేమ్ 2 కింద పొందిన మొత్తం డబ్బును తిరిగి వెనక్కి ఇవ్వాలని వెల్లడించింది. మరో 7 నుంచి 10 రోజుల్లోపు మొత్తం డబ్బును తిరిగి ఇవ్వని యెడల ఈ స్కీమ్ నుంచి కంపెనీని తొలగించనున్నట్లు పేర్కొంది. మన దేశంలో తయారైన విడి భాగాలను ఉపయోగించి ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసిన కంపెనీలకు మాత్రమే ప్రోత్సాహకాలు అందించాలని ఫేమ్ 2 నిబంధనలు చెబుతున్నాయి. అయితే హీరో ఎలక్ట్రిక్, ఒకినావా ఆటోటెక్, ఆంపియర్ ఈవీ, రివోల్ట్ మోటార్స్, బెన్లింగ్ ఇండియా, అమో మొబిలిటీ, లోహియా ఆటో వంటి కంపెనీలు చైనా విడిభాగాలతో వాహనాలను తయారు చేస్తున్నట్లు తెలిసింది. ఫేమ్ 2 నిబంధనలను అనుగుణంగా నడుచుకుంటున్నట్లు హీరో ఎలక్ట్రిక్, ప్రభుత్వానికి వివరణాత్మకంగా సమాచారం అందిస్తామని యాంపియర్, మాకు ఇప్పటి వరకు ఎటువంటి నోటీసు అందలేదని లోహియా కంపెనీలు వెల్లడించాయి. కాగా దీనిపైన స్పందించడానికి ఒకినావా అండ్ రివోల్ట్ నిరాకరించినట్లు తెలిసింది. మొత్తం మీద విదేశాల నుంచి ముడి భాగాలను దిగుమతి చేసుకుని వాహనాలను తయారు చేసి నట్లు రుజువైతే



ఇప్పటి వరకు ప్రోత్సాహకాల కింద అందుకున్న మొత్తండబ్బు తిరిగి ఇచ్చేయాలని కేంద్రం స్పష్టం చేసింది.

## ట్విట్టర్ మార్పులపై మస్క్ వివరణ

**వాషింగ్టన్, జులై 25:** ట్విట్టర్ పేరును, లోగోను మార్చడంపై ఎలాన్ మస్క్ వివరణ ఇచ్చారు. రెండు రోజుల క్రితం ట్విట్టర్ బ్లూ బర్డ్ స్థానంలో ఎక్స్‌ను తీసుకు వచ్చారు. తద్వారా ట్విట్టర్ పేరును కూడా ఎక్స్‌గా మార్చినట్లు అయింది. ట్విట్టర్ పేరును మార్చడంపై చర్చ సాగుతోంది. అయితే ఈ చర్చకు ఎలాన్ మస్క్ ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నాలు చేశారు. ట్విట్టర్‌ను ఇకపై సూపర్ యాప్‌గా మార్చాలని భావిస్తున్నానని, ఈ ఉద్దేశ్యంతోనే పేరు, లోగో మార్పు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వ్యాపార కమ్యూనికేషన్, ఆర్థిక ట్రాన్సాక్షన్స్ సహా విస్తృత ప్లాట్ ఫామ్‌గా దీనిని మార్చాలనుకుంటున్నట్లు చెప్పారు. వాక్ స్వాతంత్రానికి గుర్తుగా ట్విట్టర్‌ను మార్చాలని ఎక్స్ కార్పొరేషన్ దీనిని కొనుగోలు చేసిందని, అందులో భాగంగానే ట్విట్టర్ పేరును ఎక్స్‌గా మార్చామని మస్క్ తెలిపారు. కేవలం పేరు మార్చుకోవడం కాదని, ఇకపై ట్విట్టర్ లేదా ఎక్స్ అదే పని చేస్తుందన్నారు. ట్వీట్‌కు 140 అక్షరాల పరిమితి ఉన్నప్పుడు ట్విట్టర్ అనే పేరు సరిపోతుందని, కానీ ఇప్పుడు ఆ పేరు ఉండడంతో అర్థం లేదన్నారు. ప్రస్తుతం ఈ సోషల్ మీడియా వేదిక ద్వారా పెద్ద సైజ్ విడియోలు కూడా షేర్ చేయవచ్చునన్నారు. మరికొద్ది నెలల్లో ట్విట్టర్‌లో కీలక మార్పులు రానున్నట్లు చెప్పారు. ఇకపై యూజర్లు తమ ఆర్థిక లావాదేవీల కోసం ఇతర యాప్స్‌ను ఉపయోగించాల్సిన అవసరం లేదని, ఈ వేదికను అన్నింటికి అనుకూలంగా మార్చనున్నట్లు చెప్పారు. ఇప్పటికే విడియోకు సంబంధించి కొత్త ఫీచర్లు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు చెప్పారు. ఈ ఎక్స్ వేదిక మీ మొత్తం ఆర్థిక ప్రపంచాన్ని నిర్వహించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుందన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.